24-4Pg1exHMNWJQE.qxdo/p:24-4Pg1exHMNWJQE.qxd 1/1/02 8:04 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

24-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 82 పేజీలు: 16 వెల: 6.50

విదేశీ అతిథుల పర్యటనల్లోనే ఉగ్రదాడులు
శాంతి చర్చలకు సిద్ధమే: పుతిన్
5లో



## నేర చరితులతో
# ఎప్పటికే ప్రమాదమే

### వీరయ్య చౌదరి కుటుంబం నా కుటుంబమే
### మృతుని కుటుంబాన్ని ఓదార్చిన సిఎం చంద్రబాబు

**ఒంగోలు (నాగులుప్పలపాడు), ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** నేర చరిత్ర కలిగిన వారు భూమిపై ఉండరాదని వారితో ప్రమాదం ఎప్పుడైనా పొంచి ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. బుధవారం నాగులుప్పల పాడు మండలంలోని అమ్మనబ్రోలు గ్రామంలో ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి నివాళులర్పించారు. తొలుత చదలవాడ రవిశంకర్ హెలిఫ్యాడ్ నుండి రోడ్డు మార్గంలో వీరయ్య చౌదరి స్వగ్రామమైన అమ్మనబ్రోలు చేరుకున్నారు. అప్పటికే వేలాది మంది ప్రజలు చౌదరి నివాసంతో పాటు గ్రామమంతా రహదారుల వెంట చంద్రబాబు రాక కోసం ఎదురుచూస్తున్న ప్రజలు ఆయన వస్తున్నట్లు సంకేతం తెలుపగానే ఒక్కసారిగా ముప్పవరపు వీరయ్య చౌదరి అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు నాయుడు చౌదరి సతీమణి సుచరిత కుమారుడు చంద్ర సిద్దార్థను ఓదార్చి ఇక నుండి మీ కుటుంబం నా కుటుంబంతో కలిసి ఉంటుందని భరోసా ఇచ్చారు. నేరస్తులు ఎక్కడ ఉన్నా వెతికి శిక్షింపచేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో నేర ప్రవృత్తి పెరిగిపోయిందని నేరస్తులు ఎంతకైనా భరితెగిస్తున్నారని ఎంతో మంది తెలుగుదేశం కార్యకర్తలను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

**పార్టీలో ముప్పవరపు గుర్తింపు**

హత్యకు గురైన ముప్పవరపు వీరయ్య చౌదరి తెలుగుదేశం పార్టీలో మంచి గుర్తింపు ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంతో పాటు చీరాల నియోజకవర్గం బాధ్యతలను ఆయనకు అప్పగించడంతో అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఘనత వీరయ్య చౌదరికి దక్కిందన్నారు.

పార్టీలో క్రమశిక్షణ కలిగిన యువ నేతగా ఎదుగుతున్న తరుణంలో ఇలా జరగడం బాధాకరమన్నారు. యువగళం పాదయాత్ర వంద రోజులు చేపట్టిన నారా లోకేష్‌కి వెంట ఉండి ఆయన సంకల్పాన్ని నెరవేర్చిన వారిలో వీరయ్య చౌదరి ఒకరన్నారు. అమరావతి రైతుల పాదయాత్రకు మద్దతు పలికిన ఆయన ఏంటో మరోసారి నిరూపించుకున్నారని చౌదరి ఘనత >>2



బుధవారం పహాల్గాం దాడికి సంబంధించి రక్షణ, భద్రతా వ్యవహారాల కేబినెట్ సమావేశం దృశ్యం

# దేశం వీడాల్సిందే

### సార్క్ వీసా పాక్ పౌరులు సైతం వెళ్లాల్సిందే
### ఇండస్ నదీ జలాల ఒప్పందం రద్దు
### ఇరు రాయబార కార్యాలయాల్లో సిబ్బంది కుదింపు
### మే 1వ తేదీలోపు అమలు: భద్రతా కేబినెట్ కమిటీ నిర్ణయాలు

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భద్రతా కమిటీ సమావేశం తీవ్రంగా ఖండించింది. ఉగ్రదాడుల్లో మృతులకు సంతాపం తెలిపింది. ఉగ్రదాడికి ప్రతిగా కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960లో కుదిరిన ఇండస్ వాటర్ ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. అటారీ చెక్‌పోస్టును తక్షణమే నిలిపివేస్తున్నట్టు >>2

## పిఎస్ఆర్‌కు రిమాండు

**విజయవాడ,ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఇంటలిజెన్స్ మాజీ ఛీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులుకు విజయవాడ కోర్టు రిమాండ్ విధించింది. ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసులో మంగళవారం ఆయనను అరెస్ట్ చేసిన విషయం విదితమే. బుధవారం ఉదయం విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం మూడవ అదనపు ఛీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. మే 7 వరకు న్యాయమూర్తి ఆయనకు రిమాండును విధించారు. దీంతో ఆయనను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

## కెసిరెడ్డికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి విజయవాడ ఎసిబి ప్రత్యేక కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ మేరకు న్యాయాధికారి భాస్కరరావు మంగళవారం అర్ధరాత్రి 12.30లకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయనను పోలీసులు విజయవాడలోని జిల్లా జైలుకు తరలించారు. అంతకుముందు కెసిరెడ్డిని కోర్టులో హాజరుపర్చిన సందర్భంగా న్యాయాధికారి ప్రాథమిక దశలో అభ్యంతరం వ్యక్తం చేశారు. సిఐడి కోర్టులో కూడ హాజరుపర్చాల్సిందని వ్యాఖ్యానించారు. ఓ దశలో రిమాండ్‌ను తిరస్కరిస్తాను మెమోను సవరించుకొని సిఐడి కోర్టులో హాజరుపర్చండి అని సూచించారు. సిఐడి తరపున అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్,పీపీ కళ్యాణి వాదనలు వినిపిస్తూ అవినీతి నిరోధక చట్టం(పీసీ యాక్ట్)తో ఈ కేసు ముడిపడి ఉంది. నిందితుడు కెసిరెడ్డికి జ్యుడీషియల్ రిమాండ్ విధించే విచారణాధికార పరిధి ఏసీబీ కోర్టుకు ఉంది. ఇదే కేసులో మూడో నిందితుడు అప్పటి ప్రత్యేక అధికారి సత్యప్రసాద్‌ను పిసి చట్టం క్రింద విచారించేందుకు కాంపిటెంట్ అథార్టీ నుండి సెక్షన్ 17(ఎ) అనుమతి లభించిందని న్యాయాధికారి దృష్టికి తెచ్చారు. కెసిరెడ్డి విషయంలో 17(ఎ) అనుమతి అవసరం లేదా? అని న్యాయాధికారి భాస్కరరావు ప్రశ్నించగా అవసరం లేదని ఎజి బదులిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఐటి సలహాదారుగా ఉంటూ ఎపి బేవరేజెస్ కార్పొరేషన్‌లో అధికారులను కెసిరెడ్డి ప్రభావితం చేశారు. ఆ కార్పొరేషన్‌లో ఆయన ప్రభుత్వ ఉద్యోగి కాదు. అందులో అధికారిక విధులు నిర్వర్తించలేదు. కాబట్టి 17(ఎ) అనుమతి అవసరం లేదు అని వాదించారు.

**రిమాండ్ రిపోర్టులో సెక్షన్లు మార్చారు**

ఇక ఎసిబి ప్రత్యేక కోర్టులోనిందితుడు కెసిరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకరరెడ్డి వాదిస్తూ రిమాండ్ విధించే పరిధి ఎసిబి కోర్టుకు లేదు. అరెస్ట్‌కు గల కారణాలను పేర్కొంటూ సోమవారం నిందితుడికి అందచేసిన మెమోలో పిసి యాక్ట్ లోని సెక్షన్లు లేవు. తాజాగా సిఐడీ అందచేసిన రిమాండ్ రిపోర్టులో పిసి యాక్ట్ సెక్షన్లను చేర్చారు. రిమాండును తిరస్కరించాలని కోరారు. దమ్మాలపాటి జోక్యం చేసుకొని రిమాండ్ నివేదికలో పీసీ యాక్ట్ ప్రస్తావన ఉంటే చాలన్నారు. ఏ3 విచారణ నిమిత్తం సెక్షన్ 17(ఎ) అనుమతి లభించిన విషయాన్ని గుర్తు చేసారు. >>2

## పదవ తరగతిలో
# బాలికలదే పైచేయి

### 84.09 శాతం ఉత్తీర్ణత సాధించిన బాలికలు, బాలుర ఉత్తీర్ణత 78.31 శాతమే
### కాకినాడకు చెందిన నేహాంజని అనే విద్యార్థిని 600కు 600 మార్కులు
### యలమంచిలికి చెందిన అనిత అనే విద్యార్థినికి 599 మార్కులు

**విజయవాడ.ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 10వ తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. మంత్రి లోకేశ్ ఆన్‌లైన్‌లో ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో మొత్తం 81.14 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 93.90 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా నిలవగా 47.64 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. 84.09 శాతం ఉత్తీర్ణతతో బాలికలు పైచేయి సాధించగా 78.31 శాతం ఉత్తీర్ణతతో బాలురు నిలిచారు.

మే 19 నుంచి 28 వరకూ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. 10వ తరగతి పరీక్షలకు 6,14,459 మంది విద్యార్థులు హాజరుకాగా వీరిలో 4,98,585 మంది ఉత్తీర్ణత సాధించారు. 1,680 పాఠశాలల్లో వందశాతం ఫలితాలు వచ్చాయి. కాకినాడ చెందిన నేహాంజని అనే విద్యార్థిని 600కు 600 మార్కులు సాధించి అరుదైన రికార్డు సృష్టించింది.నగరంలోని భాష్యం పాఠశాలలో బాలిక చదువుతోంది. యలమంచిలి చైతన్య స్కూల్‌లో చదువుతున్న ఎండ అనిత అనే విద్యార్థిని 599 మార్కులు సాధించింది. పల్నాడు జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి 598 మార్కులువచ్చాయి. ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న పావని చంద్రిక ఈ ఘనత సాధించింది. టెన్త్ ఫలితాలను గమనించినప్పుడు సబ్జెక్టులవారీగా ఉత్తీర్ణత పరిశీలిస్తే మొదటి ల్యాంగ్వేజ్‌లో 95.94శాతంమంది, రెండవ ల్యాంగ్వేజ్‌లో 99.51శాతం, థర్డ్ ల్యాంగ్వే >>2





## లిక్కర్ స్కాం బిగ్‌బాస్ గుట్టు తీస్తాం
### -మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం స్కాంలో బిగ్ బాస్ బండారం బయట పెడతామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని స్కాములకు కేంద్రంగా మార్చారని ఆయన మండిపడ్డారు. జగన్ రెడ్డికి అడ్డగోలుగా సహకరించిన వారంతా జైలు పాలవ్వడం తథ్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మద్యం స్కాం వెనుక పెద్ద రాకెట్ ఉందని విజయసాయి బయటపెట్టారని తెలిపారు. స్కాముల్ని కప్పిపుచ్చుకోవడానికే గోవుల మరణాల డ్రామా అని మంత్రి దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తూందన్నారు. మంత్రి జగన్ పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఒక్కో ఇటుక పేర్చి బాగు చేస్తున్నామన్నారు. >>2

## పిఒకెలో 42 ఉగ్రవాద శిక్షణ కేంద్రాలు

**శ్రీనగర్, ఏప్రిల్ 23:** భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ ఉగ్రవాద కార్ఖానాలు నడుపుతోంది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో పీఓకేలో 42 ఉగ్రవాద శిక్షణ కేంద్రాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇవి నియంత్రణ రేఖకు సమీపంలోనే ఉన్నట్లు నిఘా వర్గాలు తాజాగా గణాంకాలు విడుదల చేశాయి. అందులో వందల సంఖ్యలో ముష్కరులు శిక్షణ పొందుతున్నట్లు సమాచారం. పహల్గాంకు సమీపంలోని పర్యాటక కేంద్రం బైసరన్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్ర తండాల వివరాలను నిఘావర్గాలు వెల్లడించాయి. నియంత్రణ రేఖకు సమీపంలోని పీవోకేలో ఉన్న 42 ఉగ్రవాద శిక్షణా కేంద్రాల్లో 115 నుంచి 130 మంది ఉగ్రవాదులు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అందులో 115 మంది పాకిస్థాన్ జాతీయులని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక జమ్ముకశ్మీర్ విషయానికొస్తే 130 నుంచి 140 మంది వరకు ఉగ్రవాదులు ఉండొచ్చని భద్రతా దళాలు అంచనా వేశాయి. కశ్మీర్ లోయలో 70నుంచి 75 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గాఉన్నట్లు సమా >>2

## వివిపి బ్రేక్ దర్శనాల
# సమయం మార్పు

### ట్రయల్‌రన్‌కు 'బ్రేక్'?
### వేసవిసెలవుల్లో సామాన్యభక్తులకే ప్రాధాన్యం!



**తిరుమల,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి విఐపి బ్రేక్‌దర్శనాల సమయం మార్పు దిశగా అడుగులేస్తామని, ప్రస్తుతం అమలవుతున్న విధానంలో ఏకధాటిగా మూడు, మూడున్నరగంటలపైగా విఐపిలకే సమయం సరిపోతోందని టిటిడి ట్రస్ట్‌బోర్డు ప్రకటనచేసింది. సరిగ్గా నెలరోజుల క్రిందట తిరుమలలో బోర్డు సమావేశంలో విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని రెండేళ్లక్రిందట అమలైన పాత విధానం ఉదయం 5గంటల నుండి 8గంటల వరకు తిరిగి పున: ప్రవేశపెడతామని, ప్రయోగాత్మకంగా పరిశీలిస్తామని ప్రకటించించారు. అయితే నెలరోజులు కావస్తున్నా ఇప్పటికీ బ్రేక్ దర్శనాలు ఉదయం 10గంటలకే అమలవుతున్నాయి. దీనివల్ల కంపార్టుమెంట్లలో భక్తులు గంటలతరబడి వేచివుండే పరిస్థితులు పునరావృతమవుతున్నాయి. ఈ సమయాన్ని మార్పుచేస్తామని బోర్డు ఛైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. కానీ కొత్తసమయం ఇంకా అమలుకు నోచుకోలేదు. రానున్న రెండున్నరనెలలు వేసవిసెలవులు కావడంతో దేశవ్యాప్తంగా విద్యాసంస్థలకు వేసవిసెలవులు మొదలవడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఇప్పటికే గత పది రోజులుగా తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా కొనసాగుతోంది. సర్వదర్శనానికి 20గంటలపైగానే సమయం పడుతోంది. 2022వ సంవత్సరం సెప్టెంబర్‌నెలనుండి విఐపి బ్రేక్ దర్శనాల వేళలను అప్పటి వైసిపి ట్రస్ట్‌బోర్డు మార్పుతీసుకువచ్చింది.

**2022లోనే బ్రేక్ దర్శనాల సమయం మార్పు!:**

ఇష్టదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునే విధానంలో విఐపి బ్రేక్‌దర్శనాలకు కొంత ప్రత్యేకత వుంది. ఈ దర్శన టిక్కెట్లు కలిగిన భక్తులను కులశేఖరపడి,రాములవారిమాడ గడప వరకు అనుమతిస్తారు. 2002 సెప్టెంబర్‌కు ముందు తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాల వేళలు ప్రోటోకాల్ విఐపి దర్శనాలు >>2

## టెక్నాలజీ అతి వినియోగం అనర్థమే
### - మంత్రి పార్థసారథి

**విజయవాడ, ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ సాంకేతిక పరిజ్ఞానాన్నైనా ఎంత వరకు జీర్ణించుకోగలమో అంత వరకే వినియోగించుకోవాలని సూచిస్తూ అతిగా వినియోగిస్తే మాత్రం ఇబ్బందులకు దారి తీస్తుందని సమాచార ,పౌరసంబంధాల శాఖామంత్రి కె పార్థ సారథి, వాఖ్యానించారు. ఏ సాంకేతిక పరిజ్ఞానాన్నైనా మానవాళి అభివృద్ధి మాత్రమే వినియోగించుకోవాలని అన్నారు. ఎలా వినియోగించుకోవాలనే విచక్షణ కోల్పోతే మాత్రం వైపరీత్య పరిణామాలు సంభవిస్తాయని అన్నారు. >>2



## బిసి హాస్టళ్లలో ఇన్వర్టర్లు, సిసి కెమెరాలు
### - సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** బిసి హాస్టళ్ల విద్యార్థులకు భద్రతతో కూడిన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇందులో భాగంగా ప్రతి హాస్టల్లోనూ, గురుకుల పాఠశాలల్లోనూ ఇన్వర్టర్లతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని స్పష్టంచేశారు. తాజాగా టెన్త్ ఫలితాల్లో బిసి హాస్టళ్ల విద్యార్థులు అనుహ్య ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. ఎపి చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా బిసిల అభ్యున్నతికి అత్యధిక నిధులు కేటాయించామన్నారు. అందులో భాగంగా బిసి హాస్టళ్ల మరమ్మతులకు రూ.25 కోట్లు కేటాయించామన్నారు. బిసి హాస్టళ్ల విద్యార్థులకు భద్రతతో కూడిన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యంగా నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా హాస్టళ్లలో ఇన్వర్టర్లతో పాటు విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హాస్టళ్లలో పరిశుభ్రమైన వాతావరణంతో పాటు నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. తల్లిదండ్రులు ఏ నమ్మకంతో అయితే తమ పిల్లలను బిసి హాస్టళ్లకు పంపుతున్నారో, అదే భరోసాతో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుతున్నామన్నారు. 2014-19లో అప్పటి టిడిపి ప్రభుత్వం బిసి భవన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ భవనాలన్నీ 70 నుంచి 80 శాతం పూర్తయ్యాయన్నారు. తరవాత వచ్చిన జగన్ ఆ నిర్మాణాలను పట్టించుకోలేదన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన బిసి భవన్లతో పాటు కొత్త జిల్లాల్లోనూ నూతన భవనాలు నిర్మించనున్నామన్నారు. ఎపి బడ్జెట్లో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి తమ ప్రభుత్వం రూ.39 వేల కోట్లకు పైగా కేటాయించామన్నారురు. గత ప్రభుత్వం బిసి హాస్టళ్లను కూడా గాలి కొదిలేశారన్నారు. హాస్టళ్ల మరమ్మతులకు రూపాయి కూడా నిధులివ్వలేదని, చివరికి విద్యార్థుల డైట్ బిల్లులు కూడా చెల్లించలేదని అన్నారు. రంగుల రెడ్డికి భవనాలకు రంగుల వేయడంపై ఉన్న శ్రద్ధ హాస్టళ్ల నిర్వహణపై చూపలేదని జగన్‌పై తీవ్ర ఆగ్రహం >>2

## సీమలో అధునాతన శాప్ క్రీడా కాంప్లెక్స్‌లు
### - క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**తిరుపతి క్రీడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రాయలసీమకు తలమానికమైన తిరుపతిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో శాప్ ఆధ్వర్యంలో క్రీడా సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటు చేశామన్నారు. తాజాగా తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఎపి స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన అత్యాధునికీకరణ పనులను ముఖ్యఅతిథిలుగా హాజరైన తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, శాప్ ఛైర్మన్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా >>2

24-4pg2exHMNWJQE.qxd:24-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:28 AM Page 1





శ్రీనగర్‌లో సొంతూళ్లకు వెళ్లేందుకు వేచిఉన్న పర్యాటకులు

# శాప్ క్రీడా కాంప్లెక్స్‌లు

>> స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అత్యాధునికరించిన ఎన్టీఆర్ క్రీడావికాస కేంద్రం, రైఫిల్ షూటింగ్ రేంజ్, మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహావిష్కరణ, స్విమ్మింగ్ పూల్, మల్టీపర్పస్ స్పోర్ట్స్ ఎరీనా, పికిల్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, విద్యుత్ లైటింగ్ అధునికీకరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ శాప్ ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ, సీఎస్ఆర్ నిధులు రూ.4 కోట్లతో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. క్రీడాకారులకు మెరుగైన వసతులను కల్పించడంతో పాటు పేద క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశానికి ఆదర్శవంతంగా హైదరాబాద్‌లో ఆనాడే అత్యుత్తమ క్రీడాసదుపాయాలను సిఎం చంద్రబాబు నాయుడు నెలకోల్పారన్నారు. క్రీడాకారులకు మేలు చేయడంతోపాటు వారికి గౌరవాన్ని కిరీటంగా అందజేయాలనే లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ. 120కోట్లు కాజేసిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే 16,400 పోస్టులకు మెగా డీఎస్సీని విడుదల చేయడంతోపాటు స్పోర్ట్స్ కోటా కింద 3శాతం అమలు చేస్తూ క్రీడాకారులకు 450కి పైగా ఉద్యోగాలు కల్పించనున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాజధాని అమరావతిలో వెయ్యి ఎకరాల్లో త్వరలోనే స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, దానికి సంబంధించి మంత్రివర్యులు నారాయణ కూడా కసరత్తు చేస్తున్నారన్నారు. టీటీడీ నిధుల దుర్వినియోగంపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని, వైసీపీ నేతల్లా కరపత్రాల పేరుతో శ్రీవేంకటేశ్వరుని నిధులను మేమేమీ కాజేయలేదని హెచ్చరించారు. క్రీడల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, క్రీడాకారులకు ముందస్తుగానే ఆర్థిక ప్రోత్సాహకాలు, రవాణా భత్యాలు అందజేస్తున్నామ ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు అన్నారు. కూటమి ప్రభుత్వంతో క్రీడలకు పూర్వవైభవం చేకూరుతోందని, తిరుపతి వేదికగా క్రీడాసదుపాయాలను నెలకోల్పడం సంతోషదాయకమని ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు వివరించారు. సమర్థవంతంగా క్రీడల అభివృద్ధి.. తిరుపతిలో సమర్థవంతంగా క్రీడలను అభివృద్ధి చేయంతోపాటు క్రీడాహబ్‌గా తీర్చిదిద్దేందుకు సాయశక్తులా కృషి చేస్తున్నామని శాప్ చైర్మన్ రవినాయుడు ప్రతినబూనారు.

# ఎప్పటికీ ప్రమాదమే

>> ఆమోఘం అన్నారు.

**మంత్రులు, ఎమ్మెల్యేలు రాకః**

అమ్మనబ్రోలులో నేత వీరయ్య చౌదరి భౌతికకాయానికి సిఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత, ఇతర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, మంత్రి బాలవీరాంజనేయస్వామి, అనగాని సత్యప్రసాద్, చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య, పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లజనార్ధన్, మారిటైం బోర్డుచైర్మన్ సత్య, సంతనూతల పాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, ఒంగోలుఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతాపం తెలియజేశారు.

**హత్య చేసిన వారి గురించి ఆచూకి తెలిస్తే సమాచారం ఇవ్వొచ్చుః చంద్రబాబు**

వీరయ్య చౌదరిని హత్య చేసిన వారి గురించి ఆచూకీ తెలిస్తే ఎవరైనా సమాచారం ఇవ్వొచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. వీరయ్య చౌదరిని హత్య చేసిన వాళ్ళ గురించి గోప్యంగా తెలియజేయాలంటే టోల్ ఫ్రీ నెంబరు 9121104784 కు ఫోన్ చేసి చెప్పండన్నారు. మీ వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు.

# పిఒకెలో 42 ఉగ్రవాద శిక్షణ కేంద్రాలు

>> చారం. 60 నుంచి 65 మంది జమ్ము, రాజౌరీ, పూంచ్ రీజియన్లలో కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. జమ్ము కశ్మీర్‌లో 56 మంది విదేశీ ఉగ్రవాదులు ఉన్నారని భద్రతాసంస్థలు వెల్లడించాయి. వారిలో అత్యధికంగా లష్కరే తొయిబా ముఠా సభ్యులే ఉన్నట్లు పేర్కొన్నాయి. అందులో 18 మంది జైషే మహమ్మద్, 35 మంది లష్కరే తొయిబా, ముగ్గురు హిజ్బుల్ ముజాహిద్దీన్‌కు చెందినవారు ఉన్నారు. మరో 17 మంది స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. విదేశీ ఉగ్రవాదులతో పోలిస్తే స్థానిక ఉగ్రవాదుల సంఖ్య తక్కువగా ఉంది. విదేశీ ఉగ్రవాదుల సంఖ్య ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని అధికారులు అంటున్నారు. మంగళవారం జరిగిన ఉగ్ర దాడిలో ఇద్దరు విదేశీయులుసహా 26 మంది పర్యాటకులు చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ దాడికి లష్కరే తొయిబాకు అనుబంధంగా పనిచేస్తున్న ద రెసిస్టెంట్ ఫ్రంట్ బాధ్యత తీసుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన ఉగ్రమూకలు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని సమాచారం. కాల్పుల అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా సిబ్బంది ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నారు. కశ్మీర్‌లో గత కొంతకాలం నుంచి పర్యటకుల తాకిడి పెరిగిన తరుణంలోనే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు భద్రతా దళాలు భావిస్తున్నాయి.

# 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

>> రిమాండ్‌ను డిఫెండ్ చేసుకోవడానికి నిందితునికి అన్ని వివరాలు అందచేసామన్నారు. తన వాదనలకు బలం చేకూరేలా పలు తీర్పులను ఉటంకించారు. రూ. 3,200 కోట్ల మద్యం కుంభకోణంలో కెసిరెడ్డి కీలక పాత్ర పోషించారని,నేర తీవ్రత దృష్ట్యా నిందితునికి జ్యుడీషియల్ రిమాండ్ విధించాలని కోరారు. న్యాయమూర్తి భాస్కరరావు నిందితుడు కెసిరెడ్డితో మాట్లాడారు. సిఐడి అధికారులు అరెస్ట్‌కు గల కారణాలను తెలియచేశారా? విచారణకు హాజరుకావాలంటూ నోటీసులిచ్చారా? ఇంట్లో తనిఖీలు చేశారా? తెలియచేశారా?విచారణకు హాజరుకావాలంటూ నోటీసులిచ్చారా?ఇంట్లో తనిఖీలు చేశారా?ఆరోగ్య సమస్యలేమైనా ఉన్నాయా? తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం నిందితునికి మే 6 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులిచ్చారు.



బుధవారం అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కుటుంబ సమేతంగా తాజ్‌మహల్‌ను సందర్శించిన దృశ్యం

# బాలికలదే పైచేయి

>> జ్‌లో 96.10 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. గణితంలో అత్యల్పంగా 86.92 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా సైన్స్ సబ్జెక్టులో 90.17 శాతం మంది, సోషల్‌లో 92.90 శాతం మంది పాసయ్యారు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 83.19 శాతం మంది పాస్ కాగా తెలుగు మీడియం విద్యార్థులు 58.59 శాతం మంది పాసయ్యారు. హిందీ మీడియంలో 100 శాతం మంది, ఉర్దూ మీడియంలో 70.71 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలను జిల్లాలవారీగా పరిశీలిస్తే 93.90 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా మొదటి స్థానం, 91.43 శాతంతో బీ.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 2వ స్థానం, 89.14 శాతం ఉత్తీర్ణతతో విశాఖ జిల్లా మూడవ స్థానాల్లో నిలిచాయి. గుంటూరు, అనకాపల్లి, తూర్పుగోదావరి, విజయనగరం, ఎన్టీఆర్, ప్రకాశం, కృష్ణా జిల్లాలు ఆ తర్వాతి 10 స్థానాల్లో నిలిచాయి. పల్నాడు, బాపట్ల, నెల్లూరు, శ్రీకాకుళం, కాకినాడ జిల్లాలు ఆ తర్వాతి 15 స్థానాల్లో నిలిచాయి. 16వ స్థానంలో పశ్చిమ గోదావరి, 17వ స్థానంలో నంద్యాల, 18వ స్థానంలో కడప, 19వ స్థానంలో తిరుపతి, 20వ స్థానంలో అన్నమయ్య జిల్లాలు నిలవగా ఏలూరు, సత్యసాయి, అనంతపురం, చిత్తూరు, కర్నూలు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఫలితాల్లో బాలురతో పోలిస్తే బాలికలు 5.78 శాతం అధిక ఉత్తీర్ణత సాధించారు. 19 పాఠశాలల్లో సున్నాశాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అత్యధికంగా 95.02 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గత 10 ఏళ్ల ఫలితాలతో పోలిస్తే 2015 నుంచి 2019 వరకు 90శాతం ఉత్తీర్ణత నమోదైంది. 2020, 2021ల్లో కరోనా కారణంగా పరీక్షలు నిర్వహించకుండానే విద్యార్థులందరినీ పాస్ చేయడంతో 100 శాతం ఫలితాలు నమోదయ్యాయి. 2022లో అతి తక్కువగా 65.26శాతం ఫలితాలు నమోదయ్యాయి. మార్కుల వారీగా ఒరిజినల్ పాస్ సర్టిఫికెట్లను ఆయా పాఠశాలలకు పంపించనున్నారు. పాఠశాల హెడ్‌మాస్టర్లు విద్యార్థులకు వాటిని అందచేయాల్సిందిగా ఆదేశాలు జారీచేశారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినవిద్యార్థులు మంత్రి నారా లోకేశ్ అభినం దనలు తెలిపారు. ఉత్తీర్ణత సాధించనివారు నిరుత్సాహపడకుండా సప్లిమెంటరీలో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రీకౌంటింగ్ లేదా రీవెరిఫికేషన్‌కు రేపటి నుంచి (24ఏప్రిల్) మే 1వ తేదీ వరకూ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ ఫలితాలను వెబ్‌సైట్ చూసుకునే అవకాశం కల్పించారు.మనమిత్ర వాట్సప్, లీప్ యాప్‌లోనూ పదోతరగతి ఫలితాలు. వాట్సప్ నెంబర్ 95523 00009కు హాయ్ అని మెసేజ్ పంపి పంపి, విద్యా సేవలను ఎంచుకుని, ఆపై పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకుని, వారి రోల్ నంబర్‌ను నమోదు చేస్తే ఫలితాల పిడిఎఫన కాపీ ద్వారా వస్తాయి.

# లిక్కర్ స్కాం బిగ్‌బాస్ గుట్టు తీస్తాం

>> వైఎస్సార్సీ అరాచకం కారణంగానే అమరావతి, పోలవరం నిర్మాణ వ్యయం అమాంతం పెరిగిందని విమర్శించారు. ఆడబిడ్డల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. దాడులు, హత్యాయత్నాలు చేసినోళ్లకు పదవులిచ్చిన ఘనత జగన్ రెడ్డిదని విమర్శించారు. దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుంది పేర్ని నాని వ్యవహారమని మంత్రి ఎద్దేవా చేశారు.పేదల బియ్యం గురించి ప్రశ్నిస్తే మట్టి దోపిడీ అంటూ హడావుడి చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు.
మట్టి దోపిడీ ఎవరి హయాంలో జరిగిందో ప్రజల్ని అడిగి తెలుసుకుందామని సవాల్ చేశారు. ఫిషింగ్ హార్బర్, బందరు పోర్టు పనులు ప్రారంభించింది టిడిపి ప్రభుత్వమేనని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం అజెండాగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మచిలీపట్నంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. పి4 కార్యక్రమం ద్వారా మచిలీపట్నంలో పేదరికాన్ని నిర్మూలిస్తానన్నారు. ప్రజాస్వామ్యంలో సంఘు విద్రోహ శక్తులకు స్థానం లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. త్వరలో మాజీ సీఎం జగన్ అవినీతి గుట్టురట్టుకావడం ఖాయమన్నారు.ఒక్కో దొంగ బయటకు వస్తున్నారన్నారు.ఎవ్వరిని వదిలేది లేదన్నారు.

# ఇన్వర్టర్లు, సిసి కెమెరాలు

>> వ్యక్తంచేశారు. హాస్టల్ భవనాలకు రంగు మార్చే...పేరు మార్చే...నిర్మాణాలు పూర్తి చేసి ఉంటే బిసి విద్యార్థులకు ఎంతో మేలు కలిగేదన్నారు. గత 5 ఏళ్లు బిసిలను అన్ని విధాలా అన్యాయం చేసి.. బిసి ద్రోహిగా జగన్ చరిత్రలో నిలిచిపోయారని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.
రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. బిసి కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలు అందజేయనున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను రూపొందించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. బిసి హాస్టళ్లలో నాణ్యామైన ఆహారం అందిస్తున్నామని ఓ ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. హాస్టళ్ళను సందర్శించినప్పుడు...తీవ్రమైన సమస్యలను గుర్తించామన్నారు. విద్యార్థులకు డైట్ బిల్లులు కూడా రాలేదని వార్డెన్లు తెలిపారన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి...డైట్ బకాయిలు చెల్లించామన్నారు. ఇప్పుడు అన్ని హాస్టళ్లలోనూ నాణ్యమైన ఆహారం విద్యార్థులకుఅందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు హాస్టల్ లోని అన్ని గదులు శుభ్రంగా ఉండాలన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు అభివృద్ధికి ప్రాధాన్యం లభిస్తుంటుందని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం ఎస్టీ, బిసి, గిరిజన సంక్షేమ శాఖల హాస్టళ్లను గాలికొదిలేసిందన్నారు. నా ఎస్సీలు...నా ఎస్టీలు...నా బిసిలు...అంటూ బడుగు బలహీన వర్గాల వారిని జగన్ ఓటు బ్యాంకుగా చూశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి బిడ్డలు చదువు కోవడం జగన్ కు ఇష్టంలేదన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను పట్టించుకోలేదన్నారు. చిన్న చిన్న మరమ్మతులకు నిధులు కూడా మంజూరు చేయలేదన్నారు. చివరికి విద్యార్థులకు ఇవ్వాల్సిన డైట్, కాస్మోటిక్ బిల్లులను కూడా చెల్లించలేదన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే హాస్టళ్ల మరమ్మతులకు, విద్యార్థుల డైట్, కాస్మోటిక్ బిల్లులను కూడా చెల్లించిన విషయాన్ని మంత్రి సవిత తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి బిడ్డల విద్యకు, అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు.

# బ్రేక్ దర్శనాల సమయం మార్పు

>> ఉదయం 5గంటలకు మొదలైతే, శుక్రవారం రోజు 6గంటలకు అనుమతినిచ్చేవారు. విఐపిల సిఫార్సులేఖల ద్వారా టిక్కెట్లు కలిగిన భక్తులను ఆది,సోమ,మంగళ,బుధ వారాలు ఉదయం 6.30గంటలకు, గురువారం 7.30గంటల ప్రాంతంలో, శుక్రవారం 8.30గంటల సమయంలో ఇలా అనుమతించారు. దీనివల్ల వేర్వేరు సమయాలు అమలవుతుండటంతో సామాన్యభక్తుల సర్వదర్శనాల సమయం మరింత ఆలస్యమయ్యేది. రాత్రి సమయంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో రాత్రంతా గంటలుగంటలు వేచివుండే సామాన్యభక్తులు శ్రీవారి దర్శనం ముగించేలోపు ఉదయం 11గంటలుదాటిపోయేదని అప్పట్లో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అదేగాక విఐపి దర్శనాలు ఉదయత్పూర్వంవేళ ఉండటంతో అతిదిగృహాలు, విశ్రాంతి గృహాల గదులు మధ్యాహ్నం 1గంట వరకు కూడా చాలావరకు ఖాళీ చేయలేకపోయారు. సామాన్యభక్తులకు గదుల కేటాయింపు గగనంగా మారింది. అప్పట్లోనే బ్రేక్ దర్శనాల సమయంలో మార్పుచేస్తే విఐపిలు ఉదయం వేళ కొండకు చేరుకుని నేరుగా స్వామివారిని దర్శించుకుని తిరిగి వెళ్ళిపోతారనే అభిప్రాయం వ్యక్తమైంది.

**సామాన్యభక్తులకు త్వరగా దర్శనానికే మార్పు!:**

తిరుమలకు వచ్చిన భక్తులు ఎక్కువ సమయం కంపార్టుమెంట్లలోనే వేచివుండేవారు. అప్పట్లో గదుల కొరత, మంచినీటి సమస్య ఎదురవడంతో విఐపి భక్తుల దర్శనాల వేళలను ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలకు మార్పుచేశారు. కానీ ఇప్పుడు మధ్యాహ్నం 1గంట వరకు బ్రేక్ కొనసాగుతుండటం విశేషం. సామాన్యభక్తులను వేకువజామున 3.30-4గంటలకే దర్శనాలకు క్యూలైన్లలో అనుమతించి గంటసమయంలోనే శ్రీవారి దర్శనంచేసుకునేలా ఏకధాటిగా ఉదయం 7గంటల వరకు అమలవుతోంది. ఇప్పుడు చాలావరకు తిరుమలలో భక్తులకు గదుల కొరత తీరడం, నీటి సమస్య అధిగమించడంతో ప్రస్తుత కూటమి టిటిడి బోర్డు మళ్ళీ ఉదయం 5గంటలకే విఐపి బ్రేక్ దర్శనాలు అమలుచేస్తే మంచిదని అభిప్రాయంతో ముందుకు కదులుతోంది. ఇందుకు ట్రయల్‌రన్‌గా వారంరోజులు పరిశీలించాలని సూచించారు. అయితే గతనెలరోజులుగా ఈ నిర్ణయాలు అమలుకు నోచుకోలేదు. దర్శనాలు అమలుచేసే విదానంలో లోటుపాట్లు, సామాన్యభక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని విఐపి బ్రేక్ సమయం మార్పుచేయడం మంచిదనే విషయంపై అధికారవర్గాలు ఆలోచనతో ఉన్నారు.

# దేశం వీడాల్సిందే

>> ప్రకటించడంతో పాటు పాకిస్థాన్ పర్యాటకులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. కేబినెట్ భేటీలో తీసుకున్న కీలక నిర్ణయాలను భారత విదేశంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు తెలిపారు. 1960లో కుదిరిన ఇండస్ జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తోంది. ఇది తక్షణమే అమల్లోకి వస్తోంది. సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ నిలిపివేసేంత వరకూ ఈ నిర్ణయం అమలు చేయనుంది. అటారి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ తక్షణమే మూసివేత. ఇప్పటికే ఆ మార్గం ద్వారా వచ్చిన వారు 2025 మే 1లోగా తిరిగి వెళ్లవచ్చు.పాకిస్తాన్ పౌరులకు వీసాలపై భారతదేశ ప్రవేశం నిషిద్ధం. ఇంతకుముందు జారీచేసిన వీసాలురద్దు. ప్రస్తుతం భారత్‌లో ఉన్న పాక్ పౌరులు 48 గంటల్లోగా దేశం విడిచివెళ్లాలి. సార్క్‌వీసాలకు ఇచ్చిన మినహాయింపును కూడా నిలిపివేసింది. ఈ వీసాతో ఉన్నవారంతా కూడా రెండు రోజుల్లో దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. పాకిస్థాన్, భారత్ సరిహద్దులో ఉన్న అట్టారి సమీకృత చెక్‌పోస్టునుకూడా వెంటనే మూసివేయాలని నిర్ణయించినట్లు విక్రమ్ మిస్రీ తెలిపారు. ఆ దారిలో భారత్‌కు వచ్చిన పాకిస్తాన్‌వాసులు వచ్చేనెల ఒకటవ తేదీలోపు వెళ్లిపోవాలని ఆదేశించింది. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో ఉన్న రక్షణ, సైనిక, నౌకాదళ, వాయుసేన సలహాదారులను 'పర్సోనా నాన్ గ్రాటా'గా ప్రకటించి, వారిని వారంలోగా దేశం విడిచి వెళ్లమని ఆదేశించింది. భారత హైకమిషన్, ఇస్లామాబాద్ నుంచి భారత్ తన సలహాదారులను వెనక్కి వచ్చేయాలని ఆదేశించింది. ఈ పదవులను రద్దు చేసింది. అలాగే 5 మంది సపోర్ట్ స్టాఫ్ కూడా వెనక్కి పిలిపించనుంది. భారత్, పాకిస్తాన్ హైకమిషన్లలోని సిబ్బంది సంఖ్యను 55 నుండి 30కి తగ్గించనుంది. ఈ మార్పులు 2025 మే 1లోగా అమల్లోకి వస్తాయి. దేశ భద్రతా పరిస్థితిని సమీక్షించింది. అన్ని భద్రతా బలగాలు అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్న ఆదేశాలు ఇచ్చింది.ఈ ఉగ్రదాడికి పాల్పడిన వారిని చట్టానికి లోబడి శిక్షించడమే కాక, వారికి మద్దతు ఇచ్చిన వారినీ చర్యలను బహిరంగంగా బహిర్గతం చేసి చర్యలు తీసుకుంటామని సంకల్పించింది. తహవ్వూర్ రాణాను భారతదేశానికి అప్పగించిన ఉదాహరణను ప్రస్తావిస్తూ, ఉగ్రవాదం పట్ల కఠినమైన ధోరణిని భారత్ కొనసాగిస్తుందని స్పష్టం చేసింది.

**పహాల్గాం ఉగ్రదాడి సూత్రధారి లష్కర్ ఏ తోయిబా టెర్రరిస్టు ఖలీద్**

జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గాంలో బైరసీన్ వద్ద పర్యాటకులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడికి పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కర్ ఏ తోయిబాకు చెందిన గజ టెర్రరిస్టు ఖలీద్‌గా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తేల్చింది. ఈ దాడిలో 27 మంది ప్రాణాలు కోల్పోగా మరో 20 మందిగా యపడిన విషయం తెలిసిందే. ఈ ఘటన తరువాత విచారణ నిమిత్తం రంగంలో దిగిన ఎన్ఐఎ అనేక విషయాలను వెలుగులోకి తెచ్చింది. ఇందులో ముఖ్యమైనది ఈ దాడికి సూత్రధారి ఖలీద్‌గా తేల్చింది. దాడికి పాల్పడిన ముగ్గురు ముష్కరుల రేఖా చిత్రాలను ఎన్ఐఎ విడుదల చేసింది. లష్కర్ ఏ తోయిబాలో ఖలీద్ కీలక వ్యక్తి. పాక్‌కు చెందిన 30 ఏళ్ల వయస్సున్న ఖలీద్ అసలు పేరు సైఫుల్లా కసూరి. లష్కర్ ఏ తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు అత్యంత సన్నిహితుడు. ఖలీద్ ప్రస్తుతం లష్కర్ ఏ తోయిబా పెషావర్ ప్రధాన కార్యాలయానికి అధిపతిగా వున్నాడు. ఇదే సమయంలో మిల్లీ ముస్లిం లీగ్ సంస్థకు అధ్యక్షుడు కూడా. ఈ సంస్థ హాఫీజ్ సయీద్‌కు చెందిన జమాత్ ఉద్ దవాకు రాజకీయ విభాగంగా పనిచేస్తోంది. జమాత్ ఉద్ దవా ప ంజాబ్ ప్రావిన్స్ సమన్వయ విభాగం కూడా ఖలీద్ చూస్తున్నాడని ఎన్ఐఎ విచారణలో తేలింది. జమాత్ ఉద్ దవా లష్కర్ ఏ తోయిబాతో సంబంధాలు వున్నట్లు తేలడంతో దీనిపై అమెరికా ఉగ్రవాద సంస్థ ముద్రవేసి నిషేధం విధించింది. కాగా పహాల్గాం దాడికి సూత్రధారి ఖలీద్ కాగా దాడికి పాల్పడ్డ ఉగ్రమూకల బృందానికి నాయకత్వం వహించింది మాత్రం ఆసిఫ్ ఫౌజీగా ఎన్ఐఎ విచారణలో తేలింది. ఇతను కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న ది రెసెస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ ఎఫ్)లో కీలక నేతగా ఎన్ఐఎ తేల్చింది. పాక్ కేంద్రంగా పనిచేసే బడా ఉగ్రవాద సంస్థ లష్కర్ ఏ తోయిబాకు టిఆర్ఎఫ్ మరో అనుబంధ సంస్థ. కాగా ఫౌజీ జమ్మూ కాశ్మీర్‌కు చెందిన వాడు. ఇతను పాకిస్తాన్ ఆర్మీతో కలిసి పనిచేయడం వల్ల ఫౌజీ అని పేరు చేరింది. కాగా పహాల్గాం దాడి తరువాత ఉగ్రవాదులు ముజఫరాబాద్ లోని సేఫ్ హౌజ్ దిశగా వెళ్లారని ఎన్ఐఎకు ఆధారాలు లభించాయి. పహాల్గాం దాడికి పాల్పడ్డ నలుగురు ఉగ్రవాదుల ఫోటోలను ఎన్ఐఎ విడుదల చేసింది. కాగా పహాల్గాం దాడికి కారణమైన టిఆర్ఎఫ్ 2017లో కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తరువాత ఏ ర్పాటవగా అప్పటి నుంచి కాశ్మీరేతరులు, వలస కూలీలను టార్గెట్ చేస్తోంది. 2021లో శ్రీనగర్‌లో వాయుసేన స్థావరంపై డ్రోన్ల దాడులకు కూడా ఈ సంస్థ కారణంగా తేలింది. 2020 నుంచి ఈ సంస్థ జమ్మూ కాశ్మీర్‌లో 50 మంది వరకు వలస కూలీలు, కాశ్మీరేతరులు, భద్రతా బలగాలను అంతమొందించింది. ఈ సంస్థ కమాండర్‌గా వున్న సజ్జాద్ గుల్‌ను కేంద్రం ఇప్పటికే ఉగ్రవాదిగా ప్రకటించగా ఇతను పాక్‌లో తలదాచుకున్నాడు. టిఆర్ఎఫ్‌లో వున్న ఉగ్రవాదుల్లో ఎక్కువగా స్థానికులే వున్నట్లు పోలీసు చెబుతున్నారు. టిఆర్ఎఫ్ సభ్యులకు కాశ్మీర్‌లోని పలు చోట్ల ఆశ్రయాలు లభిస్తుం డడంతో పాటు వారికి ఆహారం ఇతర సహాయాలు అందుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

# కుట్రలు పన్నేవారిని ఊరికే వదలబోం!

## రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టి బదులి స్తుందని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఆ ఉగ్ర దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదనవ్యక్తంచేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టిం చాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని రాజ్‌నాథ్ సింగ్‌చెప్పారు. తమ కుటుం బసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వాళ్లను, కుట్ర పన్నిన వాళ్లను బయటకు లాగి తగిన బుద్ధి చెబుతామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.ఏకాదశి మ.2.27
శతభిషం ఉ.10.45
వర్జ్యం మ.3.48-సా.5.03
దు.ఉ.10.00-10.51, 2) మ.3.03-3.54
శుభసమయం : ఉ.6.20-6.50
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులుపెడతాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**వృషభం :** కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వ హిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మిథునం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆకస్మిక ధన, వస్తు లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**సింహం:** ఋణ వత్తిడులు ఎదురైన చికాకులు పెడతాయి. కుటుంబసభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటాలు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలు అను కూలంగా వుంటుంది. బంధువుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**మకరం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం

**మీనం:** వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టెక్నాలజీ అతి వినియోగం అనర్థమే

>> ఈ ఆలోచనలతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం నడుస్తోందని వాఖ్యానిస్తూ సాంకేతికను వినియోగించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందంజలో ఉందన్నారు. నేషనల్ పి ఆర్ డే సందర్భంగా పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా అమరావతి చాప్టర్ వారు ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి కె పార్థ సారథి, ఆంధ్ర కేసరి యూనివర్శిటి,ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, వైస్ ఛాన్సలర్, విజయవాడ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే నస్రత్ యం మంద్రూప్కర్, వారు ప్రధాన ఉన్యాసకులుగా పాల్గొన్నారు. విజయవాడలోని పి బి సిద్దార్థ కాలేజి ఆఫ్ ఆర్ట్స్ సైన్సెస్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఈ కార్యక్రమాన్ని ముందుగా సాంప్రదాయబద్ధమైన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రభుత్వ పనిని వాట్సప్ ద్వారా అందించే స్థాయిలో నేటి ప్రభుత్వం ఆధునిక సాంకేతక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంలో దేశానికే మార్గదర్శకునిగా ఉందన్నారు. సాంకేతికతను ప్రభుత్వ పనిని మెరుగు పరచుకోవడానికి ఎలా వినియోగించుకోవాలో ఆలోచించే వ్యక్తి చంద్రబాబు నాయుడు గారని ప్రశంసించారు. చంద్రబాబు నాయుడు కేవలం నేటి గురించి ఆలోచించే వ్యక్తి కాదని గతంలో 2020 విజన్ పేరుతో కొన్ని దశాబ్దాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పని చేసిన వాడని నేడు కూడా అదే రీతిలో 2047 విజన్ పేరుతో రాష్ట్రం, దేశ బాగు కోసం ఆలోచించే వ్యక్తని అన్నారు. అటువంటి వ్యక్తి ఆలోచనలను నేడు యువనాయకుడు లోకేష్ ముందుకు తీసుకొని వెళుతున్నారని ఇది రాష్ట్ర భవిష్యత్తు సురక్షితంగా ఉందనే భావనను అందించగలుగుతున్నారని ప్రశంసించారు.
ఇక మీడియా సాంకేతికతను వినియోగించుకోవాలని అదే సందర్భంలో దానిని ఎలా మంచికి వినియోగించుకోవాలనే విచక్షతతో పని చేయాల్సిన భాద్యత మీడియా పైనే ఉంటుందన్నారు. ఇటీవల తెలంగాణలో ఒక భూమి అంశంపై ఏఐ వినియోగంపై జరిగిన రాద్ధాంతం ఉదాహరణగా భావిస్తే టెక్నాలజీ ఎలా తప్పును ఒప్పుగా మారుస్తుందనే విషయాన్ని అందరి దృష్టికి తెచ్చిందని అలా జరుగుకుండా సాంకేతికను ఎలా, ఎంతవరకూ వినియోగించుకోవాలనే నిర్ణయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదే సందర్భంలో మీడియా కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ఇతరులను బ్లాక్ మెయిల్ చేయడానికి కాకుండా మానవాళిని మంచి చేయడానికి వినియోగించుకోవాలని సూచించారు. ఇక సోషల్ మీడియా మితిమీరిన వినియోగం కూడా సరైనది కాదని అభిప్రాయపడ్డారు. చైర్మన్ అమరావతి చాప్టర్ వారు చాప్టర్ డా. జి. అనిత సంస్థ యొక్క కార్యకలాపాలను వివరించారు. కార్యక్రమం యొక్క థీమ్ రెస్పాన్సిబిల్ యూజ్ ఆఫ్,రోల్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ రిలేషన్స్ (కృత్రిమ మేధస్సు యొక్క భాద్యతాయుతమైన వినియోగం - ప్రజా సంబంధాల పాత్ర ప్రాధాన్యతను వివరించారు. ఇప్పటికే సోషల్ మీడియా కారణంగా కొనసాగుతున్న గందరగోళాన్ని మరింత సంక్లిష్టపరుస్తోందని తెలిపారు.
నస్రత్ యం మంద్రూప్కర్ ప్రసంగిస్తూ సాంకేతక పరిజ్ఞానం కారణంగా ఎన్ని ఉపయోగాలున్నాయో అదే సందర్భంలో దానిని భాద్యతతో వినియోగించు కోకుండా, దుష్పలితాలను సరిగ్గా అంచనా వేయకుండా ముందుకు సాగితే సమాజానికి హాని కలిగే ప్రమాదముందని హెచ్చరించారు. అట్లని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోకుండా ఆపితే దాని వలన వచ్చే మంచి ఫలితాలకు దూరమయ్యే ప్రమాదముందని రైల్వే విభాగంలో ఏఐతో ఎలా మంచి ఫలితాలను రాబడుతున్నారో సోదాహారణంగా వివరించారు డివిఆర్ మూర్తిమాట్లాడుతూ ప్రింట్ మీడియా రోజుల నుండి నేటి సోషల్ మీడియా రోజులను నిశితంగా పరిశీలిస్తే పని తీరు, వార్తల ఎంపికతో పాటూ ప్రసార శైలి దిగజారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏఐ వినియోగంతో ఈ పరిస్థితి మరింత జఠిలంగా మారుతోందని అన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కె పార్థ సారథి మాట్లాడుతూ నేడు సోషల్ మీడియా దోరణులు చాలా దారుణంగా ఉన్నాయని దీనిని అరికట్టాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు.

**పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య: మంత్రి పార్థసారథి**

జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్య అన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సాను భూతిని తెలియజేస్తూ గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా మన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వారి వెనుకవున్నవారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మరియు జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

24-04Pg3exHMNWJQEKTRP.qxdo/p:24-04Pg3exHMNWJQEKTRP.qxd 1/1/02 7:13 AM Page 1



## పదో తరగతి ఫలితాల్లో తిరుమల విద్యార్థుల విశేష ప్రతిభ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 23 ప్రభాతవార్త** పదో తరగతి పరీక్షా ఫలితాలలో తిరుమల ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. యేలూరి లాశ్య శ్రీ సాయి 597 మార్కులు, ఉప్పాల జశ్వంత్ పవన్, సిహెచ్. సుప్రూత భరద్వాజ్, కొట్టిన దుర్గ కశ్యప్, కూసుమంచి శ్రీవల్లి 596 మార్కులు సాధించారని, 595 పైన 12 మంది విద్యార్థులు, 592 పైన 54 మంది విద్యార్థులు, 590 పైన 99 మంది విద్యార్థులు, 575 పైన 869 మంది విద్యార్థులు, 550 పైన 1798 మంది విద్యార్థులు సాధించారని మరియు 100 ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను డైరెక్టర్ నున్న సరోజినీదేవితో కలిసి ఆయన అభినందించారు.

## మహిళా సాధికార కమిటీ చైర్‌పర్సన్‌గా పురందేశ్వరి

**విజయవాడ ఏప్రిల్ 23 ప్రభాతవార్తప్రతినిధి:** పార్లమెంటు మహిళా సాధికార కమిటీ చైర్‌పర్సన్‌గా రాజమహేంద్రవరం భాజపా ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి నియమితులయ్యారు. 20 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులతో ఏర్పాటైన కమిటీలో సభ్యులుగా విభిన్న పార్టీలకు చెందిన మహిళా ఎంపీలు నియమితులయ్యారు. ఇందులో మహబూబ్‌నగర్, వరంగల్ ఎంపీలు డీకే అరుణ, కడియం, కావ్య, సినీ నటి హేమామాలిని, సుధామూర్తి, పాత్రికేయురాలు సాగరిక ఘోష్, ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్‌పవార్ సతీమణి సునేత్ర అజిత్‌పవార్ తదితరులు ఉన్నారు.

## రైల్వే సిసిటిసి పరీక్షా ఫలితాలు వెల్లడి

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 23,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో సిసిటిసి పోస్టుల భర్తీకి నిర్వహించిన వ్రాతపరీక్ష ఫలితాలు వెల్లడయ్యాయి. డివిజన్ పరిధిలో కమర్షియల్ విభాగంలో ఖాళీగా ఉన్న 42సిసిటిసి పోస్టులను 331/3శాతం డిపార్ట్‌మెంటల్ కోటాలో భర్తీ చేసేందుకు సంబంధిత ఉన్నతాధికారులు ఈ ఏడాది ఫిబ్రవరి 7న వ్రాత పరీక్ష నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ఫలితాలను సంబంధిత ఉన్నతాధికారులు విడుదల చేశారు. జనరల్ స్టాండర్డ్ విభాగంలో 90మంది, రిలాక్స్‌డ్ విభాగంలో మరో 8మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరికి సీనియారిటీ, సర్వీసు రికార్డుల ప్రాతిపదికన పోస్టింగ్స్ కల్పించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## రోగులకు ఎండ వేడి నుండి రక్షణ

### - తిరుపతి రుయా ఆస్పత్రి ప్రాంగణంలో చలువపందిళ్లు



**తిరుపతి,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమకే తలమానికంగా ఉన్న తిరుపతి రుయా ఆస్పత్రికి రోజువారీగా వేలాదిమంది పలు రకాల అనారోగ్యకారణాలతో వైద్యంకోసం వస్తుంటారు. ఈ ఆస్పత్రి తిరుపతి ఎస్వీవైద్యకళాశాలకు అనుబంధంగా ఉండటంతో అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయి. నిపుణులైన వైద్యులతోబాటు వైద్య విద్యార్థులు, పిజి విద్యార్థులు, మెడికోలు వైద్యసేవలందిస్తారు. వచ్చిన ప్రతిరోగిని సొంతవారిలా చూడాలనేది వైద్యఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్ సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా ఉండటంతో ఆయన నేతృత్వంలో రుయా ఆస్పత్రి ప్రాంగణంలో పూర్తిగా చలువపందిళ్ళు ఏర్పాటుచేశారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల కావడంతో రోగులు, వారి సహాయకులకు విపరీతమైన ఎండవేడినుండి కొంతవరకు ఉపశమనం కోసం ఈ చలువపందిళ్ళు ఏర్పాటుతో రోగులు ఉపశమనం చెందుతున్నారు. 8.5లక్షల రూపాయలు వ్యయంతో చలువపందిళ్ళు ఏర్పాటుచేశారు. ప్రత్యేకంగా అత్యవసర విభాగం, క్యాజువాలిటీ, ఓపి విభాగం, సిటి స్కాన్, ఎంఆర్‌ఐ స్కాన్, ఎక్స్ రే, అల్ట్రాసౌండ్, రక్తపరీక్షల కేంద్రాల వద్ద ఈ చలువపందిళ్ళు రోగులకు కాస్త వేడినుండి రక్షణ కల్పిస్తున్నాయి. రాయలసీమ జిల్లాల్లోనే ప్రభుత్వ ఆస్పత్రి రుయాలో ఈ ప్రత్యేకత కల్పించడం అభినందనీయం.

# ఉగ్ర దాడిలో అసువులు బాసిన కావలివాసి మధుసూధన్

## భార్య, బిడ్డల కళ్లెదుటే జరిగిన దారుణం

**కావలి (నెల్లూరు), ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** విహారయాత్రకు వెళ్లి ఉగ్రవాదులచేతుల్లో చిక్కి అతి కిరాతకంగా, దారుణంగా హత్యగావింపబడిన కావలివాసి సోమిశెట్టి మధుసూధన్ విషాదవార్త కావలిని కుదిపేసింది. భార్య, బిడ్డల కళ్లెదుటే ఉగ్రవాదులు కిరాతకంగా హత్యచేసిన సన్నివేశంనుంచి వారు కోలుకోలేకపోయారు. శోకసముద్రంలో మునిగిపోయారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా కావలి పట్టణానికి చెందిన ఆనాలవారి వీధిలో నివసిస్తున్న అరటికాయల వ్యాపారి సోమిశెట్టి తిరుపాలు, పద్మావతి దంపతుల కుమారుడు మధుసూధన్. ఉగ్రవాదుల చేతుల్లో మృతిచెందిన మధుసూధన్‌కు ఒక బాబు, ఒక పాప ఉన్నారు. కుమార్తె మేధు ఇంటర్ చదువుతుంది. కుమారుడు దత్తు 8వ తరగతి చదువుతున్నాడు. 20 సంవత్సరాలుగా కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో ఐబిఎం కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 20వ తేది మధుసూధన్ తన కుటుంబంతో కాశ్మీర్ విహారయాత్రకు వెళ్లారు. 7 రోజులపాటు విహారయాత్ర ముగించుకుని బెంగుళూరుకు రావాల్సిన మధుసూధన్



భార్య, పిల్లలతో మధుసూదన్ (ఫైల్‌ఫొటో)

జమ్ము కాశ్మీర్ వద్ద పహల్గామ్ ఉగ్రదాడిలో మృతిచెందారు. భార్య, బిడ్డల కళ్లెదుటే ఉగ్రవాదులు హత్యచేయడంతో మధుసూధన్ కుటుంబం రోదిస్తూ శోకసముద్రంలో మునిగిపోయింది. ఈ వార్త దావానలంలా వ్యాపించిడంతో కావలిలోని కుటుంబసభ్యుల రోదనలు వర్ణనాతీతంగా మారాయి. ఉగ్రదాడిలో మృతిచెందిన మధుసూధన్ పార్థివదేహాన్ని బుధవారం అర్ధరాత్రి సమయంలో కావలిలోని తండ్రి నివాసానికి తీసుకువస్తున్నట్లు సమాచారం. మధుసూధన్ మృతితో కావలిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఉగ్రదాడిలో 28 మంది హిందువులు మృతిచెందినట్లు పోలీసుల చెప్పడాన్నిబట్టి తెలుస్తోంది.

# జమ్ముకశ్మీర్ ఉగ్రదాడిలో ఆంధ్రప్రదేశ్ వాసుల మరణంపై మాజీ సిఎం జగన్ దిగ్భ్రాంతి

**విజయవాడ, ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** జమ్ముకాశ్మీర్ ఉగ్రదాడిలో ఏపీకి చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఎక్స్" వేదికగా మృతులకు ఆయన సంతాపం ప్రకటించారు. టెర్రరిస్ట్‌ల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అన్నారు. బాధిత కటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని కేంద్రాన్ని కోరారు. శోకతప్తులైన వారి కుటుంబీకులకు వైయస్ జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటనలో విశాఖ వాసి చంద్రమోళిని, కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావును ముష్కరులు దారుణంగా హత్య చేసినట్టు తెలిసింది. కశ్మీర్‌లో ఉగ్రదాడిని నిరసిస్తూ వైయస్సార్‌సీపీ క్యాండిల్ ర్యాలీలు కశ్మీర్‌లోని పహల్గామ్‌లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ వైయస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో క్యాండిల్ ర్యాలీలు నిర్వహించనుంది. ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఈరోజు సాయంత్రం ర్యాలీలు చేపట్టనుంది. పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్.జగన్ ఈమేరకు పార్టీ నాయకులకు, పార్టీ



శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉగ్రవాదుల దాడిని అమానుష చర్యగా పేర్కొన్నారు. దేశం అంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ పార్టీ శ్రేణులు క్యాండిల్‌ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అన్ని జిల్లాకేంద్రాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పహల్గాం ఘటనలో పలువురు మరణించండం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఏపీకి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు.

## పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

### - ఎంపి డాక్టర్ మద్దెల గురుమూర్తి

**వెంకటగిరి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త** జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి పిరికిపంద చర్య అని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్రంగా ఖండించారు. అమాయక పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడిని ముష్కర మూకల పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా, ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఇదని తెలిపారు. బాధితులకు తగిన న్యాయం జరిగే



విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తెసుకోవాలని కోరారు. అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు ఎంపీ గురుమూర్తి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తిరుమలలో భద్రతా లోపాలపై తిరుపతి ఎంపీ డాక్టర్ ఎం.గురుమూర్తి ఫిర్యాదు చేయడంతో కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. తక్షణ జోక్యం అవసరమని కోరుతూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి చేసిన ఫిర్యాదుతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సెక్రటరీ మృత్యుంజయ్ త్రిపాఠి ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీకి లేఖ రాశారు. ఈ అంశంపై నిశితంగా పరిశీలించి సమాధానం పంపాలని ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీని కేంద్రహోంశాఖ ఆదేశించింది. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన తిరుమలలో భద్రత చాలా కీలకమని, అలాంటి చోట వరుసగా పునరావృతమవుతున్న భద్రతలోపాలు ఆందోళన కలిగిస్తున్నాయని ఎంపీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖకు లేఖ రాసిన విషయం విదితమే. ఈ లేఖలో భక్తుల రక్షణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను మెరుగుపర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, కాని రెడ్ బుక్ రాజ్యాంగంపై దృష్టి సారించిన ప్రభుత్వం పాలనపై పట్టు కోల్పోయిందని పేర్కొన్నారు. తిరుమలలో భద్రతా లోపాలు భక్తుల జీవితాలను ప్రమాదంలో పడేయడంతో పాటు, వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పవిత్రతను తీవ్రంగా దెబ్బతీశాయని తెలిపారు. ప్రస్తుత టీటీడీ పాలక మండలి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

### - అంకభూపాలపురంలో ఎమ్మెల్యే ఇంటూరి

**వలేటివారిపాలెం (నెల్లూరు), ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నానని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇందుకోసం నిరంతరం శ్రమిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇందులో బాగంగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో నియోజకవర్గంలో కోట్లాదిరూపాయలు వెచ్చించి అభివృద్ధి సంక్షేమ పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం మండలంలోని సుమారు రూ.10లక్షలుతో నిర్మించిన సీసీ రోడ్డుకు, దాదాపు రూ.40లక్షలతోనిర్మించిన సచివాలయ భవనానికరి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సుమారు రూ.8లక్షల విలువైన వ్యయసాయ ఉపకరణాలును 50శాతం సబ్సిడితో లబ్దిదారులుకు పంపిణీ చేశారు. తదుపరి ఎంపీడీవో నరేంద్రదేవ్ అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ తప్పిదాలను విమర్శిస్తూ తమ ప్రభుత్వం పూర్తిగా ప్రజోపయోగకరమైన పనులుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి పనులుకు రాజకీయాలకతీతంగా సహకరించాలన్నారు. ఉద్దేశ్యపూరితంగా ఇబ్బందుల కల్గిస్తే ప్రత్యామ్నయం ఎంటో తమకు పూర్తిగా తెలుసన్నారు. కనీసం గ్రామంలో శ్మశానం కూడా లేదంటే ఎంత హాసా స్పదంగా ఉందో గమనించాలన్నారు. ఈ గ్రామంలో డ్రైనేజివ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అయ్యవారిపల్లెలో చేపట్టబోయే పారిశ్రామికీకరణ తో ఈ ప్రాంతప్రజలుకు ఎంతో ఉపయోగం కలగనుందన్నారు. పరిష్కారానికి సహకరించాలని గ్రామస్తులకు విజ్ఞప్తిచేశారు. మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం



మాట్లాడుతూ యువనేత 24గంటలు పనిచేసే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సేవలును వినియోగించు కోవాలన్నారు. ఏ సమస్యకైనా నేరుగా ఎమ్మెల్యేని కలవాలని సూచించారు. కార్యకర్తలంతా ఐక్యతతో సమస్యల పరిష్కారానికి ఆయనకు చేయూత నివ్వాల్సిన ఆవశ్యకతను ఆయన గుర్తుచేశారు. వ్యవసాయశాఖ ఏడీ అనసూయ మాట్లాడుతూ ఈ క్రాపు నమోదుచేసుకొని ప్రభుత్వ రాయితీలు పొందాలన్నారు. సీనియర్ అడ్వకేట్ ఎగడా శ్రీనివాసులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే ఇంటూరికి మంచి పట్టు ఉందన్నారు. దశలవారీగా పరిష్కారానికి ఆయన ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్న తీరును వివరించారు. శ్మశాన, భూసమస్యలపై బి.మా ల్యాద్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ మధుబాబు, హౌసింగు ఏఈ నాగరాజు, ఏవో హేమంత్‌కుమార్, నాగరాజు, తెదేపా నేతలు పెగడా నరసింహారావు, కాకుమాని హర్షకుమార్, వలేటి మధు, కొంకా రమేష్, గుత్తా మహేశ్వరరావు, పెగడా మోహన్, చెంచు శ్రీనివాసులు, సిరిగిరి కొండారెడ్డి, గుత్తా తిరపతయ్య, చుండి సాంబయ్యపాల్గొన్నారు.

## కోయంబత్తూర్ బస్సులో బాలికపై వేధింపులు

**తిరుపతి, ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నడిచే బస్సులో ఓ బాలికపై వేధింపులకు పాల్పడిన ఉదంతం ఆలస్యంగా వెలుగుచూసింది. బాలిక తరపున ఓ వ్యక్తి వేధింపుల ఘటనపై ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, తమిళనాడు సిఎం స్టాలిన్‌కు, పర్యాటకశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులకు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. టిటిడి దర్శనాల విషయంలో 300 రూపాయలు సుపథం దర్శన టిక్కట్లను మూడునెలల క్రిందట రద్దుచేశారు. దీంతో ప్యాకేజీ బస్సులు కూడా పర్యాటక శాఖ తిరుమల యాత్ర నడపడంలేదు. అనధికారికంగా పర్యాటకశాఖ తిరుపతి శాఖ తిరుపతినుండి కోయంబత్తూరుకు ప్రత్యేక ప్యాకేజీ బస్సును నడిపింది. ఇందులో ఈనెల 14వతేదీ చాలావరకు తమిళనాడు ప్రయాణీకులు ఉన్నారు. ఆ బస్సును డ్రైవర్ బివి ప్రసాద్, ఎంవి రమణలు నడిపారని, ఆ సమయంలో సిసికెమెరాలు కూడా పనియుయలేదని ప్రయాణీకుల ఆరోపణలు. అనధికారికంగా ప్రయాణీకులను ఎక్కించుకుని నడపడమేగాక బస్సులో ఓ వ్యక్తి మైనర్‌బాలికపట్ల అసభ్యకరంగా వ్యవహరించి, వేధించాడనే ఫిర్యాదు మెయిల్ ద్వారా వెలుగుచూసింది. అనధికార ప్యాకేజీలు నడపడమేగాక ఈ ఘటనపై కనీసం పర్యాటకశాఖ డ్రైవర్‌లు కూడా నోరుమెదపకపోవడం పట్ల ప్రయాణీకులు మండిపడ్డారు. ఉచిత దర్శనం పేరుతో నడిపే ఈ ప్యాకేజీ బస్సులో జరిగిన ఘటనపై విచారణకు పర్యాటకశాఖ అధికారులు ఆదేశించినట్లు సమాచారం. అంతేగాక డ్రైవర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఓ ప్రయాణీకుడు సిఎంకు ఫిర్యాదు చేయడంతోనే పర్యాటకశాఖ అక్రమాలు వెలుగుచూడటం మరీ కొసమెరుపు. మరీ మైనర్‌బాలికపై వేధింపులకు పర్యాటకశాఖ చర్యలు ఏంటో చూడాల్సిందే.

## పది ఫలితాలతో పాఠశాలల్లో సంబరాలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** పది పరీక్షా ఫలితాలతో శ్రీకాళహస్తిలో సంబరాలు అంబరాన్ని అంటాయి. శ్రీకాళహస్తిలో 11 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. కార్పొరేట్ పాఠశాలలు 4 ప్రవేటు పాఠశాలలు 29 ఉన్నాయి. పదవ తరగతి పరీక్షలకు 2220 మంది హాజరు కాగా ప్రభుత్వ పాఠశాలల నుంచి 1167 మంది హాజరు కాగా ఉత్తీర్ణులైంది 834 మంది. 71శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో మున్సిపల్ పరిధిలోని బాబూ అగ్రహారం పాఠశాలకు చెందిన కేతన్ 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో టౌన్ ఫస్ట్ అయ్యాడు. బాలుర ఉన్నత పాఠశాలలో నితిష్‌మోషన్ రాజ్ 584 మార్కులు సాధించి పాఠశాల టాపర్స్ అయ్యారు. రాజీవ్ నగర్‌లోని స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సి విద్యార్థి 583 మార్కులు సాధించగా శ్రీకాళహస్తిలోని సరస్వతి బాయ్ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి 579 మార్కులు సాధించారు. ఎపిడబ్ల్యు బాలికల గురుకులంకు చెందిన విద్యార్థిని 560 మార్కులు సాధించగా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థి 576 మార్కులు సాధించింది. ఎపిఎస్ డబ్ల్యు ఆర్ఎస్ బాలికల గురుకులంలో విద్యార్థి 565 మార్కులు సాధించి రికార్డు సాధించారు. మొత్తం మీద ప్రభుత్వ పాఠశాలల్లో 71.47శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇక ప్రవైటు పాఠశాలల్లో ద స్కూల్ విద్యార్థి దయాశంకర్ 595 మార్కులు సాధించారు. ఇక కార్పొరేట్ పాఠశాలల్లో భాష్యం పాఠశాలకు చెందిన విద్యార్థి చాతుర్య 597 మార్కులు సాధించినట్లు మేనేజ్‌మెంట్ ప్రకటించింది. కాగా నారాయణ పాఠశాలకు చెందిన ప్రశాంతి 596 మార్కులు సాధించగా రత్నం పాఠశాలకు చెందిన ఎన్ సాయిశ్రీ 591 మార్కులు సాధించినట్లు ఆయా మేనేజ్‌మెంట్లు ప్రకటించాయి. శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థులకు తీసుపోమని పది ఫలితాలు చాటి చెబుతున్నాయి. గత ఏడాది కూడా గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థుల కంటే 10 మార్కుల తేడాతోనే సత్ఫలితాలు సాధిస్తున్నారు.

## విహార యాత్రలో విషాదం!

# ఉగ్ర మూకల దాడిలో విశాఖ వాసి చంద్రమౌళి మృతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** కాశ్మీర్ దాడి లో వెంటాడి మరి హత్య చేసిన ముష్కరులు!! బుధవారం రాత్రికి విశాఖ చేరుకున్న మృతదేహం!!శుక్రవారం విశాఖలో అంత్యక్రియలుజమ్మూ కాశ్మీర్లో సుందర ప్రదేశాలను తిలకించాలని చేపట్టిన వారి విహారయాత్ర విషాదంగా మారింది.టూరిస్టులు అందరూ ఒకే చోట సేదతీరి ఉన్న సమయంలో ముష్కరులు వారిని చుట్టుముట్టి విచక్షణారహితంగా కాల్పులు జరిపి పలువురును పొట్టన పెట్టుకున్నారు.ఈ ఘటనలో విశాఖపట్నం కు చెందిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి జరజాపు చంద్రమోళి (69) మృతి చెందారు.ఈనెల 16న మరో రెండు కుటుంబాలతో కలిసి కాశ్మీర్ టూర్ కి వెళ్లిన చంద్రమోళి షెడ్యూల్ ప్రకారం ఈనెల 25న విశాఖ తిరిగి రావాల్సి ఉంది.ఇంతలోనే ఈ విషాదం చోటు చేసుకుంది.అతను మృతి చెందారన్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.జమ్మూ కాశ్మీర్ లోని పహల్గా సమీపంలో టూరిస్టులందరూ ఒకే చోట ఉన్న సమయంలో ఆర్మీ సిబ్బంది దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు వారందరిని చుట్టుముట్టారు.మరి ఐడి కార్డులను కూడా పరిశీలించారు.అందులో ముస్లిమ్స్ కానీ వారిని నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపి హతమార్చారు.ఉగ్రవాదులకు చిక్కిన చంద్రమోళి తనను వదిలేయాలని ప్రాదేయపడినప్పటికీఉగ్ర మూకలు కనికరించలేదు.వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న సమయంలో మీ ప్రధాని నరేంద్ర మోడీకి చెప్పుకో అంటూ అతనిపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు.ఈ ఘటనలో మృతి చెందిన వారిలో చంద్రమోళి పేరు లేకపోవడంతో అతను మిస్సింగ్ అయినట్లు కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. మరుసటి రోజు కొందరు టూరిస్టుల ద్వారా అతను మృతి చెందినట్లు సమాచారం వచ్చింది.ఇతనితో పాటు వెళ్లిన మరో ఐదుగురు క్షేమంగా ఉన్నట్లు తెలిసింది.అతను మృతదేహాన్ని బుధవారం ప్రత్యేక విమానం ద్వారా విశాఖ తరలించనున్నారు.!! కుటుంబ సభ్యుల కన్నీటి పర్యంతం..ఉగ్ర మూకల దాడిలో రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి చంద్రమోళి మృతి చెందడం ఆయన కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఒక కుటుంబ పెద్దగా అలాగే ఎంకరేజ్ అపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ గా ఉంటూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ అందరి మనసులలో ఒక మంచి వ్యక్తిగా చెరగని ముద్ర వేసుకున్నారు.అందరితో చాలా కలవిడిగా ఉండే చంద్రమోళి కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందడం చాలా షాకింగ్ గా ఉందని ఆ అపార్ట్మెంట్ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోపక్క కుటుంబ సభ్యులు కూడా కన్నీటి పర్యంతమవుతున్నారు.!! ఈనెల 25న తిరిగి రావాల్సి ఉండగా ఇంతలోనే ఇలా జరిగింది..ఈనెల 16న ట్రావెల్ ఏజెంట్స్ ద్వారా చంద్రమోళి తో పాటు మరో ఐదుగురితో కాశ్మీర్ వెళ్లిన చంద్రమోళి ఈనెల 25న విశాఖ తిరిగి రావాల్సి ఉందని చంద్రమోళి సమీప బంధువు కుమార్ రాజా తెలిపారు.చంద్రమోళి కుటుంబంతో పాటు అప్పన్న, శశిధర్ కుటుంబాలు కూడా ఉన్నాయన్నారు.ఉగ్రవాదులు టూరిస్టులు అందరిని చుట్టుముట్టి వారిపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి చాలామందిని హతమార్చారని తెలిపారు. ఈ క్రమంలో చంద్రమోళి తప్పించుకునే ప్రయత్నం చేశారని కానీ ముష్కర్లు వెంటాడి మరి అతనిని హత మార్చారని పేర్కొన్నారు.మృతదేహం బుధవారం రాత్రి విశాఖ రానున్నట్లు తెలిపారు.అతని ఇద్దరి కుమార్తెలు అమెరికా నుంచి గురువారం వస్తున్నట్లు వెల్లడించారు.శుక్రవారం అతని పార్థీవ దేహానికి అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు.

# తిరుపతిలో యువతిపై సామూహిక అత్యాచారం

### -మత్తుకలిపిన జ్యూస్ తాగించిన నిందితులు

**తిరుపతి,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో సామాజిక మాధ్యమంద్వారా పరిచయమైన ఓ యువతిపై కొందరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మత్తుకలిపిన జ్యూస్ తాగించి నలుగురు యువకులు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు బాధిత యువతి ,తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం సాయంత్రం తిరుపతి నగరంలోని వెస్టుపోలీసుస్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. నగరంలోని పెద్దూనగర్‌లో నివాసముంటున్న (16)ఏళ్ల దళిత యువతితో సామాజిక మాధ్యమంలో అప్పటికే పెళ్లయి భార్య, ఓ పాప ఉంది. అయినా చెడుఅలవాట్లకు బానిసైన యువకుడు సామాజిక మాధ్యమంద్వారా యువతితో పరిచయంచేసుకుని ప్రేమ కార్యకలాపాలు సాగించాడు. ఏకంగా పెళ్ళిచేసుకుంటానని నమ్మించాడు. యువతికి మరో మైనర్‌బాలికకు మాయమాటలు చెప్పి నమ్మించి తీసుకురమ్మన్నాడు. ఇద్దరూ కలసి యువకుడు వద్దకు వెళ్ళడంతో అతనితోబాటు మరో ముగ్గురు యువకులు దళిత యువతిని తీసుకుని బయటకు వెళ్ళారు. అక్కడ యువతికి మత్తుకలిపిన జ్యూస్‌తాగించి ఆపై అత్యాచారంచేశారు. మరుసటిరోజు తిరుపతి ఆర్టీసిబస్టాండ్‌లో వదలిపెట్టి పరారయ్యారు. అప్పటికే యువతి కనిపించడం లేదని బాదిత తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బస్టాండులో అపస్మారకస్థితిలో ఉన్న యువతిని మహిళ ఆటోడ్రైవర్ చేరదీసి ఇంటికి చేరవేసింది. బుధవారం సాయంత్రం యువతి సోదరుడికి విషయం చెప్పడంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు విచారణలో యువతి విస్తుబోయే విషయాలు వెల్లడించడం, ,యువతి మొబైల్‌ఫోన్‌లో ఉన్న ఇన్‌స్టాగ్రామ్‌లోని ఫోటోలతో నిందితులను గుర్తించింది. దీంతో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. యువతిని ప్రసూతి ఆస్పత్రికి తరలించి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. వైద్యనివేదిక అందితే అత్యాచారంలో ఎంతమంది పాల్గొన్నారనేది తెలియదని, ఈ కేసును విచారణ చేస్తున్నట్లు పోలీసువర్గాలు మీడియాకు తెలిపాయి. అనుమానంతో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నామన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## తిరుపతిజూలో బెంగాల్‌పులి మృతి

**తిరుపతి,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జూలో ఉన్న 20ఏళ్ళ వయస్సున్న బెంగాల్‌పులి అనారోగ్యంతో మృతి చెందింది. జూలో ఎండవేడి అధికంగా ఉండటం, కొండదిగువన జూ వుండటంతో మరింతగా జంతువులకు సమస్యలు ఎదురవుతున్నాయి. జూలో చల్లదనం కోసం వట్టివేర్లు, కూలర్లుఏర్పాటుచేసినా వేడికి అనారోగ్యానికి గురైంది. బెంగాల్ పులిని 2003లో ఆత్మకూర్ డివిజన్ నుండి తిరుపతికి జూకు తీసుకువచ్చారు. మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందడంతో బుధవారం మధ్యాహ్నం ఎస్వీపశువైద్యశాలలో పోస్టుమార్టమ్ నిర్వహించారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

E-PROCUREMENT SHORT TENDER NOTICE

| S.No | NIT No | Name of the Work |
|---|---|---|
| 1 | NIT No. 18/PROC/MAU61-OPOM0COMM/16/2025-JDC, Dt. 23.04.2025 | APCRDA-"Request for Proposal (RfP) for Appointment of Agency for Branding, Communications, and Digital Outreach Strategy for Amaravati" |
| The bid can be downloaded on AP e-procurement portal from **24.04.2025 to 01.05.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **01.05.2025 up to 15.00 Hrs**, Technical bid opening **01.05.2025 @ 16.00 Hrs** | | |
| **E-PROCUREMENT TENDER NOTICE** | | |
| 2 | NIT No. MAU61-ADMN0SD(VI)/19/2025-HB, Dt. 23.04.2025. | Supply and fixing of split air conditioners of four numbers in APCRDA thullur unit office"- **Estimate Amount: Rs. 3.60 Lakhs.** |
| The bid can be downloaded on AP e-procurement portal from **24.04.2025 to 08.05.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **08.05.2025 up to 15.00 Hrs**, Technical bid opening **08.05.2025 @16.00 Hrs**. | | |
| 3 | NIT No. MAU61-ADMN0SD(VI)/16/2025-HB, Dt. 23.04.2025. | "Construction of Horticulture Nursery cum training centre (HNTC) at UD Palem in CRDA Region"- **Estimate Amount: Rs. 96.00 Lakhs.** |
| The bid can be downloaded on AP e-procurement portal from **24.04.2025 to 09.05.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **09.05.2025 up to 15.00 Hrs**, Technical bid opening **09.05.2025 @16.00 Hrs.** | | |

For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

Sd/- Commissioner, APCRDA, Vijayawada.

# పొగాకు రైతు సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్తా : కాకర్ల



**కలిగిరి (నెల్లూరు), ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** పొగాకు పండించినా రైతుకు గిట్టుబాటు ధర రాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధృష్టికి తీసుకెళ్లి రైతులకుమంచి జరిగేవిదంగా కృషి చేస్తానని ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. బుధవారం కలిగిరి పొగాకు వేలం కేంద్రాన్ని రైతుల కోరిక మేరకు కాకర్ల సురేష్ సందర్శించారు. ఈసందర్బంగా కలిగిరి పొగాకు బోర్డులో రైతులు కొనుగోలుకు తెచ్చిన పొగాకు బేళ్లను పరిశీలించారు. అనంతరం కొనుగోలు దారుల ఆక్షన్‌లో రైతులతో కలసి పాల్గొన్నారు. పొగాకు ధరలు హెచ్చు తగ్గులు, పొగాకు నాణ్యతను బట్టి రకాలుగురించి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా రైతుసంఘనాయకులు శ్రీకాంత్ పొగాకు పంట వేసిన దగ్గరనుండి పెట్టుబడి, అమ్మితే రాబడి వరకు యంఎల్ఏ దృష్టికి తీసుకువచ్చారు. తదనంతరం రైతులుకూడా ఈ సంవత్సరం అన్ని పెట్టుబడులు అధికమైనాయని కానీ ధర విషయానికి వస్తే గత సంవత్సరంకన్నా క్వింటాకు రు. 10వేలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఇలాఐతే రైతు బారీగా నష్టపోతారని ప్రభుత్వమైనా తమను ఆదుకోవాలని యంఎల్ఏ దృష్టికి తెచ్చారు. అనంతరం ఇదేవిషయం పొగాకు బోర్డుఆకషన్ అధికారితో సమావేశమై రైతులు పడుతున్న ఇబ్బందులు ధర విషయంలో జరుగుతున్న అన్యాయంపై వేలం నిర్వాహణాధికారితోయంఎల్ఏ చర్చించారు. ధరలవిషయంలో పొగాకు కొనుగోలు చేసే కంపెనీ ప్రతినిదులతో మాట్లాడి రైతులకు నష్టం వాటెల్లకుండా చూడాలన్నారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూఈ ప్రాతంలో రైతులు వర్జీనియా పొగాకు అధికంగా పండించడం జరుగుతుందన్నారు. పొగాకు పండించేందుకు ఎకరాకు రైతుకు ఈసంవత్సం లక్షాయాబైవేలనుండి లక్షా60వేలవరకు పెట్టుబడిఅవుతుందన్నారు. కానీ ఇక్కడ పొగాకు ధరలు చూస్తే గత సంవత్సరం పొగాకు ధర మేలురకం కింటాకురు.38వేలు పలికితే అదేపొగారు ఈసంవత్సరం క్వింటారు. 28వేలు పలుకుతుందన్నారు. ఇక రెండవరకంపొగాకు ధర గతసంవత్సరం కన్నా 10వేలరూపాయల తక్కువ ధరకు కొంటున్నారన్నారన్నారు. ఇది బోర్డు, బయ్యర్లు కలిసి రైతులను ఇబ్బందులు పెడుతున్నట్లు రైతులద్వారా తెలుస్తుందన్నారు. కలిగిరి పొగాకు బోర్డు పరిదిలో సుమారు 1500మందిపైగా రైతులు పొగాకు పండిస్తున్నారన్నారు. ఈపొగాకు పంటకాలంలో అధికపెట్టుబడులు పెట్టి అమ్మకాలకు పంటను తీసుకువస్తే కంపెనీలు ఈవిదంగా కొనుగోలు చేయడం అన్యాయమన్నారు. ఇదేవిషయం మే1న చంద్రబాబు పర్యటన ఆత్మకూరులో ఉందని ఆత్మకూరు నియోజకవర్గంపరిదిలోని డిసి పల్లెలోకూడా పొగాకు బోర్డులో అమ్మకాలు తెలుసుకొని ఆత్మకూరు శాసన సభ్యులుతో కలసి బాబుదృష్టికి తీసుకెళ్తామన్నారు. అదేవిదంగా కేంద్ర వ్యవసాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వ్యవసాయమంత్రి అచ్చయ్యనాయుడు దృష్టికి తీసుకెళ్లి పొగాకు రైతులకు న్యాయం జరిగేవిదంగా కృషిచేస్తామని రైతులకు కాకర్ల సురేష్ మాటి ఇచ్చారు. ఈయన వెంట రైతుసంఘనాయకులు శ్రీకాంత్, టిడిపి రాష్ట్ర రైతుసంఘకార్యనిర్వాహక కార్యదర్శి బొల్లినేని వెంకట రామారావు, రావులకొల్లు సర్పంచి వ్రాసాలవెంగవ నాయఋడు, వుల్నేని శ్రీనివాసులనాయుడు, గన్నమనేని శ్రీనివాసులు, చితంరెడ్డి సుబ్బారెడ్డి, సిహెచ్‌సుబ్బారెడ్డి, బుజ్జియ్య తదితరులు పాల్గొన్నారు.

# కుమార్తె ప్రేమ వివాహం చేసుకుందని హత్య చేసిన తండ్రి

## - తండ్రి, కుమారుడిని అరెస్టు చేసిన టుటౌన్ పోలీసులు - వీడిన యాస్మిన్ హత్య మిస్టరీ



తండ్రి, సోదరుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్న పోలీసులు

**చిత్తూరుటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** చిత్తూరు బాలాజీకాలనీలో మృతి చెందిన యాస్మిన్‌ను కన్న తండ్రి, ఆమె సోదరులు కలిసి పరువు హత్య చేశారని పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు పోలీసుల దర్యాప్తులో తేలడంతో బుధవారం యాస్మిన్‌ను హత్య చేసిన ఆమె తండ్రి షౌకత్‌ఆలీ(56), షౌకత్ ఆలీ భార్య అక్క కుమారుడు మహ్మద్‌భాష అలియాస్ అబ్దుల్(29)ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరో నిందితుడు అబుల్ కలాం పరారీలో వున్నాడు. బాలాజీకాలనీలో ఈ నెల 13వ తేదీన తన కుమార్తె ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఆమె తండ్రి షౌకత్‌ఆలీ టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలిసి అక్కడికి వెళ్ళిన పోలీసులకు నిజంగా ఆమె ఉరి వేసుకుని మృతి చెందినట్లుగా వుండటంతో పోలీసులు అనుమానస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చిత్తూరు బాలాజీ కాలనీలో ఎస్. ముంతాజ్, షౌకత్‌ఆలీ దంపతులు నివాసం వుంటున్నారు. వీరికి ముగ్గురు కుమార్తెలు. వీరిలో ఇద్దరు కుమార్తెలకు వివాహం అయ్యింది. యాస్మిన్ చిన్న కుమార్తె. ఈమె ఎస్వీసెట్ కళాశాలలో ఎంబిఎ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలు చేసుకుంటూ ఇంట్లో వుండేది. ఈ క్రమంలో యాస్మిన్ తల్లిదండ్రులు చిన్న కుమార్తెకు వివాహం చేయాలని చిత్తూరు రామ్‌నగర్ కాలనీలో నివాసం వుంటున్న షరీఫ్ అనే వ్యక్తిని ఎంచుకుని పెళ్ళి ముహూర్తం నిర్ణయించారు. ఈ మేరకు ఫిబ్రవరి 9వ తేదీ వివాహం జరగాల్సి వుంది. అయితే యాస్మిన్ తాను చదివే కళాశాలలో పరిచయం అయిన పూతలపట్టు మండలం పోటుకనుమ గ్రామంకు చెందిన సాయితేజ్‌ను ప్రేమించడంతో ఇంట్లో ఎవ్వరికి తెలియకుండా ఫిబ్రవరి 6వ తేదీ పారిపోయింది. ఈ మేరకు వెళ్ళిన యాస్మిన్ సాయితేజను కలిసి పెళ్ళి చేసుకుంది. తన కుమార్తె ప్రేమ పెళ్ళి నచ్చని యాస్మిన్ తండ్రి షౌకత్‌ఆలీ కుమార్తెను చంపాలని పక్కాగా ప్లాన్ చేశాడు. తన భార్యకు సోదరి కుమారులైన మహ్మద్ భాషా అలియాస్ లాలు, అబ్దుల్‌తో కలిసి యాస్మిన్‌తో మాట్లాడాలి అని చెప్పి ఈ నెల 13వ తేదీన చిత్తూరుకు రప్పించారు. చిత్తూరు పిసిఆర్ జూనియర్ కళాశాల వద్ద అద్దెకు తీసుకున్న స్కార్పియో వాహనంలో యాస్మిన్‌ను ఎక్కించుకుని ఇంటికి వెళ్తున్నామని చెప్పి అక్కడికి వెళ్ళకుండా మాపాక్షి క్రాస్ వద్ద బాలాజీ హ్యాచరీస్ సమీపంలో వున్న బీడు పొలాల్లో వాహనంను నిలుపుదల చేసి ఆమెకు ముందుగానే తాము తెచ్చుకున్న నూలు తాడును ఆమె గొంతుకు బిగించి హత్య చేశారు. అనంతరం యాస్మిన్ మృతదేహంను తండ్రి షౌకత్‌ఆలీ తీసుకువచ్చి తన ఇంటి ముందర వరండాలో పడుకోబెట్టి అక్కడ నుండి షౌకత్ ఆలీ, మిగిలిన ఇద్దరు పరారీ అయ్యారు. ఈ మేరకు యాస్మిన్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో పోలీసులు నిందితులైన షౌకత్ ఆలీ, మహ్మద్ భాష అలియాస్ లాలులను అర్బన్ తహసిల్దారు ఎదుట ఎక్స్‌ట్రా జుడీషియల్ కన్ఫెక్షన్ కింద చిత్తూరు టుటౌన్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బుధవారం రిమాండ్‌కు తరించారు.

# రూ.కోటి విరాళమిస్తే.. దాతలకు ఏడాదిలో మూడురోజులు సుప్రభాతసేవ, విఐపి బ్రేక్ దర్శనాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి కోటి రూపాయలు విరాళాలిచ్చే దాతలకు తిరుమల తిరుపతి దేవస్థానం పలు ప్రయోజనాలు చేకూరుస్తోంది. భారీ మొత్తంలో భూరీగా విరాళాలిచ్చిన దాతలకు జీవితకాలంలో దాతతోబాటు మరో నలుగురికి ప్రతి ఏడాదిలో మూడురోజులు సుప్రభాతసేవ దర్శనాలు, 3మూడురోజులు విఐపి బ్రేక్ దర్శనాలు, నాలుగురోజులపాటు సుపథం ప్రవేశ దర్శనం ద్వారా ఆ దేవదేవుని దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించారు. ఈ ప్రయోజనాలతో బాటు ఒకసారి 10 పెద్ద లడ్డూలు, 20 చిన్నలడ్డూలు, ఒక దుప్పట, రవికె, 10 మహాప్రసాదం ప్యాకెట్లు బహుకరిస్తారు. ఏడాదిలో ఒకసారి దాతలైన భక్తులకు వేద ఆశీర్వచనం వంటి సౌకర్యం పొందవచ్చు. తిరుమలలో 3వేల రూపాయలు అద్దెతో కూడిన వసతి గదుల సదుపాయం మూడురోజులు కల్పిస్తారు. జీవిత కాలంలో దాతకు ఒకసారి ఐదు గ్రాముల బంగారు డాలర్, 50గ్రాముల వెండిడాలర్‌ను తగిన ఆధారాల్నికార్యాలయంలో చూపి పొందవచ్చు. మదినిండా దేవదేవుని దర్శనం: ఒక్కసారి గోవింద..గోవిందా... నామంతో మనస్పూర్తిగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని మదిలో తలచుకుని మొక్కుకుంటే తమ కష్టాలు తీరిపోతాయని హిందూ భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆనందనిలయంలో కొలువైనా వేంకటేశ్వరస్వామిని ఎన్నిసార్లు దర్శనం చేసుకున్నా మళ్ళీ మళ్ళీ ఆ దివ్యమంగళరూపాన్ని చూడాలనే తాపత్రయం భక్తులకు కలుగుతుంది. సామాన్యభక్తులు ఆ దేవుని క్షణకాల దర్శనం కోసం పరితపిస్తుంటే ధనవంతులైన ,కోటీశ్వరులైన భక్తులకు, దాతలకు తిరుమల తిరుపతి దేవస్థానం బహుళప్రయోజనాలు చేకూరుస్తోంది. గతంలో కోటి రూపాయలు, 1.50కోట్ల రూపాయలు దాతలు విరాళమిస్తే వారికి ఏడాదిలో ఆరుమందికి ఉదయాస్తమాన సేవదర్శనం టిక్కెట్ (తెల్లవారూ జామున సుప్రభాతం నుండి సాయంత్రం సహస్రదీపాలంకారసేవ వరకు) ఆలయం లోపల కులశేఖరపడివద్ద నుండి వేంకటేశ్వరస్వామి కొలువైన ముందుకు వెళ్ళి తనివితీరా దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించింది. అంతేగాక ఆ భక్తులకు సుప్రబాతం, తోమాల, అర్చన సేవలు కొందరు గృహస్థభక్తులు, విఐపి బ్రేక్‌కు మరికొందరు గృహస్థభక్తులను దాత తీసుకెళ్ళే ప్రయోజనం ఉండేది. ఆ విరాళాల్లో కొంత మార్పుచేసి కోటి రూపాయలు విరాళమిస్తే ఆ దాతలకు ఏడాదిలో మరిన్ని ప్రయోజనాలు, దేవుని దర్శనం, వసతి, ప్రసాదాలు అందించే దిశగా కార్యాచరణ రూపొందించి అమలుచేస్తారు. తిరుమలలో ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజుల్లో మినహాయించి మిగిలిన రోజుల్లో కోటి విరాళమిచ్చిన భక్తులు తమకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలను సద్వినియోగం చేసుకునే వెసలు బాటు కల్పించారు. -రూ. కోటి విరాళాలివ్వాల్సిన పథకాలు: దాతలు కోటిరూపాయలు విరాళాలివ్వాల్సిన టిటిడి ట్రస్ట్‌లలో కాటేజీ డొనేషన్ స్కీం, ఎస్వీప్రాణదానట్రస్ట్, ఎస్వీ విద్యాదనట్రస్ట్, బర్డ్ ట్రస్ట్, ఎస్వీ అన్నదానట్రస్ట్, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్, ఎస్వీ సర్వశ్రేయాస్‌ట్రస్ట్, ఎస్వీ వేదపరిరక్షణ ట్రస్ట్, శ్రీవాణి ట్రస్ట్, ఎస్వీబిసిట్రస్ట్, బాలాజీఆరోగ్యవరప్రసాదిని స్కీమ్‌లకుదాతలు విరాళాలు చెల్లించి సౌకర్యాలను పొందవచ్చని టిటిడి తెలిపింది. దాతలు టిటిడి వెబ్‌సైట్ "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టిటిదేవస్థానమ్స్. ఎపి .జివొవి, ఇన్"లో ఆన్‌లైన్ ద్వారా విరాళాలు చెల్లించవచ్చు. ఆఫ్‌లైన్‌లో దాతలు విరాళాలను ఇఒ టిటిడి పేరున డిడి, చెక్‌లను తిరుమలలోని దాతల విభాగంలో (డోనార్‌సెల్)అంద జేయవచ్చు.

## యుపిఎస్సీ విజేతలకు పవన్‌కళ్యాణ్ అభినందనలు

**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** యూపీఎస్‌సీ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు పలువురు విజేతలుగా నిలవడం సంతోషదాయకమని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. 11వ ర్యాంకుతో ఇ.సాయిశివాని, 15వ ర్యాంకుతో బి.వెంకటేశ్ తొలి 20 మందిలో నిలవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. పిఠాపురం పట్టణానికి చెందిన చక్కా స్నేహిత్ 94వ ర్యాంకు సాధించడం ముదావహమన్నారు. విజేతలందరికీ ఒక ప్రకటనలో ఆయన అభినందనలు తెలిపారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ప్రజలే దేవుళ్లు అనే సూత్రాన్ని పాటించాలన్న ప్రధాని మోడీ మాటలను గుర్తుంచుకోవాలని విజేతలకు పవన్‌కళ్యాణ్ సూచించారు.

## అమరావతిలో హరిత ప్రాజెక్టుల అభివృద్ధికి ఆరావళి బయోడైవర్సిటీ సహకారం

**విజయవాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాజధానిలో హరిత ప్రాజెక్టుల అభివృద్ధికి ఆరావళి బయో డైవర్శిటీ ఆమోదం తెలిపింది. బుధవారం అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడిసి) సిఎండి డి లక్ష్మి పార్ధసారధి ఢిల్లీలోని యమునా బయో డైవర్శిటీ పార్కు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరావళి బయో డైవర్శిటీ పార్కులను స్థాపించిన ఇన్‌చార్జ్ ప్రొఫెసర్ సిఆర్ బాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు అభివృద్ధి చేసిన ఉద్యానవనాలను పరిశీలించారు.

బయోడైవర్శిటీ పార్కుల అభివృద్దిలో బాబు వారి బృందం చేపట్టిన విధానాలను ఏడిసి ప్రతినిథులకు వివరించారు.

ఈ సందర్భంగా సిఎండి లక్ష్మి పార్ధసారధి తీపి నారింజ మొక్కను నాటారు. ఈ పర్యటనలో ఏడిపి హార్టికల్చర్ విభాగాధిపతి విఎస్ ధర్మజ వున్నారు.

# పదోతరగతిలో గురుకుల విద్యార్థుల ప్రతిభ:మంత్రి సవిత



**విజయవాడ,ఏప్రిల్23.ప్రభాతవార్తప్రతినిధి:** టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఎంజేపీ బీసీ స్కూళ్ల ఫలితాలు సాధించాయన్నారు. 29 స్కూళ్లో వంద శాతం పలితాలు రావడంపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. బిసి హాస్టల్స్, ఎంజేపీ బీసీ స్కూళ్ల విద్యార్దులు సాధించిన ఫలితాలపై బుధవారం ఆమె ఒక ప్రకటన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థుల విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోందని, సీఎం చంద్రబాబు ఆశయాలు నెరవేర్చేలా టెన్త్ లో ఫలితాలు రాబట్టినందుకు ఆమె విద్యార్థులను అభినందించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేసిన ఎంజేపీ బీసీ ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి కూడా మంత్రి సవిత అభినందనలు తెలిపారు. అధికారంలోకి రాగానే డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీల బకాయిల చెల్లించామన్నారు. హాస్టళ్ల మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనకు నిధుల మంజూరు చేశామన్నారు. ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లతో పాటు విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. హాస్టళ్లకు నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల్లోనూ పట్టు సాధించేలా ఉపాధ్యాయులతో నిరంతర పర్యవేక్షణతో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించామన్నారు. ఈ విజయం ముమ్మాటికీ సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. పదో తరగతి పరీక్షల్లోనూ మహాత్మా జ్యోతిరావు పూలే(ఎంజేపీ) బీసీ గురుకుల విద్యార్థులు టాప్ లేపారు. బుధవారం విడుదలైన టెన్త్ పరీక్షల్లో ఎంజేపీ బీసీ స్కూల్ విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణతీ సాధించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల్లోనూ ఎంజేపీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించిన విషయం విధితమే. ఎంజేపీ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రస్థాయి ఉత్తీర్ణత కంటే అధికంగా ఎంజేపీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విడుదల చేశారు. రాష్ట్ర స్థాయి ఫలితాల్లో 81.14 శాతం మేర ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ కు చెందిన ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 95 శాతం మంది పాసయ్యారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కు చెందిన 11,819 పాఠశాలలకు చెందిన 6,14,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులకు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. వారిలో 95 శాతం మంది పదో తరగతి పరీక్షల్లో పాసైయ్యారు. 29 ఎంజేపీ స్కూళ్లలో వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం. అదే సమయంలో ఎంజేపీ స్కూళ్లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదుకాకపోవడం మరో విశేషం. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు పరిశీలిస్తే... ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లతో సమానంగా ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి.

# సమాజాన్ని జాగృతపరిచే సాహిత్యం రావాలి - సాహితీవేత్తలు

## - ప్రభుత్వ ఉగాది కళారత్న, పురస్కార గ్రహీతలకు 'ఎక్స్' ఆధ్వర్యంలో ఘన సత్కారం



నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీని సన్మానిస్తున్న "ఎక్స్‌రే" సంస్థ ప్రతినిధులు

**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** సమకాలీన సమస్యలను ప్రతిబింబిస్తూ సమాజాన్ని జాగృత పరిచే సాహిత్యం రావాలని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె లక్ష్మయ్య ఆకాంక్షించారు. మాట్లాడుతూ నేటి తరానికి పఠనాశక్తి తగ్గి ఎలక్ట్రానిక్ పరికరాలపై ఆధార పడటం భాధాకరం అన్నారు. మంగళవారం సాయంత్రంఎక్స్ రే.. సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆద్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా కళారత్న, ఉగాది విశిష్ట పురస్కారాలు అందుకున్న పలువురు ప్రముఖులకు అభినందన సభ నిర్వహించారు. ఈ ససభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె లక్ష్మయ్య ప్రసంగం కొనసాగిస్తూ సమాజానికి ఉపయుక్తమైన సేవలు అందిస్తున్న కవులు, కళాకారులను గౌరవించడం మన విద్యుక్తధర్మం అన్నారు.. సంస్థ అధ్యక్షులు కొల్లూరి ప్రసంగిస్తూ ప్రతిభ కలవారిని ప్రోత్సహిస్తే వారు మరింత ఉన్నత ప్రమాణాలతో ముందడుగు వేస్తారు అన్నారు. అవార్డు గ్రహీతలంతా తమ ఎక్స్ రే సభ్యులు కావడం సంతోషంగా ఉందన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాహిత్యం, కళలకు మంచి ప్రోత్సాహాన్ని అందించడం అభినందనీయమని అన్నారు. వాకర్స్, లయన్స్ నాయకులు రావి కృష్ణారావు మాట్లాడుతూ కవులు మార్గనిర్దేశకులుగా ఉండాలి అన్నారు. సంస్థ కార్యదర్శి బోడి ఆంజనేయ రాజు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన వీరు భవిష్యత్ లో మరెన్నో అవార్డు పొందుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. సభలో శ్రీ విశ్వావసు ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి కళారత్న పురస్కారం అందుకున్న అంతర్జాతీయ జానపద గాయకులు దామోదర గణపతి, ఉగాది విశిష్ట పురస్కారం అందుకున్న నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ(కలిమికొండ సాంబశివరావు) ,ప్రముఖ కవులు సరికొండ నరసింహ రాజు, బండ్ల మాధవరావు, చలపాక ప్రకాష్, సింహాద్రి వాణి., చిత్రకారులు అరసవల్లి గిరిధర్, శ్రీ దేవి దూపాటిలఅభినందనలను సభలో వక్తలు అభినందించారు. అనంతరం వారందరిని నిర్వహకులుసత్కారించారు. సంస్థ. కోశాధికారి చామర్తి వెంకట సుబ్బయ్య వందన సమర్పణ చేసారు. సంస్థ ఉపాధ్యక్షులు కందికొండ రవి కిరణ్ పర్యవేక్షించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అందరికి ఘంటా ఇందిర స్మృత్యర్థం ప్రముఖ రచయిత విజయ కుమార్ చల్లటి మజ్జిగ అందించారు.

## జమ్ముకశ్మీర్‌లో ఉగ్రమూకల దుశ్చర్య అమానవీయం: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** . ఈ ఘటనలో రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంపై సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనను తీవ్రంగా ఖండించారుకాశ్మీరులో ఉగ్రదాడిలో మరణించిన చంద్రమోళి, మధుసూదన్‌ల చిత్రపటాలకు మంత్రి దుర్గేష్‌నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి మంత్రి తెలిపారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని రాష్ట్ర పర్యాటక, .ఉగ్రమూకలు విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విశాఖకు చెందిన జె.ఎస్. చంద్రమోళి, కావలికి చెందిన మధుసూదన్ కుటుంబాలకు మంత్రి దుర్గేష్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఇది హృదయ విదారకమైన, హేయమైన, అమానుషమైన చర్యగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# మద్యం అమ్మకాలకు వ్యక్తిగత గరిష్ట పరిధి ఉండేలా చేయాలంటూ హైకోర్టులో పిల్

**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం అమ్మకాలకు వ్యక్తిగత గరిష్ట పరిధి ఉండేలా చేయాలంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఒక నెలలో గరిష్టంగా విక్రయించే మద్యం బాటిళ్ల అమ్మకాలకు పరిమితిని విధించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని, మద్యం విక్రయాలన్నింటినీ ఆధార్‌తో అనుసంధానం చేసేలా ఉత్తర్వులివ్వాలని పిల్‌లో కోరారు. ఈ మేరకు విశాఖపట్నంకు చెందిన వైద్యులు డాక్టర్ షిరిన్ రహ్మాన్ పిల్ వేశారు. మద్యాన్ని 21 ఏళ్ల లోపు వారు కొనుగోలు చేయకుండా నియంత్రించాలన్నారు. సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వశాఖ మార్గదర్శకాల మేర జిల్లా, రాష్ట్ర స్థాయి నషా ముక్తి కమిటీలను ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇందులో ఎక్సైజ్‌శాఖ కార్యదర్శి, కమిషన్, వైద్యారోగ్యశాఖ కార్యదర్శిని ప్రతివాదులుగా చేశారు. రిటైర్డు అటవీశాఖ అధికారి మూర్తి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించొద్దు హైకోర్టు ఆదేశం సీనియర్ ఐఎఎస్ ఆర్‌పి సిసోడియా ఓఎస్‌డిగా పనిచేసిన రిటైర్డు అటవీశాఖ అధికారి ఎంవివిఎస్ఎన్ మూర్తి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించరాదని, ఈ విషయంలో జోక్యం చేసుకోరాదని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఇంటెలిజెన్స్ అధికారులకిచ్చిన వాంగ్మూలాన్ని ఉపసంహరించు కోవాలని మూర్తిని ఒత్తిడి చేయొద్దని చెప్పింది. ఈ మేరకు విజయవాడ డిప్యూటీ పోలీస్ కమిషనర్, మాచవరం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒలను ఆదేశిస్తూ జస్టిస్ హరినాథ్ ఆదేశాలిచ్చారు. సిసోడియా సూచనల మేరకు ఆయన మనుషులు తనను కిడ్నాప్ చేశారని, దీనిపై విజయవాడ డిప్యూటీ పోలీస్ కమిషనర్, మాచవరం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒలకు తానిచ్చిన వాంగ్మూలాన్ని వాపస్ తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారంటూ మూర్తి పిటిషన్ వేశారు. గత ఫిబ్రవరి 27న సిసోడియా మనుషులు తనను కిడ్నాప్ చేశారన్నారు. దీనిపై హైకోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

## విఆర్‌ఓల సమస్యలు పరిష్కరిస్తాం: గ్రామవార్డు సచివాలయ శాఖ డైరెక్టర్ శివప్రసాద్

**విజయవాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** విఆర్‌ఒల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తామని రాష్ట్ర గ్రామవార్డు సచివాలయ శాఖ డైరెక్టర్ శివప్రసాద్ హామీ ఇచ్చారు. ఆయనకు విజయవాడలోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు నేతృత్వంలో సంఘ నేతలంతా కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భూపతిరాజు మాట్లాడుతూ క్లస్టర్ విధానంలో రెండు సచివాలయాలకు ఒక విఆర్‌ఓ వుంటే ఇబ్బంది అవుతుందని, సచివాలయ రేషనైలేజేషన్ విషయంలో విఆర్‌ఓలను డిస్టర్బ్ చేయొద్దని, లైన్ డిపార్ట్‌మెంట్ రెవెన్యూలోనే గ్రేడ్1, 2, విఆర్‌ఓలకు డిడివోలుగా తహసీల్దార్లు వుండేలా నిర్ణయం తీసకోవాలని చేసిన వినతికి శివప్రసాద్ స్పందిస్తూ వారి సమ్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ, చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత, జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.పి. సిసోడియా

**విజయవాడ, ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐఏఎస్ అధికారి ఆర్.పి. సిసోడియా రాష్ట్ర సచివాలయంలో చేనేత, జౌళి శాఖ (పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విశాల దృష్టి, పరిపూర్ణ పరిపాలనా అనుభవంతో సిసోడియా నేతృత్వంలో శాఖ అభివృద్ధి దిశగా నడిచే అవకాశం ఉందని నేత కార్మికులు ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలు చేపట్టే ముందు సిసోడియా ఛాంబర్ లో సంప్రదాయ పూజాదికాలు నిర్వహించారు ఈ సందర్భంగా చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి శాఖకు సంబంధించిన ప్రాధాన్య విషయాలు, అమలులో ఉన్న పథకాలు, భవిష్యత్తు కార్యాచరణల పై సిసోడియాకు సమగ్ర వివరాలు అందించారు. చర్చల సందర్భంగా చేతివృత్తుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల ఆధునికీకరణ, జాతీయఅంతర్జాతీయ విపణుల్లో చేనేత వస్త్రాలకు ప్రాధాన్యం కల్పించడం వంటి కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి సీఈఓ వీఆర్ విజయరాఘవ నాయక్, చేనేత, జౌళి శాఖ అదనపు డైరెక్టర్లు మురళీకృష్ణ, శ్రీకాంత్ ప్రభాకర్, సంయుక్త డైరెక్టర్లు కన్న బాబు, రాజారావు, ఆప్కో జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, అకౌంట్స్ ఆఫీసర్ పార్వతి పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా నేతృత్వంలో చేనేత జౌళి శాఖ మరింత చురుకుగా ప్రభుత్వ లక్ష్యాలసాధనకు సన్నద్ధమైంది.

## మే 6న గంగమ్మజాతరకు చాటింపు

**తిరుపతి,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతి గ్రామదేవతగా కొలువై పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మ ఆలయ జాతర వారంరోజులుపాటు జరుగుతుంది. రాయలసీమజిల్లాల్లోనేగాక తెలుగురాష్ట్రాల్లో ఎక్కడా అమ్మవారి జాతరలు వారం రోజులు నిర్వహించరు. తిరుపతి తాతయ్యగుంటగంగమ్మ జాతర వేడుకలు వారంరోజులు పాటు భక్తితో అంగరంగ వైభవంగా జరిపించడం ఆనవాయితీ. రానున్న మేనెలలో 6వతేదీ మంగళవారం రాత్రి తిరుపతి రూరల్ అవిలాల నుండి సారెతో ఆలయ పూజారులు వచ్చి నగరంలో చాటింపు వేస్తారు. ఇక మరుసటిరోజు మేనెల 7వతేదీ బుధవారం నుండి 13వతేదీ మంగళవారం వరకు వివిధ రకాల అలంకరణల్లో గంగమ్మ దర్శనమిస్తుంది. తిరుపతి తిరుమల పరిసరాల్లోనే భక్తులేగాక తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి భక్తులు భారీగా వస్తారు. ఒక్కోరోజు ఒక్కోరక వేషధారణలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. మేనెల 7వతేదీ తొలివేషంగా బైరాగివేషం, 8వతేదీ బండవేషం, 9న తోటివేషం, 10న దొరవేషం, 11న మాతంగివేషం, 12న సున్నపుకుండలు 13వతేదీ మంగళవారం అమ్మవారి జాతర, అర్ధరాత్రి అమ్మవారి విశ్వరూపం చెంపనరకడంతో జాతర పరిసమాప్తమవుతుంది. ఈ జాతర వేడుకలకు టిటిడి, తుడ, నగరపాలకసంస్థ సహకారం అందిస్తారు.

# విదేశీ అతిథుల పర్యటనల్లోనే ఉగ్రదాడులు



**పహల్గాంవ్, ఏప్రిల్ 23:** భారత్‌లో విదేశీ అతిథులు, అగ్రనేతలు పర్యటిస్తున్న సమయంలోనే ఉగ్రదాడులు జరుగుతుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇది పాకిస్థాన్ కుట్రబుద్ధికి ఓ తార్కాణంలా కనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పటి పహల్గాం ఉగ్రదాడికి, 2000 సంవత్సరంలో జరిగిన అనంత్‌నాగ్ ఛత్తీసింగ్‌పోరా నరమేధానికి చాలా పోలికలు కనిపిస్తున్నాయి. జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడానికి పాక్ ఈ విధమైన నక్కజిత్తులు వేషాలు వేస్తోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉండడం, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటనలో ఉండడాన్ని అవకాశంగా తీసుకుని పాకిస్థాన్ పహల్గాం ఉగ్రదాడికి పాల్పడి ఉండవచ్చనే అనుమానాలు బలపడుతున్నాయి. 2000 సంవత్సరంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత్ పర్యటనకు వచ్చారు. సరిగ్గా అదే సమయంలో, అంటే 2000 మార్చి 20న అనంత్‌నాగ్ జిల్లాలో ఛత్తీసింగ్‌పొరలో ఉగ్రవాదులు ఆకస్మిక దాడులు చేసి 36 మందిని బలి తీసుకున్నారు. నాడు సిక్కులే ముష్కర మూకలకు లక్ష్యంగా మారారు. జమ్ముకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయాలనే ఉద్దేశంతోనే పాక్ కుట్ర చేసింది. ఆనాడు ఉగ్రవాదులు రెండు సైనిక వాహనాల్లో, భారీ స్థాయిలో తుపాకులు తీసుకుని ఛత్తీసింగ్‌పొర గ్రామంలోకి చొరబడ్డారు. భారత సైనికుల వేషంలో ఇంటింటికీ వెళ్లి, తనిఖీల నిమిత్తం పురుషులు బయటకు రావాలని బెదిరించారు. అలా వచ్చిన పురుషులను గురుద్వారా వద్దకు తీసుకెళ్లి చంపేశారు. భారత సైన్యమే అలా చేసిందని, అక్కడి వారిని నమ్మించేలా ఉగ్రవాదులు నినాదాలు చేశారు. చివరికి దర్యాప్తులో పాక్ ఉగ్రవాదులే ఈ దారుణానికి పాల్పడినట్లు గుర్తించారు. ఇప్పటి పహల్గాం ఉగ్రదాడికి, 2000లో జరిగిన ఛత్తీసింగ్‌పోరా నరమేధానికి చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్, తన కుటుంబంతో సహా భారత పర్యటనకు వచ్చారు. మరోవైపు భారత ప్రధాని నరేంద్ర మోడీ సౌదీ అరేబియా పర్యటనలో ఉన్నారు. దీనితో జమ్మూకశ్మీర్ అంశాన్ని మరోసారి ప్రపంచానికి తెలియజేయాలని పాక్ కుట్రపన్నినట్లు తెలుస్తోంది. అందుకే భారత సైనికుల్లా వేషాలువేసుకున్న ఉగ్రవాదులు, కశ్మీర్‌లోని పర్యటకులను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడ్డారు. మరీ ముఖ్యంగా పురుషులనే లక్ష్యంగా చేసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆసీమ్ మునీర్ ఇటీవలే ఓవర్సీస్ పాకిస్థాన్ కన్వెన్షన్‌లో మాట్లాడుతూ, భారత్‌కు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. మన లక్ష్యం స్పష్టంగా ఉంది. గతంలో కశ్మీర్ మన గొంతులోని రక్తనాళంలా ఉండేది. ఇక భవిష్యత్తులోనూ అలానే ఉంటుంది. కశ్మీర్‌ను మనం ఎప్పటికీ మరిచిపోలేం. మన కశ్మీరీ సోదరులు పోరాటం చేస్తున్నారు. వారిని మనం ఒంటరిగా వదిలేయం. మీరు మీ పిల్లలకు పాకిస్థాన్ కథను కచ్చితంగా చెప్పండి. మన జీవితంలోని ప్రతి అంశం హిందువుల కంటే చాలా భిన్నమని మన పూర్వీకులు భావించారు. ఆ విషయాన్నే పిల్లలకు చెప్పండి. అప్పుడే మన పూర్వీకుల ఆలోచనలను పిల్లలు గుర్తుంచుకుంటారు. ఈ రెండు మతాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షలు పూర్తిగా భిన్నమైనవి. అదే ఈ రెండు దేశాల సిద్ధాంతానికి పునాది. ఆసీమ్ మునీర్, పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఈ రెచ్చగొట్టే ప్రసంగం చేసిన తర్వాతే పహల్గాం దాడి జరిగింది. మరోవైపు ఇదే సమయంలో పాక్ వాయుసేనకు చెందిన రవాణా, నిఘా విమానాలను కరాచీనుంచి లాహోర్, రావల్పిండి బేస్‌లకు తరలించారు. ఇదంతా భారత్‌ను ఢీకొట్టాలని పాక్ చేస్తున్న ప్రయత్నమేనన్న అనుమానాలను బలపరుస్తోంది.




## కాశ్మీరీలు సిగ్గుపడుతున్నారు -మెహబూబా ముఫ్తీ

**శ్రీనగర్, ఏప్రిల్ 23:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 27 మంది పర్యాటకులు మరణించడంపై పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ స్పందించారు. ఈ సంఘటనతో తమతోపాటు కశ్మీరీలు సిగ్గుపడుతున్నారని తెలిపారు. గత కొన్నేళ్లుగా కశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన దాడుల్లో ఇది ఒకటని అన్నారు. బుధవారం శ్రీనగర్‌లో పిడిపి కార్యకర్తలతో కలిసి మెహబూబా ముఫ్తీ నిరసన ర్యాలీ నిర్వహించారు. 'ఇది మనందరిపై దాడి, అమాయకులను చంపడం భయానక చర్య, అమాయకుల హత్యలను ఆపండి' అని రాసి ఉన్న ప్లకార్డులను కార్యకర్తలు ప్రదర్శించారు. కాగా, నిరసన ర్యాలీతర్వాత మెహబూబా ముఫ్తీ మీడియాతో మాట్లాడారు. ఉగ్రదాడి అమాయక పర్యాటకులపైనే కాదని, కశ్మీరియత్‌పై కూడా జరిగిందని తెలిపారు. 'ఇది మాపై జరిగిన దాడి. మేం దీనిని ఖండిస్తున్నాం. దీనిని సహించబోం. హోంమంత్రి ఇక్కడఉన్నారు. దాడిలో ప్రమేయం ఉన్న ఉగ్రవాదులను గుర్తించాలి. అప్పుడు వీలైనంత త్వరగా శిక్షించవచ్చు' అని అన్నారు. మరోవైపు సరదాగా గడిపేందుకు కశ్మీర్‌కు వచ్చే అమాయక పర్యాటకులపై ఉగ్రదాడి చేయడం అత్యంత పిరికి పని అని మెహబూబా ముఫ్తీ విమర్శించారు.

'మేం సిగ్గుపడుతున్నాం. కశ్మీరీలు సిగ్గుపడుతున్నారని దేశ ప్రజలకు నేను చెప్పాలనుకుంటున్నా. ఈ బాధాకరమైన సమయంలో మేం మీకు అండగా ఉంటాం. నేరస్తులను ప్రభుత్వం పట్టుకుని శిక్ష విధించాలని మేం కోరుతున్నాం' అని అన్నారు.

కాగా, ఉగ్రదాడి భద్రతా లోపమా అన్న ప్రశ్నకు, రాజకీయాలు ఆడటానికి ఇది సమయం కాదని మెహబూబా ముఫ్తీ తెలిపారు. 'మా హృదయాలు బాధలో ఉన్నాయి. ప్రజల హృదయాలు పగిలిపోయాయి. జమ్ముకశ్మీర్, దేశం మొత్తం శోకసంద్రంలో ఉన్నది. ప్రియమైన వారిని కోల్పోయిన వారి బాధను మేం పంచుకుంటున్నాం. దేశ ప్రజలకు నేను క్షమాపణలు చెప్పాలనుకుంటున్నా' అని అన్నారు.



## సిఎం, డిప్యూటీలను చంపేస్తామంటూ బెదరింపులు!

**బెంగళూరు, ఏప్రిల్ 23:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను, ఉప ముఖ్యమంత్రిడీకే శివ కుమార్‌ను హతమారుస్తామని బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. సీఎం, డిప్యూటీ సీఎంలను దారుణంగా హత్య చేస్తామని ఓ దుండగుడు ఈ మెయిల్‌లో బెదిరింపు సందేశం పంపాడు. కర్ణాటక విధానసౌధ పోలీసులు ఈ విషయాన్ని వెల్లడించారు. రాంపురకు చెందిన ప్రభాకర్ అనే వ్యక్తికి తాను కోటి రూపాయలు అప్పుగా ఇచ్చానని, దానిని ఇంకా తిరిగి చెల్లించనందున అతడిని కూడా హత్య చేస్తానని మెయిల్‌లో ఆగంతకుడు పేర్కొన్నాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. సింధార్ రాజపుత్ అనే వ్యక్తి పేరిట మెయిల్ వచ్చినట్లు గుర్తించామని, తదుపరి విచారణ కొనసాగుతోందని అన్నారు.

త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు. బెదిరింపు మెయిల్ నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నివాసాల దగ్గర భద్రతను కట్టుదిట్టం చేశామని చెప్పారు.

## మృతులకు హోంమంత్రి అమిత్‌షా నివాళి

### మృతులకు జమ్ముకాశ్మీర్ ప్రభుత్వం రూ.10 లక్షలు చొప్పున పరిహారం

### శ్రీనగర్‌నుంచి ఢిల్లీ, ముంబయిలకు ప్రత్యేక విమానసర్వీసులు



**శ్రీనగర్, ఏప్రిల్ 23:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రమంత్రులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అధికారులను భద్రతను కట్టుదిట్టం చేశారు. ఓవైపు ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు ముమ్మరంగా గాలింపు చర్యలు సాగుతున్నాయి. మరోవైపు కేంద్రమంత్రులు తదుపరి చర్యలకు ఉపక్రమిస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తాజాగా కీలక ప్రకటన చేశారు. పర్యాటకుల భద్రత మేరకు వారి కోసం శ్రీనగర్ నుంచి ప్రత్యేక విమాన సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాలుగు ప్రత్యేకవిమానాలు శ్రీనగర్ నుంచి ముంబయి, ఢిల్లీకి చేరుకుంటాయని చెప్పారు. ఆ విషయంపై మంగళవారం హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడానని తెలిపారు. అవసరమైతే మరిన్ని విమానాలు నడపడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులోభాగంగా మంత్రి అన్ని విమానయాన ఆపరేటర్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇలాంటి సమయంలో ప్రయాణికులపై భారం పడకుండా సాధారణ స్థాయి ఛార్జీలను వసూలు చేయాలని విమానయాన సంస్థలను ఆదేశించారు. మరణించిన వ్యక్తుల మృతదేహాలను వారి స్వస్థలాలకు తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకొని పనిచేస్తూ పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. శ్రీనగర్‌కు వెళ్లే విమానాలను పెంచాలని పలు విమానయాన సంస్థలను కేంద్రం కోరింది. అదే సమయంలో శ్రీనగర్ పర్యాటకులకు కొన్ని మినహాయింపులు ఇచ్చింది ఇండిగో సంస్థ. విమాన టికెట్లు రీషెడ్యూల్, కాన్సలేషన్ ఛార్జీలను రద్దు చేసింది. శ్రీనగర్‌కు ప్రత్యేక సర్వీసులు కూడా నడుపుతున్నామని బుధవారం వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు జమ్ముకశ్మీర్ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు వెల్లడించింది. మరోవైపు పహల్గాంలో కాల్పులు జరిగిన ప్రదేశాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పరిశీలించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నివాళులు అర్పించారు. అందుకోసం బుధవారం ఉదయం శ్రీనగర్‌కు చేరుకున్నారు. అనంతరం పుష్ప గుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఉగ్రవాద దాడిలో కర్ణాటకకుచెందిన ఇద్దరు వ్యక్తులు మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం ధ్రువీకరించింది. అక్కడి నుంచి పర్యటకులను తీసుకు రావడానికి హెల్ప్‌లైన్ నంబర్‌లను ఏర్పాటు చేసింది.

రాష్ట్రంలోని టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెంట్ల ద్వారా పర్యటకుల వివరాలను రాబట్టేలా చర్యలు తీసుకుంది. మరణించిన వారి మృతదేహాలను కుటుంబ సభ్యులతో పాటు బుధవారం మధ్యాహ్నం తిరిగి తీసుకురావాలని నిర్ణయించింది. పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో గోవాకు చెందిన 50 మందికి పైగా పర్యాటకులు జమ్ముకశ్మీర్‌లో చిక్కుకున్నారు. వారంతా శ్రీనగర్‌లోని హోటళ్లలో చిక్కుకుపోయారని, వారిని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారని చెప్పారు.

## సైనికులను చూసి కూడా వణికిన పర్యాటకులు!

**శ్రీనగర్, ఏప్రిల్ 23:** పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో వచ్చి దాడులకు తెగబడ్డారు. మొత్తం ఐదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా కాల్పులకు దిగారు. ఈ కాల్పుల్లో మొత్తం 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రదాడి నుంచి బయటపడిన పలువురు బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో రావడంతో.. దాడి అనంతరం బాధితులను రక్షించేందుకు వచ్చిన సైనికులను చూసి కూడా జనం గడగడ వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ వచ్చారనుకుని భీతిల్లారు. సైనికులను చూసిన ఓ మహిళ తన కొడుకును ఏమీ చేయవద్దని బోరున విలపించింది. చేతులు జోడించి వేడుకుంది. ఇతర పర్యటకులు భయంతో తమ పిల్లలను తమ వెనుక దాచుకున్నారు. దాంతో ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్పారు. తాము భారత ఆర్మీ నుంచి మిమ్మల్ని రక్షించడానికే వచ్చామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అదేవిధంగా ఉగ్రవాదుల దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఓ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని, బాధతో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు తెలిపాయి.

కాగా జమ్ముకశ్మీర్‌లో పౌరులే లక్ష్యంగా జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది కూడా ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తోయిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తామే పాల్పడినట్లు ప్రకటించింది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ ఉగ్రదాడి జరిగింది. దుండగులు అతి సమీపంనుంచి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడికి దిగారు. 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.



## శాంతిచర్చలకు సిద్ధమే: పుతిన్

**మాస్కో, ఏప్రిల్ 23:** ఉక్రెయిన్‌తో శాంతి చర్చలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా ద్వైపాక్షిక చర్చలపై ఆశాభావం వ్యక్తం చేశారు. శాంతిని నెలకొల్పేందుకు అమెరికా తీవ్రంగా ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా దేశ అధికారిక వార్తాచానెల్‌లో మాట్లాడిన పుతిన్ ఈ మేరకు చెప్పారు. శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని, ఉక్రెయిన్ నుంచి కూడా ఇదే ఆశిస్తున్నా టమని తెలిపారు.

అయితే, పుతిన్ వ్యాఖ్యలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పరోక్షంగా స్పందించారు. కాల్పుల విరమణ ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. ఈ వివాదం ముగింపు లక్ష్యంగా అమెరికా, యూరప్ దేశాల ప్రతినిధులతో చర్చించడానికి ఉక్రెయిన్ ఉన్నత స్థాయి బృందం లండన్‌కు వెళ్తుందని తెలిపారు. ఒక వైపు శాంతి చర్చలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ మరోవైపు రష్యా ఉక్రెయిన్‌లు మాత్రం దాడులను చేసుకుంటూనే ఉన్నాయి. ఆదివారం కీవ్‌పై పదులకొద్దీ డ్రోన్, బాంబు దాడులకు పాల్పడినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. బదులుగా కీవ్ బలగాలూ దాడులు కొనసాగించాయని రష్యా అధికారులు ఆరోపించారు. మరోవైపు ఉక్రెయిన్, రష్యాలు యుద్ధం విరమణపై తొందరగా ఒక ఒప్పందానికి రాకపోతే శాంతి ఒప్పందం కుదిర్చే ప్రయత్నాల నుంచి విరమించుకుంటామని అమెరికా ఇప్పటికే ప్రకటించింది. ఇప్పుడు ఈవారంలోనే యుద్ధం ఆగే అవకాశాలున్నాయని చెబుతోంది. ఈ విషయాన్ని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. రష్యా, ఉక్రెయిన్‌లమధ్య శాంతిఒప్పందం ఈ వారంలోనే కుదిరే అవకాశం ఉందంటూ తన సామాజిక మాధ్యమం 'ట్రూత్'లో పోస్టు చేశారు. ఈ రెండు దేశాలు తమతో కలిసి భారీగా వ్యాపారం చేయబోతున్నాయని కూడా వెల్లడించారు.

## పర్యాటకులను రక్షించిన వ్యాపారి

**పహల్గాంవ్, ఏప్రిల్ 23:** మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం పర్యటనకు వచ్చిన వారిపై ఉగ్రవాదులు చేసిన దాడిలో 26 మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. అయితే, స్థానిక వ్యాపారులు చొరవ తీసుకుని పలువురు పర్యటకులను రక్షించారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి కాపాడినట్లు పర్యాటకులు చెబుతున్నారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మహేంద్ర గఢ్ చిర్‌మిరీ భరత్‌పుర్ ప్రాంతానికి చెందిన నాలుగు కుటుంబాలు పహల్గాం పర్యటనకు వెళ్లాయి. ఉగ్రగదాడి జరిగిన సమయంలో శివాన్ష్‌జైన్, కుల్దీప్ స్థాపక్, అర్వింధర్ అగర్వాల్, హ్యాప్పీ బద్వాన్ కుటుంబాలకు చెందిన 11మంది అక్కడే ఉన్నాయి. వేసవి సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 18న వీరందరూ చిన్నారులతో సహా విహార యాత్రకు వెళ్లారు. ఏప్రిల్ 21న పహల్గాం చేరుకున్నట్లు కుల్దీప్ బంధువు రాకేశ్ తెలిపారు. అయితే, కొండచరియలు విరిగిపడడం వల్ల రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయిందని, ఎక్కడి వారు అక్కడే ఆగిపోయారని వివరించారు. ఈ సమయంలోనే కాల్పులు జరిగాయని, దీంతో భయపడిన పర్యాటకులు పరుగులు తీసినట్లు వెల్లడించారు.



వీరిని గమనించిన స్థానిక కశ్మీరీ వ్యాపారి నజకత్ అలీ సమయస్ఫూర్తిని ప్రదర్శించి, పర్యాటకుల 11 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి కాపాడినట్లు తెలిపారు. నజకత్ అలీ ప్రతి ఏడాది శీతల కాలంలో ఉన్ని దుస్తులు విక్రయించేందుకు చిర్‌మిరికి వస్తుంటాడని వారు పేర్కొన్నారు. పహల్గామ్ వెళ్లిన పర్యాటకులు కుల్దీప్ స్థాపక్, అతడి భార్యతో పాటు అనేక మంది పహల్గాం పర్యటనకు వెళ్లారు. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఉగ్ర దాడి జరిగిన సమయంలో వీరంతా అక్కడే ఉన్నారు. దీంతో భయపడి లాడ్జ్ వైపు వచ్చినట్లు చెప్పారు. ఆ తర్వాత అక్కడి నుంచి సురక్షితంగా జమ్ముకు వచ్చారని చెప్పారు. కశ్మీర్ నుంచి చిర్‌మిరికి వచ్చి వ్యాపారాలు చేసుకునేవారు వీరిందరిని సురక్షితంగా పంపించడంలో సాయం చేశారు. రాకేశ్ పరాశర్, కుల్దీప్ బంధువు నా కొడుకు, కోడలు, మనవడు కలిసి పహల్గాం పర్యటనకు వెళ్లారు. వారితో పాటు ముగ్గురు స్నేహితుల కుటుంబాలు అక్కడికి వెళ్లాయి. ఉగ్రదాడి జరగడంతో భయపడ్డాం. వారికి ఫోన్ చేయగా తామంతా సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు. శివాన్ష్ జైన్ తల్లి పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడింది. సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులను చుట్టుముట్టి, అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చేపట్టాయి. ఘటన నేపథ్యంలో ఎన్ఐఏ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టింది.

## పల్వామా 2 దాడిగా భావించాలి

### ముష్కరులను మట్టుపెట్టాల్సిందే..

### జమ్ముకాశ్మీర్ మాజీ డిజిపి శేష్‌పాల్ వైద్



**పహల్గాంవ్, ఏప్రిల్ 23:** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడి చేసిన విధానం, అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి తరహాలో ఉందని జమ్ముకశ్మీర్ మాజీ డిజిపి శేష్ పాల్ వైద్ అన్నారు. భారత్‌పై జరిగిన ఈ దాడిని పుల్వామా 2గా భావించాలని తేల్చిచెప్పారు. రెండు రోజుల క్రితం పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ భారత్‌పై చాలా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అవేవో యాదృచ్ఛికంగా అన్నమాటలు కావు. ఎందుకంటే ఉగ్రవాదులు పర్యాటకుల మతాన్ని అడిగి, ఎవరైతే ముస్లింలు కారో వారిని మాత్రమే చంపారు. హమాస్ దాడిని ఇజ్రాయెల్ ఎలా తిప్పికొట్టిందో, భారత్ కూడా అలానే చేయాలి. వాస్తవానికి ఈ ఉగ్రదాడిని పాకిస్థాన్ సైన్యం ప్రారంభించింది. ఎందుకంటే దాడి చేసింది ఉగ్రవాదులు కాదు. ఉగ్రవాదుల ముసుగులో పాకిస్థాన్ సైన్యంలోని ఎస్ఎస్‌జీ (స్పెషల్ సర్వీస్ గ్రూప్) కమాండోలు ఈ దాడులకు పాల్పడ్డారు. ఇది ఒక పక్కా ప్రణాళిక ప్రకారం జరిగిన దాడి. ఇక మనం చాలా అప్రమత్తంగా ఉండాల్సిందే. అని మాజీ డిజిపి అన్నారు. బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా, సింధ్, పీఓకే ప్రజలందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పాకిస్థాన్ సైన్యం చేసిన ఈ ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, స్వాతంత్ర్యం ప్రకటించుకోండి. అంతేకాదు, పాకిస్థాన్ సైన్యం వెన్నువిరిచి, భారత్ దాన్ని నాలుగు ముక్కలుగా నరకాలి అని శేష్ పాల్ వైద్ అన్నారు. వాస్తవానికి ఉగ్రదాడి అంతా పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఆదేశాలతోనే జరుగుతోంది. పైగా ఈ తరహా దాడులను మరింత తీవ్రతరం చేయాలని ఆయన అనుకుంటున్నారు. అతను తనేంటో నిరూపించుకోవాలని ఆరాటపడుతున్నాడు అని మాజీ డిజిపి పేర్కొన్నారు.

## జమ్ముకాశ్మీర్‌లో వెల్లువెత్తిన నిరసన



**శ్రీనగర్, ఏప్రిల్ 23:** ఉగ్ర దాడితో జమ్ముకాశ్మీర్ మరోసారి ఉలిక్కిపడింది. పహల్గాంవ్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడితో స్థానికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం అయ్యాయి. శ్రీనగర్‌సహా స్థానికంగా అనేక ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంద్‌పాటించారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. పీపుల్స్ డెమొక్రటిక్‌పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ దేశప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఈఘటనతో కాశ్మీరీలు సిగ్గుతో తలదించుకుంటున్నారని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్‌కూడా లాల్‌చౌక్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టింది. రాజకీయ పార్టీలు సహా అన్ని వర్గాలప్రజలు ఉగ్రచర్యలను ఖండిస్తూ నిరసన ప్రదర్శనలుచేసారు. కాశ్మీర్ ఆర్థికమూలాలను దెబ్బతీసారని ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇటీవలికాలంలో దుకాణాలు మూతపడటం ఇదే తొలిసారి. 370వ అధికరణం రద్దు తర్వాత గత ఆరేళ్లలో కాశ్మీర్‌లో బంద్ పాటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇలాంటివి మళ్లీ జరక్కూడదు. కాశ్మీర్‌పేరుతో ఏదైనా వర్గంపేరుతో ఇలాంటివి మళ్లీ కొనసాగనీయకూడదని, అమాయకుల ప్రాణాలు తీయడం అంటే మొత్తం మానవాళినే చంపడంతో సమానం అని హాజీ బాషిర్ అహ్మద్ అనే శ్రీనగర్ వాసి అన్నారు. వీలైనంత త్వరగా ఉగ్రవాద మూలాలు నిర్మూలించాలనికోరారు. కాశ్మీరీ సమాజాన్ని కించపరచడం స్థానిక ఆర్థికవ్యవస్థను దెబ్బతీసేందుకు కుట్రలుజరుగుతున్నాయని అన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం ఏం చర్యతీసుకున్నా తాము మద్దతు ఇస్తామన్నారు. ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లా హంద్వారాలో భారీ నిరసనలు జరిగాయి. దక్షిణకాశ్మీర్‌లో కూడా నిరసనలు వెల్లువెత్తాయి. 2016లో హిజ్‌బుల్ ముహిదీన్ ఉగ్రవాది బుర్హాన్ వానీ హతమైన తర్వాత ఇలాగే స్థానికులు వీధుల్లోకి వచ్చారు. కాశ్మీరీలు ఉగ్రవాదంతో లేరని ప్రపంచానికి తెలిజెప్పేందుకే ఈ నిరసనలుచేస్తున్నామని పర్యాటకులపై దాడిని ఖండిస్తున్నామని ఆందోళనకారులు చెప్పారు. దాడికి పాల్పడిన వారు జమ్ముకాశ్మీర్‌ప్రజలు మేలు కోరేవారుకాదని నేషనల్ కాన్ఫరెన్స్ నేత శ్రీనగర్ ఎంపి ఆగా సయ్యద్ రుహుల్లా మెహ్‌దీ అన్నారు. రాంబన్ జిల్లాలోకూడా నిరసనలు జరిగాయి. ఆకస్మిక వరదలు కొండచరియలు విరిగిపడిన ఘటనలతో విలవిల్లాడుతున్నా ఉగ్రదాడికి నిరసనగా బంద్‌పాటించి శాంతియుత నిరసనలుచేసారు. ఈ పట్టణం చరిత్రలో తొలిసారిగా హిందూ ముస్లిం వర్గాలు కలిసి ఉగ్రచర్యకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంచేపట్టడం గమనార్హం.

## భారత్‌ను ఇటువంటి ఉగ్రవాదులు ఏమీ చేయలేరు







చేరుకున్నారు. ముందుగా చంద్రమౌళి భౌతికయానికి నివాళులర్పించి అందరూ ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్య ఒక అనాగరిక చర్యని దుయ్యబట్టారు. కాశ్మీర్లో ఉగ్రవాదాన్ని నిర్మూలన చేసి అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో ఈ తట్టుకోలేని ఉగ్రవాదులు తమ ఉనికిని చాటుకునేందుకు ఇటువంటి చర్యలకు పాల్పడటం బాధాకరమైన విషయం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఉగ్రవాద చర్యను ఏకకంఠంతో వ్యతిరేకించాలని సూచించారు. రాష్ట్రంలో ఇద్దరు మృతి చెందారని ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు చెప్పినా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, హోంమంత్రి అనిత, విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యేలు గణబాబు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణు కుమార్ రాజు, సుందరపు విజయ్ కుమార్, ఎమ్మెల్సీ చిరంజీవి రావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర మూకల దాడిలో విశాఖ వాసి చంద్రమౌళి మృతి

ఈనెల 25న విశాఖ తిరిగి రావాల్సి ఉంది. ఇంతలోనే ఈ విషాదం చోటు చేసుకుంది. అతను మృతి చెందారన్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం సమీపంలో టూరిస్టులందరూ ఒకే చోట ఉన్న సమయంలో ఆర్మీ సిబ్బంది దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు వారందరిని చుట్టుముట్టారు. మరి ఇది కార్యులను కూడా పరిశీలించారు. అందులో ముస్లిమ్స్ కానీ వారిని నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపి హతమార్చారు. ఉగ్రవాదులను చిక్కిన చంద్రమౌళి తనను వదిలేయాలని ప్రాధేయపడినప్పటికీ ఉగ్ర మూకలు కనికరించలేదు. వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న సమయంలో మీ ప్రధాని నరేంద్ర మోదీకి చెప్పుకో అంటూ అతనిపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారిలో చంద్రమౌళి పేరు లేకపోవడంతో అతను మిస్సింగ్ అయినట్లు కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. మరుసటి రోజు కొందరు టూరిస్టుల ద్వారా అతను మృతి చెందినట్లు సమాచారం వచ్చింది. ఇతనితో పాటు వెళ్లిన మరో ఐదుగురు క్షేమంగా ఉన్నట్లు తెలిసింది. అతను మృతదేహాన్ని బుధవారం ప్రత్యేక విమానం ద్వారా విశాఖ తరలించనున్నారు.

**కుటుంబ సభ్యుల కన్నీటి పర్యంతం..**

ఉగ్ర మూకల దాడిలో రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి చంద్రమౌళి మృతి చెందడం ఆయన కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఒక కుటుంబ పెద్దగా అలాగే ఎంకరేజ్ అపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ గా ఉంటూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ అందరి మనసులలో ఒక మంచి వ్యక్తిగా చెరగని ముద్ర వేసుకున్నారు. అందరితో చాలా కలివిడిగా ఉండే చంద్రమౌళి కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందడం చాలా షాకింగ్ గా ఉందని ఆ అపార్ట్మెంట్ వాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కుటుంబ సభ్యులు కూడా కన్నీటి పర్యంతమయ్యారు. ఈనెల 25న తిరిగి రావాల్సి ఉండగా ఇంతలోనే ఇలా జరిగింది.. ఈనెల 16న ట్రావెల్ ఏజెంట్స్ ద్వారా చంద్రమౌళి తో పాటు మరో ఐదుగురితో కాశ్మీర్ వెళ్లిన చంద్రమౌళి ఈనెల 25న విశాఖ తిరిగి రావాల్సి ఉందని చంద్రమౌళి సమీప బంధువు కుమార్ రాజా తెలిపారు. చంద్రమౌళి కుటుంబంతో పాటు అప్పన్న, శశిధర్ కుటుంబాలు కూడా ఉన్నాయన్నారు. ఉగ్రవాదులు టూరిస్టులు అందరిని చుట్టుముట్టి వారిపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి దారుణంగా హతమార్చారని తెలిపారు. ఈ క్రమంలో చంద్రమౌళి తప్పించుకునే ప్రయత్నం చేశారని కానీ ముష్కర్లు వెంటాడి మరి అతనిని హత మార్చారని పేర్కొన్నారు. మృతదేహం బుధవారం రాత్రి విశాఖ రానున్నట్లు తెలిపారు. అతని ఇద్దరి కుమార్తెలు అమెరికా నుంచి గురువారం వస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం అతని పార్థివ దేహానికి అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు.

## కేకే రాజు కు అభినందనల వెల్లువ

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :

వైఎస్సార్సీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీవత్సవ, మహిళా జోనల్ ఇంచార్జ్ పీలా వెంకట లక్ష్మి, మాజీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీను, పైడి ప్రతాప్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ జెండాను ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ**

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :

జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు బుధవారం విశాఖ నగర జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ జెండాను అవనతం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దాడిలో 28 మంది పర్యాటకులు చనిపోవడం అత్యంత బాధాకరమని అమాయకులపై దాడులు అగమనీయమని ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో పార్టీ కార్పొరేటర్లు పీతల మూర్తి యాదవ్, ఈస్ట్ పాయింట్ అఫ్ కాంట్రాక్ట్ కోలిశెట్టి సత్యనారాయణ, సౌత్ పాయింట్ అఫ్ కాంట్రాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్లు కొతెట్టి వసంత లక్ష్మి, కందుల నాగరాజు, మహమ్మద్ సాదిక్, దల్లి గోవిందరెడ్డి, పీతల మూర్తి యాదవ్, ఉష శ్రీ, మేరీ జోన్స్, మహిళా కోఆర్డినేటర్ సారిని దేవి, జనసేన పార్టీ పెద్దలు గోవిందకృష్ణ, నారా నాగేశ్వరరావు, కోసూరి శ్రీనివాస్, శ్రీనివాస్ పట్నాయక్, సత్యనారాయణ, మద్దిపేటులు శ్రీనివాస్, సతీష్, జనసేన వార్డ్ అధ్యక్షులు, జనసేన వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తాం

### నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :

2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఐదుగురికి ప్రయోజనాలు, నదుల అనుసంధానం నెరవేరాలంటే 45.72 మీటర్ల దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని అన్నారు. నిర్వాసితుల పరిహారం పూర్తి చేసే వరకు 41.72 దగ్గర కాంటూరుకు పనులు పూర్తి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం పోలవరం ను గాలికి వదిలేసిన కారణంగా డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే ఇప్పుడు 900 కోట్లతో నిర్మించాల్సి వస్తోందని అన్నారు. జగన్ హయాంలో పోలవరం నిర్వాసితులకు ఒక్క రూపాయి కూడా అందలేదని, ఉత్తరాంధ్ర ప్రయోజనాలు కోసం పోలవరం ఎడమ కాలువ నిర్మిస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం నీటిపారుదల శాఖ ను విధ్వంసం చేసిందని, గత వైసీపీ ప్రభుత్వం నిర్వాకంతో ఏ సాగునీటి కాలువ చూసిన అధ్వాన్న స్థితిలో కనిపిస్తుందని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో కంటే వైసీపీ పాలనలో ఏపీ కి ఎక్కువ నష్టం జరిగిందని, ఋషికొండ పై ప్యాలెస్ ఏపీకి అవమానకరంగా ఉందని, ఋషికొండ భవనాలు వినియోగంపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఋషికొండ ప్యాలెస్ కు ఖర్చు పెట్టిన డబ్బులు తో 25 వేల మంది పేదలకు ఇళ్ళు నిర్మాణం చేయవచ్చని, వైసీపీ ప్రభుత్వం నీటిపారుదల 30 వేల కోట్లు కేటాయించి 20 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలో నీటిపారుదల శాఖ కు 35 వేల కోట్లు కేటాయించిందని, వైసీపీ ప్రభుత్వ అలసత్వం తో 50 వేల కోట్లు ఆదాయం ఉత్తరాంధ్ర రైతులు కోల్పోయారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి , శాసనమండలి విప్ వేపాడ చిరంజీవిరావు , రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ సీతం రాజు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## యుఎల్సి భూముల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోండి

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :

నగరంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో ఉన్న భూములను ప్రభుత్వ నిర్ధారణల ప్రకారం క్రమబద్ధీకరణ చేయడం కోసం లబ్దిదారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని విశాఖపట్నం అర్బన్ తహసీల్దార్ ఎం.రమేష్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలో పలు ప్రాంతాల్లో భూములు అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో ఉన్నాయని, వాటిని ఆయా లబ్దిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచితంగానే క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరి 22వ తేదీన 27వ నంబర్ జీ.ఓ ను విడుదల చేసిందన్నారు. దీని ప్రకారం అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలో 150 చదరపు గజాల కంటే తక్కువ ఉన్న భూములను ఎటువంటి ఛార్జీలు లేకుండా ఉచితంగానే క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. 150 చదరపు గజాల కంటే ఎక్కువ ఉంటే దానికి ప్రభుత్వ ధరను వసూలు చేస్తా మన్నారు. అలాగే జీ.ఓ. నెంబర్ 30 ప్రకారం ఎటువంటి అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న లబ్దిదారులకు కూడా 150 చదరపు గజాల స్థలం వరకు ఉచితంగానే క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. ఇందుకు వీటి కోసం ఆయా లబ్దిదారులు తమ రిజిస్టర్ డాక్యుమెంట్, దాని లింక్ డాక్యుమెంట్, మున్సిపల్ పన్ను రశీదు, ఆధార్ కార్డు, లేటెస్ట్ ఈసీ, గూగుల్ సర్వే రిపోర్టు, మరియు దీనికి సంబంధించిన మూడు దరఖాస్తులు తమ ప్రాంత వీఆర్ఓ లకు ఈ సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ లోపున అందచేయా లన్నారు. అలాగే 296 జీ.ఓ ప్రకారం 2015-16 సంవత్సరంలో నగర పరిధిలో సుమారు 3500 మంది లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను కూడా త్వరలోనే రిజిస్ట్రేషన్లు చేస్తా మన్నారు.

## ఊరూ పేరూలేని కంపెనీల పేరుతో విశాఖలో భారీ భూ కుంభకోణం

**. విరుచుకుపడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి**



భీమునిపట్నం ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :

ఊరూ పేరూలేని కంపెనీలు పేరుతో విశాఖలో భారీ భూ కుంభకోణానికి తెర తీసిన కూటమి ప్రభుత్వం అంటూ విశాఖ జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధికార పార్టీ ప్రతినిధి బింగి. హరికిరణ్ రెడ్డి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దావోస్ పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించుకురావడంలో ఘోరంగా విఫలమైనదని, కూటమి సర్కారు వేల కోట్ల విలువైన భూములను అస్మదీయ కంపెనీలకు కట్టబెట్టడానికి మాత్రం తెగ ఆరాటపడుతోందని, రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు, కొత్త ఉద్యోగాలు రాకపోగా, ప్రభుత్వం భూములను మాత్రం ఊరుపేరులేని కంపెనీలకు అప్పనంగా కట్టబెడుతున్న విధానం ఐదేళ్ల బట్టబయలైందని, రెండు నెలలు కూడా నిండని కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా 59 ఎకరాలు కేటాయించిందని, ఈ రెండు నెలల వయసు ఉన్న కంపెనీకి టీసీఎస్‌కు భూమిచ్చిన చోటే 3.6 ఎకరాలు, ఐటీ కాపులుప్పాడలో 56 ఎకరాలు మొత్తం 59 ఎకరాలు ఏపీ ప్రభుత్వంకేటాయించిందని, ఐటీ రంగంలో ఊరూ పేరూ తెలిని ఉర్సా క్లస్టర్స్‌ప్రైవేట్ లిమిటెడ్ పట్ల చంద్రబాబు ప్రభుత్వానికి ఎందుకంత ప్రేమ అని ఆయన సూటిగాప్రశ్నించారు. విశాఖపట్నంలోని ఐటీ హిల్ నెం.3లో 1,370 కోట్ల పెట్టుబడితో ఐటీ క్యాంపస్ ఏర్పాటు కోసం 12,000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్కి మొత్తం 21.16 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని, అదే టీసీఎస్ క్యాంపస్ బూదిగా చూపించి, పక్కన ఐటీ పార్క్‌లో 3.5 ఎకరాల భూమిని ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి కేటాయించారని, దాంతో పాటు ఐటీ కాపులుప్పాడలో 56.36 ఎకరాల భూమిని ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్‌లిమిటెడ్‌కి కేటాయించారని, కంపెనీ పుట్టి రెండు నెల కాలవ్యవధి అయితే అదీ 10 లక్షల క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌తో మొదలైన కంపెనీకి, రెండు తెలుగు రాష్ట్రాలలోని వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ఎలా ఒప్పందం కుదుర్చుందని ప్రశ్నించారు. కనీసం ఫోన్ నంబర్, ఈమెయిల్ అడ్రస్ లేకుండా 10 లక్షల మూలధనంతో స్టార్ట్ అయిన కంపెనీ వేల కోట్ల పెట్టుబడులు పెట్టగలదా, దీని వెనుక ఎవరున్నారు, అసలు పెట్టుబడి పెట్టగలదా, ఏపీ ప్రభుత్వంతోనూ 5,728 కోట్ల ప్రాజెక్టు, తెలంగాణ ప్రభుత్వంతో 5,000 కోట్ల కాంట్రాక్ట్ పొందిందని రెండు నెలల క్రితం పుట్టిన కంపెనీకి వేల కోట్ల రూపాయల విలువ చేసే భూముల కట్టబెట్టడం వెనుక కారణం విశాఖపట్నం భూముల దోచుకోవడం చంద్రబాబు నాయుడు , లోకేశ్ లు ఎజెండా అని తెలిపారు. అప్పట్లో ఐబంజ్ భారత్,ఇప్పుడు ఉర్సా కంపెనీ దొడ్డిదారిన వేల కోట్లు విలువైన భూముల్ని కట్టబెట్టేందుకు దొడ్ల కంపెనీలను సృష్టించిన చంద్రబాబు నిజానికి 2004లో బిల్లీరావు పెట్టిన ఐఎంజీ గచ్చిబౌలిలో 400 ఎకరాలు కేటాయించారని, ఇప్పుడు ఉర్సాకి విశాఖపట్నంలో 3,000 కోట్ల విలువైన భూమిని కేటాయింపులు చేశారని, ఈ భారీ స్కాంలో టీడీపీ ఎంపీ కేశినేని.శివనాథ్ (చిన్ని) కీలకపాత్ర ఉందని, ఉర్సా కంపెనీ డైరెక్టర్లలో ఒకరైన సతీష్ అబ్బూరి, చిన్నికి క్లాస్ మేట్ మాత్రమే కాదని, వ్యాపారంలో భాగస్వాములని తెలిపారు. తక్షణమే ఉర్సా కంపెనీకి ఇచ్చిన భూమిని వెనక్కి తీసుకోవాలని ఆ యొక్క ఒప్పందాలను రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు...

## బ్రాహ్మణులను ఆదుకోవాలి : బ్రహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంపై బ్రాహ్మణులు కన్నెర్ర చేశారు. కూటమి ప్రజాప్రతినిధులను కార్యక్రమానికి ముందుగా ఆహ్వానించినా రాకపోవడానికి ఆగ్రహోవేశాలు వ్యక్తం చేశారు. బ్రాహ్మణులు అంటే మరీ అంత చిన్నచూపా, అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు కూటమి నాయకులు మొత్తం గైర్హాజరయ్యారు అని సొసైటీ సార్వత్రంలో శుభప్రద్ (ప్రాడక్ట్) ను బుధవారం ఉదయం ప్రారంభించాలని సొసైటీ తలపెంచింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సార్వత్రంలో జరిగే తొలి సమావేశం గనుక ఘనంగా చేయాలని తలపెట్టారు. అందుకోసం రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో సహా నగరంలోని శాసన సభ్యులందరినీ వారం రోజులు ముందుగా పేరుపేరునా ఆహ్వానించారు. వీళ్లంతా వస్తారని ఎదురుచూసిన బ్రాహ్మణులకు నిరాశ ఎదురైనట్టే అయింది. కనీసం నగరంలో ఉన్న బ్రాహ్మణ మాజీ కార్పొరేషన్ చైర్మన్, ప్రస్తుత ఎన్ టీ ఆర్ ఆరోగ్య సేవా చైర్మన్ సీతంరాజు సుధాకర్ కూడా హాజరుకాకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. వేదికపై ఒక్క బ్రాహ్మణ ప్రతినిధిని కూడా కూర్చో పెట్టకుండా కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సీఈవో నాగసాయి ఇతర అధికారులను వేదికను ఎక్కించి కార్యక్రమాన్ని ప్రారంభించవలసిన దుస్థితి వచ్చిందని వాపోయారు. ఎన్నికల సమయంలో తమ చుట్టూ తిరిగి తర్వాత మేము పిలిస్తే కనీసం పలకని పరిస్థితి నెలకొందన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఇదే తీరుగా బ్రాహ్మణులను పట్టించుకోకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో మా మద్దతు ఉండదని ఖరాఖండిగా తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఖ్యానికి మాత్రం క్రెడిట్ సొసైటీ సీఈవో నాగ సాయి పూర్తి బాధ్యత వహించి వివరణ ఇవ్వాలని స్థానిక బ్రాహ్మణ నాయకులను క్రెడిట్ సొసైటీ గవర్నింగ్ బాడీ మెంబర్లను దూరం పెట్టడంపై కూడా వివరణ ఇవ్వాలని కోరుతున్నారు.

# స్టీల్ ప్లాంట్ స్ట్రాటజిక్ సేల్ రద్దు చేయాలి

**కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపును ఆపాలి**

**1,475వ రోజుకు చేరుకున్న నిరాహార దీక్ష**

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ స్ట్రాటజిక్ సేల్ రద్దు నిర్ణయాన్ని కేంద్రం పార్లమెంటులో ప్రకటించాలని కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపును ఆపి, ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని జనసేన జిల్లా అధ్యక్షులు బి వద్ద డిమాండ్ చేశారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారానికి 1475వ రోజుకి చేరుకుంది దీక్షలో ఆమె మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కు 11,440 కోట్ల ప్యాకేజీ ఇచ్చి స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ వ్యక్తికి అప్పజెప్పేందుకు కుట్ర పన్నిందన్నారు. ఈ కుట్రను టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. ప్యాకేజీ డబ్బును ప్లాంటు ఉత్పత్తికి యంత్రాలకు మొదటగా కూర్చారు కార్మికుల జీతభత్యాలకు చెల్లించకుండా రూ. 1140 కోట్లు బ్యాంకు అప్పులు చెల్లించారని తెలిపారు. ఇందులోనే 500కోట్ల రూపాయలు జీఎస్టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకుని రూ 6700కోట్లు ఇతర అప్పులు తీర్చగా మిగిలింది. 3వేల కోట్లు అనివార్యంగా. స్టీల్ ప్లాంట్ లో 1100 మంది పర్మనెంట్ కార్మికులను వీఆర్ఎస్ పేరుతో ఇంటికి పంపుతున్నారని కాంట్రాక్ట్ కార్మికులు 5400 మందిని తొలగించేందుకు సిద్ధపడ్డారన్నారు. ఇప్పటికే 960 మందిని పాసులురెన్యువల్ చేయకుండా విధులకు హాజరుకాకుండా నిలిపివేశారని తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులందరిని విధుల్లో కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకుండా ఆదానిపై జిల్లాలో ఇంకా నిర్మాణం కాని ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించడాన్ని చూసి మోడీని రాష్ట్ర ముఖ్యమంత్రి అడగడం చూస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ పై ఆయనకు ఉన్న ప్రేమేమిటో అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. 8500మంది నిర్వాసితులందరికి తక్షణమే ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కె మణి కె కుమారి బొట్టా ఈశ్వరమ్మ, వి ప్రభావతి , ఎల్ అమేశ్వరి సత్యవతి, పి శారదా, శారదా, సింహాద్రప్పడు మాస్టారు గ్రంథాలయ పునర్నిర్మాణ ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాబవం కోల్పోతున్న గృహ నిర్మాణ శాఖ

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :

రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ తన ప్రాభవాన్ని కోల్పోతోంది. చాలాకాలం నుంచి నియామకాలు లేకపోవడంతో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో అధికారులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. గృహ నిర్మాణాలపై ఉన్నతాధికారులు రివ్యూ లు నిర్వహిస్తారు. శరవేగంగా పనులు జరగాలని హుకుం జారీ చేస్తారు. కాని సిబ్బంది కొరత గురించి పట్టించుకోరు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సుమారు నాలుగు దశాబ్దాల కాలంగా నియామకాల పట్టించుకోలేదని చెప్తాలి. మూడు జిల్లాల పరిధిలో ప్రస్తుతం రెగ్యులర్ పోస్టుల్లో ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, నలుగురు డీఈలు, తొమ్మిది మంది ఏఈలు, నలుగురైదుగురు వర్క్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే పనిచేస్తున్నారు. జిల్లా కార్యాలయాల్లో రెగ్యులర్ సిబ్బంది వేళ్ల మీద లెక్క పెట్టేంత మందే ఉన్నారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పోస్టుల్లో రెవెన్యూ శాఖ పరిధిలో ఉన్న డిప్యూటీ కలెక్టర్లు నియమితులు కాగా అల్లూరి జిల్లా పీడీగా, ఈఈగా హౌసింగ్ డీఈ హిరాలా కలిగిస్తున్నారు అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం విశాఖ, సర్కిళ్లను డివిజన్‌కు మాత్రమే రెగ్యులర్ ఈఈలు కొనసాగుతున్నారు. వీరిద్దరూ ఈ ఏడాది జూలై/ఆగస్టు నెలల్లో పదవీ విరమణ చేయనున్నారు. ఇక పాడేరు, అనకాపల్లి, భీమిలి డివిజన్లలో ఈఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు 15 మంది ఉండాలి. కానీ గాజువాక, పాడేరులో ఒక్కొక్కరు, అనకాపల్లి జిల్లాలో ఇద్దరు మాత్రమే మిగిలారు. మిగిలిన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అసిస్టెంట్ ఇంజనీర్లు 49 మంది ఉండాలి. కానీ ప్రస్తుతం మూడు జిల్లాల్లో తొమ్మిది మాత్రమే మిగిలారు. వర్క్ ఇన్‌స్పెక్టర్లు 60 మంది వరకూ రెగ్యులర్ విధానంలో పనిచేసేవారు ఉండాలి. ఇప్పుడు కేవలం నలుగురు నుంచి ఐదుగురు మాత్రమే మిగిలారు. అదేవిధంగా జిల్లా కార్యాలయాల్లో మేనేజర్లు, అకౌంట్స్ అధికారులు, సూపరింటెండెంట్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు పోస్టులు చాలావరకూ ఖాళీగా ఉన్నాయి. డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారు. ఇంకా కార్యాలయాల్లో మరికొన్ని కేడర్లు, క్షేత్రస్థాయిలో ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు అవుట్ సోర్సింగ్ విధానంలో పలువురు పనిచేస్తున్నారు. ప్రస్తుతం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఒక్క విశాఖ జిల్లాలోనే 1.3 లక్షల ఇళ్లు, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మరో 30 వేల ఇళ్ల నిర్మాణంలో ఉన్నాయి. నిబంధనల ప్రకారం ప్రతి రెండు వేల ఇళ్లకు ఒక ఏఈ, పది వేల ఇళ్లకు డీఈ హోదా ఉండే అధికారి ఉండాలి. కానీ విశాఖ నగర శివారు ప్రాంతాల్లో 65 లేఅవుట్లలో 1.3 లక్షల ఇళ్లు మంజూరుకాగా తొలి విడతలో రమారమి లక్ష ఇళ్ల పనులు కొనసాగుతున్నాయి. నాలుగు గ్రామీణ మండలాలు, నగరంలో సొంత స్థలాల్లో మరో పది వేల ఇళ్ల వరకూ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇళ్ల నిర్మాణాలు పూర్తిగాకని కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ...జాప్యంపై అసంతృప్తి వ్యక్తంచేస్తోంది. క్షేత్రస్థాయిలో లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాల పురోగతి, నాణ్యతా పరిశీలించేందుకు అధికారులు లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారుల కొరత కారణంగా ఈ పరిస్థితి వచ్చిందని చెప్తాలి. దీనికితోడు ఉన్న కొద్దిమంది కూడా ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్‌లు/వీడియో కాన్ఫరెన్స్‌లకు హాజరుకావాలి. వారంతపు ప్రగతి నివేదికలు తయారుచేసి అధికారులకు పంపాలి. ఈ ఏడాది చివరికల్లా మరికొంతమంది రెగ్యులర్ అధికారులు, సిబ్బంది పదవీ విరమణ చేయనున్నారు. అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు రాబోయే రోజుల్లో భారీగా ఇళ్లు మంజూరుచేసే అవకాశం ఉంది. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే...రానున్న రోజుల్లో ఇళ్ల నిర్మాణాలు పర్యవేక్షణ ఎలా అనేది ప్రభుత్వం ఆలోచన చేయాలని వారంతా కోరుతున్నారు.

## వైశ్యరాజు జ్యూయలర్స్ 18కెటి గోల్డ్ ఎక్స్‌క్లూజివ్ షోరూం గొప్ప ప్రారంభం

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



సంపత్ వినాయక దరిలో వైశ్యరాజు జ్యూయలర్స్ వారు 18కెటి గోల్డ్ ఎక్స్‌క్లూజివ్ షోరూమును ఆశీలమెట్ట , వినాయగర్ ప్యారడైజ్ భూస్వాములు లగడపాటి కిరణ్‌కుమార్, మంత్రి శేషగిరి గ్రౌండ్, రెండోవ ఫ్లోర్ ను ఘనంగా ప్రారంభించారు. అనంతరం మూడో ఫ్లోర్ జామి నరేష్ ప్రారంభించారు. జ్యోతిప్రజ్వలనను జామి తిరుపతిరావు, జామి భోజరాజు లు కలిసి వెలిగించి కొనుగోలును చేశారు. బంగారం ధర రోజు రోజుకి పెరుగుతున్న సమయం లో ప్రతి ఒక్కరికి బంగారు ఆభరణాలు అందుబాటులో ఉండాలి అని 18కెటి గోల్డ్ షోరూమును ఏర్పాటు చేశారు. ఈనేపథ్యంలో వైశ్యరాజు జ్యూయలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భధ్రగిరి రాజు మాట్లాడుతూ విస్తృతమైన డిజైన్లతో అత్యధిక కలెక్షన్లలో జ్యూయలరీ అందుబాటులో ఉంటుందన్నారు. తక్కువ ధరలో 18కెటి బంగారు ఆభరణాలను అందుబాటులోకి మీ కొరకు తీసుకువచ్చాము, ప్రతి ఒక్కరు మా షోరూముకు విచ్చేయ వలసిందిగా తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్మన్ వైశ్యరాజు జ్యూయలర్స్ ఫల్గుణరాజు, సంస్థ డైరెక్టర్లు వైశ్యరాజు నరేష్, వైశ్యరాజు కిరణ్‌కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి ఫలితాలలో శ్రీ విశ్వ విద్యార్థుల విజయభేరి

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ఎస్ ఎస్ సి ఫలితాలలో శ్రీ విశ్వ(మారికవలస) విద్యార్థులు ఉత్తరాంధ్రలోనే అత్యధిక మార్కులు సాధించి, విజయకేతనం ఎగురవేశారు. కస్ వినీ ఎరుగని ఫలితాలను ఇచ్చిన విశాఖ విద్యాసంస్థ శ్రీ విశ్వ ప్రారంభించిన మొదటి సంవత్సరంలో వంద శాతం ఫలితాలను సాధించడం గమనార్హం , ఉత్తరాంధ్రలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఏకైక విద్యా సంస్థ అని ఎస్ఎస్‌సిలో 600మార్కులకు 594 మార్కులు సాధించిన విద్యార్థులు షేక్‌షాహిద్ మహమ్మద్ 593మార్కులు , సాధించిన విద్యార్థులు రెడ్డి బాల ఆదిత్య , పి. శశాంక్ 591 మార్కులు, జె మహతి 589, మేఘన సాహితి, 588 , ఎం రోహితలు ఉన్నారని. 580కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 08, 550 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 53, 500 కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎస్ఎస్‌సి ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరచిన విద్యార్థులను సంస్థల చైర్మన్ కె ఎస్ హెచ్ ఆర్ కె ధర్మరాజు విద్యార్థులను వారి తల్లిదండ్రులను, అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

## పెహల్గామ్ అమరులకు ఘన నివాళులు

గాజువాక,ఏప్రిల్ 23,(ప్రభాతవార్త)



జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గామ్ లో భారతీయ,విదేశీ పర్యాటకులపై మంగళవారం ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తు,మృతి చెందిన వారికి సంతాపాన్ని, భారత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని రక్షణ రంగ కార్మికులు తెలియజేశారు. డిఫెన్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నావెల్ సివిల్ ఎంప్లాయిస్ యూనియన్, టి.ఎన్.టి.యు.సి ,ఐ ఎన్ ఎస్ కోపరేటివ్ సొసైటీ సభ్యులు కార్మికులు పాల్గొని కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. అమరులకు మౌనం పాటించి, నివాళులర్పించారు. ఉగ్రవాదులు రక్తపాతాలను సృష్టించి, ప్రజల ప్రాణాలను అరిస్తున్నారని,ఇటువంటి దుర్మార్గపు చర్యలను విశాఖ రక్షణ రంగ కార్మికులు తీవ్రంగా ఖండిస్తున్నామని,కుల, మత ప్రాంతీయ తత్వాలకు అతీతంగా భారతీయులందరూ దేశభద్రతకు, రక్షణకు ఐక్యంగా ఉండాలని, భారత కుటుంబాలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జున రావు, ఎన్ సి ఇ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, శేఖర్, కాసిం, నారాయణ, కోపరేటివ్ సొసైటీ సెక్రటరీ రాజేష్ ,వివిధ యూనియన్ల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీలో డైట్ రెండో ఏడాది విద్యార్థులకు అవకాశం కల్పించాలి...

**. భీమునిపట్నం ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ విద్యార్థుల డిమాండ్..**

భీమునిపట్నం ఏప్రిల్ 23 (ప్రభాతవార్త) :



మెగా డీఎస్సీ లో డైట్ రెండో ఏడాది చదువుతున్న 2023-25 విద్యార్థులకు అవకాశం కల్పించాలని, భీమునిపట్నం ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ విద్యార్థులు డిమాండ్ చేశారు. భీమిలి డైట్ ప్రాంగణంలో వారు బుధవారం నిరసన తెలియజేస్తూ ఈనెల 23 తో తమ చదువు పూర్తవుతుందని,నాల్గో సెమిస్టర్ పరీక్షలు మే మొదటి వారంలో నిర్వహిస్తారని వారు వెల్లడించారు. టెట్ తో కలిపి డీఎస్సీ పరీక్షలు రాయడానికి మంత్రి నారా లోకేష్, అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.

## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా హరనాథ్, వాసుదేవరావు

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా విశాఖపట్నం జిల్లా నుంచి సీనియర్ జర్నలిస్టులు డి హరనాథ్, కే వాసుదేవరావు ల నియామకాన్ని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి. సుబ్బారావు ప్రకటించారు. బుధవారం అనకాపల్లిలో యూనియన్ ఉత్తరాంధ్ర జిల్లాల కార్యవర్గ సభ్యుల ప్రాంతీయ సదస్సులో ఇండియన్ జర్నలిస్ట్స్ ల యూనియన్ (ఐజెయు) కార్యదర్శి డి సోమసుందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు ల సమక్షంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల గా నియమితులైన్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విశాఖ జిల్లా అధ్యక్షులు కే రాము, కార్యదర్శి ఆర్ రామచంద్రరావు,ఉపాధ్యక్షులు కోయిలాడ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన డి హరనాథ్, వి వాసుదేవరావులు మాట్లాడుతూ తమను గుర్తించి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియామకానికి కారణమైన రాష్ట్ర జిల్లా సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ కార్యక్రమాల విజయవంతానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు.

## ఎస్ఎస్‌సి 2025 ఫలితాలలో శ్రీచైతన్య విజయభేరి

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ఏపి ఎస్ఎస్‌సి ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ ఉత్తరాంధ్ర జోన్ సంచలన ఫలితాలను సాధించింది. అనిష యండ 599, మార్కులతో సరికొత్త రికార్డు సృష్టించారు. అలాగే అబ్దుల్ సమీరభాను అనే విద్యార్థి 598 మార్కులు సాధించి గర్వకారణంగా నిలిచారు. అదే విధంగా ఉత్తరాంధ్ర జిల్లా నుంచి కేవలం ఒక్కరు లేదా ఇద్దరు కాకుండా దాదాపు 40మందికి 595కి పైగా మార్కులు, 257 మందికి 590కి పైగా మార్కులు సాధించారు. ఈసందర్భంగా స్కూల్ ఉత్తరాంధ్ర ఎ జి ఎమ్ ఎ వి సురేష్, రీజనల్ ఇన్‌ఛార్జ్ అలీ, రమణ, శ్రీనివాస్, రామినాయుడు, ప్రసాద్, అకడమిక్ కోఆర్డినేటర్ రాజేష్, ప్రిన్సిపాల్ , అకడమిక్‌డీన్ లు విద్యార్థులను తల్లిదండ్రులను అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించడానికి మా ప్రత్యేక ప్రోగ్రామ్‌లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా 2025సంవత్సరంలో ఐఐటీ జె మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో ఫస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులేనని ఈ సంస్థ మరోసారి గుర్తు చేస్తున్నారు.

## పీతల మూర్తి యాదవ్ ది బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు

**డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్**

విశాఖపట్నం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



జీవీఎంసీ కార్పొరేటర్ గా వార్డులో అభివృద్ధి పనులు మానేసి ఒక వ్యక్తిని పట్టుకొని వేలకొట్ల దోచేశారని ప్రెస్ మీట్ లు పెట్టి సెటిల్మెంట్లు చేసుకుంటున్నాడని డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ ఆరోపించారు. బుధవారం ఓ హోటల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని, ముఖ్యమంత్రి కూడా వదలరని బొంబాయిలో తాజ్ మహల్, హైదరాబాదులో చార్మినార్ కూడా ఎవరో ఒకరు కబ్జా చేశారని ప్రెస్ మీట్ లు పెడతారని ఆయన ఎద్దేవ చేశారు. 2007లో కార్పొరేటర్ గా గెలిచి తిరిగి మళ్లీ వైసిపి హయాంలో గెలిచానని చెప్పారు. మూర్తి యాదవ్ గాలికి తిరుగుతూ తానే కాంగ్రెస్ లో సభ్యత్వం ఇప్పించానని గుర్తు చేశారు. ఇద్దరు కలిసి ఒక వార్డులో పోటీ చేస్తే ఎవరు గెలుపొందుతారో మాద్దామని ఆయన సవాల్ విసిరారు. తనపై చేసిన ఆరోపణలు అన్ని అవాస్తవమేనని ప్రజలకు తానేంటో తెలుసని ఆయన చెప్పారు. వార్డులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తాను డిప్యూటీ మేయర్ పదవి కూడా వదిలేసి జనసేన పార్టీలో అందరి మన్ననల్ని పొందానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, వైసిపి నాయకులు గొలగాని శ్రీనివాస్, బాబాల శ్రీనివాస్, ఒమ్మి చెన్నారావు, కోరుకొండ స్వాతి, శశికల, మొల్లి అప్పారావు, ముప్పల నరేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే స్వాధీనం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ కు జియ్యాని శ్రీధర్ వినతి

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :

ప్రభుత్వ భూములు ఆక్రమించానని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారని, దానిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఈ మేరకు జిల్లా కలెక్టర్ ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. పీతల మూర్తి యాదవ్ నాపై చేసిన అసత్య ఆరోపణలు చేసారని అన్నారు. నేను విశాఖపట్నం పలు ఏరియాలలో ప్రభుత్వ భూములను కబ్జా, గ్రీన్ బెల్ట్ లు ఆక్రమణ చేసానని ఆయన నాపై అనేక ఆరోపణలు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా నేను ఆనందపురం మండలం గిడిజాల గ్రామానికి చెందిన ప్రాంతం సర్వే. నెం. 332/1 1.24 సెంట్లు %డి% 332/2 లో సుమారు 7.03 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేసానని ఆయన ఆరోపణలు చేయడం జరిగిందని అన్నారు. మూర్తి యాదవ్ చెప్పిన విధముగా నేను ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లు రుజువు అయితే, వాటిపై తగు విచారణ జరిపించి, ఏ ఏ భూములను నేను ఆక్రమించానని వారు చెప్పారో ఆ భూములను తమరు స్వాధీనం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ ను కోరానని తెలిపారు.



## కేకే రాజుకు అభినందనల వెల్లువ

▶▶| వివరాలు 6లో..



# భారత్‌ను ఇటువంటి ఉగ్రవాదులు ఏమీ చేయలేరు

- భౌతికఖాయానికి నివాళులర్పించిన సీఎం, మంత్రులు ఎమ్మెల్యేలు
- కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పిన చంద్రబాబు
- చంద్రమౌళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నాం.
- సీఎం నారా చంద్రబాబు నాయుడు



విశాఖపట్నం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త
ఉగ్రవాదులు భారతదేశాన్ని ఏమీ చేయలేరని వారిని దీటుగా ఎదుర్కొ కలుస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఉగ్రవాదు దాడిలో మృతి చెందిన చంద్రమౌళి భౌతికాయానికి నివాళి అర్పించేందుకు చంద్రబాబు విశాఖ విమానాశ్రయానికి

▶▶| వివరాలు 6లో..



## ఉగ్ర మూకల దాడిలో విశాఖ వాసి చంద్రమౌళి మృతి

- విహార యాత్ర లో విషాదం
- కాశ్మీర్ దాడి లో వెంటాడి మరి హత్య చేసిన ముష్కరులు
- బుధవారం రాత్రికి విశాఖ చేరుకున్న మృతదేహం
- శుక్రవారం విశాఖలో అంత్యక్రియలు





విశాఖపట్నం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త
జమ్మూ కాశ్మీర్లో సుందర ప్రదేశాలను తిలకించాలని చేపట్టిన వారి విహారయాత్ర విషాదంగా మారింది. టూరిస్టులు అందరూ ఒకే చోట సేదతీరి ఉన్న సమయంలో ముష్కరులు వారిని చుట్టుముట్టి విచక్షణారహితంగా కాల్పులు జరిపి పలువురును పొట్టన పెట్టుకున్నారు. ఈ ఘటనలో విశాఖపట్నం కు చెందిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి జరజాపు చంద్రమౌళి (69) మృతి చెందారు. ఈనెల 16న మరో రెండు కుటుంబాలతో కలిసి కాశ్మీర్ టూర్ కి వెళ్లిన చంద్రమౌళి షెడ్యూల్ ప్రకారం

▶▶| వివరాలు 6లో..



## 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తాం

నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

▶▶| వివరాలు 6లో..

## ఉగ్రవాద దాడి అమానుషం విశాఖ ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :
జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని విశాఖపట్నం ఎంపీ ఎం. శ్రీభరత్ తీవ్రంగా ఖండించారు. అమాయక ప్రజలపై ఇలా దాడి చేయడం అమానుషమని, ఈ విధమైన హింసను ఏ రూపంలోనూ అంగీకరించలేమని ఆయన అన్నారు. ఈ దాడిలో పాండురంగపురం, విశాఖపట్నంకు చెందిన జెఎస్ చంద్రమౌళి ప్రాణాలు కోల్పోయినట్టు తెలిసి ఎంతో బాధ కలిగిందని ఎంపీ తెలిపారు. "ఈ సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ బాధను తట్టుకునే శక్తిని పొందాలని ఆ దేవుణ్ణి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ఆయన అన్నారు. ఇటువంటి ఉగ్రవాద చర్యలకు సమాజంలో చోటు ఉండదని, దేశ భద్రత కోసం ప్రభుత్వం దృఢంగా స్పందించాలన్నారు.

## ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ప్రణవ్



విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :
జమ్ము కాశ్మీర్ లోని పహల్గావ్ పర్యాటక ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన విశాఖకు చెందిన చంద్ర మౌళి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేస్తున్నామన్నారు.

## విశాఖ వాసి మృతి పట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా ద్రిగ్భాంతి

విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :



జమ్మూకశ్మీర్ ఉగ్రవాదుల కాల్పుల్లో విశాఖ వాసి చంద్రమౌళి మృతి పట్ల విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాశ్మీర్ లో ఉన్న చంద్రమౌళి భార్య, కుటుంబ సభ్యులను ఫోన్ లో పరామర్శించి ఓదార్చారు. ఉగ్రదాడుల్లో చంద్రమౌళి మృతి బాధాకరమని, ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది హేయమైన చర్య అని అన్నారు. చంద్రమౌళి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



యుఎల్పి భూముల క్రమబద్ధీకరణ కోసం

## దరఖాస్తు చేసుకోండి

▶▶| తరువాయి 6లో..

# ప్రాబవం కోల్పోతున్న గృహ నిర్మాణ శాఖ



- మూడు జిల్లాల్లోనూ అధికారులు, సిబ్బంది కొరత
- డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఉండాల్సింది 15 మంది, ఉన్నది నలుగురే...
- అసిస్టెంట్ ఇంజనీర్‌లు ఉండాల్సింది 49 మంది... ఉన్నది తొమ్మిదిమందే
- వర్క్ ఇన్‌స్పెక్టర్లు 60 మందికిగాను ఉన్నది నలుగురైదుగురు
- కార్యాలయాల్లో మేనేజర్లు, అకౌంట్స్ అధికారులు, సూపరింటెండెంట్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు పోస్టులు చాలావరకూ ఖాళీ
- అవుట్ సోర్సింగ్ సిబ్బందితో కాలక్షేపం
- ఇళ్ల నిర్మాణంలో అందుకే జాప్యం....

▶▶| తరువాయి 6లో..



## పార్టీ జెండాను అవనతం చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

▶▶| తరువాయి 6లో..

## ఉగ్రదాడి ని ఖండిస్తూ కొవ్వొత్తుల తో నివాళి




విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :
జమ్ము కాశ్మీర్ లోని పహల్గావ్ పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు దాడి ఖండిస్తూ ..వై .ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తుల నివాళి అర్పించి, గాంధీ విగ్రహం నుండి గుడివాడ గురునాధరావు గారి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ , కేకే రాజు , శాసన మండలి సభ్యులు కుంభ రవిబాబు, వరుదు కళ్యాణి, మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్ , చింతలపూడి వెంకట రామయ్య డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ , జియ్యని శ్రీధర్ రాష్ట్ర అనుబంధ విభాగ అధ్యక్షులు పేర్ల విజయ్ చందర్, మాజీ చైర్మన్లు కొండ రాజీవ్ గాంధీ, జిల్లా ఉప అధ్యక్షులు నడింపల్లి కృష్ణంరాజు, చిన్న జానకి రాము, అధికార ప్రతినిధులు పల్లా దుర్గ, హరి కిరణ్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు దొడ్డి కిరణ్ , పేడాడ రమణ కుమారి, బోని శివరామకృష్ణ, మారుతి ప్రసాద్ , సేనాపతి అప్పారావు, రాయిపు రెడ్డి అనిల్, పీలా ప్రేమ్ కిరణ్ , కరి రామిరెడ్డి, కార్పొరేటర్లు మొల్లి లక్ష్మీ అప్పారావు , మువ్వల లక్ష్మి, బిపిన్ కుమార్ జైన్ , పివి సురేష్, సేనాపతి అప్పారావు అధిక సంఖ్య లో కార్యకర్త పాల్గొన్నారు.

# పేద కళాకారులకు ఆర్థిక సహాయం

**మాధవధార - ఏప్రిల్ 23,ప్రభాతవార్త**

కె.వి మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ 39 వ వార్షికోత్సవం సందర్భంగా పేద కళాకారులకు ఆర్థిక సహాయం చేసినట్లు ఆ సంఘ అధ్యక్షుడు చౌదరి అప్పారావు తెలిపారు. బుధవారం మాధవధార లో పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా స్వర్గీయ డి. సిహెచ్. తిరుపతి రాజు జయంతి వేడుకలు నిర్వహించి ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి. శివప్రసాద్, కోశాధికారి ఓలేటి. శంకర్ రావు, ఉపాధ్యక్షులు ఎం. చందర్రావు, ఈటి. రాంబాబు, టి అప్పారావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# విశాఖ వైసీపీ అధ్యక్షుడిగా కేకే రాజు

## అభినందనలు తెలిపిన అంబటి సైలేష్



**విశాఖపట్నం, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త):**

వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులుగా కేకే రాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించినట్టు పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉంటే విశాఖ జిల్లా నూతన అధ్యక్షుడు కేకేరాజును ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయ మాజీ సభ్యులు అంబటి సైలేష్ బుధవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలిపారు. కేకే రాజు భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మాధవధార :ఏప్రిల్ 23ప్రభాతవార్త**

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో గల 11 జర్నలిస్ట్ కాలనీ ఫీడర్, మాధవధార ఫీడర్ పరిదిలో మరమ్మతుల దృష్ట్యా నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో జర్నలిస్ట్ కాలనీ, శాంతి నగర్, అంబేద్కర్ నగర్, రైతు బజార్ రోడ్డు, స్టెల్లా మేరిస్ స్కూల్, మాధవధార ఉడా కాలనీ ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# మాజీ సీఎం జగన్‌నీ కలిసిన కనకల ఈశ్వర్



**విశాఖపట్నం, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త):**

వైయస్సార్సిపి పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మాజీ రాష్ట్ర నాగవంశం డైరెక్టర్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కనకల ఈశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిగూడెం కార్యాలయంలో బుధవారం పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ మేరకు కనకల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజానేత జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలో తీసుకు వచ్చేంతవరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వెల్లడించారు. వైఎస్ఆర్సిపి మళ్లీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి జరుగుతాయన్నారు. రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు కోట్లాది రూపాయలు సంక్షేమ నిధి నేరుగా అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదే నని గుర్తు చేశారు. 10 నెలల పాలనలో పూర్తిగా అట్టర్ ప్లాప్ అయిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని కనకల ఈశ్వర్ హెచ్చరించారు.

## పదివతరగతి ఉత్తీర్ణతలో

# విజయధంకా మోగించిన ఆర్.వి.పురం హైస్కూల్






**పద్మనాభం,ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**

మండలంలో ఆర్.వి.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు పదివ తరగతి ఉత్తీర్ణతలో విజయ ధంకా మోగించారు.ఇదే పాఠశాలకి చెందిన పల్లా నందిని 577 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.అలాగే ఇదే పాఠశాలకి చెందిన సారిక గాయిత్రి 576,అలాగే బి.ఆర్.తాళ్లవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన బి.మేఘన 576 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానం, ఇదే పాఠశాలకి చెందిన కె.సంజన 575 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారని ఎంఇఒ పి.రమణ చెప్పారు. అయితే వీరిని బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంపీపీ కె.రాంబాబు, ఆసరా అధ్యక్షుడు జగదీష శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులకు సహాయం చేయడానికి తాను కృషిచేస్తారని అన్నారు. అలాగే 500 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులను త్వరలో మండల స్థాయిలో సన్మానిస్తారని అన్నారు. అలాగే మండలంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరరావు, అరుణకుమార్, పద్దరాజు, నాయకులు సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో త్వరలో

# అఖిలాంధ్ర సాదు పరిషత్ మహా సభలు నిర్వాహణ





**పద్మనాభం,ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**

ఆధ్యాత్మికంగా విలసిల్లుతున్న మండలంలో మద్దిగ్రామంలో అఖిలాంధ్ర సాదు పరిషత్ ఆధ్యాత్మిక సభలు నిర్వాహణకు కృషిచేస్తారని అఖిలాంధ్ర సాదు పరిషత్ అధ్యక్షులు, మద్ది రామకోటి ఆశ్రమ పీఠాధిపతి పరమాత్మనందగిరి స్వామి అన్నారు. బుధవారం మద్దిగ్రామ లక్ష్మీనాయుడు కళ్లాల వద్ద ఉన్న దుర్గా కాశీ విశ్వేశ్వర ఆలయ ధర్మకర్త కె.బంగారునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఆశ్రమం,విశ్వేశ్వర ఆలయాల వార్షికోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సభలో స్వామి ప్రవచనాలు చేస్తూ ప్రతి ఒక్కరు హిందూ సనాతన ధర్మంను ఆచరించాలని అన్నారు.అందరి సహకారంతో మద్దిగ్రామంలో అఖిలాంధ్ర సాదు పరిషత్ సభలు నిర్వహించడానికి కృషి చేస్తారని అన్నారు. ముందుగా ఆలయలంలో భక్తులు పూజలు చేసారు. అనంతరం పరమాత్మనందగిరిస్వామి ఎంపీపీ రాంబాబు,సర్పంచ సన్యాసమ్మ ,సత్యనారాయణ దంపతులు, మాజీ ఎంపీపీ పద్మ,నాగు దంపతులు,టీడీపీ యూత్ అధ్యక్షుడు సత్యనారాయణ,సన్నిబాబులను సన్మానించారు.అనంతరం బారీగా అన్నదానం చేసారు.

# పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన కెజిబివి విద్యార్థినులు...



**భీమునిపట్నం ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

భీమునిపట్నం మండలం గొల్లలపాలెం కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయం 10వ తరగతి పరీక్షలకు 39 మంది విద్యా ర్థినులు హాజరవ్వగా 38 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులు అయ్యారనీ ఆ పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలిపారు. కె. మేఘన 600 కి 570 మార్కులు సాధించి విద్యాలయంలోనే మొదటి స్థానంలోనిలిచింది. ఎం. వేదశ్రీ 565 మార్కులతో ద్వితీయ స్థానంలోనిలిచింది. బి. ప్రవల్లిక 557 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిందని,500 మార్కులు వచ్చిన విద్యార్థునులు14 మంది ఉన్నారనీ ఆమె తెలియచేసారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను డీఈవో ప్రేమ్ కుమార్, సమగ్ర శిక్షా ఏపీసీ డా "జె. చంద్ర శేఖర్ రావు , గీత , కలీషా బేగం ,విద్యాలయం ప్రిన్సిపాల్ గంగా కుమారి మరియు తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్



**ఆరిలోవ ,ఏప్రిల్ 23, ప్రభాతవార్త**

స్థానిక పదో వార్డ్ ఆదర్శనగర్ లో ఉన్న శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి మరోసారి సత్తా చాటి శభాష్ అనిపించుకుంది. యాజమాన్యం కష్టానికి ఉపాధ్యాయుల అంకిత భావం తోడవడంతో పాఠశాలలో ఈ ఏడాది పరీక్షలకు హాజరైన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి చరిత్ర సృష్టించారు. డి. దైవిక్ 597 మార్కులు సాధించగా, 590 పైన మార్కులు ఆరుగురు విద్యార్థులు, 580 పైన మార్కులు 23 మంది విద్యార్థులు, 550 పైన మార్కులు 81 మంది విద్యార్థులు మార్కులు సాధించి విజయ విహారం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ముని మోహన్ కృష్ణ మాట్లాడుతూ... విద్యార్థులు సాధించిన మార్కులు తల్లితండ్రులు నమ్మకం తనపై మరింత బాధ్యతను పెంచిందని, వచ్చే విద్యా సంవత్సరంలో కూడా అత్యధిక మార్కులు సాధించి తమపై తల్లితండ్రులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాట వేస్తామని తెలిపారు. ఇదే పట్టుదలతో అంకితభావంతో పని చేస్తామని తల్లితండ్రులకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులు పాఠశాల పేరు నిలబెడుతూ కష్టపడి చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు.

## రెడ్డపల్లి గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా

# కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే గంటా



**పద్మనాభం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :**

మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో బి.సి.కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమంను బుదవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంబించారు. అనంతరం లబ్దిదారులతో ఆయన మాట్లాడుతూ మహిళలు కూడా స్వయంగా ఆర్థిక పరులు కావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. అలాగే మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ కోరిన మేరకు కోరాడ వైపు ఒకటి, అనంతవరం వైపు ఒకటి, మద్దిగ్రామం వైపు ఒకటి త్వరలో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దామోదరరావు,జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పడు, బిజెపి అధ్యక్షరాలు నాగమణి, నాయకులు నందీష,మహేష్, సత్యనారాయణ, రొబ్బ సూర్యనారాయణ, సంగు శ్రీను,నందినీ , ఎర్రినాయుడు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల నడుమ సీనియర్ సిటిజన్స్ అట-పాట



**విశాఖపట్నం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా కన్సరన్ ఛారిటబుల్ ట్రస్ట్ మరియు విశాఖ బాలోత్సవ్ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన మీట్-గ్రీట్-ట్రీట్ కార్యక్రమం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఘనంగా జరిగింది.. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ వి. బాలమోహన్ దాస్ మాట్లాడుతూ గడచిన సంవత్సరం ఎంజీటీ మొదటి కార్యక్రమం ఎంతో వేడుకగా జరిగిందని ఈ సంవత్సరం కూడా హాజరైన సీనియర్ సిటిజన్స్లో ఉత్సాహం కల్గిస్తోందని ఈ కార్యక్రమాన్ని కనీసం సంవత్సరంలో మూడుసార్లైనా నిర్వహించాలని కోరారు. డాక్టర్ పి.కె. జోష్ నేతృత్వంలో నిర్వహించబడుతున్న ఎంజీటీ అనేక రకాలుగా సీనియర్ సిటిజన్లను మైమరపిస్తోందని, ఈ కార్యక్రమం మళ్ళీమళ్ళీ జరపాలని అందరితో పాటు తాను కోరుకుంటున్నానని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కన్సరన్ ఛారిటబుల్ ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్. పి.కె.జోష్ మాట్లాడుతూ ఎంజీటీ వయోవృద్ధులతో పాటు విభిన్న ప్రతిభావంతులకు అతిత్వరలో ఒక ఎంజీటీ కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీ డెంటల్ , వీ హెల్త్ కేర్ అధినేత డాక్టర్ రమేష్ దంత నిర్వహణలో మెళకువలను తెలియజేశారు. డాక్టర్ మంజువాడ కిరణ్ కుమార్ తమ కృషి ఆర్థోపెడిక్ ట్రస్ట్ సేవలను వినియోగించుకోవలసిందిగా కోరారు. హోరిజన్ వైద్య కేంద్ర నిర్వాహకురాలు డాక్టర్ జ్యోత్స్న తేజ సాధారణ జీవన విధానంలో కొన్ని మెళకువలు నేర్పించారు. ఉత్సర్స్ బ్యాంక్ ప్రతినిధులు తమ పథకాలను వివరించారు.

## 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలను

# సాధించిన మింది జిల్లా పరిషత్ హైస్కూల్

**గాజువాక,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :**



ఏపీ టెన్త్ ఫలితాల్లో 93.5 శాతం ఉత్తీర్ణతతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన మింది జిల్లా పరిషత్ హైస్కూల్ సిబ్బందిని వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ అభినందించారు. బుధవారం విడుదల అయిన ఫలితాలలో 580 మార్క్స్ సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన పి.పూజితను, 572 మార్క్స్ తో ద్వితీయ స్థానంలో నిలిచిన ఎన్.సిద్దార్థ్ ను, 563 మార్క్స్ తో తృతీయ స్థానంలో నిలిచిన ఎన్.సాయిచందులను వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్, వైయస్సార్ సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఆంజనేయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పది ఫలితాల్లో విశాఖ మూడో స్థానం

**ఆరిలోవ ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విశాఖ జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. బుధవారం ఉదయం 10 గంటలకు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పదవ తరగతి ఫలితాలు విడుదల చేశారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్ష ఫలితాలు కూడా విడుదల చేశారు. విశాఖ జిల్లాకు సంబంధించి పదో తరగతి ఫలితాల్లో మొత్తం 28496 మంది విద్యార్థులకు గాను 28435 మంది (బాలురు15045 మరియు బాలికలు13390) హాజరయ్యారు. ఇందులో 25346 మంది ( బాలురు 13288 మరియు బాలికలు 12058) ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 89.14% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో విశాఖ జిల్లా మూడో స్థానం సాధించింది. ఈ ఫలితాల్లో బాలురు 88.32% మరియు బాలికలు 90.05% తో బాలికలే పై చేయిగా నిలిచారు. 593 మార్కులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేపగుంటకు చెందిన ఇండిగా శ్రీ వేద ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించగా, 592 ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ భీమిని పట్నం విద్యార్థిని రెడ్డి భవ్యశ్రీ ద్వితీయ స్థానం సాధించింది. జ్ఞాననికేతన్ ఎయిడెడ్ పాఠశాలకు చెందిన డబ్బీరు చరణ్ సాయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరవకు చెందిన రెడ్డి సౌజన్యాలు 591 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించగా ప్రభుత్వ పాఠశాలలో 68.32% ఉత్తీర్ణత చెందడం జరిగిందని, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో 10 పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించగా 42.17% ఉత్తీర్ణతో ఏయు ఎయిడెడ్ హై స్కూల్ అట్టడుగున నిలిచింది.

**సప్లమెంటరీ పరీక్షలు మే 19 నుండి 28 వరకు...**

సప్లమెంటరీ పరీక్షలు మే 19 నుండి 28 వరకు జరుగుతాయని, సప్లమెంటరీ పరీక్షలకు హాజరగు విద్యార్థులు ఈనెల 24 వ తేదీ నుండి 30వ తేదీ లోపల అపరాధ రుసుము లేకుండా మరియు అపరాధ రుసుము ఒక సబ్జెక్టుకు 50 రూపాయలతో తేదీ మే 1వ తేదీ నుండి 18 తేదీ వరకు పరీక్ష ఫీజును ఏపీ ఆన్లైన్ ద్వారా చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. రీకౌంటింగ్ అప్లై చేసుకోవలసిన విద్యార్థులు సబ్జెక్టుకు 500/- మరియు రివెరిఫికేషన్ అప్లై చేసుకుని విద్యార్థులు 1000/- రూపాయలు చొప్పున ఈనెల 24వ తేదీ నుండి మే 1 లోగా ఏపీ ఆన్లైన్ ద్వారా చెల్లించాలని తెలిపారు.

# పాండ్రంగి ఆర్.ఎస్. దేముడుబాబు మృతి



**పద్మనాభం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:**

మండలంలో పాండ్రంగి గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు ఆర్.ఎస్.దేముడుబాబు బుధవారం మృతి చెందారు. అయితే చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందారు. మృతుడు దేముడుబాబు గతంలో పాండ్రంగి పి ఎ సి ఎస్ అధ్యక్షుడుగాను, డి సి ఎం ఎస్ డైరెక్టర్ గాను పదవులు చేపట్టి ప్రజలకు సేవలు అందించారు. అలాగే గతంలో తమ భార్యను గ్రామ సర్పంచగా ఎన్నిక చేసి ప్రజల మన్నలను పొందారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**భీమునిపట్నం ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

ఏపీ ఈపీడీసీఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 3 లో గల 11 కేవీ వెల్లంకి రూరల్ మరియు 11 కేవీ వేములవలస ఇండస్ట్రియల్ ఫీడర్ లైన్ లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుటకు మరియు ఇతర మరమ్మతుల నిమిత్తం జె.వి. అగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు తదితర ప్రాంతాలకు గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా అంతరాయం ఏర్పడుతుందని పోలాకి .శ్రీనివాసురావు , ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్ జోన్-3 విశాఖపట్నం వారు సూచనలు జారీ చేశారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో టాపర్‌గా నిలిచిన విద్యార్థిని ఎం.వర్షిణి

## చిట్టివలస బాలికల పాఠశాలలో 94 శాతం ఉత్తీర్ణత.





**తగరపువలస ఏప్రిల్ 23 ప్రభాత వార్త :**

భీమునిపట్నం మండలం చిట్టివలస జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మాదాబత్తుల .వర్షిణి 588 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచింది. ఈ పాఠశాల నుంచి పదవ తరగతి పరీక్షలు 54 మంది రాయగా 51 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో 41 మంది ఫస్ట్ క్లాస్ సాధించారు. 588 మార్కులుసాధించిన మాదాబత్తుల.వర్షిణి ని ప్రధానోపాధ్యాయురాలు ఎం. రోజామణి, ఉపాధ్యాయులు అభినందిస్తూ సత్కరించారు.

# ఏపీలో ఎస్సీ ఎస్టీ సెల్ పోలీస్ స్టేషన్ల డిఎస్పీలను వెంటనే నియమించాలి

### మే 5న ఛలో విజయవాడ మహాధర్నా కార్యక్రమం - బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు చందు వెల్లడి

**విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త**



ఏపీలో 98మంది ఎస్సీ ఎస్టీ సెల్ పోలీస్ స్టేషన్ల డిఎస్పీలను నియమించాలి అని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు చందు వెల్లడిరచారు. బుధవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎసీస ఎస్టీ సెల్ పోలీస్ స్టేషన్ల డిఎస్పీలను వెంటనే నియమించాలి అని ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కె పవన్‌కళ్యాణ్ చొరవ తీసుకోవాలని కోరారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సొంత నియెఆజకవర్గంలోని మల్లాంలో దళితులను గ్రామ బహుష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితుల దాడులు పట్ల హెూం మంత్రి , డిజిపిలకు చిత్తశుద్ధి లేదని వివరించారు. మా సంఘాలు అన్ని కలిసికట్టుగా మే నెలలో 5వ తారీఖ/న విజయవాడ లో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఏపీలో 2024సంవత్సరంలో గుట్టు చప్పుడు కాకుండా 98మంది ఎస్సీ, ఎస్టీ స్పెషల్ పోలీస్ స్టేషన్ల డిఎస్పీలను రాష్ట్ర వ్యాప్తంగా పోస్టింగ్లను రద్దు చేసిందని చందు ఆరోపించారు.ఈ స్పెషల్ డిఎస్పీల వ్యవస్థను ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని బలపరచడానికి ఎస్సీ ఎస్టీ బాధితుల వర్గానికి మెరుగైన సత్వర న్యాయాన్ని అందించడానికి పటిష్టంగా ఈ చట్టాన్ని అమలు చేయడానకి జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల ద్వారా 2014వ సంవత్సరంలో ఈ స్పెషల్ డిఎస్పీల వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పీ లను 2024లో పోస్టింగులు రద్దు చేసినప్పటికి కొత్త ప్రభుత్వం బాధ్యతలు తీసుకున్న తర్వాత ఈ విషయం వారికి తెలిసిన ఏమాత్రం సమస్య పరిష్కరించలేదని ఆ దిశగా పరిష్కారం స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సమ సమాజం సిగ్గుపడేలాసనాతన ధర్మమే తమ అభిమతం అని చెప్పుకుంటున్న పవన్ కళ్యాణ్ సొంత నియెఆజకవర్గంలో దళితులను సాంఘిక పరిష్కార బహిష్కరణపై నోరు విప్పకపోవటం చాలా అన్యాయం అని అన్నారు. ఈసమస్యను పరిష్కారం చేయకుండా చట్టాన్ని నీరు కార్చేరకంగా ప్రభుత్వం వ్యవహరిస్తే తప్పకుండా తిరుగుబాటు ఉద్యమం తప్పదని అందుకు రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ సంఘాలను ఇతర ప్రజా సంఘాలను కలిసొచ్చే రాజకీయ పార్టీలను ఏకం చేసి విజయవాడ నడిబొడ్డున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో బహుజన సేన రాష్ట్ర నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, ఓంకార్ విధసం సహాయక కన్వీనర్ , ఎస్టీ అధ్యక్షులు నాయకులు మూడే రూపక్ నాయక్ భాను ప్రకాష్ హరినాయక్, బహుజన సేన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్ర దాడిలో మృతి చెందిన

## విశాఖ వాసులకు జనసేన నివాళి...



**భీమునిపట్నం ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన విశాఖ వాసులకు నివాళు లర్పిస్తూ ఒకటవ వార్డు జనసేన అధ్యక్షురాలు పరిమి.భువనేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి తగరపువలస జంక్షన్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, మృతులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్రం ఉగ్రవాదులపై ప్రతి కార్య చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## హనుమాన్ శోభాయాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన హీరో లగడపాటి విక్రమ్ సహదేవ్



అనకాపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

శనివారం మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమయ్యే హనుమాన్ శోభాయాత్రకు సంబంధించిన పోస్టర్ ను అనకాపల్లి చిత్రం హీరో లగడపాటి విక్రమ్ సహదేవ్ ఆవిష్కరించారు. సినిమా యూనిట్ హిందూ సంస్థలతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా హీరో విక్రమ్ సహదేవ్ మాట్లాడుతూ హనుమాన్ జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, విశ్వాన్ని రక్షించే సమగ్ర హనుమంతుడికి ఉందని అన్నారు. అంతటి బలశాలి నిరంతరం శ్రీరామ్ జపమే అతని శక్తికి కారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆదారి కుమారస్వామి సినిమా యూనిట్, ప్రొడ్యూసర్ కాండ్రేగుల కుమార్ రాజా. నూకాంబిక దేవస్థానం డైరెక్టర్ కొడుకుల శ్రీకాంత్, మా ఊరి జయప్రకాష్ కొండలరావు, బొడ్డేడ వెంకటరమణ, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ ఆదారి సూర్య ప్రకాశరావు రాజు.. మరియు హిందు సంస్థ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాలలో సత్తా చాటిన గురుకుల పాఠశాల విద్యార్థులు

అనకాపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



పట్టణంలో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమైన ప్రతిభ కనబరిచారు. ఎస్.సంజయ్ 573 మార్కులతో ప్రథమ స్థానంలో, రెండో స్థానంలో నిలిచారు 562 మార్కులతో బర్ల యశ్వంత్, 562 కె.రోహిత్ మూడో స్థానంలో నిలిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 65 మంది విద్యార్థులు తమ గురుకులం నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయగా, 20 మంది విద్యార్థులకు 500 మార్కులు దాటి వచ్చాయని, విద్యార్థులు అందరూ కూడా పదో తరగతి పరీక్షలు 100% ఉత్తీర్ణత పొందారని తెలియజేశారు. ఈ సందర్భంగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తల్లిదండ్రుల కమిటీ వ్యవస్థాపక చైర్మన్ కర్రి గంగాధర్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గొర్లె నాయుడు, గురుకుల పాఠశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో శ్రీ ప్రకాష్ ప్రభంజనం

పాయకరావుపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త





నేడు విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కన బరిచారు నందవరపు భాను తేజస్ 594 /600, సామి రెడ్డి గీతిక 593/600, కడిమి అర్జున రేఖ 592/600, సకురు రుత్విక 592/ 600, మాదాన స్నేహిత్ 590/600 మార్కులు సాధించి అగ్రగాములుగా నిలిచారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి తెలిపారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుతున్నారని అదే ఆనవాయితీ ని ఏదాది కూడా కొనసాగించి మెరుగైన ఫలితాలను సాధించారని నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన వీరందరూ భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు 550 మార్కులకు పైగా 91 మంది విద్యార్థులు సాధించారని, 500 పైగా మార్కులు 155 మంది సాధించారని ఆయన తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత సిహెచ్వి కే నరసింహారావు, సీనియర్ ప్రిన్సిపల్ ఎం వివిఎస్ మూర్తి, ప్రధానోపాధ్యాయులు డివి శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## 10వ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన ప్రతిభ విద్యాలయం



సబ్బవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ప్రతిభ విద్యాలయం, సబ్బవరం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభకనబర్చింది. మొత్తం 134లో బాలురు 81, బాలికలు 53 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వి.గ్రీష్మంత్ చరణ్ 593 మార్కులు సాధించి పాఠశాల టాపర్, సబ్బవరం మండల ఫస్ట్ గా నిలిచారు. జి. యజ్ఞశ్రీ, జి.గీతా చంద్రికలు 591 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచారు. కె.స్వజన 589 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచారు.550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 47 మంది 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 86.పాఠశాల విద్యార్థుల ప్రతిభను స్కూల్ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, ప్రిన్సిపాల్ అన్నీ జోసెఫ్, డైరెక్టర్ శరత్ తేజ, హెడ్ మిస్ట్రెస్ కనకమహాలక్ష్మి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల విజయానికి కారకులైన ఉపాధ్యాయులకూ సహకరించిన తల్లిదండ్రులకూ ధన్యవాదాలు తెలిపారు. ఈ ఫలితాలు పాఠశాల విద్యా ప్రమాణాలను, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి పట్ల నిబద్ధతను చాటిచెప్పుతున్నాయని తెలిపారు.

## మాడుగులలో ఉచిత మెగా దంత వైద్య శిబిరంకు విశేష స్పందన


వి.మాడుగుల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మాడుగులలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా దంత వైద్య శిబిరం కు విశేష స్పందన లభించింది. బుధవారం మండల కేంద్రం స్థానిక వైభవ సీతా రామాలయం వద్ద కేజే పురం గ్రామానికి చెందిన భానోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకుడు రాపేటి రామ కొండారావు నేతృత్వంలో "అనిల్ నీరుకొండ (ఎన్ఆర్ఐ ఆసుపత్రి" (సంగివలస) వారి సహకారంతో, మాడుగులగ్రామం, బొడ్డేడ గంగాధర్ (విశ్వహిందూ పరిషత్, మండలసేవాప్రముఖ్) ప్రోత్సాహంతో "ఉచిత మెగా దంత వైద్య శిబిరం" నిర్వహించారు. ఈ శిబిరంలో నిపుణులైన దంత వైద్యులు చేత దంత పరీక్షలుజరిపి, వారి దంత సమస్యలు పరిష్కరించి మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వీరిలో ఎవరికైనా ట్రీట్మెంట్ అవసరమైన వారికి మరుసటిరోజు బస్ ఏర్పాటు చేసి వారిని హాస్పిటల్ కి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. అనిల్ నీరుకొండ వైద్య నిపుణులు డాక్టర్ సాయి (ప్రహర్), పి.ఆర్. వో.ఎన్. శ్రీనివాస్, హౌస్ సర్జన్స్ వరుణ్, భావన, పూర్ణిమ, గాయత్రి, శిరీష, శర్వాణి,పీజీ డాక్టర్లు అనూష, సుమఖ, సిస్టర్ కమల పాల్గొని 86 మంది పేషంట్ హాజరు కాగా వారిని పరీక్షించి 60 మందిని ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. మాడుగుల నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ సీడీసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, చీడికాడ మండలం బీజేపీ నాయకులు శివాజీ రాజు, మాజీ ఎం.పి.టి.సి. అప్పాన భాస్కర్ రావు, మాడుగుల పంచాయతీ ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమానికి విశేష స్పందన..

### అక్కడికక్కడే సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రత్యేక చర్యలు -ప్రజా సమస్యల పరిష్కరించడానికి జనవాణి కార్యక్రమం ఎమ్మెల్యే సుందరపు




ఎలమంచిలి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త


పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఆధ్వర్యంలో జనవాణి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలోని ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని తమ వినతులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్కు అందజేశారు. అధికారులు కూడా అక్కడే ఉండడంతో అక్కడికక్కడే పరిష్కారమయ్యే సమస్యలు పరిష్కరించే చర్యలను చేపట్టారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి సమస్య రాకూడదని, సమస్య అనేది ఉంటే వెంటనే పరిష్కరించేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ జనవాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సక్రమంగా వినియోగిం చుకోవాలి అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బి, కూటమి నాయకులు,జనసేన నాయకులు రాందాసు, పిట్టా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, లాలం సోమ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, పూటకూటి రమేష్, సతీష్, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో 10 పరీక్షల్లో ఉత్తీర్ణత 82%

### గుండుపాల విద్యార్థిని మండల్ ఫస్ట్... ఎల్ పురం హైస్కూల్ సెకండ్..థర్డ్

గొలుగొండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త





10 తరగతి పరీక్షల్లో మండలంలో 82% ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు సత్యనారాయణ, మూర్తి తెలిపారు. మండలంలో ఏడు హైస్కూలు ఒక కస్తూరి బాయ్ పాఠశాల నుండి వ్యాడులు 558 మంది పరీక్షలకు హాజరయ్యారు వీరిలో 452 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. మండలంలో పరీక్షల్లో గుండుపాల ఎల్ పురం గొలుగొండ వాసపల్లి గౌతమి 566 మార్కులతో ప్రథమ స్థానం లో నిలవగా ఎల్ పురం పాఠశాలకు చెందిన విద్యార్థి సిద్ధ బత్తుల రమ్య 565తో రెండో స్థానం 564తో మరో విద్యార్థి మూడో స్థానంలో నిలిచారు.

## తీవ్రవాదులు దాడిలో మృతి చెందినవారికి సంతాపం తెలియజేసిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



ఎలమంచిలి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకలపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించారు ఈ దుశ్చర్యం ఖండించి మృతులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియజేస్తూ మూడు రోజులు పాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారు. బుధవారం ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండాను అవగతం చేస్తూ సగం వరకు దించి ఉంచాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా మెయిన్ రోడ్డు వద్ద జమ్మూ కాశ్మీర్‌లోని తీవ్రవాదులు చేతిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖపట్నంకు చెందిన జెఎస్ చంద్రమౌళి కి మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉగ్రవాది దాడిలో చనిపోయిన చంద్రమౌళి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ బాధను తట్టుకునే శక్తిని పొందాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో దూసుకుపోతుందని ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందని, ఇలాంటి సందర్భంలో తీవ్రవాద చాలా దారుణమైన చర్యని అన్నారు. తీవ్రవాద చర్యను తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటి దుశ్చర్యలు పాల్పడడం చాలా దారుణమైన విషయమని అన్నారు. కూటమి నాయకులు భవాని శంకర్ ,రాందాసు, మండల పార్టీ అధ్యక్షుడు బాబ్జి, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, కరణం రవికుమార్, పిట్టా శ్రీనివాసరావు, కొటారు శ్రీనివాసరావు, సతీష్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్ల శ్రీనివాసరావు, మెప్మా సి ఎం ఎం పద్మావతి, మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే అందరికి అందుబాటులో ఉండేలా జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు

సబ్బవరం ఏప్రిల్ 23 ప్రభాతవార్త



సబ్బవరం మండలంలో సబ్బవరం మేజర్ పంచాయతీలో ప్రజలసమస్యలపరిష్కారం కోసమే అందరికి అందుబాటులో ఉండేలా జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు. సబ్బవరంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయం అంటే దేవాలయం లాంటిదని అన్నారు, రానున్న రోజుల్లో ప్రజల సమస్యల పరిష్కారం కోసంప్రతిఒక్కరూకార్యాలయాన్నిసంప్రదించవచ్చని,తాను తనతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం అందుబాటులో ఉంటామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో కుమ్ములాటలకు తావే లేకుండా మూడు పార్టీలు కార్యకర్తలనుఅభిమానులను సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతామని ఈ విషయంలో ఎటువంటి అపోహలకు తావివ్వొద్దని ఆయన కోరారు. జమ్మూ కాశ్మీర్లో జరిగిన దౌత్యకాండ కు వ్యతిరేకంగా కార్యకర్తలతో ఆయన మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో వందలాదికూటమినాయకులు మండల జనసేన అధ్యక్షుడు కరి కనకరాజు, సాలాపు వెంకటేశ్వరరావు, ఇందలవెంకటరమణ,బెహరా భాస్కరరావు, సరగడం ఝాన్సీ లక్ష్మీ రాము, బంతి కోళ్ల పద్మ, బైలపూడి దేముడు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, కర్రి కనకరాజు, వనంసత్యనారాయణ, గవర అప్పారావు దొడ్డి సూరి ప్రకాష్ రావు, గండి దుర్గాప్రసాద్, సింగంపల్లి శ్రీనివాసరావు, ఉగిన లక్ష్మీ రాము, అక్కిరెడ్డి దుర్గ నాయుడు, గొర్లి చైతన్య గొర్లి కుమారస్వామి, వనం సత్యనారాయణ, గంప నర్సింగరావు, బంతి కోళ్ల పద్మటిశేఖర్జెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం గ్రామంలో ఉండే పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాల చేర్పించాలి



సబ్బవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

సబ్బవరం మండలంలో ప్రభుత్వ పాఠశాలలు పిల్లల సమగ్ర వికాసానికి నిల యాలు అని పిల్లల ఉజ్వలభవిష్యత్తు కోసం గ్రామంలో ఉండే పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాల చేరాల్సిందిగా సబ్బవరం మండల విద్యాశాఖ అధికారి ఎస్.లక్ష్మణరావు తల్లి దండ్రులకు పిలుపునిచ్చారు. బాటజంగాల పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు విద్యా సంవత్సర ముగింపు సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్-తల్లిదండ్రుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ పాల్గొన్నారు. బాటజంగా లపాలెం గ్రామ సర్పంచ్ పడాలవెంకటరమణ ఉపాధ్యాయులు తయారు చేసిన అడ్మిషన్ల కరపత్రాన్ని, గోడపత్రికలను ఆవిష్కరించారు. పిల్లల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ సౌకర్యాలను ఉచితంగా ఉపయోగిం చుకుని ఎక్కువ మందిని విద్యార్థులను చేర్పించవలసిందిగా గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన జానపద కోలాటం నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తరగతి వారీగా మంచి ప్రతిభ సాధించిన పిల్లలందరికీ బహుమతులు అందించారు. పాఠశాల కమిటీ చైర్మన్ బోలెం శంకర్రావు, స్కూల్ హెచ్ఎం పి.తమ్మారావు, టీచర్ వై.శిరీష, స్కూల్ కమిటీ సభ్యులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

ఎలమంచిలి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

33/11 కె.వి ఎలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలోని ఎలమంచిలి టౌన్ వన్ ఫీడర్ 11 కెవి ఎలమంచిలి టౌన్ ఫోర్ ఫీడర్ సంబంధించి కొత్త ఫీడర్ లైన్ నిర్వహణ కొరకు సంబంధించిన లైన్ నిర్వాహన పనులు ఆర్ డి ఎస్ ఎస్ లైన్ మెయింటినెన్స్ పనులు చెట్లు కొమ్మలు తొలగించుటకు నిమిత్తము సమయం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పట్టణములోని మిలటరీ కాలనీ, కొత్తపేట, యాదాద్రి కాలనీ, స్టేషన్ రోడ్, మెయిన్ రోడ్, ద్వారకా నగర్, నెహ్రూ నగర్, ఎర్రవరం, కొత్త ఎర్రవరం, లైన్ కొత్తూరు, సోమన్నపాలెం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేడినని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె రాజశేఖర్ తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## భక్తి శ్రద్ధలతో మైచర్లపాలెంలో శ్రీ కనకదుర్గ గద్దె ఏర్పాటు

### అమ్మను దర్శించుకున్న రాష్ట్ర హౌసింగ్ చైర్మన్ బత్తుల



చోడవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

చోడవరం మండలంలోని మైచర్లపాలెం గ్రామం లో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ కనక దుర్గమ్మ గద్దె ఏర్పాటు చేసినట్లు మాజీ సర్పంచ్ బూరె కనక నరసింహం తెలియజేశారు. వేద మంత్రాల నడుమ రుత్విక్ పరిషత్తు, మహాన్యాస పూర్వక రుద్రం, దుర్గా హోమం ల తో భక్తిశ్రద్ధలు నడుమ శ్రీ కనకదుర్గ మాత గద్దె ఏర్పాటు చేసినట్లు తెలిపారు అనంతరం చుట్టుపక్కల గ్రామ ప్రజలు, భక్తులకు మహా అన్న సమారాధన నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ బూరె కనక నరసింహం (బుజ్జిబాబు) తెలియజేశారు. పూర్వీకుల కాలం నుండి తరతరాలుగా గ్రామ ఇలవేల్పుగా కొలువు దీరిన శ్రీ కనక దుర్గమ్మ గద్దెను భక్తులు, గ్రామ పెద్దలు సహకారం తో పునర్నిర్మించినట్లు తెలిపారు. వేకువ జామునే పట్టణ వేద పండితులు ధవళ ప్రసాద్ వారి ఆధ్వర్యంలో స్వస్తి వాచ వాచకములు, దుర్గా హోమం తో పుణ్య దంపతుల చేతుల మీదుగా అమ్మవారు గద్దెను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భక్తులు తాతయ్య బాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి చుట్టుపక్కల గ్రామ ప్రజలందరకు మహా అన్న సమారాధన నిర్వహించా మన్నారు. సాయంత్రం అమ్మవారు పుట్టుక పాట ఏర్పాటు చేసామన్నారు. గ్రామ సర్పంచ్ బూరె మాణిక్యం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని కనకదుర్గ ఆశీర్వచనములు పొందినట్లు తెలియజేశారు.

## టెన్త్ పరీక్షల్లో 80 శాతం ఉంది ఉత్తీర్ణత సాధించిన మాకవరపాలెం

మాకవరపాలెం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో 10వ తరగతి పరీక్షల్లో 80 శాతం ఉత్తీర్ణత సాధించిందని ఎంఈఓ 2 మూర్తి తెలిపారు. మేరకు బుధవారం ప్రభుత్వ విద్యాశాఖ విడుదల చేసిన పదవతరగతి పరీక్షలలో మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. మేరకు మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జగదీశ్వర్ రావు 580 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు. రెండవ స్థానంలో జి. కోడూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ చెందిన విద్యార్థి చవ్వాకుల స్వామి నవదీప్ 580 సాధించి రెండవ స్థానంలో నిలిచారు. మూడవ స్థానాన్ని గిడుతూరు జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన విద్యార్థి రామిరెడ్డి సంపత్ 571 ఎప్పుడు సాధించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మూర్తి మాట్లాడుతూ కవరపాలెం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రథమ ద్వితీయ ద్వితీయ స్థానాలు సాధించడం అభినందనీ యమన్నారు. అదే విధంగా మాకవరపాలెం మండలంలో పదో తరగతి పరీక్షలో హాజరైన విద్యార్థులు 80 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు.

## పాత్రికేయుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

### రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు



అనకాపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

అక్రెడిటేషన్ నియమావళికి సంబంధించిన జీవోను ప్రభుత్వం వెంటనే విడుదల చేయా లని, అర్హులైన జర్నలిస్టులందరికీ సకాలంలో అక్రెడిటే షన్లు ఇవ్వాలని ఎపియుడబ్ల్యుజే ఉత్తరాంధ్ర జిల్లా శాఖల ఉమ్మడి కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది.బుధవారం అనకాపల్లి రోటరీ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన సదస్సుకు ఎ.పి.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు అధ్యక్షత వహించారు. వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కుంటున్న సమస్యలపై సమావేశం వివరంగా చర్చించి పలు తీర్మానాలను ఆమోదించింది.



అధ్యక్షత వహించిన ఐవి సుబ్బారావు మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినా ఇంతవరకూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టు వ్యతిరేక విధానాలు అను సరించి తీవ్ర వ్యతిరేకతను మూట కట్టుకున్నదని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం సమస్యలు జర్నలిస్టుల సమస్యలు వింటున్నదని, సానుకూలంగా స్పందిస్తున్నదని అయితే అమల్లో జాప్యం జరుగుతోం దని ఐ.వి. సుబ్బారావు విమర్శించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమి స్తామని అన్నారు. ఏలూరులో సాక్షి కార్యాలయంపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ దేశంలో మీడియా స్వరూప స్వభావాలు పూర్తిగా మారిపోయా యని, సోషల్ మీడియా విస్తరణ వల్ల జర్నలిజం లక్షణాలను పునర్నిర్వచించాల్సిన అవసరం ఏర్పడిందని, ఈ నేపథ్యంలో మీడియా స్థితిగతులను అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఐజేయూ డిమాండ్ చేస్తున్నదని వివరించారు. జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు వృత్తి గౌరవాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మే 31వ తేదీ నాటికి ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రెడిటేషన్ల గడువు ముగుస్తున్నందున మరోసారి గడువు పొడిగించకుండా ప్రభుత్వం వెంటనే అక్రెడిటేషన్ రూల్సు జీవోను విడుదల చేయాలని సమావేశం ఆమోదించిన తీర్మానంలో డిమాండ్ చేశారు. ఇప్పటికే రెండుసార్లు పాత అక్రెడిటేషన్ల గడువును పొడిగించి కూటమి ప్రభుత్వం అనవసరపు జాప్యం చేసిందని, దాంతో వేలాదిమంది జర్నలిస్టులు అక్రెడిటేషన్ లేక ఇబ్బందులు పడుతున్నారని ఆ తీర్మానంలో పేర్కొన్నది. అక్రెడిటేషన్ల సమస్యపై అవసరమైతే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని సమావేశం హెచ్చరించింది. ఏలూరులో సాక్షి కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుచరుల చర్యను సమావేశం మరో తీర్మానంలో తీవ్రంగా ఖండించింది." పత్రికా కార్యాలయాలపై దాడి చేయడమంటే పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడమేనని, ప్రజాస్వామ్యంలో భౌతికదాడులకు స్థానం లేదని" ఆ తీర్మానం పేర్కొన్నది వెంటనే బాధ్యులను అరెస్టు చేయాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. కూటమి ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న గిరిజనేతర పాత్రికేయులకు పరిసరాలలోని మైదాన ప్రాంతాల్లో ఇంటి స్థలాలు కేటాయించాలని సమావేశం కోరింది.వర్కింగ్ జర్నలిస్ట్ ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ఉమ్మడి రాష్ట్రంలో అమల్లో ఉన్న జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ పథకాన్ని పునరుద్ధరించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఐజేయు కార్యవర్గ సభ్యులు సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, అనకాపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్, మద్దాల రాంబాబు, ఈశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు సిహెచ్ఎల్బి స్వామి, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చింతల కిషోర్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంటకోట జోగినాయుడు, కోరాడ చంద్రరావు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్ల భాస్కర్, భీమర శెట్టి గణేష్, భీమరశెట్టి నూకేష్, సర్వా రావు (అవ్వ),జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట అప్పారావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా, రాష్ట్ర నాయకులు రామచంద్ర రావు, చంద్రమోహన్, రాము, నాగరాజు, కిషోర్‌లతోపాటు అనకాపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరానికి వేళాయే! : గ్రంథాలయాధికారి కే.జనార్ధన్

నక్కపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మండలంలోని చినదొడ్డిగల్లు శాఖా గ్రంధాల యంలో పెద్దఎత్తున విద్యార్థుల విజ్ఞాన వేసవి శిబి రాన్ని జిల్లా గ్రంధాలయ శక్రటరీ ఆదేశాలమేరకు నిర్వహించనున్నట్లు గ్రంధాల యాధికారి కే.జనా ర్ధన్ తెలియజేశారు. బుధవారం దీనికి సంబంధిం చిన కరపత్రాలను స్థానిక పాఠశాల హెచ్.ఎమ్. కవితకు అందించారు. ఈనెల 28 నుండి జూన్ ఆరు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి శిబిరం ఒక వ్రాసి, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వేసవి శిబిరంలో విద్యార్థులకు ఆయా రిసోర్స్ పర్సన్‌లచే వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, కథలు చదివించి పోటీలను నిర్వ హించడం, పద్యపఠనం పోటీలు,స్పోకెన్ ఇంగ్లీష్, క్రీడలు, మెదడుకు పదును పెట్టే చదరంగం, మ్యూజికల్ చైర్, కవిసమ్మేళనం, పేపర్ క్రాఫ్ట్ వంటి వివిధ అంశాలపై పోటీలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. ముగింపు రోజున ప్రముఖుల చేతులమీదుగా బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు విజయ, రాజేష్, ఆదిలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వపాఠశాలల విద్యార్థులు

నక్కపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



పదవతరగతి ఫలితాలలో మండలంలో ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. 588 మార్కులతో వేంపాడు హైస్కూల్ విద్యార్థి మండలంలో ప్రథమస్థానంలో నిలవగా, ఇదే పాఠశాల నుంచి మరో విద్యార్థిని 577, నక్కపల్లి గర్ల్స్ హైస్కూల్ నుంచి మరో విద్యార్థిని 577 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారని మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ తెలిపారు. ఇదిలాఉండగా పాఠశాలలవారీగా ఉద్దండపురం హైస్కూల్‌లో 43 మందికి 38 మంది ఉత్తీర్ణత సాధించి 569 మార్కులు సాధించారన్నారు. 56 మందికి 48 మంది ఉత్తీర్ణత సాధించి 541 మార్కులు సాధించారని, గొడిచర్ల హైస్కూల్‌లో 145కి 105 మంది ఉత్తీర్ణత సాధించి 564 మార్కులతో నిలిచారన్నారు.అదేవిధంగా గురుకుల పాఠశాల నుండి 74 మందికి 67, డిఎల్ పురంలో 61కి 48 మంది, రాజయ్యపేటలో 50 మంది హాజరుకాగా 23మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో 90కి 67 మంది, జానకయ్యపేటలో 91కి 44 మంది,పెదబోదుగల్లం హైస్కూల్‌లో 23 మందికి 16 మంది, స్థానిక బాలుర హైస్కూల్ లో 121 మంది హాజరుకాగా 61 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సందర్భంగా మండలవిద్యాశాఖాధికారి మాట్లాడుతూ మండలం మొత్తం 956మంది కిగాను 693 మంది ఉత్తీర్ణత సాధించి 72 శాతాన్ని సాధించడం జరిగిందన్నారు. మండలంలో మంచి ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్‌తో పాటు గ్రామపెద్దలు అభినందించారు. ప్రొఫెసర్ ను అవుతా: "బొడ్డు నాగ స్వాతి" మండలంలోని బాలికోన్నత పాఠశాలలో నక్కపల్లి కి చెందిన బొడ్డు నాగ స్వాతి పదో తరగతి పరీక్షల్లో 577 సాధించింది. ఈ మేరకు విద్యార్థిని స్వాతి మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రోత్సాహం ఉపాధ్యా యుల సహకారంతో మార్కుల సాధించగలిగానని, గణిత విభాగానికి ప్రొఫెసర్ అవ్వాలని ఆశ ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న సూర్య ప్రకాష్ రావు, తల్లి వరలక్ష్మి ప్రభుత్వ పాఠశాలలో చదివించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. స్వాతికి మంచి మార్కులు రావడం పట్ల ఉపాధ్యాయులు అభినందించారు.



## సెల్ టవర్ ఎక్కిన రైతు- అడ్డుకున్న అధికారులు.!

నక్కపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



తన భూమి వేరే వారు పేరున ఆన్లైన్లో చూపిస్తున్నట్టు ఆవేదన వ్యక్తం చేసిన ఒక రైతు సెల్ టవర్ ఎక్కే ప్రయత్నం మండలంలోని చేసిన పరిస్థితి.! మండలంలోని వేంపాడు చెందిన కుర్ర రమణ తన భూమి ముత్తాత సన్యాసి పేరున 30సెంట్లు ఆన్లైన్‌లో చూపిస్తుందని చెప్పి సాగు చేసుకోవడానికి వెళితే వెళ్ళగా మరొకరు అడ్డుకుంటున్నారని తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తికి కు ఫిర్యాదు చేశారు. ఇది ఇలా ఉండగా న్యాయం చేయాలంటూ అక్కడినుంచి వెళ్ళి కార్యాలయం ఎదుట ఉన్న సెల్ టవర్ ఎక్కే ప్రయత్నం చేయగారెవెన్యూ అధికారులు, పోలీసులు అడ్డుకుని సర్దిచెప్పారు. భూమిలో సాగు మొదలుపెడితే పరిశీలించి నీకు పాస్ బుక్ ఇస్తామనిఅభ్యంతరం తెలుపుతున్న వారుఆధారాలు లేకుండా భూమిలోకి వస్తె పోలీసులకి ఫిర్యాదు చేయాలని ఆ రైతుకి సూచించారు.వీఆర్వో రమేష్ కు విషయాన్ని తెలియజేసి ఆయన ద్వారా రమణ ను అడ్డుకుంటున్న వారికి చెప్పించిరమణికి తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి భరోసా ఇచ్చారు.

## సూపర్ 50లో ఉత్తమ ఫలితాలు సాధించిన గిరిపుత్రులు.. పది ఫలితాల్లో బాలికలదే పై చేయి



పాడేరు,ఏప్రిల్23,ప్రభాతవార్త

సూపర్ 50 ప్రత్యేక శిక్షణ పొందిన విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ మార్కులను సాధించారు. 50 మంది విద్యార్థుల్లో బాలికలే పై చేయి సాధించారు. గుత్తులపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో 28 బాలికలకు, దిగు మోదాపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో 22 మంది బాలురకు పదవ తరగతి పరీక్షలకు ప్రత్యేక బోధన అందించారు. 50 మంది విద్యార్థినీ, విద్యార్థుల్లో 49 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఒక్కరు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. బాలికలలో కొంటా గంగా భవాని 600/577 మార్కులను సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. దుంపా పావని 567, గబ్బాడ ఈశ్వరమ్మ 566, కిల్లో అరుణ 565, జనపరెడ్డి రేవతి 558 మార్కులను సాధించారు. బాలురు ఎస్. త్రినాధ్ 600/569 మార్కులు, జి.మణికంఠ 550, జి. చరణ్ 535 మార్కులను సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. ఎస్. కిరణ్ 529, కె. చందు 528, వి. మోహనరావు 525 మార్కులను సాధించారు.

### కాలేజ్ ఆఫ్ ఎక్స్ లెన్సుకు 34 మంది ఎంపిక

సూపర్ 50 విద్యార్థుల్లో 34 మంది కాలేజ్ ఆఫ్ ఎక్సెన్సు ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. 19 బాలికలు, 15 మంది బాలురు ఎంపికయ్యారు. బాలికలు మారికవలస, విసన్నపేట కాలేజ్ ఆఫ్ ఎక్స్ లెన్సు ప్రవేశానికి అర్హత సాధించారు. బాలురు జోగంపేట కాలేజ్ ఆఫ్ ఎక్సెన్సుకు అర్హత పొందారని ఐటిడిఏ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ బుధవారం వెల్లడించారు.

### విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు

సూపర్ 50 విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విద్యార్థినీ, విద్యార్థులను మంచి శిక్షణ అందించి గిరిజన విద్యార్థుల విద్యా ప్రగతికి బాటలు వేసిన ఉపాధ్యాయులకు పూర్వపు పి. ఓ అభినందనలు తెలియజేసారు. వి. అభిషేక్ సూపర్ 50 కోచింగ్పై ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారని పేర్కొన్నారు.

## ఈనెల 24, 25 తేదీలలో 20 పాయింట్స్ చైర్మన్ పర్యటన

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

పాడేరు,ఏప్రిల్23,ప్రభాతవార్త

20 పాయింట్ల ప్రోగ్రాం చైర్మన్ లంక దినకర్ ఈనెల 24, 25 తేదీలలో ఏజెన్సీలో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 24 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు అరకువ్యాలి చేరుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి. ఎం. జన్మన్ పథకం అమలు తీరును పరిశీలిస్తారన్నారు. అరకువ్యాలీలో రాత్రి మకాం చేస్తారు. 25 వ తేదీన ఉదయం 10.30 గంటలకు పాడేరు చేరుకుని కలెక్టరేట్ కు సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షిస్తారు. మ. 2.30 గంటలకు పాత్రికేయులతో సమావేశ మవుతారు. అతరువాత కూటమి ప్రభుత్వ నేతలతో సమావేశ మవుతారు. అనంతరం అరకు వ్యాలీ చేరుకుని రాత్రి మకాం చేస్తారు. 26 వ తేదీన ఉదయం 6.00 గంటలకు బయలు దేరి వెళతారు.

## వాసవి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



పాడేరు,ఏప్రిల్23,ప్రభాతవార్త

వాసవి డిస్టిక్ వి216ఎ రీజన్ 4జోన్ 1 వాసవి క్లబ్ చీడికాడ మండల్ సభ్యుడు అయినటువంటి పుట్టా వెంకటరమణ చనిపోయిన కారణంగా ఇంటర్నేషనల్ వారు ప్రవేశ పెట్టినవంటి మహాప్రస్థాపం పథకం ద్వారా మా కుటుంబానికి 25 వేల రూపాయలు మన ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అయినటువంటి ఇరుకుల రామకృష్ణ అలాగే మహాప్రస్థాపం ఇంచార్జి వివిఎస్ సి%శీ%దిల్ కుమార్,డిస్టిక్ గవర్నర్ కొల్లూరి పార్వతి (పూర్ణిమ) ద్వారా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనాథ్ శ్రీనివాసరావు స్వయంగా వెళ్లి నా కుటుంబానికి 25 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్బు ప్రెసిడెంట్ భక్తుల వెంకట నాగేశ్వరరావు, జెడ్ సి శ్రీనాథ్ అప్పారావు, డిస్టిక్ ఇంచార్జ్ పుట్ట మల్లికార్జునరావు ఆర్సీ పుట్టా నానాజీ మరియు క్లబ్ సభ్యులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డుంబ్రిగుడలో 18 శాతం ఉత్తీర్ణత



డుంబ్రిగుడ,ఏప్రిల్23,ప్రభాతవార్త

మండలంలోని 10వ తరగతి రిజల్ట్ 13 పాఠశాలల నుంచి 573 మంది విద్యార్థులు హాజరు కాగా. 104 మంది విద్యార్థులు పాసయ్యారు. 468 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. మండలం 18 శాతం ఉత్తీర్ణత వచ్చింది. అరకు ప్రభుత్వ పాఠశాల నుంచి 509 మార్కులతో బాలిక ఉత్తీర్ణత సాధించింది. డుంబ్రిగుడ కేజీబీవీలో 40 మంది విద్యార్థులు గాను 0, సొవ్వా ప్రభుత్వ పాఠశాలలో 24 మంది గాను 0 శాతం వచ్చింది. మండలంలోని డుంబ్రిగుడ గ్రామానికి చెందిన శెట్టి సాయి నిశాంత్ గిజాన జాతికి చెందిన శెట్టి సోన్ కుమారుడు పెందుర్తి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ 600 మార్కులకు571 మార్కు సాధించాడు. తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, కుటుంబీకులు అభినందించారు.

## ప్రమాదకరంగా సోవ్వా రోడ్డు



డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండలంలోని సోవ్వా రోడ్డు బలియాగూడ సమీపంలో కేబుల్ వైర్ల కోసం రోడ్డుకు నానుకుని గోతులను తవ్వుతున్నారు. వారం రోజుల నుంచి తవ్వుతున్న వాటిని పూడ్చకుండా వదిలేయడంతో రోడ్డు ప్రమాదకరంగా మారింది. వర్షం పడినపుడు రాకపోకలకు తీవ్రతలయం వేరుపడుతుంది. వెంటనే పూడ్చాలని వారిని చెప్పిన పట్టించుకోవడంలేని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆ ప్రాంత ఆదివాసులు అంటున్నారు. రాత్రి సమయంలో వాహనదారులు తరచుగా ప్రమాదాలకు గురి అవుతున్న అధికారులు పట్టించుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే వాటిని పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

## హ్యూమన్ రైట్స్ మిషన్ సభ్యులకు అవగాహన సదస్సు

### సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు - ప్రభాకర్



అరకులోయ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

అరకులోయ గిరిజన భవనంలో బుధవారం హ్యూమన్ రైట్స్ మిషన్ సభ్యులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో మిషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని హ్యూమన్ రైట్స్ మిషన్ విధి విధానాల గురించి తెలియజేశారు. మానవ హక్కులను రక్షించేందుకు, ప్రజల హక్కులను కాపాడ దానికి మిషన్ సభ్యులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో ముఖ్యఅతిథి స్థానిక న్యాయవాది, హ్యూమన్ రైట్స్ మిషన్ సభ్యు శీలక్ కార్యదర్శి రత్నరాజు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ మిషన్ సభ్యులు మిషన్ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా పనిచేయాలన్నారు. అంతకు ముందు హ్యూమన్ రైట్స్ మిషన్ సభ్యులకు కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ గుర్తింపు కార్డులను అందజేశారు. కాగా సదస్సు హ్యూమన్ రైట్స్ మిషన్ జిల్లా అధ్యక్షులు టీ సరస్వతి, ఉపాధ్యక్షులు శెట్టి లక్ష్మి, జె కుమారి, డివిజనల్ అధ్యక్షులు మువ్వల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించింది. జిల్లా మీడియా కార్యదర్శి ఎల్ పైడిరాజు, వెల్ఫేర్ సెక్రెటరీ రూడి రమణమ్మ మిషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అప్ హోల్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ



హుకుంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండలంలోని అప్ హోల్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు, ఒంటరి మహిళకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేపట్టడం జరిగిందని ఆ సంస్థ చైర్మన్ ఏ ఫిలిప్ తిమోతి పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించి ఆర్థిక అభివృద్ధి చెందే దుకు తోడ్పాటు కల్పిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి నెల నుంచి మార్చి నెల వరకు మూడు నెలలపాటు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు 23 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం ఒంటరి మహిళలకు. నిరుపేదలకు, విధివంచితులకు మూడు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తమ సంస్థ లో శిక్షణ పొందిన మహిళలు ఆర్థిక స్తోమత లేక కుటుంబం ఇబ్బందులు ఉన్నవారికి ఈ రకంగా మిషన్లు సహాయం అంది స్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో డబ్బులు వెచ్చించి శిక్షణ పొంద కోవడానికి ఇబ్బంది పడుతూ ఆర్థికంగా వెచ్చించి శిక్షణ పొందుకోలేని వారికి ఈ అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గిరిజన మహిళలు సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో సంస్థ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు కార్యక్రమం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఒగిపాలెం గ్రామంలో బుధవారం నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు అనే కార్యక్రమంలో భాగంగా రాబోయే సీజన్లో ప్రతీ రైతు 30 రకాల పి.యం.డిఎస్ విత్తనాలను వేయాలని యం.ఓ.ఆర్పి కె.అప్పలరాజు ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. విత్తనాలు వేయడం వల్ల ఉపయోగాలను రైతులకు వివరించారు. బీజామృతం, ఘనజీవామృతం తయారు చేసి చూపించారు. ఈకార్యక్రమంలో టాటా ట్రస్టు కె అంజి, యం.సి.ఆర్పి కె.అప్పలరాజు, బసిఆర్పి లోవరెడ్డి, సత్యనారాయణ, లోవతాతి పాపారావు, చిన్నారి రైతులు పి పొట్టియ్య, కె.లక్ష్మి సన్నాసిరావు మఠం రాణి, కె లచ్చన్న, మణుగుల చిన్న బాలరాజు, కె రమణ, కె బాలాజీ మణుగుల బాలరాజు, జి సత్తిబాబు, కె రాంబాబు మణుగుల అన్నపూర్ణ, మణుగుల తాతారావు రైతులు పాల్గొన్నారు.

## మండలస్థాయి ప్రథమ స్థానంలో ఏ.పి.ఆర్ విద్యార్థి సబిత.. నూరుశాతం ఉత్తీర్ణత

### మండలంలో 92 శాతం ఉత్తీర్ణత



రాజవొమ్మంగి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

పదోతరగతి ఫలితాల్లో మండలంలో గల 10 ఉన్నత పాఠశాలల నుండి 458 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలను వ్రాయగా 423 మంది ఉత్తీర్ణత తో 92 శాతం ఫలితాలను సాధించడం జరిగిందని మండల విద్యాధికారి కె.వి.వి. సత్యనారాయణ దొర తెలిపారు. మండల స్థాయి ప్రథమ స్థానంలో రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాల విద్యార్థిని కుడుముల సబిత 550 మార్కులను సాధించింది. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాల విద్యార్థిని మేరీ ధన్యశ్రీ 549 మార్కులతో ద్వితీయ స్థానం, రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.శ్రీహృశికేష్ 547 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. వివరాలు ఇలా ఉన్నాయి. లాగరాయి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి 22 మంది పరీక్షలను వ్రాసి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించారు. రూపస్ డానీ 522 మార్కులు, పూజిత కౌనీ 506 మార్కులు సాధించారు. అమినాబాద్ గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో. 20 మందికి 12 మంది మాత్రమే ఉత్తీర్ణతను సాధించారు. ఎర్రంశెట్టి భువనేశ్వరి 543 మార్కులు, సాయి సత 524 మార్కులను పొందారు. సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాలలో 63 మందికి 57 మంది ఉత్తీర్ణత సాధించారు. బ్లెస్సీ 534, శిరిమహాలక్ష్మి 500, కావ్య 500 మార్కులను పొందారు. జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో 23 మందికి 21 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరబత్తుల చంద్రిక 520 మార్కులు, బి.పోశమ్మ 515 మార్కులను సాధించారు. బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమో న్నత పాఠశాలలో 53 మందికి 45 మంది ఉత్తీర్ణతను పొందారు. సురేంద్ర కుమార్ 465, సంకాబత్తుల పార్థు 458, సోముల సూర్యప్రకాష్ 448 అత్యున్నత మార్కులను సాధించారు. జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 16 మంది పరీక్షలను వ్రాయగా 15 మంది ఉత్తీర్ణతను పొందారు.గీతా ప్రసన్న 475 మార్కులు, యం.ఎస్. ఆర్ కుమారి 473, సాయి సత్యకుమారి 462 అత్యున్నత మార్కులను పొందారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల నుండి 25 మంది పరీక్షలను వ్రాయగా 24 మంది ఉత్తీర్ణతను సాధించారు.మేరీ ధ న్యశ్రీ 549 మార్కులు, నవ్యశ్రీ 529 మార్కులు, మహాలక్ష్మి 516 మార్కులను పొందారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల నుండి 59 మందికి 56 మంది ఉత్తీర్ణతను సాధించారు. గోపి మోహన్ 546 మార్కులు, బుటారి నాని 514 మార్కులను సాధించారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాల నుండి 80 మంది విద్యార్థినులు. పరీక్షలను వ్రాయగా 80 మంది ఉత్తీర్ణతను సాధించారు. మండల ప్రథమ స్థానంలో సబిత 550 మార్కులు, చింతల రాజేశ్వరి 545 మార్కులు, సోముల సత్యవాణి 530 అత్యుత్తమ మార్కులను సాధించారు. రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి 97 మంది పరీక్షలను వ్రాయగా 93 మంది ఉత్తీర్ణతను సాధించారు. నక్కా భార్గవ్ రుషికేష్. 547మార్కులు,కాయితి వరుణ్సందీప్ 545 మార్కులు, యాదగిరి గుణశేఖర్ 543 మార్కులను సాధించారు.

## ప్రజా సమస్యలు గ్రామ పరిధిలో పరిష్కరించాలి..

### సచివాలయంలో గ్రీవెన్స్ సెల్ ఉండాలి...జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



చింతూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ప్రజా సమస్యలు గ్రామాల పరిధిలోనే పరిష్కరించాలని, ప్రతి సచివాలయం పరిధిలో గ్రీవెన్స్ సెల్ ఉండాలని జిల్లా కలెక్టర్ దినేష్కుమార్ అధికారులను అదేశించారు. బుధవారం చింతూరు పర్యటన నకు వచ్చిన ఆయన చింతూరు ఐటీడీఏ పిఓ అపూర్వ భరత్తో కలిసి గ్రీవెన్సెలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యలు చెప్పుకోవటానికి నాలుగు మండలాల నుండి ప్రజలు వందల సంఖ్యలో తరలి రావటంతో వారి సమస్యలు విన్న కలెక్టర్ వాటిని పరిస్కారించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారులు గ్రామాల పరిధిలో సమస్యలను పరిష్కరిస్తే ఇంత మంది గ్రీవెన్స్కు రారని, ఇటువంటి పరిస్థితి మరోసారి ఉద్భవించకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను అక్కడే పరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇన్ని సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి ఉన్నతాధికారుల పరిధిలో ఉండదని కింది స్థాయి అధికారుల వద్ద పరిష్కారం గాని సమస్యలు కోసం మాత్రమే ఉన్నతాధికారుల వద్దకు ప్రజలు వచ్చేలా క్రింది స్థాయి సిబ్బంది పనిచేయాలని ఆయన సూచించారు. సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవారం 146 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితులకు సంబంధించిన ఆర్ అండ్ అర్ ప్యాకేజీకి 67 దరఖాస్తులు, భూ సమస్యలకు సంబంధించిన 10 దరఖాస్తులు, జీవన ఉపాధికి ఒక దరఖాస్తు, స్కూల్ అడ్మిషన్ కొరకు ఐదు దరఖాస్తులు, ఇతరులు 63 దరఖాస్తులు రావడం జరిగిందని వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బాలకృష్ణ, చంద్రశేఖర్, నరసయ్య, వెంకటేశ్వరరావు, నాగమణి, లక్ష్మీపతి, ఏపీవో జనరల్ జనార్ధన రావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యం.రుక్మాండయ్య, ఎడియం అండ్ హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య వెలుగు ఎపిడి దేగలయ్య, సివిల్ సప్లై ఏయంఓ విజయ భాస్కర్, తాసిల్దార్ యస్. చిరంజీవి, ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో విజ్ఞానభారతి విద్యార్థిని దివ్య తేజశ్రీ ఉత్తమ ప్రతిభ

### 543 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని



అరకులోయ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పది పరీక్షల్లో అరకులోయ మండలంలోని విజ్ఞాన భారతి (బివికె) ఉత్తమ ఫలితాలను సాధించింది. ముఖ్యంగా పాఠశాలకు చెందిన పి దివ్య తేజశ్రీ 600 మార్కులకు గాను 563 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే పి దివ్య తేజశ్రీ తోపాటు పాఠశాలకు చెందిన జె అశోక్ కుమార్ 548 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. కాగా పది పరీక్షల్లో విజ్ఞాన భారతి శత శాతం ఉత్తీర్ణత సాధించారని, విద్యార్థులందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలియజేశారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనభరిచిన దివ్య తేజశ్రీ, అశోక్ కుమార్లను బివి కే.యాజమాన్యం, సిబ్బంది, మండలవాసులు అభినందించారు.

## ఆర్ అండ్ ఆర్పైనే ప్రత్యేక దృష్టి

### అధికారులతో జిల్లా కలెక్టర్ రివ్యూ సమావేశం



చింతూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ అందించడం పైనే ప్రత్యేక దృష్టి సారించినట్టు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చింతూరు పర్యటనకు వచ్చిన ఆయన చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సానుకూలంగా స్పందించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు నష్టపోకుండా ఆర్ అండ్ ఆర్ చెల్లించే తేదీని కటాఫ్ తేదీగా పరిగణలోకి తీసుకొని అర్ అండ్ అర్ చెల్లించేలా చూడాలని ప్రశ్నించగా అయన అది ప్రభుత్వ నిర్ణయం అని, మారులపై ఆలోచిస్తామని తెలిపారు. 10అక్టోబర్ 2022 కటాఫ్ తేదీగా ఉందని గతంలో కూడా మూడుసార్లు అవార్డు నోటిఫికేషన్ ఇచ్చిన ఆర్ అండ్ ఆర్ చెల్లించలేదని యువతకు అన్యాయం జరగకుండా ఆర్ అండ్ ఆర్ ఏ తేదీన అయితే చెల్లిస్తారో ఆ తేదీని కటాఫ్ తేదీగా పరిగణించాలని విలేకరులు జిల్లా కలెక్టర్ ను కోరారు. స్ట్రక్చర్ వెలివేషన్ లో కొన్నిచోట్ల తేడాలు జరిగాయని వాటిని రీవాల్యుయేషన్ చేసి నిర్వసితులకు నష్టం జరగకుండా చూడాలని, సమస్య ఉన్న చోట తక్షణమే పరిష్కారం చేస్తామని కలెక్టర్ తెలిపారు. కొన్ని గ్రామాల్లో అన్ని అర్హతలు ఉన్న వారికి కూడా పోలవరం పిడిఎఫ్ జాబితాలో పేర్లు లేవని అటువంటి వాటిని పరిష్కరించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను విలేకరుల కోరగా దానిపై ఆయన సానుకూలంగా స్పందించి అటువంటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని గ్రామసభల ద్వారా వాటిని పరిష్కారం చేస్తామని తెలిపారు. పోలవరం ఫేస్ వన్ బి లో 32 గ్రామాలకు గ్రామ సభలో నిర్వహిస్తున్నామని ఇప్పటికీ 24 గ్రామ సభలు పూర్తయ్యాయని మరో ఎనిమిది గ్రామ సభలను వారం రోజుల్లో పూర్తి చేస్తామని, ప్రజలందరికీ పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకొని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని జిల్లా కలెక్టర్ విలేకరులకు తెలిపారు. అనంతరం ఆర్ అండ్ ఆర్ పై అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భారత్ పోలవరం స్పెషల్ కలెక్టర్ అభిషేక్, పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో శ్రీ అక్షర... విజయకేతనం



పాడేరు,ఏప్రిల్23,ప్రభాతవార్త

2024-25...విద్యా సంవత్సరం పది ఫలితాల్లో అల్లూరి జిల్లా కేంద్రం లో ఉన్న స్థానిక శ్రీ అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థులు.. విజయ దుందుభి మోగించారు. జిల్లా కేంద్రం పాడేరు పట్టణ పరిధిలో ఉన్న.. అన్ని ప్రైవేట్ పాఠశాలల కంటే.. అత్యధికంగా 580 మార్కులు సాధించారు. మొత్తం... 500 మార్కులు సాధించిన వారు... తొమ్మిది మంది ఉన్నారు. ఇందులో... జానపరెడ్డి షర్మిల (580), శెట్టి నవదీప్ (580) మార్కులు పొందారు. మిగిలిన వారిలో సుమంతుల నంధిత బాలకృష్ణ (546 మార్కులు ), కే.లక్ష్మి ప్రసన్న (543), టీ.ధనలక్ష్మి (533), ఎస్.భార్గవి (530), జి.శ్రీచరణ్ (521), కే.శశిరేఖ (519), ఎన్. గాయిత్రి హాసిని (509) ఉన్నారు. 450 మార్కులకు పైగా ఇద్దరు, 400 మార్కులు దాటిన 6 గురు విద్యా ర్థులు ఉన్నారు. ప్రిన్సిపాల్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు పడిన కష్టానికి తగ్గ ఫలితాలు లభించాయని, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. సంస్థపై..నమ్మకం ఉంచిన విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఘనంగా సత్కారం

అక్షర స్కూల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు.. ప్రిన్సిపాల్ రాజేష్, డైరెక్టర్ నరసింమూర్తి శాలువా కప్పి సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు అత్యధిక మార్కులు సాధించిన జనపరెడ్డి షర్మిల (580 మార్కులు)కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు ఎమ్మెల్యే తెలిపారు.

## పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ..!

### శతశాతం ఉత్తీర్ణతలో గురుకుల పాఠశాల- కొయ్యూరు కేజీబీవీ జిల్లా ప్రథమస్థానం



కొయ్యూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఉన్న ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కొయ్యూరు గురుకుల పాఠశాలకు చెందిన 77 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 77 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపల్ మోహన్, ఉపాధ్యాయులు వివరించారు. అలాగే కొయ్యూరు కేజీబీవీకి చెందిన 32 మంది పరీక్ష రాయగా, వీరిలో 29 మంది ఉత్తీర్ణత సాధించి, ఉత్తీర్ణత శాతంలో జిల్లాలోని కేజీబీవీల్లో కొయ్యూరు కేజీబీవీ ప్రథమ స్థానంలో నిలిచినట్టు ప్రత్యేక అధికారిని పరిమళ తెలిపారు. మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలల్లో 470 మంది విద్యార్థులకు గాను 429 మంది ఉత్తీర్ణత పొందినట్లు ఏటిడబ్ల్యూఓ క్రాంతికుమార్ తెలిపారు. బుధవారం వచ్చిన ఫలితాలలో రావణాపల్లి ఆశ్రమోన్నత పాఠశాల నుండి కూడా వాసవి 512, మార్కులతో మొదటి స్థానం, గడుతూరి నాగలక్ష్మి 504 మార్కులతో ద్వితీయ స్థానం,499 మార్కులతో కొర్రా రాణి తృతీయ స్థానం పొందినట్లు తెలిపారు. మండలంలో మొదటి తరగతిలో 251 మంది ఉత్తీర్ణత పొందగా,149 మంది, ద్వితీయ తరగతిలో ఉత్తీర్ణత సాధించగా, తృతీయ క్లాసు లో 31 మంది ఉత్తీర్ణత పొందినట్లు ఎ టి డబ్ల్యూ ఓ తెలిపారు. కొయ్యూరు గురుకుల పాఠశాలలో 77 మందికి 72 మంది ప్రథమ స్థానం,5 గురు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత పొందారు. వీరిలో ఎల్ఎల్ ప్రతాప్ 554 మార్కులతో పాఠశాల టాపర్గా నిలవగా, జన్ని వరుణ్ సిద్ధార్థ 534 మార్కులతో పాఠశాల ద్వితీయ శ్రేణిలో పాస్ అవ్వగా, కె హర్షంత పడాల్ 533 మార్కులతో తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత పొందినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మోహన్ తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో 32 మందికి గాను 29 మంది ఉత్తీర్ణత పొందగా 3 విద్యార్థినులు ఫెయిలయ్యారు. వీరిలో కే గౌరీ 531 మార్కులతో ప్రథమ స్థానంలోనూ, పి డాలి 517 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్టు స్పెషలాఫీసర్ పరిమళ వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో57 మందికి గాను 52 మంది ఉత్తీర్ణత పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.రాంబాబు తెలిపారు. వీరిలో మురుకుర్తి నాని 515 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

## నేటి నుండి 26వ తేదీ వరకు పాడేరు డివిజన్లో విద్యుత్ అంతరాయం

పాడేరు,ఏప్రిల్23,ప్రభాతవార్త

ఈ నెల 24వ తేదీ (శనివారం) వరకు ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 6:00గంటల వరకు ఈనెల 26వ తేదీ వరకు పాడేరు డివిజన్ లోని 132 కెవి ఎండపల్లి వలస సబ్స్టేషన్లో ఫీడర్ మరమతుల నిమ్మితం 132 కెవి అరకు -పాడేరు ఫీడర్ సర్క్యూట్ -1 మరియు సర్క్యూట్లో ఒక సర్క్యూట్కు విద్యుత్ సరఫరా అంతరాయంఉండును అలాగే మరొక సర్క్యూట్లో విద్యుత్ సరఫరా ఉండును. అనివార్య పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని కావునా వినియోగదారులు గమనించి సహకరించ వలసిందిగా పాడేరు విద్యుతాశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవైఎన్ ఏం.అప్పారావు పేర్కొన్నారు.

## మండల టాపర్గా భువనేశ్వరి



హుకుంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో హుకుంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని సప్ప శ్రీ భువనేశ్వరి ఉత్తమ మార్కులు సాధించి మండల టాపర్ నిలిచింది.600 మార్కులకు గాను 466 మార్కులు సాధించింది. మండలంలో 644మంది విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా వారిలో భువనేశ్వరి 466 మార్కులు రాగా బాలురు విభాగం నుండి సిహెచ్, ఈశ్వరరావు 464 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచాడు. పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని ప్రథమ స్థానం పొందిన భువనేశ్వరి తల్లితండ్రులు చిరు వ్యాపారులు కాగ తమ కుమార్తె మండలంలో ప్రథమ శ్రేణిలో రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉత్తమ మార్కు సాధించిన భువనేశ్వర్కి మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## రూ.5 లక్షల 50 వేల విలువచేసే 115 కేజీల గంజాయి పట్టివేత

### తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు



చింతపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఒరిస్సా రాష్ట్రం నుంచి పాడేరుకు తరలిస్తున్న 115 కిలోల గంజాయిని పట్టుకునీ, తరలిస్తున్న వ్యక్తులను బుధవారం అన్నవరం పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం చింతపల్లి ఏఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి నవజ్యోతి మిత్ర ఆ వివరాలను తెలిపారు. అన్నవరం పోలీసులకు ముందుగా అందిన సమాచారంతో బుధవారం వాహన తనిఖీలు చేస్తూ ఉండగా ఒక ఆటోతో పాటు ద్విచక్ర వాహనం ఆపి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆటోలు ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారని వారిని విచారించి తనిఖీలు చేపట్టగా ఆటోలో 115 కిలోల గంజాయి పట్టుబడిందని ఆటోకు ముందుగా వెళుతున్న ద్విచక్ర వాహనంపై మరో ఇద్దరిని పట్టుకున్నామన్నారు వారి వద్ద నుంచి ఆటో ద్విచక్ర వాహనం రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ గంజాయిని ఒడిస్సా రాష్ట్రం నుంచి రాళ్ల గడ్డ నుంచి పాడేరుకు తరలిస్తున్నట్టుగా నిందితులు తెలిపారు అన్నారు. పట్టుబడిన గంజాయి విలువ స్థానికంగా 5.50 లక్షల వరకు ఉంటుందన్నారు. బెంగళూరుకు చెందిన గంజాయి వ్యాపారి పాడేరు వరకు గంజాయిని తరలించాలని పట్టుబడ్డ వ్యక్తులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు అన్నారు. ఆటోలు గంజాయిని పాడేరుకు తరలిస్తుండగా వారిని పట్టుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఏపీ నవజ్యోతి మిత్ర తెలిపారు. గంజాయి కి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ గాని, నేరుగా పోలీసులకు సమాచారం తెలుపవచ్చును అన్నారు. బెంగళూరుకు చెందిన వ్యాపారిపై కూడా కేసును నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సీఐ ఎం .వినోద్ బాబు, అన్నవరం ఎస్సై వీరబాబు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సాగుతున్న ఎర్రగొండమ్మ తీర్థ మహోత్సవం



కొయ్యూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండలంలోని నడింపాలెం, శరభన్నపాలెం గ్రామాల మధ్య వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ ఎర్ర గొండమ్మ తల్లి తీర్థ మహోత్సవాలు ఈనెల 21 నుండి అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఈనెల 21, 22, 23 తేదీలలో భారీ స్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తీర్థ మహోత్సవాల నిర్వాహకులు ముందుగానే ప్రకటించడంతో ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రజలు ఈ తీర్థాలకు విచ్చేసి తిలకిస్తున్నారు. ఈ తీర్థ మహోత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారిని ఘటాలతో భారీ స్థాయిలో ఊరేగించారు. ఈ ఊరేగింపులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘన జీవామృతం తయారీ కార్యక్రమం: వ్యవసాయ అధికారి బి.శ్రీనివాసరావు



చింతపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ప్రకృతి విభాగం సిబ్బంది సహకారంతో ఘనజీవామృతం తయారీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చింతపల్లి వ్యవసాయ అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పశువుల బంధ గ్రామంలో ఘన జీవామృతం తయారిని స్థానిక రైతులతో తయారీ విధానాన్ని తెలియజేయడం జరిగిందన్నారు. ఘనజీవామృతం సుమారు 6 నెలల వరకు నిల్వ చేసుకునే అవకాశం ఉందని వరి మొక్కజొన్న వేరుశెనగ పంటలకు ఎకరాకి 200 కేజీల ఘనజీవామృతం పంటకు అందించడం ద్వారా మొక్కకు కావలసిన పోషకాలు అందించవచ్చునన్నారు. ఈ విధంగా ఘన జీవామృతం ప్రతి ఒక్క రైతు తయారు చేసుకుని సేంద్రీయ వ్యవసాయానికి నాంది పలకాలన్నారు. అలాగే గ్రామాల్లో పచ్చిరొట్ట ఎరువులు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశువుల బంధ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ముత్యాలమ్మ జాతర.. ముస్తాబైన చింతపల్లి..

### అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు జాతర కమిటీ నిర్ణయం. నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహణ

చింతపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త



నేటి నుంచి జరిగే శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు చింతపల్లి ముస్తాబయింది. 24 నుండి 27 వరకు జరిగే ఈ జాతరను అత్యంత వైభవంగా జరిపించేందుకు ఉత్సవ కమిటీ గ్రామ పెద్దలు ఏర్పాట్లు పూర్తి చేశారు. అమ్మవారి ఆలయాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకుని భక్తుల కోసం మండపాలు బారికేడ్లు ఏర్పాటు చేశారు. అమ్మవారి పాదాలు ప్రతిష్టించేందుకు శతకం పట్టు మండపం ఏర్పాటు చేశారు. గత ఏడాది జాతర జరగకపోవడంతో ఈ ఏడాది జాతరను అత్యంత అద్భుతంగా నిర్వహించేందుకు విద్యుత్ దీపాలంకరణ స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాల నుంచి సంతబయలు వరకు, అలాగే సాయిబాబా ఆలయం వరకు విద్యుత్ దీపాలంకరణను చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా పాత బస్టాండ్ లో, రంగా సెంటర్ న్యాయస్థానం సెంటర్లలో భారీ హోర్డింగులు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ మైదానంలో సుమారు 9 రకాలతో ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ పాఠశాల సబ్ జైల్ అమ్మవారి మైదానంలో మూడు వేదికలను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది అమ్మవారి జాతరకు అధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్నరన్న నేపథ్యంలో, జాతర సమయంలో ఎటువంటి అవాంచనయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా పర్యవేక్షణలో సీఐ ఎం వినోద్ బాబు ఎస్సై వెంకటేశ్వరరావు, వెంకటరమణ పూర్తి బందోబస్తు ఏర్పాట్లను చేశారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన రోలుగుంట మండలం విద్యార్థులు





రోలుగుంట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నుంచి 31 మంది పరీక్షలు రాయగా 31 మంది పాసై శతశాతం ఉత్తీర్ణతతో విజయకేతనం ఎగుర వేశారు. అంతేకాకుండా మండలంలోని మొదటి స్థానం ఎల్ హరిత 578 రెండవ స్థానం జి కౌసల్య 573 మార్కులతో విజయం సాధించారని ప్రత్యేక అధికారి తులసి తోటి అధ్యాపకులతో కలిసి ఎల్ హరిత కు పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. అలాగే రోలుగుంట స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 67 మంది పరీక్షలు రాయిగా 55 మంది ఉత్తీర్ణ సాధించి 82% ఉత్తీర్ణులైనట్లు స్కూల్ టాపర్ గా ఏ వర్షిని కి 570 అలాగే సెకండ్ కీర్తనకు 566 మార్కులు వచ్చాయని హెచ్ ఎం డి ఎస్ ఎస్ వి ప్రసాద్ తెలిపారు.అలాగే కొవ్వూరు నుంచి 25 మంది పరీక్షలు రాయిగా 20 మంది ఉత్తీర్ణ సాధించి 80% కుసర్లపూడి నుంచి 31 మంది పరీక్షలు రాయిగా 30 మంది పాసై 97% జె నాయుడుపాలెం నుంచి 42 మంది పరీక్షలు రాయిగా 36 మంది పాసై 86% కొంతలం నుంచి 41 మంది రాయిగా 30 మంది పాసై 73% కొమరవోలు 23 మంది పరీక్షలు రాయగా 20 మంది పాసై 84% బుచ్చంపేట 41 మంది రాయిగా 34 మంది పాసై 83% బివి పట్నం 29 రాయిగా 23 పాసై 79% నిలిచారు మండలం మొత్తం మీద 330 మంది పరీక్షలు హాజరు కాగా 279 మంది ఉత్తీర్ణత సాధించి 85% శాతంగా విజయం సాధించారని ఎంఈఓ పి.జాన్ ప్రసాద్ పి.జగ్గారావు ఆనందం వ్యక్తం చేశారు.

# పది పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలో 88% ప్రైవేట్ పాఠశాల 98% ఉత్తీర్ణత

చోడవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



చోడవరం మండలంలో పదవ తరగతి పరీక్షా ఫలితాల వివరాలను బుధవారం మండల విద్యాశాఖా ధికారి కె.సింహాచలం తెలియజేసారు. ప్రభుత్వ పాఠశాల ల నుంచి పరీక్షకు 700 మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో ఆరు నెలల 614 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల 88% ఉత్తీర్ణత సాధించాయన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాల నుంచి 403 మంది విద్యార్థులు పరీక్ష హాజరుకాగా వారిలో 398 మంది అత్యంత సాధించారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు 98% ఉత్తీర్ణత సాధించాయన్నారు. అన్ని పాఠశాలల నుంచి మొత్తం 1103 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1012 మంది హాజరై మండల ఉత్తీర్ణత శాతం: 92% శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూరిభా గాంధీ పాఠశాల, జ్యోతీరావు పూలే పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయని చెప్పారు. అత్యధికంగా 590 మార్కులు ప్రభుత్వ పాఠశాలలు సాధించాయన్నారు.

# పక్కాగా సంతలో షెడ్లు నిర్మించాలి: నిర్వాహకులు వినతి



నక్కపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

నక్కపల్లి వారపు సంతలో వ్యాపారస్తులకు పక్కాగా షెడ్లు నిర్మించాలని కోరుతూ సంత నిర్వాహకులు దేవరపు కొండలరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు తదితరులు బుధవారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సంతలో ఉన్న పాకల మొత్తం దగ్ధమైన సంఘటన తెలిసినదే.! ఈ విషయంపై వీసం నానాజీ, కొప్పిశెట్టి వెంకటేష్ ,దేవరపు కొండలరావు అగ్ని ప్రమాదం కారణంగా వ్యాపారస్తులకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, వ్యాపారం చేసేందుకు ఎవరూ రావట్లేదని, దాని కారణంగా నిర్వాహకులుగా ఇబ్బంది పడుతున్నామని, తక్షణమే షెడ్లు నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజుకు కోరారు. స్పందించినాయన జిల్లా అధికారులు దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# నర్సీపట్నంలో జనసేన పార్టీ జెండాను అవనతం చేసిన నాయకులు

నర్సీపట్నం,ఏప్రిల్ 23,ప్రభాతవార్త



జమ్మూ కాశ్మీర్ పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరశిస్తూ జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం నర్సీపట్నంలో ఆ పార్టీ నాయకులు పార్టీ జెండాను అవనతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ ఈ దాడిలో 28 మంది పర్యాటకులు చనిపోవడం బాధాకరమన్నారు. అమాయకులపై దాడులు అగమనీయమని, ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మహిళలు కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లాడ సురేష్, ప్రోగ్రాం కమిటీ మెంబర్లు కొత్తకోట రామశేఖర్, పినపోతుల నాగు, రుత్తల శివ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నర్సీపట్నం,ఏప్రిల్ 23,ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియూ నాయకులు చిరంజీవి మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించకపోతే ఎలా బతుకుతారని ప్రశ్నించారు. పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు జనాభా తగ్గ వర్కర్ల నియమించాలని కోరారు. కార్మికులకు అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

# సైన్స్ వీడియో పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేత

నర్సీపట్నం,ఏప్రిల్ 23,ప్రభాతవార్త



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సైన్స్ వీడియో పోటీల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతులు గెలుపొందిన నర్సీపట్నం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తుల రెడ్డి, జిల్లా నాయకులు కె.జోగి నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి బుధవారం బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన బహుమతి గెలుచుకున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులను, గైడ్ టీచర్ వరలక్ష్మిని, ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు సైంటిఫిక్ టెంపర్ని పెంచుకోవాలని ఆకాంక్షించారు.

# అనకాపల్లి వైసీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



నర్సీపట్నం,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:

వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి గుడివాడ అమర్నాధను బుధవారం నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా అమర్నాథ్ ను శాలువతో సత్కరించారు. అనంతరం కొద్ది సేపు సమావేశమై నియోజకవర్గంలోని పార్టీ విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, నియోజకవర్గంలోని నాయకులు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వం కార్యకర్తల కుటుంబాలకు భరోసా

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:



నాల్గో విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నర్సీపట్నం కృష్ణా ప్యాలెస్‌లో జరిగింది. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ దేశ రాజకీయ పార్టీల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్యకర్తల కుటుంబాలకు భరోసా అందించేందుకే జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చారిత్రక కార్యక్రమం చేపట్టారని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వంతో కార్యకర్తలకు వారి కుటుంబాలకు భరోసా ఉంటాయని అన్నారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉండే విధంగా పవన్ కళ్యాణ్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ఈ సభ్యత్వ నమోదు ద్వారా ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు పరిహారంగా రూ.5లక్షలు చెక్కులను పార్టీ ద్వారా అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండలం 10 తరగతి ఫలితాలు 18%.. 88 శాతం

## ఆశ్రమ పాఠశాలలో దిగజారిన పరీక్షా ఫలితాల ఉత్తీర్ణత -మండల టాపర్‌గా చింతపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని ఉల్లి గ్రేసీ -528 మార్కులు సాధించిన విద్యార్థిని గ్రేసి

చింతపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



చింతపల్లి మండలంలో పదో తరగతి పరీక్షల ఫలితాలు అట్టడుగు స్థాయికి చేరుకున్నాయి. కొన్ని సంవత్సరాలుగా పరీక్ష కేంద్రాల్లో మాస్ కాఫీకి ఎక్కువ అవకాశం ఉండడంతో ఫలితాలు బాగా వచ్చేవి ఈ సంవత్సరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పదవ తరగతి పరీక్షలు కేంద్రాలపై మాస్ కాఫీపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పరీక్ష ఫలితాలు పూర్తిగా దిగజారిపోయాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైనవిద్య అందించకపోవడంతో విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తం 13పాఠశాలల్లో 662 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయగా కేవలం 125 మంది ఉత్తీర్ణత సాధించారు. 537మంది విద్యార్థినీ విద్యార్థులు పరిక్ష తప్పారు. పది పరీక్షలలో ఏడాది ఎక్కువమంది విద్యార్థిని విద్యార్థులు ఫెయిలయ్యారు. చింతపల్లి సెయింట్స్ ఆన్స్ హైస్కూల్ 58 విద్యార్థులు పరీక్ష రాయగా 48 మంది ఉత్తీర్ణులయ్యారు. చింతపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని ఉల్లి గ్రాసి 528 మార్కులతో మండలంలో మొదటి స్థానం సాధించారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో మొత్తం. 83 పరీక్షలు హాజరైతే12 మంది ఉత్తీర్ణత సాధించారు. చింతపల్లి సిహెచ్ఏస్కూల్ 97 మంది హాజరు హాజరైతే కేవలం 8 మంది మాత్రమే ఉత్తీర్ణత పొందారు. చింతపల్లి బాయ్స్ 2 పాఠశాల నుంచి 44 మంది పరీక్షకు హాజరైతే కేవలం 5మంది, చింతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి 83మంది హాజరైతే కేవలం 19 మంది ఉత్తీర్ణులయ్యారు. వంగసార ఆశ్రమ పాఠశాల నుంచి60 మందికి 8 మంది ఉత్తీర్ణత, పెద్ద బరడ ఆశ్రమపాఠశాల నుంచి 25మందికి 3 ఉత్తీర్ణత, లంబసింగి ఆశ్రమ పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) నుంచి 36మందికి 4గురు ఉత్తీర్ణత లంబసింగి బాలికల ఆశ్రమ పాఠశాల 36 మందికి 3గురు ఉత్తీర్ణత గవర్నమెంట్ హై స్కూల్ పాఠశాల 26 మందికి 4 గురు ఆరుగురు, తాజంగి కేజీబీవీ నుంచి 37 మందికి 4గురు ఉత్తీర్ణత సాధించారు. జాజులపాలెం ఆశ్రమ పాఠశాల లోని 20 మందికి ఇద్దరు ఉత్తీర్ణత లోతుగడ్డ ఆశ్రమ పాఠశాల నుంచి 37మంది హాజరైతే 5మంది ఉత్తీర్ణత,. కొన్ని పాఠశాలలలో జీరో పర్సంటేజ్ రావటంతో మండలంలో వివిధ పాఠశాలలో వచ్చిన విద్యార్థులు మార్కులు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఉల్లి గ్రేసి528 మార్కులతో మండల టాపర్‌గా నిలువగా, సిఏహెచ్ ఆశ్రమ పాఠశాల విద్యార్థిసోమల ఇలియా 445, చింతపల్లి బాయ్స్ 2 గిన్నెల భాను ప్రకాష్ 428, లంబసింగి ఆశ్రమ పాఠశాల ఇంగ్లీష్ మీడియం సాయికుమార్ 404 మార్కులు సాధించారు.

# మెగా డిఎస్సీలో ఆదివాసీ అభ్యర్థులకు అన్యాయమంటూ సంఘాలు నిరసన.. బైఠాయింపు

## మండల పరిషత్ సమావేశం వాయిదా

రాజవొమ్మంగి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



మెగా డిఎస్సీలో ఆదివాసీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందంటూ బుధవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద గిరిజన సంఘం, పీసా కమిటీలు, దండాకారుణ్య విమోచన సమితిల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంతో బైఠాయింపు చేశారు. ఆదివాసీయులకు ద్రోహం తలపెట్టిన రాజ కీయ నాయకులు రాజీనామాలు చేయాలని, మా ఉద్యోగాలు మాకే ఇవ్వాలని, 5షెడ్యూల్‌లో నూరు శాతం ఉద్యోగాలు గిరిజనులకే కేటాయించాలంటూ నేతలు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, లోతా రామారావు, వజ్రపు అప్పారావు ఆధ్వర్యంలో యువకులు నినాదాలు చేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా వేయాలంటూ నినాదాలు చేసారు. మెగా డీఎస్సీ పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదివాసీల గొంతు కోసే ప్రయత్నం చేస్తుంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, చట్టసభల్లో అన్యాయం జరుగుతుంటే చోద్యం చూస్తున్నారని వంతు బాలకృష్ణ ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలోని వంద శాతం ఉద్యోగాలు ఆదివాసి అభ్యర్థులతో భర్తీ చేయాల్సి ఉండగా ఇతర అభ్యర్థులతో భర్తీ చేస్తున్నారని 100% ఆదివాసి అభ్యర్థులతోనే భర్తీ చేసే వరకూ ఆదివాసి పోరాటం చేస్తుందని గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. ఈ నెల 30లోగా 100% ఉద్యోగాలు ఆదివాసీలకే కేటాయిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలని లేనిపక్షంలో తదు పరి పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తాము సూరిబాబు, ఈకా శ్రీనివాస్ తెలి పారు. ప్రజాప్రతినిధులు అందరూ నిరసనలకు మద్దత్తుని తెలిపారు. మండలపరిషత్ సమావేశం వాయిదా పట్ల ఎంపిపి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు ఎంపిటిసిలతో చర్చలు జరిపి వాయిదాను వేస్తున్నట్లు ప్రకటించారు. అర్జీ రూపంలో సమస్యను ఇస్తే ఉన్నతస్థాయి అధికారులు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని ఎంపిడిఓ అన్నారు. ఈకార్యక్రమంలో పీసా కమిటీ అధ్యక్షుడు తామ సూరిబాబు, ఆదివాసి జేఏసీ చైర్మన్ వజ్రపు అప్పారావు, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు, కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాదం, బీరబోయిన రామకృష్ణ, దండకారణ్య విమోచన కమిటీ సౌత్ రీజి యన్ ప్రెసిడెంట్ వంతు బాలకృష్ణ, ఆదివాసి జేఏసీ అభ్యర్థులు, ఎల్లం లక్ష్మణ్ రెడ్డి, గుమ్మడి లోవప్రసాద్, ఎల్లం చిన్నదేవుడు పాల్గొనడం జరిగింది. వీరికి మద్దతుగాఎంపిపి గోము వెంకటలక్ష్మి జడ్పీటీసీ వడుగుల జ్యోతి, కొంగర మురళీకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, వై స్ ఎంపిపిలు జర్రా రాజే శ్వరి, సప్పా సత్యచంద్రరాణి సర్పంచులు, ఆదివాసి జెఎసి మద్దతు ఇచ్చారు. రాజవొమ్మంగి సి.ఐ సన్యాసి నాయుడు, ఎస్.ఐ నరసింహామూర్తి పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

# ఉగ్రదాడిలో అమరులైన భారత పౌరులకు ఘన నివాళులు



హుకుంపేట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిలో అమరులైన భారత పౌరులకు బీజేవైఎం అరకు పార్లమెంట్ ఆధ్వర్యంలో మఠం పంచాయతీ మఠం జంక్షన్ వద్ద కొవ్వొత్తులతో మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.పాకిస్తాన్ ఉగ్రదాడిలో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో 27 మంది భారత పౌరులు మరణించడం బాధాకరం తెలిపారు. వారి మృతికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నామన్నారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులు మతం అడిగి, అలాగే పురుషుల ప్యాంట్ లు విప్పి హిందువులు అని నిర్ధారిం చుకుని చంపడం శోచనీయం అని అన్నారు.మతం పేరుతో పాకిస్తాన్ ఉగ్రవాదులు మరణాహోమం సృష్టిం చడాన్ని ఖండించారు.భారతీయ హిందువుల మంచితనాన్ని చేతగాని తనంగా తీసుకోవద్దని హితవు పలికారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోనీ కేంద్ర ప్రభుత్వం గతంలోనే సర్జికల్ స్ట్రైక్ తో పాకిస్థాన్ కి గుణపాఠం చెప్పిన ఇంకా బుద్ధి రాలేదని అన్నారు.27 మంది భారత పౌరుల ప్రాణాలకు మించి, పాకిస్తాన్ ఉగ్రవాదులకి బుద్ధి చెప్పాలని హెచ్చరించారు.హోమ్ శాఖ మంత్రి అమిత్ షా గారి నేతృత్వంలో భారత ఆర్మీ ఇప్పటికే అన్నిటికి సరైన సమాధానం చెప్పటానికి సంసిద్ధంగా ఉందనీ, త్వరలోనే భారీ మూల్యం చెల్లించుకునేందుకు పాకిస్తాన్ సిద్ధం కావాలని పేర్కొన్నారు. మహిళలు పార్వతమ్మ, వరహాలమ్మ, యువత బాలకృష్ణ, భరత్, గోపాల కృష్ణ, గోపాల్, వెంకట ప్రసాద్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాది దాడిలో మృతి చెందిన మృతులకు నివాళులు

నక్కపల్లి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త



జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని ఖండిస్తూ టిడిపి మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అధ్యక్షతన కూటమి నాయకులు మండల టిడిపి కార్యాలయం వద్ద బుధవారం సంతాపం తెలియజేస్తూ నివాళులు అర్పించారు. పార్టీ అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇటువంటి పిరికిబంధ చర్యలు మానుకోవాలని హితవు పలికారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియచేశారు. ఉగ్రవాద దాడిని ఖండించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దేవర సత్యనారాయణ, వెలగా శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, నానేపల్లి రాఘవ, గోసల చిన్న తాతారావు, కొరిమి సూర్య గణేష్, పిక్కి గంగరాజు, తుమ్మల వెంకటరమణ, అద్దూరి లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, ఈగల గూడుపు, చల్లపు శ్రీనివాసరావుతో పాటు బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన - బీజేపీ నివాళి

## స్థానిక నెహ్రూ చౌక్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన



అనకాపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మృతులకు సంతాపం తెలియచేస్తూ అనకాపల్లి జనసేన పార్టీ, బీజేపీ నాయకులు మృతులకు సంతాపం తెలియచేస్తూ పట్టణ నాలుగు రోడ్లు కూడలి ( నెహ్రు చౌక్ ) నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కోవొత్తుల తో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో అన్ని మతాలు, సంస్కృతులు సమానమని అందరు సోదర భావంతో జీవిస్తున్న నేపథ్యంలో మతం అడిగి, సైనిక దుస్తుల్లో వచ్చి చంపేయడం అనేది చాలా దుశ్చర్య అని, కచ్చితంగా పోయిన 28 ప్రాణాలకు సంబందించి సరైన గుణపాఠం ఉగ్ర మూకలకు తెలియచేయాలనీ భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని అన్నారు. మన రాష్ట్ర వాసులైన చంద్రమౌళి, మధుసూదన్ కుటుంబాలతో పాటు మిగిలిన 26 మంది కుటుంబాలకు సానుభూతి తెలియచేసారు. మరొక్కసారి సర్జికల్ స్ట్రైక్ జరగాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారని అన్నారు. ఈ రోజు ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండాను అవనతం చేస్తూ సగం వరకూ దించి ఉంచాలని స్పష్టం చేశారు. రేపు పార్టీ కార్యాలయం లో మౌన దీక్ష ఉంటుంది అని శుక్రవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా మానవ హారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని ఖండించాలని పవన్ కళ్యాణ్ గారు పిలుపునిచ్చారు అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లాలం సర్వం కుటుంబాన్ని ఆదుకుంటాం- స్పీకర్ అయ్యన్న



మాకవరపాలెం ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మాజీ ఉపసర్పంచ్ లాలం సర్వం కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల పాత్రుడు అన్నారు. బుధవారం మాకవరపాలెంలో మాజీ ఉప సర్పంచ్, సీనియర్ పాత్రికేయుడు లాలం సర్వం కుటుంబాన్ని అయ్యన్న దంపతులు పరామర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకరుపాలెం ఉపసర్పంచ్‌గా గతంలో పనిచేసిన లాలం సర్వం మృతి చెందడం మాకవపాలెంలో పార్టీకి తీరనిలోటు అన్నారు. తెలుగుదేశం పార్టీలో చురుకైన పాత్ర పోషించిన లాలం సర్వం ఆకస్మిక మరణం చాలా బాధ కలిగించిందన్నారు. సర్వం కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, అధైర్యం పడవద్దు అన్నారు. సందర్భంగా అయ్యన్నపాత్రుడుతో పాటు సతీమణి పద్మావతి లాలం సర్వం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. కార్యక్రమంలో మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము, మండల తెలుగు యువత సభ్యులు రుత్తల నాని తదితరులు పాల్గొన్నారు.

# గృహ యజమానులకు అవగాహన కల్పించాలి

## లక్ష్యాలను చేరుకోవాలి: ఎండిఓ దెందుకూరు సీతారామరాజు

నక్కపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంలో స్లాబ్ ఉన్న ఇళ్లపై సోలార్ విద్యుత్ కొరకు చేర్పించే విషయంలో లక్ష్యాలు కనుగొనగా పూర్తి చేయాలని ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు పంచాయతీ కార్యదర్శులకు బుధవారం సూచించారు. మండలానికి 2500 యూనిట్లు ఈ పథకంలో అవకాశం కల్పించినట్లు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ అందుకు అనుగుణంగా ప్రయత్నించాలని కోరారు. ఈ పథకంలో గృహ యజమానులు వారికి ఎంత సామర్థ్యం అవసరమో ఆ మేరకు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈవో ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శిలు పివిపి రాజశేఖర్, సిహెచ్ జయప్రకాష్, నర్సింగరావు తదితరులు ఉన్నారు.

# 30న నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు

## జిల్లాలో 23 పరీక్ష కేంద్రాల్లో హాజరు కానున్న 9,022 మంది విద్యార్థులు : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

జిల్లాలో ఈనెల 30వ తేదీ బుధవారం జరిగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో పాలిటెక్నిక్ ప్రవేశ నిర్వహణ ఏర్పాట్లపై ప్రవేశ పరీక్ష సమన్వయ కమిటీతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 30 వ తేదీ బుధవారం జరగనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం 9,022 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విరి కోసం జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాన్నం 1 గంట వరకు జరుగుతుందని కావున విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 9 గంటలకే చేరుకోవాలన్నారు. ఈ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని, నర్సీపట్నం, అనకపల్లిలో 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జెరాక్ష్ షాప్‌లు, నెట్ సెంటర్లను మూసి వేయాలని తెలిపారు. ప్రశ్నా పత్రాలను నిల్వ ఉంచుటకు గానూ అనకాపల్లి, నర్సీపట్నం పోలీస్ స్టేషన్లలో సేఫ్ కస్టడీ ఏర్పాట్లను చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు, తాగు నీరు, పారిశుధ్యం ఏర్పాటు చేయాలనీ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని ఆర్.టి.సి వారికీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు లను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని డి.ఎం.హెచ్.ఓ కు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష సమన్వయ అధికారి ఐ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎమ్ శాంతి ప్రభ, కలెక్టర్ కార్యాలయం సమన్వయ అధికారి ఎస్ వాసు నాయుడు, కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడిలో మృతులకు నివాళి.. కొవ్వొత్తుల ర్యాలీ..

## పర్యాటకులపై దాడి దారుణమైన సంఘటన..ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



కాశ్మీర్ పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలో మంగళవారం ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ, బాధితులకు సంఘీభావం తెలియజేస్తూ అచ్యుతాపురం అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొని మృతులకు ఘన నివాళులు అర్పించిన ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్,ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాలు సుందరపు సతీష్‌కుమార్ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం అని జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం దారుణమని అన్నారు. పర్యాటకులపై దాడి చేసి కాల్చి చంపడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదుల దాడిలో 28 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ భారత్ పై కక్షతో ఇలాంటి దాడులకు పాల్పడుతుంది అన్నారు. మతాన్ని అడ్డం పెట్టుకొని ఇలాంటి కార్యక్రమాలు చేయడం అన్యాయం అన్నారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కి పతనం తప్పదని అన్నారు. ప్రధాని మోదీ సమర్థుడైన నాయకుడు అన్నారు ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్తారు అన్నారు. మతాల పేరుతో పర్యాటకులను కాల్చి చంపడం తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చర్యలకు పాల్పడడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ కొవ్వొత్తులు ప్రదర్శన

నక్కపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జమ్ము కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో ఉగ్రవాద దాడిలో మృతులకు సంతాపం తెలియజేస్తూ పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి జనసేనకేంద్ర కార్యాలయం నుండి ఉపమాక ఆర్చ్ వరకు కొవ్వొత్తులు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు . నక్కపల్లి మార్కెట్ కూడలి వరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు ర్యాలీ జాతీయ రహదారి మీద ర్యాలీ సాగింది. మాజీ గ్రంధాలయ చైర్మన్ తోట నగేష్, జనసేన ఎంపీటీసీలు ఆకేటి గోవిందరావు పేర్ల మాధవ, బాబూరావు మాష్టర్, ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్, పిక్కి స్వామి, పిక్కి గోవిందు, బత్తిన గోవిందరావు, రాజు, బంగారి, మైలపల్లి సత్తిబాబు, తోట అప్పారావు, సుంకర సాయి, సత్య, కోసూరు నాని, తులసి, కర్రి రవి, వీరన్న, ఏరిపల్లి చిన్న, అర్జిల్లి శ్రీను, చందక నానాజీ, సఖిరెడ్డి లోవరాజు, మోటూరి రాజు, తూము గణేష్, కంబాల రాజు, లోడా సతీష్ , నేదురి అప్పలరాజు, చోడిపల్లి సింహాద్రి, సారిపల్లి అశోక్, నల్లల రాజు పాల్గొన్నారు.

# పది పరీక్ష ఫలితాల్లో జిల్లా టాపర్‌గా అరవ మాధవి..

## కురుస్తున్న అభినందనల వెల్లువ - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అభినందిస్తూ ప్రశంసలు

కూనవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అల్లూరి జిల్లా కూనవరం లోని మాంటిసొరి విద్యార్థిని అరవ మాధవి 600 మార్కుల కు గాను 590 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలి చింది. ఈ విద్యార్థిని చింతూరులో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ ప్రశం సించారు. ఆ విద్యార్థినికి జిల్లా కలెక్టర్ శాలువా కప్పి సన్మానించి సత్కరించారు. విద్యార్థినితో జిల్లా కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. కొన్ని సూచనలు కూడా చేశారు. నీవు ఏమి చేస్తావు అని కలెక్టర్ ప్రశ్నించడంతో యూపీఎస్‌సి (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) సాధించాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. మంటిసోరి యాజమాన్యం విక్కీ సింగ్‌ను కూడా అభినందించారు. జిల్లా టాపర్‌గా నిలిచిన అరవ మాధవిని మండలంలో ప్రముఖులు, విద్యా వేత్తలు ప్రశంసించారు.

**కుటుంబ నేపథ్యం... పది పరీక్ష ఫలితాల్లో జిల్లా టాపర్‌గా నిలిచిన అరవ మాధవి**

కూనవరం మండలంలోని గొమ్ము అయ్యవారిగూడెం కు స్వగ్రామం. నిరుపేద కుటుంబానికి చెందిన తల్లి దండ్రులు లక్ష్మి, రాములు. తండ్రి రాము మూగ, చెవుడు వికలాంగుడు కావడం గమనర్హం. ఇటీవల కుమారుడు ఇంటర్ ఫలితాల్లో 1000 మార్కులకు గాను 986, ఇప్పుడు పది ఫలితాల్లో కుమార్తె అరవ మాధవి 600 మార్కులకు గాను 590 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచింది.

# రెండు గ్రామాల్లో మెడికవర్ వైద్య శిబిరాలు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మంగళ, బుధవారాల్లో వాతంగి, ఏ.బికాలనీ, కరుదేవపాలెం గ్రామాల్లో విశాఖపట్నం మెడికవర్, విజయ నగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఏ.బి. కాలనీ ప్రవేటు వైద్యులు డా.జి.శేషగిరిరావు ప్రోత్సా హంతో వైద్య శిబిరాలను నిర్వహించారు. 250 మంది రోగులకు మెడికవర్ డా.జి.భాగ్యరాజ్, డా.శ్రవణ్‌కుమార్ వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. పుష్పగిరి కంటి వైద్యులు డా.ఎం.ఎస్.ఎన్ రాజు 150 మందికి కంటి వైద్య పరీక్షలను 35 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం విజయనగరం తీసుకొని వెళుతున్నామని అన్నారు. 60 మందికి ఇ.సిజి. పరీక్షలను చేశారు. ప్రవేటువైద్యులు డా.జి.శేషగిరిరావు సర్పంచులు బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కించు వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, ఉప సర్పంచ్‌లు రాళ్లగడ్డ అర్జున్, చేదులూరి నాగబాబు, జుర్రా జాన్‌బాబు, చేదులూరి అర్జుబాబు, పోసిన అప్పారావు, కన్నూరి చినవెంకటరమణ, మాదాసు అబ్బు, కంటి వైద్యులు యం.ఎస్.ఎన్ రాజు, మెడికవర్ వైద్యులు డా.జి.బాగ్యరాజ్, డా.శ్రవణ్ కుమార్, మెడికవర్ మార్కెటింగ్ కిరణ్ కుమార్, నాయుడు, ఏ ఎన్. ఎంలు ప్రియాంక, దిగాలు, రూతు పాల్గొన్నారు. విజయనగరం కంటి ఆసుపత్రి 30 మంది బస్సులో తీసుకొని వెళ్లారు.

## 596 మార్కులు సాధించిన అభ్యుదయ స్కూల్..



బొబ్బిలి ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పదివ తరగతిపరిక్షా పలితాలు లో బొబ్బిలి అభ్యుదయ స్కూల్ ఇంతకు ముందు లాగే ఈ సంవత్సరం కూడా తమ ఆదీక్యం వరుసు గా కొనసాగుతూనే వస్తున్నారు. సాయి విజయ 996 మార్కులు ప్రసన్న991 సాధించారు గణతంలో నూటికి నూరు సాధించిన వారు 59 మంది సైన్సులో నూటికి నూరు సాదించిన వారు 19 మంది సోషల్ నందు నూటికి నూరు మార్కులు సాధించిన వారు 14 మంది ఉన్నారు అలాగే 590 పైగా ఇద్దరు విద్యార్దులు 585 పైగా సాధించిన వారు 16 మంది 580 పైగా 32 మంది 570 పైసాదించిన వారు 70 మంది వున్నారు. వీరి అందరిని కూడ కరస్పాండెంట్ %వీ%. కూర్మి నాయడు ప్రిన్సిపాల్ డాఎం చింత శారద వారిని అభినందంచారు. ఇంతటి విజయాన్ని సమకూర్చిన బోధన సిబ్బందిని కూడ అబినందంచారు.

## పదో తరగతి ఫలితాలు



బాడంగి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

స్థానిక పిఎంశ్రీ జడ్పీ పాఠశాల బాడంగిలో 104 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగ 86 మంది ఉత్తీర్ణులు కాగా 83 శాతం ఫలితాలు వచ్చాయి మండలంలో గల ప్రభుత్వం పాఠశాలల్లో ప్రథమ స్థానం ఇదే పాఠశాలకు చెందిన గొట్టాపు మణికంఠ మరియు రౌతు కిరణ్ 581 మార్కులు సాధించారు, కానూరు తులసి 578 ద్వితీయ స్థానం తెంటు హరిప్రియ 572 తృతీయ స్థానం సాధించారు 500 మార్కులకు పైగా 13 మంది విద్యార్థులు సాధించారు వీరిని స్థానిక సర్పంచ్ రమేష్, ఎంపిటిసి శ్రీను, పిఎంసి చైర్మన్, హెచ్ఎం సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది అభినందించారు.

## రాష్ట్రంలో ద్వితీయ స్థానం సాధించిన గరివిడి విద్యార్థిని అనీష

### 600 మార్కులకు 599 మార్కులు సాధించిన యండా అనీష



గరివిడి ఏప్రిల్,23 ప్రభాతవార్త

గరివిడి కి చెందిన యండా అనీష పదవ తరగతి లో 600 మార్కులకు గాను 599 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ స్థానాన్ని కైవశం చేసుకుంది. యల మంచిలిలో ఒక ప్రైవేటు పాఠశాల లో టెన్త్ చదివిన అనీష స్టేట్‌లో సెకండ్ ప్లేస్ లో నిలిచి గరివిడి కీర్తిని రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప జేసింది. అనీష ప్రతిభకు పలువురు అభినందించారు. అనీష తల్లి శ్రీలక్ష్మి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని కాగా, తండ్రి విజయ కుమార్ ఒక ప్రైవేటు కంపెనీలో ఏజిఎమ్‌గా పనిచేస్తున్నారు. సైన్స్ లో వందకు 99 మార్కులు రాగా, మిగతా అన్ని సబ్జెక్టు ల్లోనూ వందకు వంద మార్కులు సాధించిన అనీషకు పలువురు అభినందనలతో ముంచెత్తారు.

## టెన్త్ రిజల్ట్‌లో గవర్నమెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



సాలూరుఏప్రిల్,23 ప్రభాతవార్త

సాలూరు పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు టెన్త్ క్లాస్ ఫలితాలలో తమ సత్తా చాటారు. బుధవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టెన్త్ రిజల్ట్ లో స్కూల్ టాపర్ గా వి.చాందిని 568 అత్యధిక మార్కులు సాధించి తన ప్రతిభ చూపింది. తర్వాత సెకండ్ థర్డ్ స్థానాలలో లిఖిత 565, పూజిత 549 మార్కులు అలాగే పలువురు విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. మొత్తం 68 మంది విద్యార్థులు టెన్త్ ఎగ్జామ్ రాయగా 60 మంది ఉత్తీర్ణత సాధించి 92 శాతం పాస్ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన చాందినీని మిగతా విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు,సిబ్బంది స్వీట్స్ తినిపించి అభినందనలు తెలియజేసి ఆనందం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన యడ్ల యశ్వంత్



గుర్ల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కెల్ల పాఠశాలకు చెందిన యడ్ల యశ్వంత్580/600 మార్కులు సాధించి మండలంలో టాపర్ గా నిలిచాడని మండల విద్యాశాఖ అధికారి బాను ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో 13 జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన634మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు. వీరిలో482 మంది విద్యార్థులు పాసయ్యారు. 152మంది ఫెయిల్ అయ్యారని తెలిపారు. కెల్ల పాఠశాలకు చెందిన ఎడ్ల యశ్వంత్ ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల టాపర్ గా నిలవడంతో ఎంఈఓ లు భాను ప్రకాష్ ,శ్రీనివాసులు అభినం దనలు తెలిపారు. అలాగే పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఉత్తమ పలితాలు సాధించిన శ్వేతా చలపతి..

బొబ్బిలి ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పదివ తరగతి పలితాలులో బొబ్బిలి శ్వేతా చలపతి స్కూల్ మెరుగైన పలితాలు సాదించారు. 587 మార్కులు సాదించిన విద్యర్దులను కళాశాల కరస్పాండెంట్ సుజయ్ కృష్ణ రంగారావు 'ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ జార్జ్, హెడ్ మాస్టార్ జి రవి కుమార్ విద్యార్దులను అబినందంచారు.

## ఎస్ఎస్‌సి ఫలితాల్లో మండలం టాపర్‌గా సామిరెడ్డి ధర్మతేజ : హెచ్ఎంరావాడా భాస్కర్ రావు



రామభద్రపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రామభద్రపురం మండలం పరిధిలో గల కొట్టక్కి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి చదివిన సామీ రెడ్డి ధర్మతేజ 582 మార్కులు సాధించి మండలం లో టాపర్ గా నిలిచాడు ఇందుకై ఎమ్ ఈ వో తిరుమల ప్రసాద్ రావు, హెచ్ ఎమ్ రావాడా భాస్కర్ రావు, ఉపాధ్యాయలు ఇతడిని అభినందించారు ధర్మతేజ తల్లి దండ్రులు వ్యవసాయం చేసుకొని ఇద్దరు పిల్లలను చదివించుకుంటున్నారు టీచర్స్, పేరెంట్స్ కృషి వలేనే ఏ మార్కులు సాధించి నట్లు ధర్మతేజ చాటిచెప్పెను


## డివిజన్లో ప్రథమస్థానం.. జిల్లాలో ద్వితీయ స్థానం సాధించిన రిషిత



కురుపాం ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల ఫలితాలలో కురుపాం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు తమ సత్తాను చాటారు. బుధవారం విడుదలైనపరీక్ష ఫలితాలలో కురుపాం జడ్పీ హైస్కూల్‌కు సంబంధించిన మధ్రపు రిషిత 591 మార్కులు సాధించి పాలకొండ డివిజన్ పరిధిలోనే ప్రథమ స్థానం గాను, పార్వతీపురం మన్యం జిల్లాలో ద్వితీయ స్థానముగాను నిలిచి తమ సత్తాను నిలిపింది. కురుపాం సమీపంలో గల మారుమూల చిన్న గ్రామమైన సీతంపేట కు చెందిన రిషిత మంచి మార్కులు సాధించడంతో పలువురు అభినందించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలో 656 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 607 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 49 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యానట్లు మండల విద్యాశాకాధికారి ఎన్ సత్యనారాయణ తెలిపారు. ఉత్తిర్ణిత సాధించిన విద్యార్థుల అందరికి మండల విద్యాశేఖధికారి నిమ్మక సత్యన్నారాయణ, ఎన్.రాధాకృష్ణ మూర్తి, మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు టి.శంకరరావు, ఉపాధ్యాయులు జగదీశ్వరరావు అభినందనలు తెలియజేస్తూ మిఠాయిలు తినిపించారు.


## పీహెచ్ఈని సందర్శించిన డిఎంహెచ్వో



కొమరాడ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పిహెచ్సి)ని పార్వతిపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కరరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ కి సంబంధించిన పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. పీహెచ్సీకి వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా వైద్యం అందించాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. అనంతరం గంగిరేగివలస గ్రామంలో పర్యటించి సిబ్బందికి పాలు సూచనలు చేశారు.

## ఫ్యాన్‌కు ఉరిపోసుకొని విద్యార్థి మృతి



రామభద్రపురం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త

రామభద్రపురం మండలం పరిధిలో గల కొట్టక్కి గ్రామం కాపరస్తుడు అయిన జిల్లా పరిషత్ ఉన్నతి పాఠశాల లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థి ఉదయం ఫ్యాన్ కు ఉరిపోసుకోని చనిపోయి నట్లు చెప్పిరి కుర్రవాడు అమ్మమ్మ చంటమ్మా రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేసిరి ఎస్ ఐ వెలమల ప్రసాద్ రావు చెప్పిన వివరాలు ప్రకారం 10 వ తరగతి తప్పుతాడు అనేది భయంతో ఊరువేసుకొని చనిపోయి నట్లు చెప్పిరి మృతి చెందడానికి కారణం పరీక్ష తప్పుతనని భయం మృతుని తల్లితండ్రులు కూలి పని చేసుకోడానికి మద్రాస్‌లో ఉన్నారు తండ్రి పార్వతీసం తల్లి పార్వతి మృత్తునికి అక్క కూడా కలదు కేసు నామిదు చేసి పోస్టుమోర్టెమ్ నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించిరి ఎస్ ఐ వెలమల ప్రసాద్ రావు కేసులు నమోదు చేసి ధర్యాప్తు చేస్తునట్టు చెప్పిరి

## పదవ తరగతి ఫలితాలలో 93.7% ఉత్తీర్ణత



కొమరాడ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరైన విద్యార్థులలో 93.7% మంది ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి నారాయణస్వామి తెలిపారు. మండలంలో 12 ఉన్నత పాఠశాలల నుంచి 509 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా477 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. కోటిపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొమరాడ మండల కేంద్రంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలుర హైస్కూలలో శత శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు కోటిపాము హైస్కూల్ కు చెందిన కాంద్రేగుల లోకేష్ 583 మార్కులు సాధించి కొమరాడ మండల టాపర్ గా నిలిచినట్లు ఎంఈఓ నారాయణస్వామి తెలిపారు.

## గజపతినగరం మండలంలో 80 శాతం ఉత్తీర్ణత



గజపతినగరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

బుధవారం వెలువడిన 10 పరీక్షల ఫలితాల్లో గజపతినగరం మండలం 80% ఉత్తీర్ణత సాధించింది. 8 హైస్కూల్ నుంచి మొత్తం 525 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 421 మంది ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎస్. విమలమ్మ, బి సాయి చక్రధర్ విలేకరులకు తెలిపారు. మండలం మొత్తం మీద 591 మార్కులతో జిన్నాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి .యశోద మండల టాపర్గా నిలిచింది. అలాగే రెండో స్థానంలో 583 మార్కులతో లోగిస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎల్. శరణ్య నిలువగా, మూడో స్థానంలో జిన్నాం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన కే. యామిని నిలిచింది.

## పది పరీక్ష ఫలితాల్లో మోడల్ స్కూల్ అమ్మాయిలు విజయకేతనం



దత్తిరాజేరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బుధవారం విడుదలైన ఫలితాల్లో షికారు గింజ మోడల్ స్కూల్ అమ్మాయిలు సత్తా చాటారు వి చరిష్మా 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించింది ఆర్ సుకన్య 578 మార్కులు మరడాం జిల్లా పరిషత్ హైస్కూల్లో టి రమ్య 578 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు పి ప్రత్యూష 576 మార్కులతో తృతీయ స్థానం సాధించారు ఇంత ఘనవిజయం.సాధించిన అమ్మాయిలకు అభినందనలు తెలిపారు మండలంలో మొదటి మూడు స్థానాలు మా స్కూల్ కి రావడం పట్ల చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి అన్నారు అత్యధిక మార్కులు తెప్పించిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం చేస్తే అభినందనలు తెలియజేశారు.

## జిల్లా ఫస్ట్ ర్యాంకర్ సంగారెడ్డి వివేక్



మెరకముడిదాం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

బుధవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంగారెడ్డి వివేక్ 600 మార్కులకు గాను 593 మార్కుల సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచాడు. మండలంలో లెంకపేట గ్రామానికి చెందిన వివేక్ తల్లిదండ్రులు ఈశ్వరరావు సత్యవతి వ్యవసాయ కూలీలు. చిన్ననాటి నుండి వివేక్ అనూహ్య ప్రతిభ కనబరుస్తూ వస్తున్నాడు. అయితే బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో జిల్లా ప్రథమ ర్యాంకు రావడంతో వివేక్ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారంతోనే ఈ మార్కులు సాధించగలిగానని వివేక్ అన్నాడు. భవిష్యత్తులో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి ఇంజనీర్ గా సేవలు అందిస్తానని తెలిపాడు. గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఎస్ ఎస్ ఆర్ ఆచార్యులు, ఉపాధ్యాయ సిబ్బంది వివేక్ కు అభినందనలు తెలిపారు.

## 591 మార్కులు సాధించిన మెరిసిన తాడేల రేవంత్



మెరకముడిదాం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో బైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి తాడేల రేవంత్ 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి అనూహ్య ప్రతిభ కనబరిచాడు. రేవంత్ తండ్రి సీతం నాయుడు ప్రైవేట్ కంపెనీ ఉద్యోగి కాగా తల్లి గీత గృహిణి. అత్యధిక మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న రేవంత్ ను బైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, మాజీ సర్పంచులు పప్పల కృష్ణమూర్తి, కెంగువ ధనంజయ, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## పది ఫలితాల్లో భాస్కర్ స్కూల్ విజయకేతన



పార్వతీపురం ఏప్రిల్ 22, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన 10వ తరగతి పరీక్షలు ఫలితాల్లో మన్యం జిల్లా విద్యార్థులు విజయ్ కేతన ఎగరవేశారు. బుధవారం పదవ తరగతి పరీక్ష ఫలితాల లో భాస్కర్ స్కూల్, లయన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కృష్ణా స్కూల్ విద్యార్థులు అత్తమ్మ ప్రతిభ కనబరిచినం దుకు ఆయా స్కూల్లో ప్రిన్సిపల్ కరస్పాండెంట్ విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

## ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



మక్కువ ఏప్రిల్ 23 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో మండలంలో ప్రతిభ కనబరిచారు. బుధవారం విడుదలైన ఫలితాలలో మండల స్థాయిలో అత్యధికంగా 587 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో ఎక్కువ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని నిలిచిన రుగడ జ్యోత్స్న 587, మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిన జడ్పీ పాఠశాల సంబర విద్యార్థిని టి మహిమ 585, తృతీయ స్థానంలో 584 జడ్పీ పాఠశాల మక్కువ విద్యార్థిని ఎ.సిరి చందన లను స్థానిక ఎంఈఓ లు పి సత్యనారాయణ, శ్యామ సుందర రావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 587 మార్కులు సాధించిన కొత్తూరు హైస్కూల్ విద్యార్థిని పవిత్ర



గరుగుబిల్లి, ఏప్రిల్ 23, ప్రభాత వార్త

పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి బుధవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో మండల పరిధిలోని కొత్తూరు, గరుగు బిల్లి, ఉల్లిభద్ర, తదితర గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరి చారు.ఈమేరకు కొత్తూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదివిన బొంగు పవిత్ర 600 మార్కులకుగాను 587 మార్కులు సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంట శ్రీరామ్మూర్తి, ఉపాధ్యాయులు చందక శంకర్రావు, సిఆర్ పి బోను రామ కృష్ణలు తెలిపారు. జి సుధేష్ణ 600 మార్కులు గాను 575 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు, ఉపాధ్యాయులు విద్యార్థులకు మిఠాయిలను తినిపించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో చక్కని ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు, మండల విద్యాశాఖ అధికారి (2) కె కొండలరావులు అభినందించారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 592 మార్కులతో శంభాన పల్లవి



బలిజీపేట,ఏప్రిల్ 23, ప్రభాత వార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నేడు విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో బలిజిపేట మండలం శ్రీ భారతి హైస్కూల్ విద్యార్థి అయినా శంభాన పల్లవి (2503101891) 592 మార్కులతో జిల్లాస్థాయి ర్యాంకు సాధించిన కారణంగా పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించడం జరిగింది. రెండో ర్యాంకు తుమరాడ శాంతి 590, మూడో ర్యాంక్ చుక్క చైతన్య 583 మార్కులు సాధించడం జరిగింది. పరీక్షకు హాజరైన విద్యార్థులు 62. శత శాతం ఉత్తీర్ణత సాధించారు.

## ఉగ్ర దాడికి నిరసనగా జనసేన కొవ్వొత్తుల ర్యాలీ....



గజపతినగరం, ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)....

మాజీమంత్రి, జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్లో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ బుధవారం సాయంత్రం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద నుంచి కాంప్లెక్స్ వరకు ర్యాలీ చేపట్టారు. ఉగ్ర దాడిని ఖండిస్తూ ఇది హేయమైన చర్య అని మాజీ మంత్రి పడాల అరుణ అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మునకాల జగన్, మండల లక్ష్మనాయుడు, త్రివేది, పలువురు నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## మండలంలో పదిలో ఫస్ట్ శరణ్య



పాచిపెంట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

మండలంలో గల ఉన్నత పాఠశాలలో పాచిపెంట జడ్పీ పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థి ఈరోజు వెలువడిన 10వ తరగతి పరీక్షలలో 578 మార్కులు సాధించిన మీసాల శరణ్య మండలానికి ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థిని తండ్రి మాజీ జడ్పీ హైస్కూల్ చైర్మన్ మీసాల ఆదినారాయణ (చంటి) మీసాల నారాయణలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం పట్ల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## చదువుల తల్లి గాయత్రికి ఉప్పాడ ఆర్ధికసాయం



భోగాపురం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

భోగాపురం మండలం ఉప్పాడ పేట గ్రామానికి చెందిన విద్యార్థిని ఉప్పాడ గాయత్రిని సత్కరించారు. ఇదే గ్రామానికి చెందిన ఇదే గ్రామానికి చెందిన గాయత్రి బైపీసీలో 986 మార్కులు సాధించి భోగాపురం మండలానికి వన్నె తెచ్చింది ఈ సందర్భంగా గ్రామంలో గాయత్రికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ భోగాపురం మండల ఎంపీపీ ప్రతినిధి ఉప్పాడ సూర్యనారాయణ, ఉప్పాడ విజయభాస్కర్ రెడ్డి సాలువ కప్పి బొకేను అందజేశారు. ఉన్నత చదువును ప్రోత్సహిస్తూ రూ. 25వేల నగదును అందించి అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటివి ఇంకెన్నో సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడపేట స్కూల్ హెచ్ఎం గౌరీశంకర్ ఇతర ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలాల విద్యార్థులు



లక్కవరపుకోట, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

బుధవారం విడుదల అయిన పదవతరగతి ఫలితాల్లో ఎల్ కోట మండలము లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకుని తమ సత్తాను చాటారు కొట్యాడ జడ్పీ హై స్కూల్ విద్యార్థిని పీ భాగ్యశ్రీ 600 కి 592 మార్కులు తెచ్చుకుని మండలానికి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది ఏపీ మోడల్ స్కూల్ నుంచి ఆర్ భాను తేజస్విని 583 మార్కులు తెచ్చుకుని మండలానికి రెండవస్థానం ఇదే స్కూల్ నుంచి 582తో జి ఉష అలాగే గంగుబూడి జడ్పీ హై స్కూల్ నుంచి కోసూరి పూర్ణిమ 582 తో మూడవ స్తానంలో నిలిచారు.

## గురుకుల విద్యార్థిని రేష్మాకు 592 మార్కులు



నెల్లిమర్ల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షల్లో మండలంలోని ఎంజెపి ఎపి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని లావేటి మెహెర్ రేష్మ 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి ప్రథమురాలిగా నిలిచింది. కాగా రామతీర్ధం ఉన్నత పాఠశాల విద్యార్థి పిల్లా మహేష్ 586 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు కాగా ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన జి. భాగ్యశ్రీ 580. బి. స్వప్న 578, బి.నత్యవేణి 576, కె.లిఖిత 576 మార్కులు సాదించినట్లు ఆ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి రావు. తెలిపారు. అలాగే రామతీర్థం పాఠశాల విద్యార్థిలు ఆర్. జానేశ్వరరావు585, తాడి వాసవి 578.సాదించినట్లు ఆ పాఠశాల హెచ్ఎం ఎస్ఆర్ఎల్ శాస్త్రి తెలిపారు.

## పహల్గామ్ సంఘటనపై కొవ్వొత్తుల ర్యాలీ




నెల్లిమర్ల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్ పర్యాటక ప్రాంతంలో ముష్కరులు చేసిన దాడిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతి కలగాలని కోరుతూ.. అలాగే ముష్కరులను వేటాడి మట్టు పెట్టాలని కోరుతూ నెల్లిమర్లలో బుధవారం రాత్రి జనసేన, బిజెపి అధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొద్ది సేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముష్కరులు అమాయక పర్యాటకుల జీవితాలతో ఆడుకున్నారని అన్నారు. కేంద్రం ఈ సంఘటనను తీవ్రంగా పరిగనించాలని, ముష్కరులపై ప్రతీకారం తీర్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కరుమజ్జి గోవిందరావు, బంగారు సరోజిని. జనా ప్రసాద్, పతివాడ గోవిందరావు, ఎం ఎం నాయుడు, గదల అచ్చంనాయుడు, అవనాపు మురళీకృష్ణ, బిజెపి నాయకులు బుర్లె శ్రీదర్ తదితరులు పాల్గొనారు.

## ఆలయ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం



శృంగవరపుకోట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

నియోజకవర్గం కొత్తవలస మండలంలో ఆలయ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ చిన్న శ్రీను పాల్గొన్నారు. కొత్తవలస మండలం, గవరపాలెంలో శ్రీశ్రీశ్రీ సీతారామస్వామి వార్ల ఆలయ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో గౌరవ విజయ నగరం జిల్లా పరిషత్ చైర్మన, వైఎస్ఆర్సిపి విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోరపల్లి శివ, మెలాస్ట్రీ అప్పారావు, బొంతల వెంకటరావు, గోరపల్లి రవి, బొడ్డు అప్పారావు, గణపతి ఇళ్ళుపూ రమణ , వెంకన్న పాత్రుడు, పొట్టినాయుడు, చల్లయ్య, రామన్న పాత్రుడు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఫోర్ట్ సిటీ పాఠశాల విద్యార్థులు విజయకేతనం

రామభద్రపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఫోర్ట్ సిటీ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పరీక్షకు హాజరైన 137 మంది విద్యార్థులతో వి. మేఘన 594 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది.. 591 మార్కులతో ఎన్. మౌక్తిక వైష్ణవి ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. 21 మంది విద్యార్థులు షసైన్స్ సబ్జెక్టులో, 18 మంది విద్యార్థులు గణితం సబ్జెక్టులో 100కి 100 మార్కులు సాధించారు.

**విజయనగరం నగరపాలక సంస్థ**

**పత్రికా ప్రకటన**

గౌరవ డైరెక్టర్ & పట్టణ ప్రణాళిక సంచాలకులు, మంగళగిరి వారి సర్క్యులర్ Lr. Roc. No. 17/08/2022-PLG, DO TCP Dt. 13-08-2024 మరియు శ్రీయుత ప్రాంతీయ ఉప సంచాలకులు టౌన్ & కంట్రీ ప్లానింగ్ వారి ద్వారా Lr. Roc. No. 349/2024/V2, Dt. 14-08-2020 సర్క్యులర్ ప్రకారం రాష్ట్రంలో ఉన్న అన్ని పురపాలక / నగరపాలక సంస్థల పరిధిలో గల వీధులలో రహదారుల వెడల్పు తక్కువ ఉండే జనసాంద్రత మరియు నిర్మాణముల సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతములలో భవన నిర్మాణ అనుమతులు పొందుటకు గాను, సంబంధిత భవన నిర్మాణ యజమాను లకు కష్టతరముగా ఉన్నందున, సదరు సంబంధిత ప్రాంతములలో (ఏరియాలకు) సర్క్యులేషన్ నెట్వర్క్ ప్లానులు తయారుచేసి (Competent Authority) వారి వద్ద ఆమోదము పొందిన యెడల, భవన నిర్మాణ ప్లానులకు అనుమతులు ఇచ్చుటకు వీలు అగునని తెలిపియున్నారు.

కావున పై ఆదేశములు ప్రకారము, విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో 39 ప్రాంతములను గుర్తించి సర్క్యులేషన్ నెట్‌వర్కు ప్లానులు తయారు చేయగా, అందులో 11 సర్క్యులేషన్ ప్యాట్రన్స్ గతములో (RDDTP) విశాఖపట్నం వారు ఆమోదించి యున్నారు. తదుపరి G.O.Ms.No.4, తే. 09/01/2025 AP బిల్డింగ్ రూల్స్ 2017 నిబంధన నెం. XIV. రూల్ 169లో, (1) సబ్ రూల్ 3 (ఏ) ప్రకారం మిగిలిన 28 సర్క్యులేషను పాటర్నులు సంబంధిత ఆధీకృత అధికారి అయిన గౌరవ మున్సిపల్ కమీషనర్ వారిచే ఆమోదము పొందడమైనది.

కావున విజయనగరం నగరపాలక సంస్థలో గల పట్టణ ప్రణాళికా విభాగము వారు సర్వేచేసి గుర్తించి ప్రభుత్వం వారి మార్గదర్శకాల ప్రకారం ఆమోదం పొందిన 39 సర్క్యులేషన్ నెట్వర్క్ ప్లానులు ఈ కార్యలయము నందు సంబంధిత సచివాలయ కార్యలయాలతో పాటు నగరపాలక సంస్థ పరిధిలో గల అన్ని ప్రభుత్వ శాఖలకు నోటీసు బోర్డు నందు అందుబాటులో ఉంచడమైనది. కావున ప్రజల సదరు ఆమోదించిన సర్క్యులేషన్ నెట్వర్క్ ప్లానులపై ఎటువంటి సలహాలు / అభ్యంతరములు ఉన్న యెడల 7 రోజులలో ఈ నగరపాలక సంస్థ కార్యలయమునకు లిఖిత పూర్వకముగా తెలియజేయ వలసినదిగా కోరడమైనది. తదుపరి వివరములు కొనకు ఈ కార్యలయముతో పాటు సంబంధిత సచివాలయం పనిచేయు సమయములలో తెలుసుకొనవచ్చును.

కమీషనరు, విజయనగరం నగరపాలక సంస్థ

## ఎస్ఎస్‌సి మండల టాపర్ జల్లు అభిజిత్



కవిటి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట విద్యార్థి జల్లు అభిజిత్ 10వ తరగతి ఫలితాల్లో 587 మార్కులతో కవిటి మండల టాపర్‌గా నిలిచాడు. నిరంతర శ్రమతో ఇష్టపడి చదివితే తప్పనిసరిగా ఉత్తమ ఫలితాలు వస్తాయని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఉత్తమ స్థాయిలో ప్రతిభ చూపి ఉన్నత స్థానం చేరాలని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి విద్యార్థిని అభినందించారు. జల్లు అభిజిత్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేటలో మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శాంతి తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు విరంజమ్మ, ఉపాధ్యాయులు మాధవరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## సీతయ్య ఫౌండేషన్‌కు విరాళం అందజేత

కంచిలి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమును సోంపేట టీడీఆర్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు సందర్శించి దక్షత లేనటువంటి వయోవృద్ధులకు సేవా దృక్పథంతో సహాయం అందించి సామాజిక సేవలో భాగస్వామ్యం పంచుకోవాలనే ఉద్దేశ్యంతో టీడీఆర్ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు తెల్లి ధర్మరాజు,విద్యార్థులు 7వేల రూపాయలు విరాళాన్ని అందించారు. సామాజిక సేవలో భాగస్వామ్యం పంచుకున్న టిడిఆర్ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సీతయ్య ఫౌండేషన్ తరఫున వ్యవస్థాపకులు గుల్ల రమేష్, గుల్ల మోహనరావులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## తెలంగాణ స్టేట్ టాపర్‌గా కాపుతెంబూరు యువతి

నందిగాం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

తెలంగాణలో మంగళవారం వెలువడిన ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో తెలంగాణ స్టేట్ ఫస్ట్ 995 మార్కులు సాధించిన శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం, కాపు తెంబూరు గ్రామానికి చెందిన సింగుపురం వేదశ్రీ. ఈ సందర్భంగా కాపు తెంబూరు గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన మెట్టూరు విద్యార్థులు

కొత్తూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ఇటీవల జరిగిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మండలానికి చెందిన మెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బత్రి హరిణి 591 మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రథమస్థానం సాధించడం విశేషం. బుధవారం విడుదలైన ఫలితాల్లో బత్రి హరిణి అత్యధిక మార్కులు సాధించి విద్యార్థిని పాఠశాల సత్తా చాటిందని చెప్పారు. మెట్టూరు జెడ్పీహెచ్ పాఠశాలలో 129 మంది విద్యార్థులు హాజరవ్వగా 104 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 500 పైబడి మార్కులు 26 మంది విద్యార్థులు సాధించగా బత్రి హరిణి 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిం ది. అలాగే అదే పాఠశాలకు చెందిన లుకలాపు లావణ్య 588 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. మండలంలో టాపర్‌గా నిలిచి పాఠశాలకు వన్నె తెచ్చిన బత్రి హర్షిణికి, 500 మార్కులు పైబడి సాధించిన 26 మంది విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.లక్ష్మీనరసింహం, పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్. గోవింద, ఎన్.శ్రీనివాసరావులు విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసలతో ముంచెత్తారు.



## పుస్తక దినోత్సవం సందర్భంగా ప్రారంభం

టెక్కలి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఈ ప్రపంచ పుస్తక దినం సందర్భంగా ప్రజాస్వామిక లభ్యత, వినూత్నంగా గుర్తించడం, సమాజం పాల్గొనడం ద్వారా భారతదేశపు పఠన సంస్కృతిని పోషించడానికి సమగ్రమైన ప్రయత్నం మేక్ ఇండియా రీడ్ మోర్ మిషన్‌ను అమెజాన్ ఇండియా ఆధ్వర్యంలో ముందుకు తీసుకు వెళ్తున్నట్లు అమెజాన్ ఇండియా బుక్స్ అండ్ టాయ్స్ విభాగ డైరెక్టర్ రాజశ్రీ గుయిన్ అన్నారు. ఈ మిషన్‌కు మద్దతుగా నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్‌బీటీ), ఎన్సీఈఆర్‌టీతో భాగస్వామ్యంలో దేశ వ్యాప్తంగా పుస్తకాల విరాళం డ్రైవ్‌ను ప్రారంభించిందన్నారు. రాబోయే 12 వారాల్లో వేలాది పుస్తకాలు అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలు, అట్టడుగు సంస్థలకు పంపిణీ చేయబడతాయన్నారు.

## అక్షయ తృతీయ సందర్భంగా ఆఫర్లు

గార, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ప్రముఖ ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతి గాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా పలు ఆఫర్లను ప్రకటించింది. ఈ శుభసందర్భాన్ని మరింత చిరస్మరణీయంగా మార్చడానికి విలువ, నమ్మకం మరియు శ్రేష్టతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్, తమ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన డీల్స్ అందిస్తోందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు, ప్రీషియస్ స్టోన్స్ అండ్ అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు, వజ్రాల విలువపై 25 శాతం వరకు తగ్గింపు అందిస్తుందన్నారు.

## టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

### -మూడు పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణత

సంతబొమ్మాళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త







పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సంతబొమ్మాళి మండలం పలువురు విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మండలంలోని 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు బోరుభద్రలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో కలిపి 650 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 557 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాలలో సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కొన్న వసంతకుమార్ 589/600 మార్కులు సాధించి మండలంలో టాపర్స్‌గా నిలిచారు. దండుగోపాలపురం ఉన్నత పాఠశాల విద్యార్థిని చక్క సామ్య 584/600 మార్కులు సాధించి మండలంలో రెండో స్థానంలో నిలవగా, వడ్డివాడ పాఠశాలకు చెందిన విద్యార్థిని దానవ సౌమ్యశ్రీ 584/600 కూడా రెండో స్థానంలో నిలిచింది.ఈ ఏడాది మండలంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో 46 మంది పరీక్షలు రాయగా 46 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే మర్రిపాడు ఉన్నత పాఠశాలలో 26 మందికి 26 మంది పాసై శతశాతం ఉత్తీర్ణత సాధించింది. అలాగే వివేకానంద ప్రైవేట్ పాఠశాలలో ముగ్గురు పరీక్షలకు హాజరై ముగ్గురు పాసయ్యారు.సంతబొమ్మాళి ఎంజెపి స్కూల్‌లో 43 మందికి 42 మంది ఉత్తీర్ణత సాధించగా వెల్లివలసలో 14 మందికి 13 మంది, నౌపడ పాఠశాలలో 86 మందికి 81 మంది ఉత్తీర్ణత సాధించారు. దండుగోపాలపురం ఉన్నత పాఠశాలలో 72 మంది పరీక్షలు రాయగా 36 మంది పాసైనా మండలంలో అత్యల్పంగా 50శాతం ఉత్తీర్ణత నమోదైంది. సంతబొమ్మాళి పాఠశాలలో కొన్న వసంతకుమార్ మినహా మిగిలిన మిగతా పాఠశాలల్లో అమ్మాయిలు టాపర్స్‌గా నిలిచారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్ల అధ్యక్షులుగా మనోజ్‌కుమార్




సంతబొమ్మాళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ కార్యవర్గంలో అధ్యక్షులుగా బెండి మనోజ్‌కుమార్, కార్యదర్శిగా సోమిరెడ్డి వంశీ, కోశాధికారిగా బోర హేమావతి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ వద్దిజల నం కలిశారు. నూతనంగా ఎన్నిక కాబడిన వెల్ఫేర్ అసోసియేషన్ వారు శుభాకాంక్షలు తెలిపారు.

## పదిలో మెరిసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



బుధవారం ఉదయం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 91.67 శాతంతో ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ఫలితాలు సాధించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన ఎస్.కీర్తిక 589/600 మార్కులు సాధించి మండలంలో ప్రథమస్థానంలో నిలిచింది. మండలం లఖందిడ్డి ప్రభుత్వ పాఠశాలకు చెందిన బి.దివ్య 584/600లు సాధించి ద్వితీయ స్థానం, కురుడు పాఠశాలకు చెందిన ఆర్.దుర్గాప్రసాద్ 580/600లు సాధించి తృతీయస్థానంలో నిలిచాడు. మండలంలో చిన్నబమ్మిడి పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో ఉండగా, కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాల 77 శాతం ఉత్తీర్ణత సాధించి మండలంకు చివరిస్థానంలో ఉన్నారని మండల విద్యాశాఖాధికారి ఎల్.వి.ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. మండలంలో 589 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచిన కిర్తికకు పాఠశాల హెచ్ఎం డి.గోవిందరావు, ఉపాధ్యాయులు మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు.

## భూసార పరీక్షలు రైతులకు ఎంతో లాభం

కోటబొమ్మాళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మట్టినమూనాలు సేకరించి భూసార పరీక్ష నిర్వహించడం ద్వారా పంటలకు సరైన ఎరువులు వాడితే పెట్టుబడులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు వచ్చి లాభం పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు తెలిపారు. మట్టి నమూనాలు సేకరణలో భాగంగా ఆయన తన సిబ్బందితో కలిసి బుధవారం మండలం నిమ్మాడ గ్రామంలో భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలు సేకరించారు. రైతులు తమ భూములలో భూసార పరీక్షలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ ఎస్.శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

## పటిష్ట చర్యలు చేపట్టండి... ఎక్కడా ఏ లోటూ రానీయొద్దు

### -అధికారులకు ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 26న ఎచ్చెర్ల నియోజకవర్గంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన బుధవారం మండలం నిమ్మాడ తన క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకార భరోసా పథకానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీకారం దిద్దుతున్న నేపథ్యంలో శ్రీకాకుళంజిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం, బుడగట్లపాలెం గ్రామంలో సమావేశం నిర్వహణకు ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న విషయంలోనూ అలసత్వం కానీ, నిర్లక్ష్యం కానీ వహించేందుకు వీల్లేదన్నారు. ముఖ్యంగా సభా వేదిక వద్ద జనం గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని, అలానే భద్రతా బలగాలు అణువణువూ గాలించి ఏ చిన్న అనుమానం వచ్చినా ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, అలానే సీఎం పర్యటనకు స్వచ్ఛందంగా జనం వచ్చేందుకు పుష్కల అవకాశాలు ఉన్నందున సంబంధిత వర్గాలకు ఏ ఇబ్బందీ లేకుండా చూడాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉందన్నారు. ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ జిల్లా ప్రజాప్రతినిధులను ఇంకా ఇతర ప్రాంత ప్రతినిధులను పోలీసులు సభా ప్రాంగణాన రిసీవ్ చేసుకోవాలని సూచించారు. ఎవ్వరినీ ఇబ్బంది పెట్టవద్దని నిబంధనల మేరకు వాహనాల అనుమతిని సంబంధిత నియమాలను పాటించాలని తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తోనూ, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితోనూ టెలిఫోన్‌లో మాట్లాడి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న అచ్చెన్నాయుడు

## మండలంలో పదవ తరగతి 80.6’% ఉత్తీర్ణత

కంచిలి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త







కంచిలి మండలంలో పదోతరగతి విద్యార్థులు 80.6% ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి సప్పటి శివరాంప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 12 ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా పరిషత్ డిజిపురం 69 మంది విద్యార్థులకు 55 మంది పాసైనట్లు 79.7%, జెడ్పీహెచ్ఎస్ బూరగాం 16 మందికి 12 మంది, జెడ్పీహెచ్ఎస్ గోకర్ణపురం 43 మందికి 32 మంది, జెడ్పీహెచ్ఎస్ కంచిలి 119 మందికి 87 మంది విద్యార్థులు పాసయ్యారు. జెడ్పీహెచ్ఎస్ ఎంఎస్‌పల్లి 81 మందికి 55 మంది, జెడ్పీహెచ్ఎస్ మకరాంపురం 30 మందికి 20 మంది, జెడ్పీహెచ్ఎస్ ముండల 28 మందికి 28 మంది, జెడ్పీహెచ్ఎస్ పెద్దశ్రీరాంపురం 33 మందికి 27 మంది, జెడ్పీహెచ్ఎస్ జలంత్రకోట 23 మందికి 21 మంది పాసయ్యారు. కేజీబీవీ జాడుపూడి 39 మందికి 33 మంది, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో 79 శాతం పాసైనట్లు తెలిపారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలు జేఎంజె ఇంగ్లీష్‌మీడియం కంచిలి 68 మందికి 68 మంది, ఎస్‌విఎన్ కుత్తుమ 12 మందికి 11 మంది పాసైనట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల్లో డీజీపురం బఫున్ ప్రధాన్ 589, గోకర్ణపురం కాళ్ల వినీత 565, కంచిలి ఎన్.జయశ్రీ 579, ఎంఎస్ పల్లి కుణితి అంకిత 574, మకరాంపురం మౌనిక 513, పూజా బెహరా 587, పెద్దశ్రీరాంపురం విజయ్ 563, జలంత్రకోట ఎల్.ఢిల్లేశ్వరి 49, కేజీబీవీ జాడుపూడి ఎస్.లక్ష్మి 548, గురుకుల పాఠశాల రితికేశ్వరరావు 542 అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలో జేఎంజె ఇంగ్లీష్‌మీడియం పాఠశాల విద్యార్థిని దుంప సాయి శిరీష 592, ఎస్‌విఎన్ కుత్తుమ గుళ్ల రోహిత్ 571 మార్కులు సాధించారు. వీరిని ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల బాలికల హవా

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త









పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన బాలికలు అత్యధిక శాతం ఉత్తమ శ్రేణి మార్కులతో ప్రథమస్థానంలో నిలిచారు. ఈదు పురం కంద్రవార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అంజలి బెహరా 589 మార్కులు సాధిం చారు. మున్సిపల్ బాలికల జూనియర్ కళాశాల విద్యా ర్థిని మేరుగు మౌనిక 588 మార్కులు సాధించారు. మౌనిక తండ్రి గణేష్ టి.వి. మెకానిక్ కాగా తల్లి సాధారణ గృహిణి. అంజలి బెహరా తల్లి దండ్రులు తండ్రి దామోదర్ బెహరా కవిటి మునిపుట్టుగ ఒరియా ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. తల్లి అహల్య బెహరా గృహిణి. వినాయక విద్యానికేతన్ విద్యార్థులు బొడ్డఖాళికి చెందిన ఆర్.శ్రావణి 582 మార్కులు, రత్తకన్నకు చెందిన స్కూల్ కరస్పాండెంట్ కోకిల కృష్ణమూర్తిల తనయుడు జి.ప్రేమ్‌కుమార్ 567 మార్కులు సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి లిజా సాహు 572, ప్రవీణ్ 567, సమా ఖ్యపాడి 566 మార్కులు సాధించారు. 500 పైబడి మార్కులతో 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా హెచ్ఎం ఎస్.విశ్వనాథం, విద్యాకమిటీ చైర్మన్ ఆశా లతారెడ్డిలు అభినందనలు తెలియ జేశారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో 97 మంది విద్యార్థులకు గాను 72 మంది ఉత్తీర్ణత సాధించగా 550 పైబడి ఆరుగురు, 500 పైబడి 15 మంది మార్కులు సాధించారు. మండలంలో ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బడే శ్రీనివాస్ 544, పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్ కదంబాల యామిని 551, డొంకూరు విద్యార్థిని పులకల నితిన్ 569, కొళిగాం నుంచి అచ్చితచారి 560, భిర్లంగి బి.భాగ్యవతి 545, బూర్జపాడు బి.పూజ 550, ఈదుపురం ఎన్.కుమారస్వామి 544, లొద్దపుట్టి రెడ్డి కీర్తి 550, కె.శాసనాం కె.సమీర 558, రత్తకన్న మున్సిపల్ ఉన్నత పాఠశాల బి.అవి నాష్ 561, పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల సుగ్గు విస్సు 550, కస్తూర్బా పాఠశాల ఎల్.జ్యోత్స్న 541, మండపల్లి టిల్లు బెహరా 573 సాధించారు. మండలంలో 16 పాఠశాలల నుంచి 1319 మంది పరీక్షలు రాయగా 1016 మంది ఉత్తీర్ణత సాధించారు. 77 శాతం ఉత్తీర్ణత 500 పైబడి 152 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథంలు చెప్పారు. ఈదుపురం పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ నర్తు వరప్రసాద్ అభినందనలు తెలియజేశారు. ఇదే పాఠశాలలో 500 పైబడి 12 మంది ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్‌లో 550కు పైబడి నలుగురు విద్యార్థులు, 500కు పైబడి 27 మంది ఉత్తీర్ణత సాధించడంతో పాటు 93 శాతం ఫలితాలు రావడంతో ప్రిన్సిపాల్ దుంపల వైకుంఠరావు అభినందనలు తెలియజేశారు.



## మండల టాపర్‌గా నీలాపు జ్యోత్స్న

మెళియాపుట్టి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

నేడు 10వ తరగతి పరీక్ష ఫలితాలు విడుదలైన సందర్భంగా కోసమాల జెడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు నీలాపు జ్యోత్స్న 591, ఫలానా అమృతవర్షిణి 583, నీలాపు హర్షవర్ధన్ 566, కవితా బెహరా 564, కొల్లి ఉష 562 సాధించారు. మొత్తం 48 మంది విద్యార్థులకు 44 మంది పాసయ్యారు. నలుగురు విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. మొత్తం 95.62 శాతం పాసయ్యారు. మండల టాపర్‌గా నీలాపు జ్యోత్స్న 591 మార్కులతో నిలిచారు.

# శ్రీకాకుళం వార్త





## పది పరీక్షల్లో సత్తా చాటిన కావ్యశ్రీ

రేగిడి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండలం కందిస ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన వంజరాపు కావ్యశ్రీ పది పరీక్షల్లో సత్తా చాటింది. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారులు ఎం.వి.వరప్రసాదరావు, ఎరకయ్యలు మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో మండలంలో గల 14 ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షకు 627 మందికి గాను 547 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మండలంలో 87శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. 600మార్కులకు గాను మండలంలో జెడ్పీహెచ్ఎస్ కందిసకు చెందిన వంజరాపు కావ్యశ్రీ 574 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. అదే విధంగా జెడ్పీహెచ్ఎస్ రేగిడికి చెందిన పాలవలస సాయిశ్రీ మండలస్థాయిలో 573 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులు ఎం.వి.ప్రసాదరావు, బి.ఎరకయ్యలు మండల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.



## వెంకటేష్‌కు సివిల్స్‌లో 15వ ర్యాంకు

జలుమూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

జలుమూరు మండలంలోని అల్లాడపేటకు చెందిన బాన్న వెంకటేష్‌కు సివిల్ సర్వీస్ పరీక్షలో 15వ ర్యాంకు సాధించాడు. యుపిఎస్ నిర్వహించిన సివిల్స్ 2024 తుది ఫలితాల్లో 15వ ర్యాంకు సాధించాడు. సివిల్స్ 2023 ఫలితాల్లో 467వ ర్యాంకు సాధించి ప్రస్తుత ఐపిఎస్ శిక్షణలో ఉన్న బాన్న వెంకటేష్ సివిల్స్ 2024 ఫలితాల్లో అంతకంటే మెరుగ్గా సాధించి 15వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. మంగళవారం సివిల్స్ ఫలితాల్లో 15వ ర్యాంకు సాధించిన విషయం తెల్సిన వెంటనే అతడి తల్లి దండ్రులు చంద్రరావు, రోహిణి అతని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, అల్లాడ గ్రామానికి చెందిన జలుమూరు మండలం జెడ్పీటీసీ మెండ విజయశాంతి రాంబాబు, గ్రామ సర్పంచ్ కళ్యాణం శ్రీనివాసరావుతో పాటు గ్రామస్తులు బాన్న వెంకటేష్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వెంకటేష్ తమ్ముడు కూడా ఇస్రోలో సైంటిస్ట్‌గా పని చేస్తున్నాడు. వెంకటేష్ తండ్రి రైతు, తల్లి గృహిణి. వెంకటేష్ ప్రాథమిక విద్యాభ్యాసం అంతా అల్లాడపేటలోనే సాగింది. పదవ తరగతి వరకు మునసబ్‌పేట ఓ ప్రైవేటు స్కూల్‌లో విద్యను అభ్యసించాడు. అనంతరం ఇంటర్ ఓ ప్రైవేట్ కళాశాలలో పూర్తి చేశాడు. చిన్నతనం నుంచి కృషి పట్టుదలతో చదివి వెంకటేష్ ఈ స్థాయికి చేరుకున్నట్లు ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు పేర్కొన్నారు.

## పది ఫలితాల్లో మోడల్ స్కూల్ ఫస్ట్

జలుమూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త









మండలంలోని కరవంజి ఏపీ మోడల్ స్కూల్ పది ఫలితాల్లో 99%, అదే విధంగా ఉత్తీర్ణతలో జెడ్పీహెచ్ఎస్ లింగాలవలస 100% ఫలితాలను సాధించింది. అత్యధిక మార్కులలో ఏపీమోడల్ స్కూల్ కరవంజి విద్యార్థినీలు ఆర్.హేమశిరీష 592, ఆర్.చాందిని 579, ఎన్.గీత 578, ఎం.లిఖిత 584, జెడ్పీహెచ్ఎస్ చల్లవానిపేట బి.మౌనిక 578, జెడ్పీహెచ్ఎస్ ఎలమంచిలి ప్రైవేట్ పాఠశాలలో కూడా అత్యధిక మార్కులు అరుణోదయ పాఠశాలకు కె.సుహాసిని 592, మితిన్‌కు 591, గీతాంజలి పాఠశాలకు తిమడాం హర్షిని 586 మార్కులు వచ్చినట్లు తెలిపారు. ఉత్తీర్ణతలో ఏపీ మోడల్ స్కూల్ కు 99 శాతం, జెడ్పీహెచ్ఎస్ చల్లవానిపేటకు 89%, జెడ్పీహెచ్ఎస్ లింగాలపాడు 86%, జెడ్పీహెచ్ ఎస్ అచ్యుతాపురం 85%, జిజిహెచ్ఎస్ జలుమూరు 83%,జెడ్పీహెచ్ఎస్ ఎలమంచిలి 83%, జెడ్పీ హెచ్ ఎస్ అల్లాడ 81%, జిహెచ్ఎస్ జలుమూరు 81%, జెడ్పీహెచ్ఎస్ పెద్దదూగాం 80%, జెడ్పీ హెచ్ఎస్ పాగోడు 79%, జెడ్పీహెచ్ఎస్ కరవంజ 77%, జెడ్పీహెచ్ఎస్ రామకృష్ణాపురం 76%, జెడ్పీహెచ్ఎస్ తిమడాం 60% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు, ఎంఈఓ2 ఎం.బి.ఆర్.ప్రసాదరావు, సీఆర్‌పిలు వైకుంఠరావు, పట్నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో ద్వితీయ స్థానం సాధించిన నివగాం జెడ్పీహెచ్ పాఠశాల

కొత్తూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మండలం వంశధార నదీతీర గ్రామం నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో ద్వితీయ స్థానం సాధించినట్లు బుధవారం పాఠశాల హెచ్ఎం ఎస్.నిర్మల, ఉపాధ్యాయ వర్గాలు తెలిపాయి. పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి మండలస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. పాఠశాల పదో తరగతి విద్యార్థుల్లో బి.వంశీ 580 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎస్.నిర్మల వంశీని స్వయంగా అభినందిస్తూ మిఠాయిలు తినిపించారు. ఈ ఫలితాలు విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల శ్రమకు, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని పాఠశాల వర్గాలు తెలియజేశాయి. వంశీతో పాటు కె.హర్ష 574, పి.కుసుమ 564, పి.లక్ష్మిపతి 560, ఎస్.అంకిత 556, డి.లహరి 555, పి.హర్ష 545, బి.హేమంత్, జి.దివ్యశ్రీ, ఎల్.యశ్వంత్ 543లు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పాఠశాల హెచ్ఎం ఎస్.నిర్మల, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## తెలుగుదేశం పార్టీ గుర్తింపు కార్డుల పంపిణీ



నరసన్నపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండలంలోని కురుడు పంచాయతీ పాకివలస గ్రామంలో తెదేపా నాయకులు నాళ్ల ఆదినారాయణ (చిన్ని), చింతల సింహాచలం తదితరులు సుమారు 150 మందికి తెలుగుదేశం పార్టీ గుర్తింపు కార్డులు అందజేశారు.

## మండల టాపర్ స్రవంతికి అభినందనలు

సోంపేట, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

బుధవారం వెలువడిన ఎస్ఎస్‌సి ఫలితాల్లో సోంపేట మండలం ఇసకలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గుల్ల స్రవంతి మండలస్థాయిలో టాపర్‌గా నిలిచింది. నిరుపేద మత్స్యకార కుటుంబానికి చెందిన ఈ విద్యార్థిని తెలుగు-99,హిందీ-95, ఆంగ్లం-95, గణితం 100, జనరల్ సైన్స్ 100, సాంఘికశాస్త్రం 99 మొత్తం 588 మార్కులతో మండల స్థాయిలో అగ్రగామిగా నిలిచింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి జోరాడు, పాఠశాల హెచ్ఎం జి.ధర్మారావు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి బైపల్లి ఈశ్వరరావులు ప్రత్యేకంగా అభినందించారు. ఇతర ఉపాధ్యాయులు ఈ అమ్మాయికి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో పెద్దలు, ఎస్ఎంసి చైర్మన్ వి.పాపారావు, గ్రామపెద్దలు బాబూరావు,రామారావు,పాపారావు, తిరుపతి, సిఆర్ఎంటి జగ్గారావు ఇతర గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.



# సమన్వయంతో సర్దుకుపోవాలి

భార్యాభర్తల మధ్య ఏ గొడవ ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవుతుంది. ఈ నియమం పెత్తనం చెలాయించే భర్త విషయంలోనూ వర్తిస్తుంది. అయితే ఎదుటివ్యక్తి కోపంలో ఉన్నప్పుడు ఏం చెప్పినా వారికి అర్థం కాదు. తను కాస్త ప్రశాంతంగా ఒకచోట కూర్చున్నప్పుడు.. తన ప్రవర్తన వల్ల ఎంత ఇబ్బంది పడుతున్నారో విడమరిచి చెప్పండి. ఇద్దరి మధ్య జరిగే ఈ వాదనల వల్ల ఇటు మీరు, అటు పిల్లలు ఎంతలా సతమతమవుతున్నారో వాళ్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేయండి. అలాగే వారు ప్రవర్తించడానికి గల కారణాలేంటో కూడా నేరుగా అడగచ్చు. ఇలా ఇద్దరి మధ్య జరిగే సానుకూల చర్చనైనా ఇద్దరిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉంటుంది. అకారణంగా ఎదుటి వ్యక్తి మనపై పెత్తనం చెలాయిస్తున్నారంటే ఆత్మ న్యూనతకు గురవడం సహజం. ఇలాంటప్పుడే ఇతరులతో పోల్చుకోవడం, ఆత్మవిశ్వాసం కోల్పోవడం.. జరుగుతుంటాయి. ఇలాంటి ప్రతికూల భావనలు శారీరకంగా, మానసికంగా కుంగదీయడంతో అనుబంధానికి అవరోధాలుగా మారుతుంటాయి. ఈ ఆఫర్‌పై నమ్మకం, గౌరవం డోల్పోకుండా ఉండేందుకు స్వీయ ప్రేమను పెంచుకోవడం ముఖ్యం,



నచ్చిన పనులు చేయడం ఇష్టమైన వ్యాపకాలపై దృష్టి పెట్టడం వల్ల కొంతవరకు ఫలితం ఉంటుంది. ఆధారపడద్దు! ఆర్థిక స్వేచ్ఛ ఉన్న మహిళల కంటే, వ్యక్తిగతంగా, ఆర్థికంగా తమపై ఆధారపడే భార్యల విషయంలోనే చాలామంది భర్తలు పెత్తనం చెలాయించాలని చూస్తారు. కావాలని పూచిక పుల్లలా తీసిపడేస్తుంటారు. వాళ్ల నిర్ణయాలను, అభిప్రాయాలను ఏమాత్రం గౌరవించరు. భర్తలతో వేగలేక, తాము పడుతోన్న బాధ ఎవరితో చెప్పుకోలేక లోలోపలే కుమిలి పోతుంటారు ఇలాంటి చాలామంది భార్యలు. నిజంగా మీలో ప్రతిభ ఉంటే, మిమ్మల్ని నిరూపించుకోగలరన్న నమ్మకం ఉంటే ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. చదువు, ట్యాలెంట్‌కి తగ్గ ఉద్యోగం వెతుక్కునే ప్రయత్నం చేయండి. ఒకవేళ వాళ్లు అడ్డుపడకుండా.. ఇద్దరి సంపాదన ఉంటే అది కుటుంబానికే మంచిదని సానుకూలంగా మాట్లాడే ప్రయత్నం చేయండి. ఇలా మీ కాళ్ల మీద మీరు నిలబడగలిగితే ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం రెట్టింపవుతాయి. ఇది పరోక్షంగా అనుబంధానికీ మేలు చేస్తుంది.

ఆఖరి ప్రయత్నంగా ఎదుటివారు తమని తక్కువ చేసి చూస్తున్నారంటేనే కోపం కట్టలు తెంచుకోవడం సహజం. అలాగని ఎంత ప్రయత్నించినా వాళ్లు మారట్లేదని.. మీరూ వాళ్లలాగే గట్టిగా అరవడం, గొడవలు చేస్తే సమస్య పరిష్కారమవకపోగా.. మరింత జటిలమవుతుంది. కాబట్టి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోతే.. ఆఖరి ప్రయత్నంగా మానసిక నిపుణుల దగ్గరికి కౌన్సెలింగ్‌కి వెళ్లడం మంచిది. ప్రవర్తనకు గల కారణాలేంటో తెలుసుకొని వాళ్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం, ఇద్దరితో మరోసారి మాట్లాడడం.. దీనివల్ల కొంతవరకు ఫలితం ఉంటుంది.

### చెలి చిట్కా

- కర్పూరం దగ్గుకు, కలరాకు బాగా పనిచేస్తుంది.
- గాట్లు, దెబ్బలు, కోతలకు తేనె పూస్తే త్వరగా గాయాలు నయమవుతాయి.

# సేవాఫలం

నానాసాహెబ్ నిమోంకరు కుమారుడు సోమనాథ్ శంకర దేశపాండే సెప్టెంబరు పుతతె 1936న కొన్ని ఆచరణీయ, ఆసక్తికర సంఘటనలను పేర్కొన్నారు. సాయిబాబా శ్యామాని విష్ణు సహస్ర నామ పారాయణం రోజుకొక నామమునైనా సరే చేయమన్నారు. శ్యామా మాతృభాష మరాఠీ. సంస్కృతం రాదు. సాయికి



ఆ విషయం తెలియదా? శ్యామాకు బాబా యందు పూర్తి విశ్వాసం. పారాయణ ప్రారంభించాడు. కొలది రోజులలోనే దానిలో అత్యంత ప్రావీణ్యాన్ని సంపాదించాడు. నార్కేకు కూడా బోధించగల స్థాయికి చేరాడు. నానా సాహెబ్ నిమోంకరుకు భాగవతము మొదలైన గ్రంథాలను పారాయణ చేయాలని కోర్కె ఉండేది. కానీ ఆయనకు సంస్కృతము రాదు. సాయియే ఆ విషయాన్ని ఎత్తారు. 'నువ్వు ఎందుకు పారాయణ చేయరాదు?' అని. నాకు సంస్కృతము రాదు అన్నాడు నిమోంకరు. అయినా ఫరవాలేదు. ప్రారంభించు. ఈ మసీదు మాయి తప్పక సంస్కృతం నేర్పుతుంది. క్రమంగా నీవే నేర్చుకుంటావు అన్నారు సాయి. అది సాయి దీవెన. సాయినాథుని మాటను సరస్వతీదేవి కాదనగలదా? అసలు సాయి, సరస్వతీ దేవి వేరయితే కదా! సాయి మాటలమీద నమ్మకం ఉంచాడు. పారాయణ ప్రారంభించారు. అర్థం కాకపోయినా చదవటం కొనసాగించాడు. అనతికాలంలోనే ప్రావీణ్యత సాధించాడు. భాగవతం, జ్ఞానేశ్వరి, భగవద్గీతలలో నిష్ణాతులైన కాకా సాహెబ్ దీక్షిత్, జోగ్ మొదలైన వారి సందేహాలను నివృత్తి చేసే స్థాయికి చేరాడు. ఒకనాడు సాయి మనమెందుకు ఇతరులకు విశదపరచటం మాత్రమే నిలిపి వేశాడు. పారాయణను ఆపలేదు. సాయి కంటికి రెప్పలాగా చూచుకుంటాడు తన భక్తులను. వారిలో అహం పెరగనివ్వడు. నిమోంకరు సాయి సమాధి చెందే ముందు మూడు సంవత్సరాలు సాయి అఖండ సేవలో ఉన్నాడు. స్నాన, సంధ్యాది నిత్య కర్మలు చేసుకొనుటకు మాత్రమే ఇంటికి వెళ్లేవాడు. సాయి ఆయనను కాకా అని పిలిచేవాడు. సాయి మహా సమాధి తరువాత ఆయన ఎక్కువ కాలం జీవించ లేదు. అవసానకాలంలో చివరి మూడు రోజులు ఆయనకు అంతటా, అందరిలో సాయియే దర్శనమిచ్చాడు. భార్యను సహితం సాయి బాబా అనేవాడు. అలా అఖండ స్మరణ లోనే సాయి సన్నిధిని చేరాడు ఆయన. ఇది సేవా ఫలమే కదా! - **ఎంపి. సాయినాథ్**

# దండనకంటే కౌన్సిలింగ్ మేలు!



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న :** నేను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషియల్ టీచర్‌గా పనిచేస్తున్నాను. ఇప్పటి పిల్లల్లో కొందరు భయం, భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారు. హైస్కూలు దశలోనే కొందరు ప్రేమలో పడుతున్నారు. కొందరు గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారు. కొంతమంది స్మార్ట్‌ఫోన్‌లకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. వారిని సంస్కరించి దారిలో పెడదామని భావించి దండిస్తే తిరగబడుతున్నారు. దైవంతో సమానమైన తల్లిదండ్రులు, గురువులను లెక్క చేయడంలేదు. ఇటీవల మా పాఠశాలలో ఒక అబ్బాయిని డ్రిల్లు మాస్టర్ బెత్తంతో రెండు దెబ్బలు వేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మాస్టారిని పిలిచి విచారించి ఇక మీదట పిల్లల్ని కొట్టవద్దని చెప్పి పంపేశారు. రెండు రోజుల క్రితం విశాఖ జిల్లా భీమిలి సమీపంలోకి ఒక ప్రైవేట్ కాలేజీలో ఒక అమ్మాయి రెచ్చిపోయింది. కాలేజీలో మొబైల్ ఫోన్ వినియోగించడం తప్పని చెప్పిన మహిళా లెక్చరర్‌పై తిరగబడింది. మాటా మాటా పెరిగి మొబైల్ లాక్కొని ప్రిన్సిపల్ దగ్గరకు వెళుతుండగా విద్యార్థిని వెంటబడి బూతులు తిట్టింది. మొబైల్ ఇవ్వకపోతే చెప్పుతో కొడతానంటూ ఆమెపై దాడి చేసింది. అనంతరం కాలేజీ సిబ్బంది ఆమెపై దాడి చేశారు. ఈ వ్యవహారం అంతా ఒకరు వీడియోతీసి సోషల్‌మీడియాలో వైరల్ చేశారు. ఇలాంటి సంఘటనలు చూసినప్పుడు భయం వేస్తోంది. సమాజం ఏమైపోతోందో అన్న బాధ కలుగుతుంది. రానురాను యువతలో పెరిగిపోతున్న వ్యసనాలు హింసాప్రవృత్తిని అరికట్టడం ఎలాగో అర్థం కావడం లేదు. విద్యార్థుల్లో గుణసంపద, సంస్కారం, విలువలు పెంచాలంటే ఏమి చేయాలో వివరించగలరు.

**– ఒక సోదరి, కాకినాడ**



**జవాబు :** అమ్మా! మీ ఆవేదన అర్థ చేసుకున్నాను. కొందరు విద్యార్థులు విపరీతధోరణి ప్రదర్శించడానికి అనేక కారణాలు ఉంటాయి. విద్యార్థులే కాదు, పిల్లలు, యువత, పెద్దల్లో కూడా ప్రవర్తనాలోపాలు ఉండటం సహజం. రామాయణ, మహాభారతకాలంలో కూడా ఇలాంటి వారు ఉన్నారు. రామ, లక్ష్మణులు కూడ శూర్పణఖతో ఇబ్బంది పడ్డారు. బాల భారతం సినిమాలో చిన్న వయసులో పాండవులు, కౌరవుల మధ్య తలెత్తిన వైరం కళ్లకు కట్టినట్లు చూపాలు. అంటే మానవ సమాజం ఏర్పడినప్పటి నుండి విలువలతో పాటు ప్రవర్తనాలోపాలు సమాజంలో కనిపిస్తున్నాయి. మన సమాజంలో అయిదు శాతం మంది వివిధ రకాల మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. వ్యసనాలు, ప్రవర్తనా లోపాలు, విపరీతధోరణి, హింసాప్రవృత్తిలాంటి పలు లక్షణాలకు కారణం రుగ్మతలుగా గుర్తించాలి. లక్షణాలను బట్టి రుగ్మతలను గుర్తించి కౌన్సిలింగ్, చికిత్స చేస్తుంటారు. విద్యార్థులు, యువతలో హార్మోన్ల ప్రభావం వల్ల సమస్యలు ఉత్పన్నం అవుతుంటాయి. చెడు స్నేహాలు, ప్రతికూల పరిసరాలు, పెంపకం, మీడియాలాంటి అంశాలు వాటికి ప్రేరణ కలిగించే అవకాశం ఉంది. కాబట్టి తల్లిదండ్రులు, టీచర్లు, అధ్యాపకులు పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితి గమనించి సరిదిద్దే ప్రయత్నం చేయాలి. దారికి రానప్పుడు సైకాలజిస్టును సంప్రదించి కౌన్సిలింగ్ ఇవ్వాలి. తీవ్రంగా ఉంటే సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించాలి. అలా కాకుండా దండనతో దారికి వస్తారని భావించడం సరికాదు. అందుకే విద్యాసంస్థల్లో సైకాలజిస్టులను నియమించాలని చాలా సంవత్సరాల నుంచి కోర్టులు, మేధావులు సూచిస్తున్నారు.

వ్యథ

# పిల్లల కోసం సమయం కేటాయించాలి


పొద్దున్న లేచింది మొదలు.. ఎవరి హడావిడిలో వాళ్లుంటాం. ఒకే ఇంట్లో ఉంటున్నా ఒకరితో మరొకరం మాట్లాడుకునే టైమే ఉండదు ఒక్కోసారి. ఈ హడావిడిలో పిల్లలతో గడిపే సమయం కూడా ఉండదు. అయితే ఇలాగే ఉంటే పిల్లలకు, పేరెంట్స్‌కు మధ్య దూరం పెరిగిపోతుందంటున్నారునిపుణులు. ఈ క్రమంలో ప్రతి రోజూ ఓ నియమం పెట్టుకున్నట్లుగా పిల్లల కోసం సమయం కేటాయించాలని సూచిస్తున్నారు. ఉదయం లేవగానే హడావిడిలో పడిపోకుండా పిల్లలు, తల్లిదండ్రులు, ఒకరికొకరు గుడ్‌మార్నింగ్ చెప్పుకోవడం, ఈ క్రమంలోన పెద్దలు పిల్లలకు ఓ ముద్దూ ఓ హగ్గూ ఇవ్వడం, రాత్రి పడుకునే ముందు గుడ్‌నైట్ చెప్పుకోవడం.. వంటివిరోజువారీ అలవాట్లుగా మార్చుకోవాలం టున్నారు నిపుణులు.



వ ఇంటి పనులు, వంట పనులు, ఇల్లు శుభ్రం చేయడం..వంటి పనుల్లో మీతో పాటు మీ పిల్లల్నీ భాగం చేయడం వల్ల ఇద్దరూ కలిసి మరింత ఎక్కువ సమయం గడపవచ్చు. మీరు వ్యాయా మం చేసేట ప్పుడు వాకింగ్/జాగింగ్‌కి బయటికి వెళ్లేటప్పుడు మీ పిల్లల్నీ మీతో పాటు కలుపుకోండి. తద్వారా వారి శరీరానికీ వ్యాయామం అందుతుంది. ఒకరికొకరు మరింత దగ్గరవ్వచ్చు. వ పేరెంట్స్-పిల్లల మధ్య అనుబంధాన్ని పెంచడంలో ఆటలూ కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు నిపుణులు. అందుకే పిల్లలతో ఆటలా? అనుకోకుండా వీలు చిక్కినప్పుడల్లా వారితో సరదాగా ఆడుకోవడం/వారిని ఆడించడంలో తప్పులేదు. వ పిల్లలకెందుకు ఈ పనులు? అనుకోకుండా గార్డెనింగ్.. మొదలైన వాటిలో పిల్లలనూ భాగం చేయడం వల్ల వారికి మంచి అలవాట్లు అలవడడంతోపాటు ఇద్దరూ కలిసి కాసేపు సమయం గడిపినట్లూ ఉంటుంది. ఇలా ఆలోచిస్తే పేరెంట్స్ పిల్లలు కలిసి చేసే పనులు, అనుబంధాన్ని దగ్గర చేసుకునే మార్గాలు బోలెడుంటాయి. మరి పాటిస్తారు కదూ.

# పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోంది

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,ఏప్రిల్ 23,ప్రభాతవార్త ప్రతినిధి:** పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలిచివేసో_ందని ఏపీ డిప్యూటీ సిఎం జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లాలో తిరిగిన ఉగ్రదాడి తట్టుకోలేక పోతున్నానన్నారు. ఇలాంటి ఘోరాలు దారుణమని పవన్‌కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. 27 మంది పర్యాటకులు మృతి చెందడం, మరో 20 మంది గాయపడటం అత్యంత దారుణమని ఎక్స్ వేదికగా వెల్లడించారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా. ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఎదుర్కోడానికి నిరంతరం కృషి చేస్తోంది. అయినప్పటికీ ఇలాంటి ఘటనలు తీవ్ర ఆందోళనలు కల్గిస్తున్నాయి. ఉగ్రవాద ముప్పును నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా దేశ ప్రజలంతా మద్దతుగా నిలుస్తారు అని పవన్ పేర్కొన్నారు. పహాల్గాం ఉగ్రదాడి...తీవ్రంగా కలిచివేస్తోంది : పవన్‌కళ్యాణ్ ఈ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులు సంతాప దినాలను పాటించనున్నట్లు తెలిపారు. పహాల్గాంలో జరిగిన దాడి దారుణమని దాడి తీవ్రంగా కలిచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుంది. పా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో ధృఢంగా ఉందాం. మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరోసారి జరుగకుండా చూడాలి. మన సాయుధ దళాలపై నాకు పూర్తి నమ్మకముంది. సమిష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం. కలిసికట్టుగా ఉందాం. అని పవన్ పోస్ట్ చేశారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరి లోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.

# పెహాల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన మృతులకు నివాళిగా జనసేన పార్టీ జెండా అవనతం

**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** పెహాల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మరణించి 28 మందికి నివాళిగా.. జనసేన పతాకాన్ని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అవనతం చేశారు. బుధవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో పతాకాన్ని సగం వరకూ దించారు. ఈ సందర్భంగా శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ గారు మాట్లాడుతూ అమాయకులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరం. పహాల్గాం దాడి ఘటన దేశానికి ఒక చీకటి రోజుగా మిగిలిపోతుంది. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము. ఈ దాడి సమాచారం తెలిసిన వెంటనే గౌరవ ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు చాలా కలత చెందారు. ఎక్స్ వేదికగా తన మనసులోని ఆవేదనను వ్యక్తం చేశారు. బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని అధ్యక్షుల వారు దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగా ఈ రోజు రాష్ట్రంలోని అన్ని జనసేన పార్టీ కార్యాలయాలు, జనసేన నాయకుల ఇళ్లపై ఉన్న పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. సాయంత్రం ఉగ్రదాడిలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని పార్టీ కేంద్ర కార్యాలయంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పిస్తాం. శుక్రవారం మానవహారాలు జరుగుతాయి. రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా మానవహారంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీరమహిళలే కాకుండా దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరు పాల్గొని అమరులైన వారికి సంఘీభావం తెలియజేయాల"ని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం నాగమాధవి, మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, పార్టీ నాయకులు అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్, బేతపూడి విజయ్ శేఖర్, జె.రాజారెడ్డి, గంజి చిరంజీవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



జనసేన కేంద్ర కార్యాలయం వద్ద జెండదా అవనతం

# రైల్వే టిటిఇలకు రక్షణ కల్పించాలి

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 23,ప్రభాతవార్త** విధినిర్వహణలో భాగంగా రైళ్లలో టిక్కెట్లు తనిఖీలు చేస్తున్న టిక్కెట్ చెకింగ్ సిబ్బందికి ప్రాణరక్షణ కల్పించాలని టిక్కెట్ చెకింగ్ సిబ్బంది రైల్వే యాజమాన్యానికి కోరారు. మైసూర్ నుంచి వారణాసి వెళ్లే నెంబర్ 22687బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ ఎస్-3 బోగీలో టిక్కెట్‌లు తనిఖీలు చేస్తున్న గోవింద నాయక్ అనే టిటిఇ యాద్గీర్-వాడి స్టేషన్ల మధ్య టిక్కెట్లు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో టికెట్ లేని ప్రయాణికులకు, టిటిఇ మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈలోపు రైలు వాడి స్టేషన్‌కు చేరుకుంది. అప్పటికే కాపుకాసి ఉన్న సదరు వ్యక్తులు (టిక్కెట్ లేని ప్రయాణికులు) టిటిఇపై దాడికి పాల్పడి తీవ్రంగా కొట్టినట్టు టిక్కెట్ చెకింగ్ సిబ్బంది డిఆర్ఎం సహా సంబంధిత ఉన్నతాధికారులకు వివరించారు. కావున రైల్వే యాజమాన్యం తక్షణం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, టిక్కెట్ చెకి ంగ్ సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరారు. ౖలైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్, లక్ష్మినారాయణ, కె ప్రసాద్, మల్లికార్జున, హీర ప్రసాద్, మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు జీఎం బాషా, మునీర్, షాబుద్దీన్ ఖాన్, రైల్వే ఎస్‌సి, ఎస్‌టి డివిజనల్ సహాయ కార్యదర్శి జిఎస్ కిశోర్ కుమార్ ప్రభుతులు రైల్వే అధికారులను కలిసిన వారిలో ఉన్నారు.

# ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన జెఎస్ చంద్రమోళి, మధుసూదన్‌లకు సిఎం చంద్రబాబు సంతాపం

**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన ఏపీ తెలుగు సంఘం సభ్యులు జేఎస్ చంద్రమోళి, మధుసూదన్‌లకి సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. ఈ తీవ్ర దుఃఖ సమయంలో తమ ఆలోచనలు, ప్రార్థనలు వారి కుటుంబాలకు అండగా ఉన్నాయని, ఈ అపారమైన నష్టాన్ని తట్టుకునే శక్తిని వారు పొందాలని తాను ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాద చర్యలు సమాజానికి మచ్చ అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఉగ్రవాదం, హింస వారు ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకోవడం వల్ల ఏదీ సాధించలేరని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంఘీభావంగా నిలుస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తీవ్రవాదంపై ధృఢమైన, నిర్ణయాత్మక చర్యతో ప్రతిస్పందించడానికి తమ నిబద్ధతతో ఉన్నారని చెప్పారు. ఈ హేయమైన చర్యకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో అణచివేసేందుకు సమిష్టి కార్యచరణ అవసరమన్నారు. ఈ విషయంలో ఎన్డీఏ తీసుకునే నిర్ణయాలకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈరోజు రాత్రి 10 గంటలకు చంద్రమోళి మృతదేహం విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనుంది. ఈరోజు రాత్రికి విశాఖపట్నంలోనే సీఎం చంద్రబాబు ఉండనున్నారు. చంద్రమోళి మృతదేహం ఈ రాత్రికి విశాఖ చేరుకున్న తర్వాత సీఎం చంద్రబాబు నివాళులు అర్పించనున్నారు. రేపు ఉదయం చంద్రమోళి అంత్యక్రియల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రేపు సాయంత్రం విశాఖపట్నం నుంచి అమరావతికి సీఎం చంద్రబాబు తిరిగి రానున్నారు. పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ఏపీ భవన్‌లో ఎమర్జెన్సీ డెస్క్ ఏర్పాటు చేశారు. జమ్మూ కాశ్మీర్‌కు వెళ్ళిన తెలుగు ప్రజల సహాయార్థం దీన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఏపీ భవన్‌లో 9818395787 (వి,సురేష్‌బాబు)నెంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

# గడువు ముగిసిన పోస్టల్ ఎటీయంలతో ఖాతాదారుల ఇక్కట్లు!

**శ్రీశైలంప్రాజెకు,ఏప్రిల్23,ప్రబాతవార్త** నంద్యాలజిల్లా శ్రీశైలం నియేజకవర్గం శ్రీశైలమండలం,సుండిపెంట గ్రామంలో గల తపాలశాఖ ఖాతాదారులకు ఇచ్చిన ఏటియంలు గడువు ముగిసి అవి పనిచేయకపోవడంతో ఖాతా దారులు ఇక్కట్లు పడుతున్నారు. తపాలశాఖలో ఖాతాదారులు తమ అకౌంటులో ఉన్న సోమ్మును ఏటియం ద్వారా నగదు తీసుకోవాలంటే అవస లు తప్పడంలేదని కొందరు ఖాతాధారులు తమ అవేదనను వెల్లబుచ్చుతునా న్నరు.

ఈక్రమంలోనే క్రొత _గా ఖాతాదారులు అకౌంటును ప్రారంబించుకున్నప్పటికి వారికి కూడా నెలల తరబడి గడచిన ఏటియంలు ఖాతాధారులకు ఇవ్వడంలేదని తపాలశాఖ అధికారులకు తెలిపిన పలితం సూన్యం అని విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. కేంద్ర సర్కారు అదీనంలో ఉండే తపాలశాఖ పరిస్థితి ఈ విధంగా దాపురించడం ఏమిటి అని ఖాతాధారులు పెదవి విరుస్తున్నారు. స్థానిక తపాలశాఖ అధికారులను ఖాతాధారులు ఏటియంలు గురించి అడిగితే మాపై కార్యలయం నుండి రావాలని నెలల తరబడి సాకులు చెప్తుకాలం వెల్లబుచ్చుతున్నారని వంండివడంతంన్నారం. తపాలశాఖలో ఖాతాదారులకు అవసరమైన ఏటియంలను అందబాటులో ఉంచకపోతే ఖాతాదారుల సంఖ్యా కూడా క్రమేనా తగ్గిపోయే అవకాశం లేకపోలేదు.

తపాలశాఖ ఉన్నాతాధికారులు స్పదించి సుండిపెంట తపాళశాఖ ఖాతాదారులకు అవసరమైనన్ని ఏటియంలను అందుబాటులో ఉంచాలని పలువురు ఖాతాదారులు కొరుతున్నారు.

ఇన్‌చార్జ్‌పోసు _మాస్టర్ వివరణ:-ఏటియంల కొరతపై వివరణ కోరగా నెలకొని ఉన్న సమస్యను తమపై జిల్లా ఉన్నాతాధికారులకు తెలియపరచి ఏటియంలను ఖాతాదారులకు అందే విధంగా చేయడం జరుగుతుందని అనా న్నరు.

# తెలుగు రాష్ట్రాలలో రైల్వే యాంత్రిక విభాగం అధికారుల బదిలీలు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 23,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో యాంత్రిక(మెకానికల్) విభాగానికి చెందిన పలువురు ఇండియన్ రైల్వే సర్వీసెస్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్(ఐఆర్ఎస్ ఎంఇ )క్యాడర్‌లో పనిచేస్తున్న పలువురు అధికారులకు స్థానచలనం కల్పిస్తూ దక్షిణ మధ్య రైల్వే సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నాందేడ్ డివిజన్‌లో సీనియర్ డిఇఎన్‌హెచ్‌ఎంగా పనిచేస్తున్న రామచంద్ర సాహూను తూర్పు తీర రైల్వే జోన్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో జోనల్ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ సిఎంఇ/డీజిల్/ఆర్ అండ్‌ఎల్‌గా పనిచేస్తున్న కుందన్ కుమార్‌ను నియమించారు.

అలాగే ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఇఎన్‌హెచ్‌ఎంగా పనిచేస్తున్న పిఎస్ మణికుమార్‌ను గత కొన్ని మాసాలుగా ఖాళీగా ఉన్న సిఅండ్‌డబ్ల్యు సీని యర్ డిఎంఇగా నియమించారు. జోనల్ ప్రధాన కార్యాల యంలో డిప్యూటీ సిఎంఇ/ఫ్రైట్‌గా పని చేస్తున్న జితేంద్రకుమార్‌ను ముత్తు స్వామిని పదోన్నతిపై జోనల్ ప్రధాన కార్యాలయంలో నియమించారు.

# ‘అర్జున్ S/O వైజయంతి’ సక్సెస్: ప్రేక్షకులకు థాంక్స్

నందమూరి కళ్యాణ్ రామ్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో నటించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ విడుదలైన ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా విజయశాంతి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.


విజయశాంతి

**అర్జున్ S/O వైజయంతి సక్సెస్‌ని ఎలా ఎంజాయ్ చేస్తున్నారు?** అందరికీ నమస్కారం. మా చిత్ర బృందం తరపున ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జీవితంలో మంచి సినిమా చేశామనే తృప్తి వుంది. కాప్, మదర్‌గా చాలా విరామం తర్వాత ఒక పవర్ ఫుల్ పాత్ర చేయడం జరిగింది. ప్రజలు రాములమ్మని విజయశాంతిని ఎలాంటి పాత్రలో చూడాలని అనుకున్నారో ఈ సినిమాతో అది ఫుల్ ఫిల్ అయ్యింది. ఇప్పుడు యాక్షన్ అనేది ఒకరకంగా నాకు ఛాలెంజ్. కాని నేను చేశాను. యాక్షన్ పెర్ఫార్మెన్స్‌ని అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. అందరూ వారి పాత్రలని అద్భుతంగా చేశారు. అందుకే సినిమాకి అద్భుతమైన రిజల్ట్ వచ్చింది.

**ఆఫ్ స్క్రీన్ లో కూడా కళ్యాణ్ రామ్, మీకు మధ్య మదర్ అండ్ సన్ ఎమోషన్ కనిపించింది?** కళ్యాణ్ బాబు చాలా మంచోడు. సినిమాలో మాకు మంచి బాండ్ ఏర్పడింది. ఇది చాలా అరుదుగా జరుగుతుంది. తనకి నాపై చాలా ఆప్యాయత. గత జన్మలో తను నాకు బిడ్డ ఏమో నాకు తెలీదు. ఈ సినిమాకి అన్నీ అద్భుతంగా కుదిరాయి. **చాలామంది రీఎంట్రీ ఇస్తున్నారు? కానీ మీకోసమే రాసుకుంటున్న క్యారెక్టర్స్ రావడం ఎలా అనిపిస్తుంది?** బిగినింగ్ నుంచి నా ట్రాకే సపరేటు. ప్రతిఘటన, నేటి భారతం, కర్తవ్యం, ఒసేయ్ రాములమ్మ, మొండి మొగుడు పెంకి పెళ్ళాం.. ఇలా ఎన్నో వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఇన్ని రకాల పాత్రలు చేయడం నాకు కుదిరింది. ఇది గాడ్ గిఫ్ట్ అని భావిస్తాను. **అప్పట్లో గ్లామర్ హీరోయిన్‌గా ఇటు యాక్షన్ హీరోయిన్‌గా.. ఈ రెండిటిని ఎలా బ్యాలెన్స్ చేసేవారు?** ఏమో నాకు తెలియదండి. చిరంజీవి గారు, బాలకృష్ణ, కృష్ణ, శోభన్ బాబు ఇలా హీరోలు అందరితో ఫుల్ గ్లామరస్ రూల్స్ చేశాను. ఇటు చంద్రమోహన్ లాంటి హీరోలతో పని చేశాను. దాదాపు 60 మంది హీరోలతో కలిసి పని చేశాను. చాలా ఎక్స్పరిమెంట్లు చేశాను. నా ప్రతి సినిమాకి వేరియేషన్ ఉంటుంది. ఒకదానికి ఒకటి పోలిక ఉండదు. ఇదంతా అదృష్టంగా భావిస్తున్నాను. దేవుడు నాకు అలా రాసిచ్చాడు. **ఈ సినిమా క్లైమాక్స్ విన్నప్పుడు ఎలా అనిపించింది?** నేను చాలా షాక్ అయ్యాను. చాలా కొత్తగా ఉందనిపించింది. హీరో అలా చేయడం అనేది ఫస్ట్ టైం వింటున్నాను. అసలు ఫాన్స్ ఆడియన్స్ ఒప్పుకుంటారా అనిపించింది. **నిర్మాతల గురించి?** చాలా మంచి ప్రొడ్యూసర్స్. ఏనాడు ఇది లేదు అని నేను వినలేదు. ఈ సినిమాకి కావలసిన ప్రతిదీ నిర్మాతలు సమకూర్చారు. **ఇలాంటి ప్రేమ రావడం ఎలా అనిపిస్తుంది?** ఇది చాలా గొప్ప వరంగా భావిస్తున్నాను. బండ్లు కట్టుకుని వచ్చేవారు. అప్పుడు ప్రింట్స్ ఉండేవి. అక్కడే స్నానాలు చేసి వంట చేసుకుని కూడా తినే వారు. అది ఒక గ్రేట్ ఎక్స్పీరియన్స్.

# ‘సారంగపాణి జాతకం’ కామన్ మ్యాన్ కథ

వరుస విజయాలతో ప్రియదర్శి మంచి ఊపు మీద ఉన్నారు. ఆయన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం సారంగపాణి జాతకం. ఈ సినిమా ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రియదర్శి మీడియాతో ముచ్చటించారు. ఆయన సినిమా గురించి చెప్పిన సంగతులివే.. **కోర్ట్ లాంటి హిట్ తరువాత మళ్లీ సారంగపాణి జాతకంతో రాబోతోన్నారు? ఈ చిత్రం ఎలా ఉండబోతోంది?** సారంగపాణి జాతకం కథ లాస్ట్ ఇయర్ విన్నాను. ఈ చిత్రం గత ఏడాది చివర్లో రావాల్సింది. కానీ కాస్త ఆలస్యంగా ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం. కోర్ట్ లాంటి హిట్ తరువాత మళ్లీ వెంటనే సారంగపాణి జాతకం అని వస్తుండటం ఆనందంగా ఉంది. **సారంగపాణి జాతకంలో మాదిరిగా మీరు నిజ జీవితంలో జాతకాలు నమ్ముతారా?** సారంగపాణి జాతకం చిత్రంలో చూపించినట్టుగా కాదు కానీ.. నేను కొంత నమ్ముతాను. ఇండస్ట్రీలో ఏదీ మన కంట్రోల్‌లో ఉండదు. మంచి సినిమాను చేయాలని ప్రయత్నిస్తాం. ఫలితం మన చేతుల్లో ఉండదు. **సారంగపాణి జాతకంలో మీరు ఏం చెప్పబోతోన్నారు?** జాతకాలు నమ్మాలి అని కానీ నమ్మకూడదు అని కానీ మేం చెప్పం. కానీ ఒకరి నమ్మకాల్ని ఇంకొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చూపిస్తాం. ఏ సైడ్ తీసుకుని మాత్రం కథను చెప్పలేదు. **మీరు ఎక్కువగా ఎమోషనల్ స్టోరీలను ఎంచుకుంటున్నారు. అవే ఎక్కువగా విజయాన్ని సాధిస్తుండటం గురించి చెప్పండి?** కామన్ మేన్ పాత్రల్ని పోషిస్తే ఎక్కువ మందికి రీచ్ అవుతుందని నా నమ్మకం. మల్లేశం అయినా, సారంగపాణి అయినా మన చుట్టు పక్కనే చూస్తాం. వారి జర్నీ చాలా పెయిన్ ఫుల్‌గా ఉంటుంది. మల్లేశం, బలగం, కోర్ట్, సారంగపాణి ఇలా అన్నీ కూడా మన చుట్టూనే చూస్తుంటాం. ఇందులో జాతకాల్ని నమ్మే ఓ కుర్రాడి పాత్రను పోషించాను. **ప్రారంభంలో కామెడీ రోల్స్ చేసిన మీరు ఇప్పుడు ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్‌లు చేస్తుండటం గురించి చెప్పండి?** ప్రస్తుతం నవ్వించడం అనేది చాలా కష్టమైన పని. ఇంద్రగంటి కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది. ఇలాంటి ఓ పాత్రను ఇంత వరకు నేను చేయలేదనిపిస్తోంది. ఇది చాలా కొత్తగా ఉండబోతోంది. ఈ చిత్రం, అందులోని నా పాత్ర అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. **సారంగపాణి జాతకం చిత్రంలో మీ పాత్ర, యాస ఎలా ఉండబోతోంది?** ఇంత వరకు నేను ఎక్కువగా తెలంగాణ మాండలికంలోనే ఎక్కువగా మాట్లాడాను. కానీ ఈ సారి మాత్రం ఆంధ్ర యాసలో మాట్లాడతాను. ఇంద్రగంటి స్టైల్‌లోనే మాట్లాడేందుకు ప్రయత్నించాను. ఆయన నా కోసం ఇందులో సపరేట్ ట్రాక్, టైమింగ్‌ను సెట్ చేశారు. అది అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా.

**తణికెళ్ల భరణి, నరేష్, అవసరాల శ్రీనివాస్ వంటి వారితో పని చేసిన అనుభవం గురించి చెప్పండి?** తణికెళ్ల భరణి, నరేష్, అవసరాల శ్రీనివాస్ అద్భుతమైన నటులు. వాళ్లంతా లెజెండ్స్. వెన్నెల కిషోర్ అద్భుతమైన ఆర్టిస్ట్. వైవా హర్షకు మంచి టైమింగ్ ఉంది. అందరూ సీనియర్లే అయినా మాతో కలిసిపోయి సరదాగా షూటింగ్ చేశారు. **సారంగపాణి జాతకం హీరోగా ఏమైనా ఒత్తిడి ఫీల్ అయ్యారా?** ఇంద్ర గంటి ఎక్కువగా కష్టపడ్డారు. ఈ చిత్రానికి నా కంటే ఆయనే ఎక్కువగా కష్టపడ్డారు. సెట్స్ మీదకు వచ్చి ఆయన చెప్పింది చెప్పినట్టుగా చేసుకుంటూ పోయానంతే. నేను ఎప్పుడూ ఒత్తిడిగా ఫీల్ అవ్వలేదు.


ప్రియదర్శి

# ‘జింఖానా’ ప్రిరిలీజ్

మలయాళ బ్లాక్‌బస్టర్ ప్రేమలుతో అలరించిన నస్లెన్ జింఖానాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఖలీద్ రెహమాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పటికే మలయాళంలో బాక్సాఫీస్ వద్ద బిగ్ హిట్ అయ్యింది. ఖలీద్ రెహమాన్, జోబిన్ జార్జ్, సమీర్ కారత్, సుబీష్ కన్నంచెరి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పుడీ స్పోర్ట్స్ ప్యాక్డ్, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఏప్రిల్ 25న తెలుగు థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం.



జింఖానా టీం అందరికీ కంగ్రాట్స్. ఈ సినిమా మలయాళంలో బ్లాక్ బస్టర్. ఈ సినిమాని సుబ్బారెడ్డి తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఆల్ ది బెస్ట్. డైరెక్టర్ ఖలీద్ రెహమాన్ బాక్సర్. కాబట్టే ఇలాంటి సినిమాని అద్భుతంగా తీయగలిగాడు. ట్రైలర్‌లో షాట్స్ చాలాబావున్నాయి. తన ఫస్ట్ సినిమా చాలా బావుంటుంది. అది నా ఆల్ టైం ఫేవరేట్. ఈ సినిమా కూడా పెద్ద హిట్. నైజాం శశి చేస్తున్నారు కాబట్టి ఇంక తిరుగువుండదు. ఈ సినిమాని పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను. నాకు సినిమా కంటెంట్ నచ్చితే భాష, చిన్న, పెద్ద సినిమా అనే తేడా లేకుండాప్రమోట్ చేయడానికి ముందు ఉంటాను అన్నారు.

# ‘తుడరుమ్’ ట్రైలర్ లాంచ్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ తుడరుమ్. వెటరన్ హీరోయిన్ శోభన మోహన్ లాల్‌కి జోడిగా నటించారు. తరుణ్ మూర్తి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎం. రంజిత్ నిర్మించారు. ఈ సినిమా తెలుగు వెర్షన్ థియేట్రికల్ ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ఎమోషన్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రోలర్ కోస్టర్ రైడ్‌గా ట్రైలర్ కట్టిపడేసింది. మోహన్ లాల్ ట్యాక్సీ డ్రైవర్‌గా ఫ్యామిలీ మ్యాన్‌గా కనిపించిన తీరు ఆకట్టుకుంది. ఓ కారు, ఫ్యామిలీ చుట్టూ ఆసక్తికరంగా నడిచిన ట్రైలర్ సినిమాపై కథపై చాలా క్యురియాసిటీని పెంచింది. మోహన్ లాల్ నేచురల్ అండ్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ హైలెట్‌గా నిలిచింది. మోహన్ లాల్, శోభన అన్ స్క్రీన్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. దర్శకుడు తరుణ్ మూర్తి కథని చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేశాడు. జేక్స్ బిజోయ్ నేపథ్య సంగీతం ఎక్సయిటింగా వుంది. షాజీ కుమార్ సినిమాటోగ్రఫీ టాప్ క్లాస్‌లో వుంది. ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో దీపా ఆర్ట్స్ పి శ్రీనివాస్ గౌడ్ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. నటీనటులు: మోహన్ లాల్, శోభన, మణియంపిల్ల రాజు, బిను పప్పు, ఇర్షాద్ అలీ, ఫర్హాన్ ఫాజిల్, థామస్ మాథ్యూ, షైజో ఆదిమాలి దర్శకత్వం: తరుణ్ మూర్తి నిర్మాత: ఎం. రంజిత్ తెలుగు రిలీజ్: దీపాఆర్ట్స్ పి శ్రీనివాస్ గౌడ్, స్క్రీన్ ప్లే, డైలాగ్స్: కె.ఆర్.సునీల్, తరుణ్ మూర్తి సినిమాటోగ్రఫీ: షాజీ కుమార్ ఎడిటర్: షఫీక్ వి.బి, నిషాద్ యూసుఫ్ సంగీతం: జేక్స్ బిజోయ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అవంతిక రెంజిత్ కథ: కేఆర్ సునీల్ ఆడియోగ్రాఫర్: విష్ణు గోవింద్, ప్రొడక్షన్ డిజైన్: గోకుల్దాస్ పీఆర్వో: వంశీ శేఖర్.

# ‘మందాడి’ ఫస్ట్ లుక్



మిస్టర్ ఎల్రెడ్ కుమార్ నేతృత్వంలోని ప్రముఖ నిర్మాణ సంస్థ ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్‌లో 16వ ప్రాజెక్ట్‌గా మందాడి చిత్రం రానుంది. ఈ ఉత్కంఠభరితమైన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. తన తొలి చిత్రం సెల్ఫీతో బలమైన ముద్ర వేసిన మతిమారన్ పుగళేంది రచన, దర్శకత్వం వహించిన ఈ మందాడి ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో సూరి ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రంతో తెలుగు నటుడు సుహాస్‌ను తమిళ పరిశ్రమకు గర్వంగా పరిచయం చేస్తున్నారు. మహిమా నంబియార్ ఈచిత్రంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్, సచ్చనా నమిదాస్ వంటి వారు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. గ్రాండ్ మీడియా కార్యక్రమంలో మందాడి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్‌తో సినిమాపై ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి. రామనాథపురం తీరప్రాంతాలలో టెస్ట్ షూట్ పూర్తయింది. ప్రీప్రొడక్షన్ పనులు ఆల్రెడీ మొదలయ్యాయి. ఈ చిత్రం ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా ఉంటుంది. మానవ సంబంధాలను చాటేలా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. బోట్ రేస్ అంటూ తీర ప్రాంతాల్ని కళ్లకు కట్టినట్టుగా చూపించబోతోన్నారు. మీడియా కార్యక్రమంలో చిత్ర యూనిట్ సెయిల్ బోట్ రేసింగ్‌పై ఒక డాక్యుమెంట్ వీడియోను కూడా ప్రదర్శించింది. ఇది మందాడి ప్రపంచంలోకి తీసుకెళ్లినట్టుగా అనిపిస్తుంది. తిరుగులేని నాయకుడిగా చేస్తాయి. రచయిత, దర్శకుడు మతిమారన్ పుగళేంది మాట్లాడుతూ, నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన ఎల్రెడ్ సర్, వెట్రి సర్‌కి థాంక్స్. నటుడిగా సూరి సర్ ఎంచుకుంటున్న పాత్రలు ప్రశంసనీయం. ఈ పాత్రను అతనికోసం రాయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. స్క్రిప్ట్‌లను ఎంచుకోవడంలో సూరి సర్ దూరదృష్టి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. మందాడి ఖచ్చితంగా అతని కెరీర్‌లో ఒక ప్రత్యేక మైలురాయి చిత్రంగా నిలుస్తుంది. ఈ చిత్రంలో అతని నటన మాత్రమే కాకుండా ఆహార్యం, లుక్, మేకోవర్ ఇలా అన్నీ కూడా అందరినీ ఆశ్చర్య పరుస్తాయి.


కావ్య థాపర్ నయా లుక్

# నా రియల్‌లైఫ్‌కు దగ్గరగా ఉండే పాత్ర ‘సోదరా’: ఆరతి గుప్తా

సంపూర్ణేష్ బాబు, సంజోష్‌లు హీరోలుగా నటిస్తున్న చిత్రం సోదరా. అన్న దమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న సోదరా చిత్రానికి మన్ మోహన్ మేనంపల్లి దర్శకుడు. క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆరతి గుప్తా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆరతి గుప్తా విలేకరులతో ముచ్చటించారు ఆ విశేషాలివి. **మీనేపథ్యం ఏమిటి?** చండీగడ్ పుట్టి పెరిగిన నేను ముంబయ్‌లో స్థిరపడ్డాను. ఇంతకు ముందు బాలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించాను. కానీ తెలుగులో నా తొలచిత్రం సోదరా. బ్యూటీఫుల్‌గా ఉంది. ఇక్కడ స్థిరపడాలంటే తెలుగు నేర్చుకోవాలి. అప్పుడే నాకు కంఫర్ట్‌గా ఉంటుంది. **హైదరాబాద్‌లో ఎలా వుంది?** హైదరాబాద్‌లో ఏదో తెలియని ఎనర్జీ ఉంది. కామ్‌గా ఉంది. వెరీ మచ్ హోప్ ఫుల్ ఇక్కడ నేను బిజీ అవుతుందని నమ్మకం ఉంది. **దర్శకుడు మోహన్ గురించి?** దర్శకుడు మోహన్ ఎంతో కోఆపరేటివ్, ఎంతో సపోర్ట్ చేస్తారు. పర్‌ఫార్మ్ చేయడానికి స్కోప్ వున్ పాత్రను ఇచ్చారు. ఆయన వల్లే బాగా నటించగలిగాను. **సంపూ ప్రీవియస్ సినిమాలు చూశారా?** సంపూ గురించి విన్నాను. అవుట్ ఆఫ్ ద బాక్స్ యాక్టర్ అని తెలుసు. సంపూకు ఉన్న ఫ్యాన్స్ బేస్ తెలుసు. ఆయన గత చిత్రం మార్టిన్ లూథర్ కింగ్ సినిమా చూశాను. **ట్రెడిషినల్ పాత్రను చేయడం ఎలా అనిపించింది?** ఇంతకు ముందు ట్రెడిషినల్ పాత్రలు చేశాను. రియల్‌లైఫ్‌లో కూడా నేను సింపుల్ గర్ల్ నా వ్యక్తిత్వం అలానే ఉంటుంది. నా వ్యక్తిత్వానికి దగ్గర ఉండే పాత్రను ఈ సినిమాలో చేశాను. ఎలాంటి జోనర్‌లు అంటే ఇష్టం. అన్ని తరహా పాత్రలు, అన్నీ తరహా సినిమాలు చేయాలని వుంది. అవసరమైతే ఎలాంటి పాత్రనైనా చేస్తాను. **మీకు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేయాలని ఉందా? లేక గ్లామర్ పాత్రలు చేయాలని ఉందా?** పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేయాలని ఉంది. బాగా యాక్ట్ చేయగలిగితే మనం అందంగా కనిపిస్తాం. ఒకవేళ అందంగా ఉండి యాక్ట్ చేయలేకపోయినా గ్లామర్‌గా కనిపించం.


ఆరతి గుప్తా

**ఈ సినిమాలో పార్ట్ కావడానికి మిమ్ములను ఆకట్టుకున్న అంశం ఏమిటి?** కథ నచ్చి ఒప్పుకున్నాను. బ్యూటీ ఆఫ్ దస్క్రిప్ట్. లైట్ హార్టెడ్ ఫ్యామిలీ డ్రామా ఇది. ఈ సినిమా మీ స్నేహితులు, ఫ్రెండ్స్, ఫ్యామిలీ ఎవరితోనైనా చూడొచ్చు. ఈ సినిమాలో నా పాత్ర కూడా బాగా నచ్చింది. అమాయకమైన పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తాను. సింపుల్ విలేజ్ గర్ల్. చదువున్న అమ్మాయి. ఇన్నోసెంట్, అండ్ డిగ్నిఫైడ్. పాత్ర అది. **సంపూ, సంజోష్‌లతో కలిసి నటించడం మీకెలా వుంది?** ఇద్దరూ ఎంతో స్వీట్ పర్సన్. ఎంతో కో ఆపరేటివ్. ఇద్దరూ సెట్‌లో ఉంటే ఎంతో ఎనర్జీ ఉంటుంది. **మీరు తెలుగు నేర్చుకుంటున్నానని ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు ఎందుకని?** ఈ చిత్రం ట్రైలర్ లాంచ్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ చెప్పిన మాటలను ప్రేరణగా తీసుకుని తెలుగు నేర్చుకుంటున్నాను. తెలుగు ఎంతో కూడా చాలా ఇష్టం. ప్రతి ఆర్టిస్టును సమానంగా చూడటం నాకు చాలా నచ్చింది. తెలుగు సినిమా గురించి నేను ఇంకా తెలుసుకోవాల్సి చాలా ఉంది. పర్‌ఫార్మన్స్ ఓరియెంటెడ్ సినిమాలకే నా మొదటి ప్రాధాన్యత. **మిమ్ములను ఇన్‌స్పైర్ చేసిన హీరోయిన్ ఎవరు?** అలియాభట్ అంటే నాకు చాలా ఇష్టం. ఆమె జర్నీ, ఆమె చేసిన పాత్రలు నాలో ప్రేరణను నింపాయి. ఆమె సినిమాల సెలక్షన్ కూడా బాగుంటుంది. **టాలీవుడ్‌లో మీకు ఇష్టమైన హీరో ఎవరు?** అల్లు అర్జున్ అంటే చాలా ఇష్టం, ఆయన సినిమాలు చాలా ఇష్టం. **తెలుగు సినిమాలో మీకు నచ్చింది ఏమిటి?** తెలుగు సినిమాలో టైమ్ పంక్చువాలిటి చాలా ఇష్టం. ఇక్కడ ఆర్టిస్టుల ప్రొఫెషనలిజం

# ‘ముత్తయ్య’ నుంచి సాంగ్ రిలీజ్

కె.సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ ముత్తయ్య. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మోర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్, సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. త్వరలో ముత్తయ్య సినిమా ఈటీవీ విన్‌లో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. స్టార్ హీరో విజయ్ దేవరకొండ చేతుల మీదుగా ముత్తయ్య సినిమా నుంచి సీనిమాల యాక్ట్ జేశి.. పాటను రిలీజ్ చేశారు. ఈ పాట లాంచ్ చేయడం సంతోషంగా ఉందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా తమ కలల్ని సాకారం చేసుకోవాలని విజయ్ దేవరకొండ ఈ సందర్భంగా అన్నారు. ముత్తయ్య సినిమా టీమ్ కు విజయ్ దేవరకొండ తన బెస్ట్ విశెస్ అందించారు. సీనిమాల యాక్ట్ జేశి.. పాటను మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ రోడ్రిగ్స్ బ్యూటిఫుల్ ట్యూన్‌తో కంపోజ్ చేశారు. దర్శకుడు భాస్కర్ మోర్య ముత్తయ్య పాత్రను రిఫ్లెక్ట్ చేస్తూ లిరిక్స్ రాయగా, చిన్నా.కె. ఆకట్టుకునేలా పాడారు. సీనిమాల యాక్ట్ జేశి.. పాట ఎలా ఉందో చూస్తే సీనిమాల యాక్టు జేశి ఎలిగిపోతవా...బుట్టలల్లుకుంట ఊళ్ళె మిలిగిపోతవా..ముత్తయ్య... తిక్క తిక్క ఈడియోలు జేసుకుంటవా.. స్టెప్పులేసి ఎగిరి దుంకి సంపుతుంటవా..ముత్తయ్య.... పేమసైతవా పేళ్ల గోళ్ల గిల్తవా... దేశమంత లొల్లి జేస్తావా... డ్యాన్సు జేస్తవా డయ్యిలాగు జెబుతవా ఓపికంత కూడ వెడ్తావా... ముత్తయ్య.. అంటూ ముత్తయ్య వెండితెర కలను వర్ణిస్తూ సాగుతుంది పాట. నటీనటులు: కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ, తదితరులు టెక్నికల్ టీమ్: రచన, దర్శకత్వం భాస్కర్ మోర్య, నిర్మాతలు: వంశీ కారుమంచి, వృందా ప్రసాద్, బ్యానర్స్: హైలైఫ్ ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి సహ నిర్మాత: దివాకర్ మణి, అసోసియేట్ నిర్మాత: హేమంత్ కుమార్ సిఆర్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) సినిమా టోగ్రాఫర్: దివాకర్ మణి సంగీతం కార్తీక్ రోడ్రిగ్స్ ఎడిటర్: సాయి మురళి సౌండ్ డిజైన్ మిక్సింగ్: వంశీప్రియ రసినేని ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వెంకట్ కృష్ణ ఆర్ట్: బాలు.



24-4pg10exB.qxdo/p:24-4pg10exB.qxd 1/1/02 6:40 AM Page 1





# మయామీ ఓపెన్‌లో ఒసాకా నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** నాలుగుసార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్ నవోమి ఒసాకా మాడ్రిడ్ ఓపెన్ తొలి రౌండ్‌లో లూసియా బ్రాంజెట్టి చేతిలో 4-6, 6-2, 4-6 తేడాతో ఓటమి పాలైంది. జపాన్ మాజీ ప్రపంచ నంబర్ 1, 55వ ర్యాంక్‌లో ఉన్న ఈ క్రీడాకారిణి, మొదటి సెట్‌ను కోల్పోయిన తర్వాత బలమైన రెండవ సెట్‌తో తిరిగి పోరాడింది, కానీ చివరికి తన దృఢనిశ్చయంతో ఉన్న ఇటాలియన్ ప్రత్యర్థిపై విజయం సాధించలేకపోయింది. కాగా టెన్నిస్ నుంచి 15 నెలల విరామం తర్వాత ఇంకా ఫామ్‌లో కొనసాగుతున్న ఒసాకా, చివరిసారిగా మార్చిలో మయామి ఓపెన్‌లో ఆడింది, మొదటి సెట్‌లోని నాల్గవ గేమ్‌లో రెండు బ్రేక్ పాయింట్లను సాధించింది, కానీ ఆమె దానిని తిరస్కరించింది. ఒసాకా తీవ్రంగా స్పందించే లోపు బ్రోంజెట్టి ఏడో సర్వ్‌ను బ్రేక్ చేసి దానిని అవుట్ చేసింది. 27 ఏళ్ల ఒసాకా తీవ్రంగా స్పందించేలోపు బ్రోంజెట్టి ఏడో సర్వ్‌ను బ్రేక్ చేసి దానిని అవుట్ చేసింది. ఒసాకా వెంటనే విరామం ఇచ్చింది మరియు ఆటలో తన ఐదవ బ్రేక్ పాయింట్ తీసుకున్నప్పుడు 33 వద్ద సర్వ్‌లో తిరిగి కుస్తీ పట్టినప్పటికీ, వెంటనే ఆమె మళ్ళీ బ్రేక్ అయింది. క్రాస్‌కోర్ట్ షాట్‌ను చేరుకోవడానికి ప్రయత్నించినప్పుడు ఒసాకా జారిపడటంతో బ్రాంజెట్టి విజయం సాధించింది. ఈ ఇటాలియన్ క్రీడాకారిణి రెండవ రౌండ్‌లో అమెరికన్ ప్రపంచ నంబర్ 5 మాడిసన్ కీస్‌తో తలపడుతుంది.

# 'ఏసియన్'లో భారత్ బాక్సర్ల జోరు



**న్యూఢిల్లీ:** ఆసియా అండర్-15, అండర్-17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లలో భారత బాక్సర్లు తమ బలమైన ప్రస్థానం కొనసాగించారు. జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరిగిన 2వ రోజు పోటీల్లో మూడు కమాండింగ్ విజయాలు సాధించారు. ఎస్‌జిఎఫ్ 2024 బంగారు పతక విజేత టికమ్ సింగ్ (52 కిలోలు) యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌కు చెందిన అలీ అల్మేస్మారిపై ఆధిపత్యం చెలాయించాడు. మూడవ రౌండ్‌లో రిఫరీ స్టాప్డ్ కాంటెస్ట్‌తో బౌట్‌ను ముగించాడు. ఇక ఉధమ్ సింగ్ (54 కిలోలు) ఇరాన్‌కు చెందిన మహ్మద్‌పర్సా మోటెవాలియా నస్తనెహ్‌సారిని అవుట్ బాక్సింగ్ చేసి 50 తేడాతో క్లీన్ విజయాన్ని నమోదు చేశాడు. ఇక ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో జరిగిన బాలుర అండర్ -17 63 కిలోల తొలి రౌండ్‌లో భారత యువ బాక్సర్ అమన్ సివాచ్ 41తో కిర్గిస్థాన్‌కు చెందిన అబుబకీర్ దుషీవ్‌పై అద్భుత విజయం సాధించాడు. ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన అమన్..ప్రత్యర్థి బాక్సర్‌పై పదునైన పంచ్‌లతో చెలరేగాడు.

ఆట



## పసికూన జింబాబ్వే సంచలన విజయం

### 3 వికెట్ల తేడాతో స్వంత గడ్డపై బంగ్లాదేశ్ చిత్తు

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ క్రికెట్ జట్టుకు వారి సొంతగడ్డపై పసి కూన జింబాబ్వే ఊహించని షాకిచ్చింది. రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం బాంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్న జింబాబ్వే క్రికెట్ జట్టు తొలి టెస్టులో సంచలన విజయం సాధించింది. సిల్హెట్ వేదికగా బుధవారం జరిగిన తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు తేడాతో బంగ్లాదేశ్ జట్టును చిత్తు చేసింది. దీంతో అరేళ్ల తర్వాత బంగ్లా గడ్డపై జింబాబ్వే విజయం సాధించినట్లయింది. ఈ మ్యాచ్‌లో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 191 పరుగులు చేయగా, జింబాబ్వే 273 పరుగులు చేసింది. ఇక రెండో ఇన్నింగ్స్ బుధవారం ఓవర్ నైట్‌తో కలిపి బంగ్లాదేశ్ 255 పరుగులు చేసి ఆలౌట్ కాగా, జింబాబ్వే 7 వికెట్లు నష్టానికి 174 పరుగులు చేసింది. దీంతో బంగ్లాదేశ్ రెండు ఇన్నింగ్స్‌లోనూ కలిపి 446 పరుగులు చేయగా, జింబాబ్వే 447 పరుగులు చేసింది. జింబాబ్వే బ్యాటర్లలో బ్రియాన్ బెన్నెట్ (52) టాప్ స్కోరర్‌గా నిలవగా, బెన్ కుర్రాన్ (44) పరుగులతో రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో మెహది హసన్ మిరాజ్ 5 వికెట్లు పడగొట్టగా, తైజుల్ ఇస్లాం 2 వికెట్లు సాధించాడు. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బాంగ్లాదేశ్, జింబాబ్వే బౌలర్లు రెచ్చిపోవడంతో తొలి ఇన్నింగ్స్‌లో 191 పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే బౌలర్లలో ముజరబానీ, వెల్లింగ్టన్ మసకడ్జ తలో 3 వికెట్లు, న్యాయుచి, మదెవెరె చెరో 2 వికెట్లు తీసి బంగ్లాదేశ్ దెబ్బకొట్టారు. అనంతరం జింబాబ్వే తమ తొలి ఇన్నింగ్స్‌లో 273 పరుగులకు ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ (57), సీన్ విలియమ్స్ (59) అర్ధ సెంచరీలతో రాణించగా, వికెట్ కీపర్ న్యాషా మయవో (35), వెస్లీ మెదెవెరె (24), రిచర్డ్ నగరవ (28 నాటౌట్)గా పర్వాలేనిపించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో మెహిది హసన్ మిరాజ్ 5 వికెట్లతో చెలరేగగా, నహిద్ రాణా 3, హసన్ మహమూద్, ఖలీద్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా బాంగ్లా బ్యాటర్లు తీరు ఏ మాత్రం మార లేదు. రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 255 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ శాంటో (60), జాకీర్ (58), మోమినల్ (47) మినహా మిగిలిన బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. దీంతో జింబాబ్వే ముందు కేవలం 174 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే ఉంచగలిగింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి పర్యాటక జట్టు ఛేదించింది. కాగా బంగ్లాపై జింబాబ్వేకు ఇది రెండో టెస్టు విజయం. ఇక ఇరు జట్ల మధ్య రెండో టెస్టు మ్యాచ్ ఈ నెల 28 నుండి ఛటోగ్రామ్ వేదికగా జరగనుంది.

# ఆ రెండు టీమ్స్ ఇంటికే..

### ప్లే ఆఫ్ రేసులో ఉన్న జట్లు ఇవే
### మారుతున్న ఐపిఎల్ లెక్కలు



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 టోర్నమెంట్, 18వ సీజను కీలక దశకు చేరుకుంది. తాజాగా ఐపీఎల్ లీగ్‌లో మొదటి దశ ముగిసింది. ప్రతి మ్యాచ్ తర్వాత పాయింట్ల పట్టికలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ సీజన్ లో కూడా కేవలం రెండు జట్లు తప్ప, మిగిలిన టీమ్స్‌లో టాప్ 4 కోసం గట్టి పోటీ ఉండేలా కనిపిస్తోంది. రెండవ దశ మ్యాచ్ లు ప్రారంభమయ్యాయి. దీంతో ప్లే ఆఫ్ రేసు ఉత్కంఠగా మారింది. కానీ ప్రస్తుతం ఈ రెండు జట్ల పరిస్థితిని బట్టి చూస్తే ప్లే ఆఫ్ కు అర్హత సాధించడం కష్టంగా కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లకు ఈ సీజన్ చాలా కఠినంగా మారింది. ప్లే ఆఫ్స్‌లో చోటు దక్కించుకోవాలంటే ఈ జట్లు మిగిలిన అన్ని మ్యాచ్‌ల్లోనూ గెలవాలి. ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే 16 పాయింట్లు తప్పనిసరి. ఈ పరిస్థితుల్లో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తమ మిగిలిన అన్ని మ్యాచ్‌లను గెలవవలసి ఉంటుంది. చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య మ్యాచ్ ఏప్రిల్ 25న జరుగుతుంది. కాబట్టి ఈ మ్యాచ్ చెన్నై భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. ఇక ముంబై ఇండియన్స్ వరుసగా 3మ్యాచ్‌ల్లో గెలిచి ప్లేఆఫ్ రేసులో నిలిచింది. అయితే హార్దిక్‌సేన తమ మిగిలిన ఆరు మ్యాచ్‌ల్లో కనీసం 4 గెలవాలి. ఎందుకంటే ముంబైఖాతాలో ఇప్పుడు 8 పాయింట్లు ఉన్నాయి. కాబట్టి నాలుగు మ్యాచ్‌లు గెలిస్తే ఆ జట్టుకు 16 పాయింట్లు ఉంటాయి. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కూడా ప్లే ఆఫ్ అవకాశం ఉంది. కానీ జట్టు మిగిలిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింటిని ఎలాగైనా గెలవాలి. కోల్‌కతా ఖాతాలో ఇప్పుడు 6 పాయింట్లు ఉన్నాయి. ఐదు మ్యాచ్‌లు గెలిస్తే రహానే టీమ్ కు 16 పాయింట్లు వస్తాయి. ప్రస్తుతం మూడో స్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు తదుపరి 6 మ్యాచ్‌లు చాలా ముఖ్యమైనవి. ప్రస్తుతం ఆర్‌సిబి ఖాతాలో 10 పాయింట్లు ఉన్నాయి. మిగిలిన 6 మ్యాచ్‌ల్లో 3 గెలిస్తే వారి ఖాతాలో 16 పాయింట్లు ఉంటాయి. గుజరాత్ టైటాన్స్ జట్టు 8 మ్యాచ్‌ల్లో 6 గెలిచింది. ఆ జట్టు ఖాతాలో 12 పాయింట్లు ఉన్నాయి. అలాగే, గుజరాత్ నికర రన్ రేట్ +1.104. కాబట్టి, గుజరాత్ ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలంటే ఇంకా 2 మ్యాచ్‌లు మాత్రమే గెలవాలి. కాబట్టి, గుజరాత్ ప్లేఆఫ్స్‌కు చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఐపిఎల్ 2025లో ఇప్పటివరకు సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ రెండూ 7 మ్యాచ్‌లు ఆడాయి. మిగతా 8 జట్లు ఒక్కొక్కటి 8 మ్యాచ్‌లు ఆడాయి. పాయింట్ల పట్టికలో గుజరాత్ తర్వాత ఢిల్లీ, ఆర్‌సిబి పంజాబ్ మరియు లక్నో మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. నాలుగు జట్లు చెరో 5 మ్యాచ్‌ల్లో గెలిచాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రాజస్థాన్, హైదరాబాద్, చెన్నై జట్లు వరుసగా ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ స్థానాల్లో ఉన్నాయి.



# అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో.. తెలంగాణ ఖాతాలో రెండో స్వర్ణం

### ఆంధ్రప్రదేశ్‌కు మరో స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ ఖాతాలో మరో స్వర్ణ పతకం చేరింది. దీంతో తెలంగాణ ఖాతాలో స్వర్ణ పతకాల సంఖ్య రెండుగా ఉంది. కొచ్చిలో జరుగుతున్న అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో మహిళల హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో తెలంగాణకు చెందిన అగసార నందిని పసిడి పతకాన్ని సొంతంచేసుకుంది. ఏడు క్రీడాంశాలైన 100 మీటర్ల హార్డిల్స, హై జంప్, షాట్‌పుట్, 200 మీటర్లు, లాంగ్ జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్లు సమాహారమైన హెప్టాథ్లాన్‌లో నందిని మొత్తం 5813 పాయింట్లు స్కోరు చేస అగ్రస్థానంలో నిలిచింది. హరియాణాకు చెందిన పూజ 5401 పాయింట్లు సంపాదించి రజత పతకాన్ని దక్కించుకోగా, రిలయన్స్‌కు చెందిన మౌమిత మండల్ 5373 పాయింట్లతో కాంస్యం గెలిచింది. మరోవైపు మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి యర్రాజి జ్యోతి బంగారు పతకాన్ని దక్కించుకుంది. రిలయెన్స్ జట్టు తరపున బరిలోకి దిగిన జ్యోతి 100 మీటర్ల హార్డిల్స్ ఫైనల్ రేసును 13.23 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. విజేతగా నిలిచే క్రమంలో జ్యోతి ఆసియా ఛాంపియన్‌షిప్ అర్హత ప్రమాణ సమయాన్ని 13.26 సెకన్లతో అధిగమించింది.

# వాణిజ్యం


# సెన్సెక్స్, నిఫ్టీలకు ఐటి, బ్యాంకింగ్ మద్దతు

**ముంబై, ఏప్రిల్ 23:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఏడోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా, మన మార్కెట్లు మాత్రం రాణించాయి. భవిష్యత్‌లో జరిగే వాణిజ్య చర్చల్లో చైనా దిగుమతులపై సుంకాలు తగ్గిస్తామని ట్రంప్ పేర్కొనడం, వడ్డీ రేట్ల విషయంలో విభేదిస్తున్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్‌ను తొలగించే ఉద్దేశమేదీ తనకు లేదంటూ ఆయన ప్రకటించడం మార్కెట్ సెంటి మెంట్‌ను బలపరిచింది. దేశీయంగా ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. బ్యాంకింగ్ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ మళ్లీ 80వేల మార్క్ ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఆరంభం లోనే 80 వేల మార్కును అందుకుంది. 80,142.09 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కాస్త ఒడుదొడుకులకు లోనైనా మళ్లీ పుంజుకొంది. ఇంట్రాడేలలో 80,2454 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి చివరికి 520.90 పాయింట్ల లాభంతో 80,116.49 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 161.70 పాయింట్ల లాభంతో 24,328.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 24 పైసలు బలహీన పడి 85.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.25 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు కాస్త తగ్గుముఖం పట్టి 3239 డాలర్ల వద్ద కొనసాగింది.



## 'ఇంటెల్'లో లేఆఫ్స్

**ముంబై, ఏప్రిల్ 23:** టెక్ పరిశ్రమలో అనిశ్చితులు ఇప్పట్లో కుదటపడేలా కనిపించడం లేదు. టాప్‌కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపులు కొనసాగుతున్నాయి. తాజాగా టెక్ దిగ్గజం ఇంటెల్ కార్పొరేషన్ భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. తమ వర్క్‌ఫోర్స్‌లో 20 శాతానికిపైగా తొలగించాలని యోచిస్తోన్న ఇంటెల్ ఈ వారంలోనే లేఆఫ్‌లను ప్రకటించబోతున్నట్లు తెలిసింది. గత మార్చిలో సిఇఒగా బాధ్యతగా స్వీకరించిన లిప్-బు తాన్ నాయకత్వంలో ఇంటెల్ కంపెనీ ఈ వారం 20వేల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించే ప్రణాళికను ప్రకటించనుందని నివేదికలు సూచిస్తున్నాయి. 2024లో 19 బిలియన్ డాలర్ల నష్టంతో ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇంటెల్, ఈ కోతలతో అధికారిక వ్యవస్థను తగ్గించి, నిర్వహణను




సరళీకరించి, ఇంజినీరింగ్-ఆధారిత సంస్కృతిని పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంటెల్ తన పరిస్థితిని మెరుగుపరచుకునేందుకు ఉద్యోగాల కోతలను చేపట్టడం ఇదే మొదటిసారి కాదు. 2024 ఆగస్టులో 15వేల మంది ఉద్యోగులను తొలగించింది. దీంతో కంపెనీ మొత్తం సంఖ్య 1,08,900కు చేరింది. అంతకుముందు సంవత్సరం 2023లో ఇంటెల్ మొత్తం ఉద్యోగుల సంఖ్య 1,24,800 ఉండేది. 2025లో 257 టెక్ కంపెనీలు రోజుకు సగటున 450 మంది చొప్పున 50,372 మంది ఉద్యోగులను తొలగించాయని లేఆఫ్స్-ఎఫ్‌వైఐ తెలిపింది. 2024లో 1,115 కంపెనీల్లో 2,38,461 మంది ఉద్యోగులు తొలగింపునకు గురయ్యారు.

## ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు లాభాలు పైపైకి

**ముంబై, ఏప్రిల్ 23:** ప్రైవేట్ రంగ సంస్థ ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు (ఎస్ఎఫ్‌బి) గతేడాది 2024-25 చివరి త్రైమాసికంలో పటిష్ఠ ఫలితాలు సాధించింది. జనవరి -మార్చి నాలుగవ త్రైమాసికంలో నికర లాభం 18శాతం పెరిగి రూ.504 కోట్లకు చేరింది. ఇందుకు ఇతర ఆదాయం దోహదపడింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో రూ.428 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.3,385 కోట్ల నుంచి రూ.5,031 కోట్లకు జంప్ చేసింది. నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 57శాతం పెరిగి రూ.2,094 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్లు 0.7శాతం మెరుగుపడి 5.8శాతానికి చేరాయి. పూర్తి యేడాదికి బ్యాంకు నికర లాభం 32శాతం పెరిగి రూ.2,106 కోట్లయింది. 2023-24లో రూ.1,591 కోట్లు మాత్రమే ఆర్జించింది. వాటాదారులకు షేరుకి రూ.ఒకటి చొప్పున డివిడెండ్ ప్రకటించింది. కాగా స్థూల మొండిబకాయిలు (ఎన్‌పిఎలు) 1.67శాతం నుంచి 2.28 శాతానికి, నికర ఎన్‌పిఎలు 0.55 శాతం నుంచి 0.74 శాతానికి పెరిగాయి. వెరసి ప్రొవిజన్లు, కంటింజెన్సీలు రూ.118 కోట్ల నుంచి రూ.635 కోట్లకు భారీగా పెరిగాయి.

ప్రైవేట్ రంగ కంపెనీ మహీంద్రా లాజిస్టిక్స్ గతేడాది చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి నాలుగవ త్రైమాసికంలో స్టాండెలోన్ నికర లాభం 67శాతం పెరిగి రూ.13 కోట్లకు చేరింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో దాదాపు రూ.8 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.1,183 కోట్ల నుంచి రూ.1,293 కోట్లకు చేరింది. అయితే మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి నికర లాభం 30శాతం క్షీణించి దాదాపు రూ.44 కోట్లకు పరిమితమైంది. 2023-24లో రూ.62 కోట్లు ఆర్జించింది. కాగా టర్నోవర్ 10శాతం వృద్ధితో రూ.5,013 కోట్లకు చేరింది. 2023-24లో రూ.4,530 కోట్ల ఆదాయం అందుకుంది.




## లగ్జరీ బ్యాగులు, వాచీలపై ఒకశాతం టిసిఎస్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** లగ్జరీ వస్తువుల విక్రయాలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.10 లక్షలు అంతకంటే ఎక్కువ విలువ చేసే బ్యాగులు, చేతి గడియారాల వంటి వాటిపై 1 శాతం టీసీఎస్ (మూలం వద్ద వసూలుచేసే పన్ను) ప్రకటించింది. ఏప్రిల్ 22 నుంచే ఈ టీసీఎస్ అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. ఈ మేరకు ఆదాయపు పన్ను విభాగం బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. పెయింటింగ్స్, శిల్పాలు, సన్‌గ్లాసెస్, హ్యాండ్‌బ్యాగ్‌లు, పాదరక్షలు, హోం థియేటర్ సిస్టమ్స్, రేసింగ్ గుర్రాలు, చేతి గడియా రాలు, హై ఎండ్ స్పోర్ట్స్‌వేర్, క్రీడా పరికరాలు వంటి వాటిపై ఈ టీసీఎస్ వర్తిస్తుందని ఐటీ శాఖ తమ నోటిఫికేషన్‌లో పేర్కొంది. అధిక విలువకలిగిన వస్తువుల విక్రయాల్లో పారదర్శకతను పెంచేందుకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజా నిర్ణయంతో విక్రయదారులు టీసీఎస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది.



అలాగే లగ్జరీ వస్తువులను కొనుగోలు చేసే సమయంలో కస్టమర్లు కేవీసీ, ఇతర డాక్యుమెంట్లను పూర్తిచేయాలి. ఈ నిర్ణయంతో లగ్జరీ వస్తువుల అమ్మకాలపై నియంత్రణ ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఏథర్ ఎనర్జీ ఐపిఒ

**ముంబై, ఏప్రిల్ 23:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపీఓ ధరల శ్రేణిని ప్రకటించింది. రూ.2,981 కోట్ల ఐపీఓకు సంబంధించి ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.304-321గా పేర్కొంది. ఏప్రిల్ 28 నుంచి 30 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 25న విండో తెరుచుకోనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెయిన్ బోర్డు నుంచి పబ్లిక్ ఆఫర్‌కు వస్తున్న తొలి ఐపీఓ ఇదే కావడం గమనార్హం. ఏథర్ ఎనర్జీ సంస్థ ఈ పబ్లిక్ ఇష్యూలో తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,626 కోట్లు సమీకరించనుంది. దీంతో పాటు 1.1 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. ప్రమోటర్లు, వాటాదారులు తమ వాటాలను ఆ మేర తగ్గించుకోనున్నారు. రూ.11,956 కోట్ల విలువ వద్ద మొత్తం రూ.2,981 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించేందుకు కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను మహారాష్ట్రలోని ద్విచక్ర వాహన ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రుణాన్ని తగ్గించుకునేందుకు కంపెనీ వినియోగించుకోనుంది. కొంత మొత్తాన్ని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సామర్థ్యాలు పెంచుకోవడానికి వినియోగించ బోతోంది. ఐపిఒలో భాగంగా 75 శాతం షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు కంపెనీ కేటాయించింది. 15 శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు, 10 శాతం షేర్లను రిటైల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేసింది. యాక్సిస్ కేపిటల్, హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్, జేఎం ఫైనాన్షియల్, నొమురా బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. మరో విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్, గతేడాది రూ.రూ.6,415 కోట్లను ఐపీఓ ద్వారా సమీకరించింది. విద్యుత్ వాహన విభాగంలో ఐపీఓకు వస్తున్న రెండో సంస్థగా ఏథర్ ఎనర్జీ నిలవనుంది.




## టాటా కమ్యూనికేషన్స్ లాభాలు జూమ్

**ముంబై, ఏప్రిల్ 23:** ప్రైవేట్ రంగ సంస్థ టాటా కమ్యూనికేషన్స్ గతేడాది చివరి త్రైమాసిక ఫలితాలు విడుదల చేసింది. జనవరి-మార్చి నాలుగవ త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం రెట్టింపుపైనా వృద్ధితో రూ.761 కోట్లను అధిగమించింది. సహచర కంపెనీకి చెన్నైలోని భూమిని విక్రయించడం ఇందుకు ప్రధానంగా సహకరించింది. అంతకు ముందు యేడాది ఇదే కాలంలో కేవలం రూ.346 కోట్లు ఆర్జించింది.




ఈ ఆర్థిక సంవత్సరంలో 30 కోట్ల డాలర్ల పెట్టుబడులు వెచ్చించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. గతేడాది 27 కోట్ల డాలర్లు కేటాయించినట్లు తెలియచేసింది. కాగా మొత్తం ఆదాయం కూడా 6శాతానికిపైగా పెరిగి రూ.6,059 కోట్లకు చేరింది. మొత్తం వ్యయాలు 6శాతం పెరిగి రూ.5,723 కోట్లకు చేరాయి. చెన్నైలోని భూమి అమ్మడంతో రూ.577 కోట్ల మేర అదనపు లాభం ఆర్జించినట్లు కంపెనీ పేర్కొంది. అంతేకాకుండా టాటా కమ్యూనికేషన్స్ పేమెంట్స్ సొల్యూషన్స్‌లో వాటా విక్రయం ద్వారా రూ.311 కోట్లు అందుకున్నట్లు తెలియచేసింది. మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి రూ.23,238 కోట్ల ఆదాయం సాధించింది. మార్చికల్లా రూ.9,377 కోట్ల రుణభారం నమోదైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.